ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 74, పేజీలు : 10+6 వెల : 6.50

వచ్చే పదేళ్లలో మరో కొవిడ్ తరహా మహమ్మారి

పత్తి ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం


హైదరాబాద్‌లో శుక్రవారం ఆవిష్కరించిన 125 అడుగుల అంబేద్కర్ మహావిగ్రహం

## అంబేద్కర్ ఆశయాలు పాటించడమే
# మనం ఇచ్చే ఘన నివాళి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్14:** దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్‌లోనే ఉండాలనే బిఆర్ అంబేద్కర్ ఆశయం నెరవేరలేదని ఆయన మనవడు ప్రకాశ్ అంబేద్కర్ తెలిపారు. హుస్సేన్‌సాగర్ వద్ద నెలకొల్పిన 125 అడుగుల

### ప్రకాశ్ అంబేద్కర్

బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన రాజ్యాంగ నిర్మాత ఆశయాలు, కీర్తిని గురించి ప్రసంగించారు. ≫2

# అడుగుజాడ అంబేద్కర్‌ది

## దేశాన్ని శక్తిమంతం చేసిన రాజ్యాంగం ఆయనిచ్చినదే
## అంబేద్కర్ స్ఫూర్తితోనే పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టాం
## 132వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన సిఎం జగన్


శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిఎం జగన్, తదితరులు

**విజయవాడ, ఏప్రిల్14, ప్రభాతవార్త ప్రతినిధి:**భారత దేశాన్ని విశ్వ వ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారురాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు.కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకోల్పేందుకు బాబా సాహెబ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు.ఆయన స్ఫూర్తితోనే పేదరికం అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందే దిశలో ఈ ఏడాది జూలై నాటికి విజయవాడలో బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.భారతరత్న బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్ని ఆదర్శనీయంగా తీసుకున్నాయన్నారు.రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ప్రత్యేకంగా ≫2



## ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేసిన రాహుల్
### సామాన్లు సోనియా నివాసానికి తరలింపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తన ఎంపి పదవిపై అనర్హత వేటుపడటంతో ఢిల్లీలోని ప్రభుత్వ బంగ్లాను శుక్రవారం ఖాళీ చేశారు. ఏప్రిల్ 22లోగా ఆయన తన బంగ్లాను ఖాళీ చేయాలని లోక్ సభ హౌజింగ్ కమిటీ ఇప్పటికే నోటీస్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాహుల్ తనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేశారు. ఢిల్లీలోని 12తుగ్లక్ లేన్‌లోని ప్రభుత్వబంగ్లాలో ఉన్న సామానును శుక్రవారం ట్రక్కుల ద్వారా తరలించారు. ఢిల్లీలోని 10 జనపథ్‌లోని సోనియాగాంధీ నివాసానికి సామాన్లనుతరలించారు.రాహుల్‌గాంధీ 2004 నుంచి వరుసగా నాలుగుసార్లు లోక్ సభకు ఎన్నికయ్యారు.తొలిసారి ఎన్నికైననాటి నుంచి ఆయన ఢిల్లీలోని తుగ్లక్ లేన్ లోని భవనంలోనే ఉంటున్నారు. ≫2

# ఉక్కు ప్రై'వేటు' ఆగదు..

## వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నుంచి పెట్టుబడుల ఉపసంహారణ కొనసాగుతుందన్న కేంద్రం

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేది లేదని కేంద్రం స్పష్టం చేసింది. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్ఐఎన్)లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను నిలుపదల చేయలేదని తెలిపింది.ఈ ప్రక్రియను నిలుపుదల చేసినట్లు వస్తున్న వార్తలను కేంద్ర ఉక్కుమంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. స్టీల్‌ప్లాంట్‌లో పెట్టుబడుల ఉపసంహారణ ప్రక్రియ కొనసాగుతొందని స్పష్టం చేసింది. స్టీల్‌ప్లాంట్ పనితీరు మెరుగుకు ప్రభుత్వం,రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ తన వంతు కృషి చేస్తున్నాయంటూ ఈ మేరకు ఉక్కుమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.ఇప్పటికిప్పుడు స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం చేయాలని కేంద్రం అనుకోవడం లేదని, ప్లాంటును బలోపేతం చేసే ప్రయత్నాలు చేస్తున్నామంటూ కేంద్రమంత్రి పగ్గన్ సింగ్ నిన్న ప్రకటించారు.

ఈ విషయంలో ఉక్కు యాజమాన్యం, కార్మిక సంఘాలతో ప్రత్యేకంగా చర్చిస్తామని తెలిపారు.మంత్రి కేంద్రమంత్రి పగ్గన్ సింగ్ ప్రకటన గమనించినప్పుడు ఆయన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ తాత్కాలిక ఆగుతుందనే విషయం స్పష్టమవుతుంది.ఈ రోజు ఉక్కు మంత్రిత్వ శాఖ ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రైవేటీకరణ ప్రకటన కొనసాగుతుంది. ఇందుకు సంబంధించిన సాంకేతికంశాలను వివరించింది.

## విద్యుదాఘాతానికి నలుగురు మృతి
2లో



## జనసేన ప్రధాన కార్యదర్శిగా నాగబాబు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొణిదెల నాగబాబును నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేసారు.నాగబాబు ప్రస్తుతం జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా ఉన్నారు. ఆయన సేవలు పార్టీకి మరింత ఉపయోగపడే విధంగా కీలక బాధ్యతలను అప్పగించారు. పార్టీ పరంగా కొన్ని కీలకనిర్ణయాలను తీసుకునే అవకాశం ప్రధాన కార్యదర్శికి ఉంటుంది.నాగబాబు ఇకపై పార్టీకార్యకలపాలను పూర్తి స్థాయిలో చూస్తారు. ఆయన వివిధ ప్రాంతాల్లో పార్టీ క్యాడర్‌ను పటిష్టం చేసేందుకు ఎక్కువగా దృష్టి పెడతారు. విదేశాల్లో ఉన్న జనసేన పార్టీ ప్రతినిధులు,అభిమానాల్ని సమన్వయ పరిచే బాధ్యతల్ని కూడా నాగబాబు నిర్వర్తిస్తారు. ఎన్ఆర్ఐల సేవలను పార్టీ కోసం ఉపయోగించుకోనన్నారు. నెల్లూరుకు చెందిన వేములపాటి అజయ్‌కుమార్‌ను ≫2

## వివేకా హత్యకేసు
# ఉదయ్‌కుమార్ రెడ్డి అరెస్టు

### గతంలో అవినాష్‌కు వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన ఉదయ్
### మరో 15మందికి త్వరలో నోటీసులు!

**పులివెందుల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ అధికారులు వేముల మండలం గొల్లలగూడూరు గ్రామానికి చెందిన గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసి మరోసారి దూకుడు పెంచారు. ఉదయ్‌కుమార్‌రెడ్డి తండ్రి ప్రకాష్‌రెడ్డి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మామకు చెందిన దినేష్‌నర్సింగ్ హోంనందు చాలా ఏళ్లుగా పనిచేస్తూ వారి కుటుంబానికి నమ్మకస్తుడిగా ఉన్నారు. వైఎస్ అవినాష్‌రెడ్డి ఎంపీ అయిన తరువాత ప్రకాష్‌రెడ్డి కొడుకు అయిన ఉదయ్‌కుమార్‌రెడ్డి కొంతకాలం వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. ఉదయ్‌కుమార్‌రెడ్డి యురేనియం కర్మాగారంలో ఉద్యోగం చేస్తున్నారు. వివేకా హత్య జరిగిన రోజు ఉదయ్‌కుమార్‌రెడ్డికి కూడా ఎక్కువ ఫోన్‌కాల్స్ వెళ్లినట్లు, హత్య సంఘటనలో ఆధారాలను తుడిచిన విషయంలో పాత్ర ఉందని సీబీఐ అధికారులు గుర్తించారు. ఈ కేసులో పలుమార్లు ఇప్పటికే విచారించారు. ఈ మధ్యకాలంలోనే సీబీఐ విచారణను ఏప్రిల్ చివరికల్లా పూర్తి చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సూచించడంతో సీబీఐ అధికారులు విచారణను వేగవంతం చేశారు. ఇందులో భాగంగానే ఉదయ్‌కుమార్‌రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. దీంతో పులివెందుల నియోజకవర్గంతో పాటు కడపజిల్లా వ్యాప్తంగా ఉదయ్‌కుమార్ ≫2



ఉదయ్‌కుమార్ రెడ్డి

## ఒక్కరోజులోనే 11,109 కేసులు
### విజృంభిస్తున్న కరోనా
### కరోనాతో 29 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** భారత్‌లోకరోనా కొత్తకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 11,109 కేసులు నమోదయితే 29 మంది మృతిచెందారు. దీనితో క్రియాశీలకేసులు 50వేలకు చేరువగా ఉన్నాయి. మొత్తం 49,622కి పెరిగినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. చనిపోయిన వారిలో ముగ్గురు చొప్పున ఢిల్లీ, రాజస్థాన్ లోను ఛత్తీస్‌ఘర్, పంజాబ్‌లలో ఇద్దరు చొప్పున, హిమాచల్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్; మహారాష్ట్ర, ఒడిశా, పుదుచ్చేరి, తమిళనాడు, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కొక్కరుచొప్పున మరణించారు. వీరితోపాటు మరో తొమ్మిది మంది ఉన్నట్లు కేరళ వెల్లడించింది. గత 24గంటల్లో 6456 మందిరోగులు కోలుకున్నారు.మొత్తం రికవరీలు 4,42,16,583కి పెరిగింది. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.71శాతంగా ఉంది. మరణాల రేటు 1.19శాతంగా ఉన్నట్లు తేలింది. రోజువారి పాజిటివిటీరేటు 5.01శాతంగా ఉంటే వారం ప్రాతిపదికన పాజిటివిటీరేటు 4.29శాతంగా ఉంది. గత 24 గంటల్లో కేవలం 467డోసులు మాత్రమే టీకాలు వేసామని ఆరోగ్యశాఖ ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ 220.66కోట్ల టీకాలు వేసారు. 95.21కోట్లు రెండో డోసు, ≫2

## హిందూరాజ్యం కోసం
# ప్రధాని మోడీ కుట్రలు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో హిందూరాజ్యంను అమలులోకి తీసుకుని వచ్చేందుకు ప్రధాని నరేంద్రమోడీ కు ట్రలు పన్నుతున్నారని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్ అన్నారు.ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద భారతీయ జనతా పార్టీని,ప్రధాని నరేంద్ర మోడీని సాగనంపుదామం,దేశాన్ని కాపాడుదమంటూ విజయవాడలో సీపీఎం,సీపీఐ సంయుక్తంగా "ప్రచారభేరీ"ని నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రకాశ్‌కారత్ మాట్లాడుతూ ఇప్పుడు మన దేశాన్ని పాలిస్తున్న వారు స్వతంత్ర సంగ్రామంలో ఎన్నడు పాల్గొనలేదన్నారు.ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని పాశ్యాత్య వైఖరిలో కాకుండా మనుస్మృతి అనుసరించాలని చెప్పుకొచ్చిందన్నారు. ఆర్ఎస్ఎస్ బ్రిటిష్ వాళ్ళకు వ్యతిరేకంగా పోరాడలేదన్నారు. వాళ్ళు ముస్లింలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు.మోడీ రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఆ రాజ్యాంగాన్ని వమ్ముచేసి హిందు రాజ్యం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు నోరు ఎత్తడానికి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీలను ఉపయోగించి ప్రతిపక్ష నాయకులను భయపెడుతున్నారన్నారు.మోడీ ప్రభుత్వం హిందుత్వ సిద్దాంతం తెచ్చేందుకు ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ముస్లింలు, మైనార్టీల లవ్‌జిహాద్, గోహత్య అంటూ కొత్త చట్టాలు తెస్తూ కేసు పెడుతున్నారన్నారు. 2014లో అదాని ఆస్తి రూ.50వేల కోట్లు నుంచి 2022 నాటికి రూ.10,50లక్షల కోట్లుకు చేరిందని తెలిపారు.మోడీ ప్రభుత్వంలలో అసమానతలు పెరిగిపోయాయన్నారు.సాధారణ ప్రజలు ఈ సమయంలో ధరలు పెరుగుదల వల్ల ఎంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారులపై సంపదపన్ను,క్యాపిటల్‌గేన్స్ టాక్స్,ఇతర టాక్స్‌లు వేయడం లేదన్నారు.దీనితో సాధారణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులపై సంపద పన్ను, క్యాపిటల్‌గేన్స్ టాక్స్,ఇతర ట్యాక్స్‌లు వేయడం లేదన్నారు.దీనితో సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చిన్న తరహా పరిశ్రమలు ఉద్యోగాల కల్పన ≫2



### సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ప్రకాష్ కరత్


శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చంద్రబాబు

## జగన్ హయాంలో
# దళితులపై దమనకాండ

### అంబేద్కర్ దేవుడితో సమానం: చంద్రబాబు

**గుడివాడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలో దళితులపై దమనకాండ జరుగుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. కృష్ణాజిల్లా, గుడివాడ వికెఆర్ అండ్ విఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో దళితులపై 6వేలకు పైగా దారుణాలు జరిగాయన్నారు. జగన్ లాంటి పాలకులు దళితుల్ని, ప్రజల్ని వేధిస్తారన్న విషయం మహానుభావుడు అంబేద్కర్‌కు తెలిసుంటే రాజ్యాంగం ద్వారానే ఇటువంటివారు అధికారంలోకి రాకుండా చేసేవారన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశ ఆస్తి అని, ఆయన పూర్తిగా ప్రజల మనిషి, ఆయన ఏ వర్గానికో ప్రాంతానికో పరిమితం కాదని, ఆయన రాసిన రాజ్యాంగాన్ని నిజంగా అమలు చేయడమంటే సమాజంలో ఆర్థిక అసమానతలు లేకుండా చేయడమేనన్నారు. ఎన్డీఏ కన్వీనర్‌గా నాడు కెఆర్.నారాయణన్‌ను రాష్ట్రపతిగా ప్రతిపాదించానన్నారు. ప్రతిభాభారతి, జీఎంసి బాలయోగిలను శాసనసభ, లోక్‌సభ స్పీకర్లను చేసింది తెలుగుదేశం పార్టీయేనన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి అది ఇచ్చిన 42ప్రతిపాదనలను ఆమోదించి అంటరానితనం నిర్మూలనకు టిడిపి ఎనలేని కృషి చేసిందన్నారు.

డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ గురించి నేటి యువత తెలుసుకోవాలన్నారు. సాధారణ కుటుంబంలో పుట్టి అసాధారణ శక్తిగా ఎదిగిన మహానుభావుడు అంబేద్కరన్నారు. ఆయన చరిత్రతోపాటు ప్రజాహితం కోసం పనిచేసిన గొప్పవాళ్ళ గురించి యువత ఖచ్చితంగా తెలుసుకోవాలని సూచించారు. బడుగు బలహీనవర్గాలు, దళితుల్ని ఆర్థికంగా, సామాజికంగా చైతన్యవంతుల్ని చేయడానికి, వారిలో ధైర్యం నూరిపోయడానికి తాను అంబేద్కర్ మార్గాన్నే ఎంచుకొని, ఆయన చూపిన బాటలోనే నడిచానని స్వర్గీయ ఎన్టీఆర్ ఒక సందర్భంలో చెప్పారన్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి సమాజంలో చిన్నచూపుకు గురవుతున్న వర్గాలనుఆదుకోవడానికి వారికి అంబేద్కర్ ≫2



## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు
# సిబిఐ నోటీసులు
### లిక్కర్ స్కాంలో రేపు విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సిబిఐ అధికారులు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను టార్గెట్ చేశారు. ఇప్పటివరకు ఆప్ పార్టీకి చెందిన ముఖ్యనేత ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సహా పలువురిని విచారించడంతో అరెస్టు చేసిన సిబిఐ తాజాగా ఇదేకేసులో సిఎం కేజ్రీవాల్‌కు శుక్రవారం నాడు నోటీసులు జారీచేసింది. ఈ నెల 16వ తేదీన విచారణకు రావాలని ఆ నోటీసులో ఆదేశించారు. ఢిల్లీలోని సిబిఐ ప్రధానకార్యాలయంలో ఈ విచారణ జరిగే వీలుంది.కాగా ఈ నోటీసులపై కేజ్రీవాల్ ≫2



అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం న్యూఢిల్లీలో విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, సోనియాగాంధీ తదితరులు

## జగన్ హయాంలో దళితులపై దమనకాండ

≫ రిజర్వేషన్లు కల్పించారన్నారు. అంబేద్కర్ మహాశయుడు కేవలం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వాడనే దురభిప్రాయాన్ని వీడాలన్నారు. రాజ్యాంగం రాసిన తరువాత అంబేద్కర్ నెహ్రూ కేబినెట్లో మంత్రిగా చేరారన్నారు. ఆ సమయంలో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇవ్వాలని ప్రతిపాదించారని, కానీ అనాడు ఆ బిల్లు చట్టసభల్లో పాస్ కాలేదన్నారు. అయితే అంబేద్కర్ కలను ఎన్టీఆర్ నిజం చేశారన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి, అంబేద్కర్‌కు నిజమైన వారసుడిగా పేరుపొందారన్నారు. వారసులు అంటే మహానుభావుల ఆశయాల్ని నిజంచేసే వారి సిద్ధాంతాల్ని ఆచరణలో అమలు చేసేవారన్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ అయ్యాక అంబేద్కర్‌కి భారతరత్న వచ్చే విధంగా కృషి చేశారన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని పార్లమెంట్‌లో ప్రతిష్టించేందుకు తెలుగుదేశం పార్టీ ఎనలేని కృషి చేసిందన్నారు. ఇళ్ల నిర్మాణంలో నూటికి 50శాతం రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీలకు అమలుచేసిన ఘనత, ఎస్సీ ఎస్టీలకు నాణ్యమైన ఉచితవిద్య అందించేందుకు రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలలతో సరికొత్త విద్యా వ్యవస్థకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరేనన్నారు. 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి, అమరావతిలో స్మృతివనం నిర్మాణానికి అంకురార్పణ చేశామన్నారు. టీడీపీ ప్రభుత్వం అమరావతిలో ప్రారంభించిన స్మృతివనం ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించిందన్నారు. రివర్స్ పాలనలో 15ఎకరాల్లో రూ.100కోట్లతో నిర్మించ తలపెట్టిన అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టుకి జగన్ ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. సబ్‌ప్లాన్ ప్రకారం ఎస్సీలకు నిధులు కేటాయించి, ఆ సొమ్ముని వారి సంక్షేమానికి వినియోగించాలి. చట్టపరంగా ఎస్సీలకు దక్కాల్సిన హక్కులు, న్యాయాలను కూడా లేకుండా చేశారని విమర్శించారు. ఒక్కఛాన్స్ అని అధికారంలోకి వచ్చి ఎస్సీలకు తీరని ద్రోహం చేసిన వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఎస్సీ కులు ఐఐటీలలో ఎంతమంది చదువుకుంటే పిల్లలు ఉంటే అందర్ని ఉన్నత విద్యావంతుల్ని చేసింది టీడీపీ అన్నారు. ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలుంటే జగన్ అమ్మఒడి ఒక్కరికే ఇస్తూ, మరొకరి చదువుకు అడ్డు పడుతున్నారన్నారు. టీడీపీ హయాంలో ఎస్సీల కోసం 27 ప్రత్యేక పథకాలు అమలు చేశామన్నారు. జగన్ ముఖ్యమంత్రి కాగానే వాటన్నింటిని రద్దు చేశారన్నారు. ఎస్సీలు ఆర్థికంగా వెనుకబడిన వారిని కులాలకు అతీతంగా ఆదుకుంటేనే ఆర్థిక అసమానతలు తగ్గుతాయన్నారు. రూ.33వేలకోట్ల సబ్‌ప్లాన్ నిధుల్ని జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, కులాంతర వివాహం చేసుకునే వారికి ఇచ్చే ఆర్థిక ప్రోత్సాహం వంటివాటిని రద్దుచేశారన్నారు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీలకు 150యూనిట్ల ఉచిత విద్యుత్ అందించానన్నారు. దాన్ని కూడా జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. 4ఏళ్లలో విద్యుత్ ఛార్జీలు దారుణంగా పెంచారన్నారు. విద్యుత్ ఎక్కువ వాడుతున్నారని పింఛన్లు, రేషన్‌కార్డులు తీసేస్తున్నారన్నారు. చరిత్రలో ఎప్పుడూలేని విధంగా జగన్ ప్రభుత్వంలోనే దళితులపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. తెలుగుదేశంపార్టీ తెలుగుదేశంకోసం, తెలుగుజాతి కోసం, పేదలకోసమే పనిచేసు ఒదని, పేదరికమే లేని సమాజమే తెలుగుదేశం లక్ష్యమన్నారు. అంబేద్కర్ మహాశయుడి స్ఫూర్తితో, ఎన్టీఆర్ బాటలో తెలుగుదేశం పార్టీ పేదల సేవలోనే తరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రావి వెంకటేశ్వరరావు, వెనిగండ్ల రాము, మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, పిన్నమనేని వెంకటేశ్వరరావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు నల్లగట్ల స్వామిదాసు, బూరగడ్డ వేదవ్యాస్, బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవిబి.రాజేంద్రప్రసాద్, నాయకులు పట్టాభి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అడుగుజాడ అంబేద్కర్‌ది

≫ సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు.మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు.అంబేద్కర్ స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం,ఎస్సీ,ఎస్టీ వర్గాల హక్కులు కాలరాయబడిన ప్రతిసారి ఆరాటపడి ఆలయాలపై అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు.దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు.ఎస్సీ,ఎస్టీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు.తప్పుచేసిన వారు తమ వారైనా సరే,సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటున్నారు.అణగారిన వర్గాల పోలీసుల దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచారం,హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు.గడచిన ఆరేళ్లతో పోలిస్తే రాష్ట్రంలో 2020లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టపరిధిలో భారీగా కేసులు తగ్గాయన్నారు.తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు.ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నేరవేరుస్తున్నామన్నారు. ఎస్సీలపై వద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా.నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సై,సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు .వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల ఆత్మగౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవహరించాయన్నారు.వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా,నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించాయన్నారు.ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుపై క్రమం తప్పకుండా సమీక్ష జరుగాల్సివుండగా 2013 తరువాత ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీల అభ్యున్నత,వారి హక్కులకు సంబంధించి ఎస్సీ.ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రా ష్ట్ర స్దాయి హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశం జరుగలేదన్నారు.చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టకపోగా,అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు.ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు.అయితే తమ ప్రభుత్వం ఇకపై ఈ కోవనీయ పరిస్థితులుండవన్నారు.జరిగిందేదో జరిగిపోయిందన్నారు. ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. వారానికి ఒక సారి జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీలు కలిసి ఎస్సీ,ఎస్టీ కాలనీల్లోకి వెళ్లాలన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు,హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు,రూ.10లక్షల వరకు నష్టపరిహారం అందిస్తున్నామన్నారు.జిల్లా స్థాయిలో హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశం కావాల న్నారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు.ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుకు సంబంధించి కమిటీలో ఉన్న సభ్యులు తమ సలహాలు,సూచనలపై తీసుకొని వాల్చిన చర్యలపై అధికారులు మేధోమథనం చేయాలన్నారు.తదుపరి దీనిపై కార్యచరణ దిగాలన్నారు.అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై,వీటిపై మరోసారి చర్చించాలన్నారు. ప్రత్యేక కోర్టులపైనా ,ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకంపైనా,బాధితులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాలన్నారు. అణగారిన వర్గాలకు మంచి జరగాలన్నారు.ఆ ఉద్దేశంతో హోంమంత్రి ,విద్యాశాఖ మంత్రి పదవులను ఎస్సీలకు,డీజీపీ ఎస్సీ వర్గానికి చెందిన వారన్నారు.అణగారిన వర్గాలకు అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతోనే,వారికి కంఫర్ట్ అవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.విజయవాడ నగరంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని,స్మృతి వనాన్ని,అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ పర్యాటక ప్రాంతంగా ఈ ప్రదేశాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, పినిపే విశ్వరూప్, బాపట్లఎంపీ నందిగం సురేష్,పామర్రు ఎమ్మెల్యే కైలే అనీల్‌కుమార్,సామాజిక న్యాయంశాలకు సంబంధించి ప్రభుత్వ సలహాదారులు జుపూడి ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు సిబిఐ నోటీసులు

≫ ఇంతవరకు స్పందించలేదు. ఆయన సిబిఐ విచారణకు వెళతారా...? ఏదైనా కారణాలు చూపి గైర్హాజర్ అవుతారా...? అనేది ఇంకా తెలియరాలేదు. ఇదే విషయమై ఆప్ నేతలు కూడా ఇంకా స్పందించలేదు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆప్ ముఖ్య నేతల్లో ఒకరిగా వున్న మనీష్ సిసోడియాను సిబిఐ, ఈడీ వర్గాలు పలుమార్లు విచారించిన మీదట చివరగా ఫిబ్రవరి 28వ తేదీన ఈడీ అరెస్టు చేయడం తెలిసిందే. అ ంతకు ముందు ఆప్ నేతలతో సంబంధాలు కలిగివున్న సత్యేంద్ర జైన్, విజయ్ నాయర్ సహా పలువురిని సిబిఐ అరెస్టు చేయడం విదితమే. సిసోడియా సహా వీరంతా ఇంకా తీహార్ జైల్లోనే వుండడం గమనార్హం. కాగా ఇదే కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి, తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ కవితను ఈడీ అధికారులు మూడుసార్లు విచారిం చడం తెలిసిందే. ఒక దశలో కవితను అరెస్టు చేస్తారని వార్తలు వచ్చినా విచారణకే ఈడీ అధికారులు పరిమితం చేశారు. ఇదే కేసులో మిస్టర్ 420గా వున్న బడా మోస గాడు సుఖేష్ చంద్రశేఖర్ తాను ఆప్ నేతలతో పాటు బిఆర్ఎస్ నేతలకు కూడా కోట్లాది రూపాయలు నిధులు ఇచ్చినట్లు ఆరోపించడం రాజకీయంగా సంచలనం రేపింది. దీంతో పాటు తాను కవిత సహా పలువురితో చాటింగ్ చేసినట్లు అతను తీహార్ జైలు నుంచి లేఖలు విడుదల చేయడం మరింత దుమారం రేపింది. సుఖేష్ ఆరోప ణలను కవిత సహా ఆప్ నేతలు ఖండించారు.

**పోస్టర్ల వ్యవహారంపై కేజ్రీవాల్‌కు గోవా పోలీసుల తాఖీదులు:** ఇదిలావుండగా మద్యం కుంభకోణం కేసులో సిబిఐ నుంచి తాఖీదులు అందుకున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు గోవా పోలీసులు పోస్టర్ల వ్యవహారంలో నోటీసు లు జారీ చేయడం కలకలం రేపింది. గత ఏడాది జరిగిన గోవాలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో పబ్లిక్ ప్రాపర్టీస్‌పై అక్రమంగా ఆప్ పార్టీకి చెందిన పోస్టర్లను అంటించారని, ఇది గోవా చట్టాల ప్రకారం నేరమని, ఈ కేసు లో ఏప్రిల్ 27వ తేదీ లోగా విచారణకు రావాలని గోవా పోలీసులు కేజ్రీవాల్‌ను ఆదేశించారు. దీనిపై స్పంది ంచిన కేజ్రీవాల్ తాను గోవాకు తప్పకుండా వెళతానని, అక్కడి పోలీసుల విచారణ కు హాజరవుతానని, ఆప్ పార్టీపై మోపిన అభియోగాలకు సమాధానం ఇస్తానని తెలిపారు.

## ఉదయ్‌కుమార్ రెడ్డి అరెస్టు

≫ రెడ్డి అరెస్టు వ్యవహారం కలవరం రేపుతోంది. వివేకా హత్యకేసులో నిజానిజాలు ఒక కొలిక్కి వచ్చినట్లు, త్వరలో విచారణను బయటపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ విచార ణాధికారులను మార్చిన తరువాత మొట్టమొద టిసారిగా సీబీఐ పులివెందులకు వచ్చి ఉదయ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేయడం చూస్తూ ఉంటే సుప్రీం కోర్టు ఇచ్చిన గడువులోపు ఈ కేసును పూర్తి చేస్తా రని తెలుస్తోంది. అలాగే త్వరలో 15మందికి పైగా సీబీఐ నోటీసులు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

## జనసేన ప్రధాన కార్యదర్శిగా నాగబాబు

≫ జాతీయ మీడియాకు పార్టీ తరపున అధికార ప్రతినిధిగా నియమించారు. రాజకీయ శిక్షణా తరగతులు,బూత్‌స్థాయి పర్యవేక్షణ,పార్టీ అంతర్గత క్రమశిక్షణ బాధ్యతలన్ని కుడా అప్పగించారు. వీరిద్దరూ పార్టీకి మేలైన సేవలు అందిస్తారని పవన్ కల్యాణ్ విశ్వాసం వ్యక్తం చేసారు. నాగబాబు,అజయ్‌కు ఆయన అభినందనలు తెలిపారు.



## గుంటూరురేంజ్ డిఐజి గా పాల్‌రాజు బాధ్యతల స్వీకారం

**గుంటూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** గుంటూరు రేంజ్ డిఐజీగా పాల్‌రాజు బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం ఉదయం స్థానిక డిఐజీ కార్యాలయంలో డిఐజిగా పాల్‌రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డిఐజిని పలువురు పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## హిందూరాజ్యం కోసం ప్రధాని మోడీ కుట్రలు

≫ఎక్కువగా చేస్తాయన్నారు. వాటిని మోదీ ప్రభుత్వం వాటిని ప్రోత్స హించడం లేదని విమర్శించారు. వ్యవసాయ సంక్షోభానికి మోడీ ప్రభుత్వమే కారణమన్నారు. మూడు నల్లచట్టాలు చేసారన్నారు. రైతులు ఏడాది పోరాటం చేసి తిప్పికొట్టారన్నారు. ఏపీలో బీజేపీభాగస్వామ్యం లేని ప్రభుత్వం ఉందన్నారు, తెలంగాణ, కేరళ,తమిళనాడు కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాయన్నారు,అక్కడ బిజెపి యేతర ప్రభుత్వాలు ఉన్నాయన్నారు,ఏపీలో ఉన్న జగన్ ప్రభుత్వం బిజెపికి అనుకూలరీతిలో వ్యవ హరిస్తోందన్నారు.సీపీఐ జాతీయ కార్యదర్శి బినయ్ విశ్వం మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నిరం కుశ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ,సీపీఎం లు కలిసి పోటీ చేస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పూర్తిగా కేంద్రం మార్గదర్శనంలో జరుగుతున్నాయన్నారు.

## ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేసిన రాహుల్

≫రాహుల్‌పై దాఖలైన ఓ పరువు నష్టం కేసులో ఇటీవల సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పు వల్ల ఆయన ఎంపి పదవిని కోల్పోయారు. ఆ కేసులో ఆయనకు రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు రావడంతో లోక్‌సభ సెక్రటేరియట్ ఆయన ఎంపి పదవిని రద్దు చేసిన విషయం తెలిసిందే. తనకు విధించిన రెండేళ్ల జైలు శిక్షను నిలిపివేయాలంటూ సూరత్ సెషన్స్ కోర్టులో రాహుల్ వేసిన పిటిషన్ ఈ నెల 20న విచారణకు రానున్నది.ఓవేళ శిక్షను నిలిపివేస్తూ తీర్పు వస్తే రాహుల్ ఎంపిపదవిని పునరుద్ధరించే వీలుంటుంది.

## ఒక్కరోజులోనే 11,109 కేసులు

≫ 22.87 కోట్ల ప్రికాషన్‌డోసులు వేసామని వివరించింది. దేశంలో ఇప్పటివరకూ 92.32 కోట్ల మందికిపరీక్షలునిర్వహించామని, గత 24 గంటల్లో 2,21,725 మందికి పరీక్షలునిర్వహిస్తే 11,109 కేసులకు పాజిటివ్ వచ్చిందని కేంద్రం తన బులిటెన్‌లోప్రకటించింది.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:14/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 329756
2nd Prize Rs.7000/- 91871
3rd Prize Rs.3500/-
00897 12814 17249 26907 35097
41252 68016 71548 87670 91064
4th Prize Rs.200/-
1398 2390 3507 6097 6979 7507 7705
8462 8707 9988
5th Prize Rs.100/-
0236 1282 2267 2646 2725 7885 8357
8386 8495 8876
6th Prize Rs.50/-
0218 1448 2627 4644 6078 7504 8570
0420 1492 2804 5014 6112 7558 8612
0527 1599 3014 5050 6242 7566 8845
0616 1651 3235 5060 6444 7666 9116
0782 1654 3434 5205 6531 7669 9313
0822 1680 3658 5397 6561 7721 9409
0892 1873 3808 5467 6857 7859 9413
1024 2000 3910 5510 6940 7879 9455
1075 2163 3981 5544 7005 7900 9680
1076 2170 4158 5564 7093 7930 9782
1084 2210 4278 5595 7141 7948
1221 2249 4444 5668 7162 7978
1268 2302 4459 5796 7203 8003
1326 2358 4540 5919 7417 8352
1333 2425 4623 6051 7435 8397

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 619824
2nd Prize Rs.7000/- 41850
3rd Prize Rs.3500/-
01419 11657 34496 42830 46270
49835 51793 54286 76883 83227
4th Prize Rs.200/-
0085 0696 1391 3960 5522 5990 6438
6688 6784 7207
5th Prize Rs.100/-
1123 1749 1974 2181 5092 5891 6055
7308 9762 9860
6th Prize Rs.50/-
0157 2026 3592 5182 6860 7793 9089
0362 2046 3622 5197 6973 7959 9401
0471 2056 3723 5208 7108 8132 9419
0807 2203 3758 5320 7167 8208 9490
0998 2253 3844 5421 7170 8221 9557
1010 2690 3891 5587 7241 8338 9629
1042 2719 4000 5679 7290 8364 9689
1413 2766 4118 5827 7310 8381 9755
1479 2883 4229 5874 7373 8498 9756
1541 3045 4454 6081 7459 8694 9871
1786 3340 4648 6579 7512 8724
1820 3391 4686 6607 7637 8735
1873 3420 4908 6744 7701 8859
1929 3496 4933 6817 7708 8876
1934 3530 4957 6855 7782 9019

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:14/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 945183
2nd Prize Rs.7000/- 76745
3rd Prize Rs.3500/-
06654 13824 20314 27726 28599
32354 58868 62583 70034 70303
4th Prize Rs.200/-
0361 0443 0581 1221 2536 5807 6727
7319 7608 8228
5th Prize Rs.100/-
0731 0818 1058 3299 4053 5868 7144
7396 8912 9069
6th Prize Rs.50/-
0044 1496 2932 5044 6672 8162 9456
0252 1734 2991 5278 6747 8214 9571
0367 1842 3069 5317 6811 8297 9656
0400 1903 3224 5434 6848 8313 9702
0497 1905 3259 5623 6900 8392 9758
0536 2089 3606 5660 7254 8405 9784
0597 2141 3684 5791 7390 8517 9797
0845 2283 3886 5848 7641 8707 9819
0883 2299 3952 6141 7701 8732 9980
0980 2475 4029 6271 7824 8794 9993
1178 2488 4261 6348 7851 8843
1301 2593 4377 6482 7938 8856
1347 2658 4444 6508 7943 9221
1348 2802 4463 6583 7950 9307
1407 2898 4738 6624 8076 9432

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 752965
2nd Prize Rs.7000/- 55397
3rd Prize Rs.3500/-
08196 11183 29543 30436 37228
49594 59569 65054 73367 93213
4th Prize Rs.200/-
0970 1593 2734 3580 3982 4482 5270
6229 6355 9218
5th Prize Rs.100/-
0094 0676 1896 4247 4593 4693 5775
6797 6933 8526
6th Prize Rs.50/-
0041 1422 3194 4470 5769 7431 9541
0099 1618 3373 4601 5908 7784 9544
0122 1790 3454 4704 6007 8005 9597
0349 1918 3590 4705 6011 8061 9627
0379 1945 3610 4913 6493 8274 9638
0384 2040 3854 5011 6527 8306 9666
0722 2048 3867 5032 6568 8503 9750
0757 2259 3902 5041 6684 8689 9786
0865 2281 3906 5076 6825 8711 9846
1054 2493 3938 5214 6877 8988 9954
1078 2532 4000 5440 6920 9037
1111 2654 4051 5510 6931 9106
1134 2678 4244 5518 6997 9236
1311 2752 4416 5599 7208 9264
1330 2960 4417 5756 7326 9421

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:14/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 327749
2nd Prize Rs.7000/- 37688
3rd Prize Rs.3500/-
03339 17262 19981 23549 28917
48905 49643 51267 51587 76736
4th Prize Rs.200/-
0848 1698 3442 3735 4058 6099 6292
7218 7443 8324
5th Prize Rs.100/-
2231 3453 3595 3940 5175 5880 6608
7032 7071 7710
6th Prize Rs.50/-
0016 0867 2942 4593 5533 7280 9054
0026 0901 2993 4599 5774 7417 9058
0078 1359 3169 4601 5803 7459 9081
0103 1559 3247 4701 5923 7634 9159
0224 1773 3430 4742 6314 7689 9440
0343 1794 3650 4753 6385 7719 9577
0483 2002 3753 4801 6473 7736 9595
0526 2119 3969 4815 6511 7876 9748
0591 2281 4070 4820 6519 7939 9807
0607 2517 4150 5005 6601 7943 9980
0625 2559 4314 5013 6654 7980
0681 2679 4322 5073 6763 8307
0733 2695 4441 5356 7026 8395
0750 2758 4543 5461 7131 8587
0832 2830 4584 5511 7134 8656

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 158967
2nd Prize Rs.7000/- 68125
3rd Prize Rs.3500/-
03819 15781 22847 35160 36319
54954 60303 63031 68211 96236
4th Prize Rs.200/-
1540 1694 1965 2695 5420 5975 6095
8457 9204 9285
5th Prize Rs.100/-
0405 1025 1316 1833 1902 5754 6466
6974 7426 9373
6th Prize Rs.50/-
0055 0887 2668 4106 5897 7582 8596
0078 1034 2767 4146 5931 7604 8724
0204 1151 3065 4254 6066 7701 8726
0208 1175 3089 4262 6136 7923 8858
0227 1410 3198 4349 6158 7962 9107
0235 1425 3228 4741 6349 8012 9126
0354 1482 3236 4828 6385 8080 9304
0425 1524 3273 4862 6585 8157 9414
0458 1602 3289 4931 6691 8260 9916
0514 1670 3359 5329 6781 8265 9972
0521 1847 3392 5375 6834 8292
0651 2043 3732 5538 7052 8338
0721 2275 3886 5695 7204 8374
0736 2349 3950 5802 7249 8437
0833 2665 4058 5828 7543 8533

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:14/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 742930
2nd Prize Rs.7000/- 27589
3rd Prize Rs.3500/-
29666 30265 46213 54398 60798
61604 71139 81212 86651 91284
4th Prize Rs.200/-
1853 1923 2103 2388 3149 3956 5326
5586 7443 8501
5th Prize Rs.100/-
1140 1997 3017 3148 4304 4370 4985
7168 8318 8605
6th Prize Rs.50/-
0104 1421 2764 3932 5577 7356 8985
0314 1422 2765 4070 5590 7379 9249
0365 1497 2843 4122 5776 7432 9265
0428 1889 2931 4212 5815 7513 9531
0512 2175 2980 4449 6136 7689 9546
0711 2178 3063 4483 6222 7767 9556
0722 2235 3152 4606 6500 7830 9765
0744 2249 3220 4634 6581 7945 9860
0754 2256 3342 4647 6600 7984 9907
0845 2366 3371 5106 6709 8042 9933
0857 2530 3411 5244 6744 8085
1039 2599 3441 5276 6789 8225
1124 2601 3610 5308 6931 8310
1339 2639 3747 5331 7269 8628
1350 2756 3793 5442 7322 8869

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 583312
2nd Prize Rs.7000/- 00603
3rd Prize Rs.3500/-
11516 21513 23919 36098 47452
49679 62123 86702 89334 91639
4th Prize Rs.200/-
2012 2691 3768 4827 5848 7581 7763
7947 8620 9307
5th Prize Rs.100/-
0662 2710 4011 4563 4985 5081 6114
6474 7022 7288
6th Prize Rs.50/-
0080 1321 3077 4728 6265 7875 9252
0091 1332 3097 4865 6359 7938 9261
0106 1349 3265 4901 6525 7941 9464
0323 1356 3428 4934 6661 7962 9553
0507 1541 3511 5120 6744 8076 9659
0674 1593 3667 5138 6813 8077 9764
0724 1607 3726 5197 6947 8181 9837
0748 1678 3999 5228 6980 8224 9870
0798 1890 4150 5267 7060 8349 9969
0900 1900 4214 5316 7351 8491 9975
0997 1912 4316 5347 7509 8537
1025 2103 4344 5473 7553 8574
1117 2234 4555 5881 7592 8768
1127 2609 4686 6107 7687 8783
1186 2997 4696 6253 7696 8784

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:14/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 959813
2nd Prize Rs.7000/- 57276
3rd Prize Rs.3500/-
00559 05548 09370 15585 42763
43124 55276 56409 66948 79124
4th Prize Rs.200/-
0816 1658 1739 3232 4152 4698 4753
7277 9681 9893
5th Prize Rs.100/-
0716 3683 4077 4798 5377 6606 7445
7626 8997 9903
6th Prize Rs.50/-
0237 1787 3108 4662 6368 7591 9224
0282 1975 3202 4703 6523 7660 9231
0336 2009 3233 4724 6529 7760 9251
0343 2125 3236 4772 6615 7818 9400
0369 2163 3476 5071 6654 7859 9560
0445 2172 3967 5116 6716 7880 9617
0782 2317 3975 5255 6839 7932 9806
0866 2408 3983 5286 6878 7999 9855
0867 2582 4376 5539 6897 8066 9963
1062 2603 4400 5596 7059 8489 9996
1297 2637 4405 5889 7117 8642
1346 2664 4546 5898 7139 8648
1525 2754 4553 5922 7384 8927
1724 2759 4592 6005 7406 8971
1735 2810 4594 6142 7578 9061

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 736694
2nd Prize Rs.7000/- 48400
3rd Prize Rs.3500/-
10416 24556 37980 38676 42803
50237 57140 59011 80143 92975
4th Prize Rs.200/-
1054 1635 1785 4872 6388 6455 6840
8173 8489 9076
5th Prize Rs.100/-
0485 0648 1300 2548 2820 3775 4668
5109 5364 7382
6th Prize Rs.50/-
0042 1238 2109 3678 4996 7204 8827
0108 1240 2222 3688 5210 7316 8901
0231 1314 2437 3699 5214 7409 8953
0339 1315 2509 3720 5653 7619 9342
0418 1418 2544 3812 5852 8041 9689
0419 1458 2565 3863 5930 8068 9719
0430 1484 2569 4266 5979 8071 9858
0583 1524 2594 4352 6026 8320 9926
0625 1696 2617 4447 6178 8408 9976
0724 1752 2826 4452 6198 8461 9998
0938 1866 3058 4501 6216 8520
0989 2050 3071 4662 6270 8625
1103 2058 3355 4748 6333 8732
1105 2081 3422 4793 6846 8771
1152 2106 3524 4910 7162 8789

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:14/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 532341
2nd Prize Rs.7000/- 98907
3rd Prize Rs.3500/-
17371 21651 32844 43234 54718
65313 65902 76433 87509 98104
4th Prize Rs.200/-
1333 1398 1496 2299 3377 3551 4059
4135 4698 5287
5th Prize Rs.100/-
0440 2082 2318 3403 4372 5795 7163
7416 7712 8926
6th Prize Rs.50/-
0013 1786 3503 4604 5836 6972 8784
0023 1976 3504 4714 5879 7015 8785
0037 2168 3516 4894 5981 7067 8807
0049 2230 3536 4940 6073 7106 8870
0050 2287 3645 5063 6144 7492 8960
0490 2582 3665 5142 6274 7558 9294
0500 2605 3737 5265 6326 7647 9527
0783 2996 3803 5273 6386 7757 9563
0793 3082 3864 5423 6452 7809 9575
0981 3199 3908 5455 6466 7865 9581
1238 3208 4091 5563 6516 8066
1264 3259 4149 5602 6546 8218
1559 3282 4255 5635 6719 8248
1750 3301 4264 5778 6746 8385
1759 3406 4601 5787 6861 8447

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 742825
2nd Prize Rs.7000/- 75944
3rd Prize Rs.3500/-
18758 29166 29984 31634 42433
53370 64390 64882 86633 97779
4th Prize Rs.200/-
1573 1913 2807 3013 3984 4769 6294
6691 6734 9127
5th Prize Rs.100/-
0325 2323 2501 3653 3675 3676 5721
9410 9836 9852
6th Prize Rs.50/-
0008 1618 2790 4183 5134 7049 8320
0038 1657 2817 4344 5388 7089 8361
0299 1685 2859 4360 5416 7191 8673
0582 1705 2989 4418 5537 7253 8926
0971 1853 3135 4522 5632 7354 9198
1003 1867 3181 4638 5726 7394 9214
1096 1897 3222 4685 5819 7591 9372
1177 1959 3254 4702 5892 7665 9620
1181 2052 3524 4790 5963 7679 9785
1321 2096 3583 4872 6102 7821 9833
1365 2244 3709 4934 6181 7870
1418 2367 3931 4983 6182 7946
1441 2677 4078 5039 6210 8121
1469 2762 4113 5071 6331 8246
1547 2765 4157 5124 6402 8275

శుక్రవారం హైదరాబాద్‌లో అంబేద్కర్ మహావిగ్రహావిష్కరణ దృశ్యం



## మనం ఇచ్చే ఘన నివాళి

≫ఈ వేడుకల్లో తెలంగాణ సిఎం కెసిఆర్, మంత్రులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బిఆర్ అంబేద్కర్ భారీ విగ్రహం ఏర్పాటు చేసినందుకు సిఎం కెసిఆర్ ముందుగా శుభాకాంక్షలు తెలుపుతున్నానని ప్రకాశ్ అంబేద్కర్ పేర్కొన్నారు. సమాజంలో మార్పు కోసం ఆయన భావజాలం ఎంతో అవసరమని తన ఆదర్శాలను పాటించడమే మనం అందరం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. స్వాతంత్ర్యం రాక ముందు ఆంగ్లేయులు భారతావనిని ఏ విధంగా దోచుకున్నారో గ్రహించి... 1923లోనే రూపాయి సమస్యపై ఒక పరిశోధన పత్రాన్ని రాశారని కొనియాడారు. అంటరాని తనాన్ని పారద్రోలడానికి బిఆర్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని అంబేద్కర్ వివరించారు. నవ భారతంలో కొన్ని అతిచిన్న కులాలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు. ఆర్థిక దుర్భలత్వంపై పోరాడేందుకు ఇక్కడి సిఎం కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే రాజ్యాంగ నిర్మాత ఆశయాలను కూడా కెసిఆర్ ముందుకు తీసుకెళుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

**హైదరాబాద్ గురించి ఆనాడే చెప్పిన రాజ్యాంగ రూపశిల్పి:** చిన్న రాష్ట్రాల ప్రతిపాదనకు ముందుగా అంబేద్కర్ మద్దతి ఇచ్చారని ఆయన మనువడు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని, ఆయన ప్రాణ త్యాగం చేసేవరకు సమస్య పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం కూడా ఎంతో పోరాటం జరిగిందని పేర్కొన్నారు. రూపాయి బలోపేతం... దాని ఆవశ్యకతను ఆనాడే అంబేద్కర్ నొక్కి చెప్పారని తెలియజేశారు. దేశానికి రక్షణ సమస్య వస్తే మరో రాజధాని అవసరమని అందుకు హైదరాబాద్‌నే సరైందని చెప్పారని పేర్కొన్నారు. ఎందుకటే పాక్, చైనా నుంచి భాగ్యనగరం ఎంతో దూరంలో ఉందని భావించి... ఆనాడే ఎంతో దూరదృష్టితో ఆలోచించారని తెలిపారు.

**తెలంగాణ దేశానికి కొత్త దారి చూపింది:** ప్రస్తుతం దేశంలో జాతీయ నాయకులు కరువయ్యారని, వాజ్‌పేయి వంటి జాతీయ నాయకులు కనిపించట్లేదని ఆవేదన చెందారు. అభివృద్ధిలో తెలంగాణ దేశానికి కొత్తదారి చూపించిందన్నారు. జాతి,ధర్మాలకు అతీతంగా రాజకీయాలు ఉండాలని బిఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ కోరారు. దళితబంధును ప్రారంభించినందుకు సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు, ఆర్థిక దుర్భలత్వంపై ఎలా పోరాడాలో దేశానికి ఒక మార్గం చూపారని తెలిపారు. పేదరిక నిర్మూలన కోసం ఉద్దేశించిన ఈ కార్యక్రమం కొత్త దిశ చూపిందన్నారు. అంబేద్కర్ జయంతి రోజు ఆయన ఆర్థిక అశయాలను ముందుకు తీసుకెళ్తున్నందుకు కెసిఆర్‌కు మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## విద్యుదాఘాతానికి నలుగురు మృతి పలువురికి తీవ్రగాయాలు

**పెద్దతిప్ప సముద్రం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** బంధుమిత్రుతో సుఖ సంతోషాలతో ఓ శుభకార్యం జరుగుతున్న తరుణంలో శుభకార్యానికి వచ్చిన వారు ఒక్కసారిగా దు:ఖసాగరంలో మునిగిపోయారు. విద్యుత్ ఘాతకానికి నలుగురు చనిపోగా పలువురు తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రులలకు తరలించారు. ఈ విషాద సంఘటన అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పెద్ద తిప్ప సముద్రం మండలంలోని సంపతి కోట గ్రామ పంచాయతీకి చెందిన కానుకమాకులపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం పీటియం మండలంలోని కానుక మాకులపల్లె గ్రామంలో గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన బంధువులు కార్యక్రమం అనంతరం అక్కడికి చేరిన బంధువులంతా సంతోషంతో కలసి భోజనం తినడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఒక్కసారిగా గాలి జోరుగా విచడంతో ఇంటి ముందు ఏర్పాటు చేసిన షేమియా షెడ్ పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడడంతో ఆ ప్రాంతమంతా విద్యుత్ ప్రవహించడంతో ప్రమాదం ప్రవహించి పలువురు మృతి చెందగా మరికొంత మందికి తీవ్ర గాయాలయ్యాయి.

మృతి చెందిన వారిలలో బి. కొత్తకోట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెం దిన లక్ష్మమ్మ (70), విజయ ప్రశాంత్ (25) ఇద్దరూ అక్కడిక్కడే మృతి చెందారు. వడిగల వారి పల్లెకు చెందిన లక్ష్మణ (53), బి. కొత్తకోటలో ప్రియా మ్యూజికల్స్ షాప్ యజమానిని బి. కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు, శాంతి కుమారి (38) పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నాటక బట్లపల్లి ఆసుపత్రికి తరలించి చికిత్స పోందుతూ మృతి చెందింది. ఈ సంఘటనా స్థలానికి డిఎస్పీ కేశప్ప చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీసి స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. మధు రామ చంద్రుడు తెలిపారు.

## వారం - వర్జ్యం

15-4-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కారి అశ్వని
దశమి రా.07-24; శ్రవణం ఉ.06-26
తదుపరి ధనిష్ఠ తె.04-47
వర్జ్యం ఉ.10-09 ల 1-38
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** ఉద్యోగులకు స్థాన చలనం. కుటుంబంలో కలతలకు అవకాశం.

**సింహం:** మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** సామాన్య ధన లాభం. అకారణ మంగా మానసికంగా ఆందోళన చెందుతారు.

**తుల:** ఆర్థికంగా బాగుంటుంది. ఉత్సా హంగా గడుస్తుంది.

**వృశ్చికం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** బంధు, మిత్రులతో స్వల్ప మనస్పర్థలకు అవకాశాలున్నాయి.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కుంభం:** రుణాలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మీనం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు. చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

15-04Pg3exHMNWJQEP:Layout 1 4/15/23 12:28 AM Page 1



# అంబేద్కర్ అత్యుత్తమ ప్రజాస్వామ్య వ్యవస్థ రూపశిల్పి

## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



శుక్రవారం అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఏప్రిల్ 14,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగరచనను చేయడంతో పాటుగా, అత్యుత్తమ ప్రజాస్వామ్యవ్యవస్థకు రూపశిల్పిగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆధునీక ప్రపంచ చరిత్ర లో చిరస్థాయిగా నిలిచివుంటారని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ శ్లాఘించారు. అంబేద్కర్ దళిత, బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడేమే కాకుండా, వారిని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలపడటానికి చక్కటి ప్రణాళికతో రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. విజయవాడలో శుక్రవారం రాజభవన్‌లోని దర్బార్ హాలులో అంబేద్కర్ 132వజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆయన సతీమణి సమీరా నజీర్‌లు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ సామాజిక వ్యవస్థలో ఉన్న అసమానతలకు వ్యతిరేకంగా తన వాణిని విన్పించడమే కాకుండా, బలమైన ఉద్యమ నిర్మాణాన్ని అంబేద్కర్ చేసారన్నారు. ఆయన మంచి విద్యావేత్తగా, రాజకీయవేత్తగా, న్యాయవాదిగా, సామాజిక సంస్కర్తగా ఆయన అనితర సాధ్యమైన ప్రతిభను కన్పరిచారన్నారు.

భావ ప్రకటనా స్వేచ్ఛను ఆయన రాజ్యాంగపరంగాఅన్నిసామాజికవర్గాలకు కల్పించారన్నారు. పౌరులందరికి సమాన చట్ట రక్షణను కల్పిం చారన్నారు. అణగారిన సామాజిక వర్గాలు ఎదుర్కొంటున్నఅన్యాయం. వివక్ష, అసమానతలలకు వ్యతిరేకంగా అంబేద్కర్ తన గళం విన్పించారన్నారు. ఆయన రాజ్యాంగపరంగా ప్రజలందరికి వ్యవస్థలో సమానహక్కులు కల్పించారన్నారు. ప్రశ్నించే అవకాశాన్ని కల్పించారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో అసమానతలకు తావులేని మంచి వ్యవస్థను నిర్మించే దిశలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని గౌరవిం చాలన్నారు.

# కులరహిత సమాజమే అంబేద్కర్ ఆశయం

## మంత్రులు మేరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రులు నాగార్జున,సురేష్ తదితరులు

**విజయవాడ, ఏప్రిల్14, ప్రభాతవార్త ప్రతినిధి:** కులరహిత సమాజం కోసమే బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని ఏపీ సీఎం సాంఘిక సంక్షేమశాఖమంత్రి మెరుగ నాగార్జున, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారన్నారు. రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు. అందరికి సమాన అవకాశాలు, హక్కులు కల్పించేందుకు బాబా సాహెబ్‌ను స్పూర్తి దాయకంగా సంక్షేమాన్ని సీఎం జగన్ అమలు చేస్తున్నారు.. ఆయన ఆశించిన పేదరిక నిర్మూలన అంతిమ లక్ష్యంగా సీఎం జగన్ నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దేశంలోని ఎక్కడాలేని రీతిలో సంక్షేమ పథకాలు ఏపీ సీఎం జగన్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. భారతరత్న బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శ్రీతుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం సమీపంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రులు నాగార్జున, ఆదిమూలపు సురేష్, వైకాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంఎల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మల్లది విష్ణువర్ధన్, ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ సలహాదారులు జుపూడి ప్రభాకరరావు, మాదిగ సంక్షేమ సంస్థ అధ్యక్షుడు కొమ్మూరి కనకారావు, కవి రచయిత కత్తి పద్మారావు, విజయవాడ నగర మేయర్ తది తరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాక్షేత్రంలో జరిగిన అంబేద్కర్ జయంతి సభలో మంత్రులు నాగార్జున, సురేష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నిలిచిందన్నారు. ఆ రాజ్యాంగం ఇచ్చిన శక్తితో సీఎం జగన్ ఆధ్వర్యంలోని తమ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందన్నారు. విద్యా, వైద్యం, ఆర్థిక చేయూతను అందిస్తోందన్నారు. మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కత్తి పద్మారావు రచనలకు ప్రోత్సహంగా రూ. లక్షను మంత్రులు నాగార్జున, ఆదిమూలపు సురేష్ అందించారు. పలు కార్పొరేషన్ల చైర్మన్లు వద్దాది మధుసూధనరావు, పి. గౌతమ్‌రెడ్డి, తోలేటి శ్రీకాంత్, కూరపాటి గీతాంజలిదేవి, బండి శివశక్తి పుణ్యశీల, అడపా శేషగిరి, టి. జమల పూర్ణమ్మ, సంపత్ విజాత, విజయవాడ నగర డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతూ శైలజారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, డైరెక్టర్ హర్షవర్ధన్, ఎన్టీఆర జిల్లా కలెక్టరు ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశ గమనాన్నే మార్చిన గొప్ప వ్యక్తి అంబేద్కర్

## సంస్థకు మంచిపేరు తెచ్చేలా అంబేద్కర్ బాటలో పయనిద్దాం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** విదేశాలకు వెళ్ళి సంపాదించిన జ్ఞానంతో దేశ గమనాన్నే మార్చిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చెప్పారు. అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త, రాజకీయనాయకుడు, పోరాట యోధుడని కొనియాడారు. టిటిడి ఉద్యోగులు అంబేద్కర్ చూపిన మార్గంలో మరింత కష్టపడి పనిచేసి సంస్థకు మంచిపేరు తేవాలని ఇఒ పిలుపునిచ్చారు. డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతిని మహతి కళాక్షేత్రంలో టిటిడి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రతికూలపరిస్థితులకు భయపడి వెనుకడుగు వేయకుండా వాటిని తనకు అనుకూలంగా మార్చుకుని అనుకున్నది సాధించిన డాక్టర్ అంబేద్కర్ పట్టుదల అందరికీ ఆచరణీయమని ఆయన కొనియాడారు. ఆర్థిక సమస్యలు, అడుగడుగునా అంటరానితనం, కుల వివక్ష ఎదుర్కొన్న అంబేద్కర్ వీటికి భయపడి లక్ష్యసాధన నుండి పారిపోలేదని చెప్పారు. అంబేద్కర్ పట్టుదల ప్రతి ఒక్కరూ ఆచరణీయమన్నారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం మాట్లాడుతూ దేశంలో నేడు అన్ని వ్యవస్థలు క్రమపద్ధతిలో నడుస్తున్నాయంటే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమన్నారు. గత నాలుగేళ్ళుగా టిటిడిలో గతంలో ఎన్నడూలేని విధంగా ఛైర్మన్, ఇఒ ఉద్యోగుల సమస్యలను మానవతాదృక్పదయంతో పరిష్కరిస్తున్నారని అన్నారు. భారత్ ఆధార్ ప్రాజెక్టు మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ పిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ భారత ప్రజలను ఛాందసవాదులుగా ,మూర్ఖులుగా ,బానసిలుగా బతకవద్దని అంబేద్కర్ సూచించారని తెలిపారు. చదువు ద్వారానే జ్ఞానం లభిస్తుందని, తద్వారా హక్కులు సాధించుకోవచ్చని ఆయన బలంగా నమ్మారన్నారు. ఈ కారణంగానే పలు అంశాల్లో ఆయన పిహెచ్‌డిలు చేశారని చెప్పారు. వీరు మూడేళ్ళ వ్యవధిలో అర్థశాస్త్రం, న్యాయశాస్త్రంలో పిహెచ్‌డిలు పొందడం గొప్ప విషయమన్నారు. కొలంబియా వర్సిటీలో ఉన్న సమయంలో ప్రాచీన భారత వాణిజ్యం లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఉన్న సమయంలో ది ప్రాబ్లం ఆఫ్ రూపీ ఇట్ ఆరిజన్ సొల్యూషన్ అనే గ్రంధాలు రచించారని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఎస్వీయూనివర్సిటీ విశ్రాంత ఉపకులపతి ,పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, యోగి వేమన యూనివర్సిటీ అధ్యాపకురాలు ఆచార్య వినోదిని, విజయవాడకుచెందిన సుప్రసిద్ద విమర్శకులు జి. లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ సాంఘిక ప్రజాస్వామ్యంతోనే రాజకీయ ప్రజాస్వామ్యం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా గుంటూరుకు చెందిన ప్రజాకవి డాక్టర్ జైబీమ్ బాలకృస్, ఉదయ్ బృందం అంబేద్కర్ పై ఆలపించిన గీతం సభను ఉర్రూతలూగించింది. టిటిడిలో విధులు నిర్వహిస్తున్న 45మంది ఉద్యో గులకు కమ్యూనల్ అవార్డులు అందజేశారు. వీరికి ఐదుగ్రాముల వెండి డాలర్, అంబేద్కర్ చిత్రపటం అందజేశారు. డిప్యూటీ ఇఒలు వెంకటయ్య, దేవేంద్రబాబు, సుబ్రమణ్యం, ఎఇఒలు ఎస్. మణి, నిర్మల, సత్రేనాయక్, ముని రత్నం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఇఒ భాస్కర్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒలు గోవిందరాజన్, ఆనం దరాజు, స్నేహలత, నాగరత్న, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు మార్గదర్శకమైన రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేద్కర్

## ఆర్టీసీ హౌస్‌లో ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి

### ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆర్టీసీ హౌస్‌లో అంబేద్కర్ చిత్రపటానికి ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు మరియు సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎండి తిరుమలరావు మాట్లాడుతూ భావి తరాలకు మార్గదర్శకమైన రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. ముఖ్యంగా ప్రతి ఒక వ్యక్తికి ఓటు అనే గొప్ప ఆయుధాన్ని అందించారని, స్వేచ్ఛ, సమానత్వం కోసం పరితపించిన మహోన్నతుడు అంబేద్కర్ అని కీర్తించారు. ప్రపంచ దేశాల్లో మన రాజ్యాంగానికి చాలా ప్రాముఖ్యత ఉన్నదన్నారు. దేశానికి దిశానిర్దేశం చేసిన ఘనత అంబేద్కర్‌దే అన్నారు. విద్య యొక్క గొప్పతనం తెలుసుకుని అక్షరాన్ని ఆయుధంగా మార్చుకుని, రెండు సంవత్సరాల పాటు ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని రచించడం, అది ప్రపంచ దేశాలకు సైతం స్ఫూర్తిగా నిలవడం, అటువంటి మహానుభావుడైన అంబేద్కర్ మన దేశంలో జన్మించడం నిజంగా మనందరికీ గర్వకారణమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సామాజి కంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతమవ్వాలని, అందరికీ ప్రాథమిక హక్కులు కల్పించాలని, వివక్ష లేకుండా సమన్యాయం జరగాలనే ముఖ్య ఉద్దేశంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. భవిష్యత్ తరాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ గొప్పతనానికి నిదర్శనంగా రాష్ట్ర ప్రభుత్వం కోనసీమ జిల్లాకు ఆయన పేరు పెట్టడం జరిగిందన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్ళడం, ఆ విధంగా నడుచుకోవడమే మహనీ యులకు మనం ఇచ్చే నిజమైన నివాళని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు అన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఏ) ఏ.కోటేశ్వరరావు, హెడ్డాఫీస్. పి.ఓ (హెచ్.ఆర్.డి) శ్రీమతి మాణిక్యం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇ) పి.కృష్ణమోహన్, ఎ.డి.(విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ) శ్రీమతి శోభామంజరి, సిటిఎం నాగేం ద్రప్రసాదు, సి.ఇ.ఐటి వి.సుధాకర్, వివిధ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# మార్కెటింగ్ కొనుగోళ్లకు ప్రాధాన్యత!

## అన్నమయ్యకాలిబాట మార్గం అభివృద్ధికి అడుగులు

### నేడు టిటిడి బోర్డు సమావేశం

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సమావేశం శనివారం ఉదయం తిరుమలలోని అన్నమయ్యభవనంలో జరగనుంది. ఈ సమావేశంలో కీలకంగా పలు అంశాలతో బాటు మార్కెటింగ్ కొనుగోళ్ళు, అన్నమయ్యకాలిబాట మార్గం అభివృద్ధికి అడుగులు, ఉద్యోగుల నగదు రహిత వైద్యసాయం పెంపు, ఉద్యోగుల ఇళ్ళస్థలాలు సమస్యపై చర్చించి నిర్ణయాలు తీసుకునే దిశగా చూడనున్నారు. పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పనులు, మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు, అలాగే నవీముంబైలోని ఉల్వేలో వెంకన్న ఆలయ నిర్మాణానికి భూమిపూజ, వకుళమాత ఆలయం వరకు రోడ్డునిర్మాణం తదితర అంశాలు చర్చకు రానున్నాయి.

# తెలుగురాష్ట్రాల్లోని 59 ఆలయాల్లో ప్రతి పౌర్ణమికి సత్యనారాయణస్వామి వ్రతం

## ఆదర్శగురుకుల విద్యపునఃప్రారంభం

### ఉత్తరభారతదేశంలోనూ వేదవిశ్వవిద్యాలయం సేవలు

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా నేటి యువతకు, ప్రజలకు భగవంతుని ఖ్యాతి మరింత ఇనుమడింపజేసేలా, తెలుగురాష్ట్రాల్లోని 59 ముఖ్యమైన ఆలయాల్లో ప్రతినెలా



పౌర్ణమిరోజు సత్యనారాయణస్వామివ్రతం చేయాలని నిర్ణయించారు. వేదవిశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, హిందూ ధర్మప్రచారపరిషత్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం శుక్రవారం సాయంత్రం పద్మావతి విశ్రాంతి భవనంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యుజిసి గుర్తింపు ఉన్న ఏకైక వేదవిశ్వవిద్యాలయం శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయమన్నారు. ఈ వేద విశ్వవిద్యాలయం సేవలు ఉత్తరభారత దేశంలోనూ విస్తరించాలని నిర్ణయించినట్లు ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈనెల 28న వేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవం నిర్వహించనున్నారు. రుషికేశ్‌లో వేదవిద్యాలయం సేవలుప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటికే ఉన్న వేదపాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించామన్నారు. వేదవర్సిటీలో పురాణప్రవచనం, యోగ, ధ్యానం అంశాల్లో ప్రత్యేకంగా సర్టిఫికెట్ కోర్సులుప్రారంభించాలని నిర్ణయించామని సుబ్బారెడ్డి వివరించారు. కరోనా కారణంగా వర్సిటీలో నిలచిపోయిన ఆదర్శ గురుకుల విద్యను పునఃప్రారంభించనున్నామన్నారు. టిటిడి ఉద్యోగులలాగా వేదిక్‌వర్సిటీ శాశ్వత ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ అమలుచేయనున్నట్లు చెప్పారు. ఈ విద్యాసంవత్సరంలో 40మంది విద్యార్థులకు పిహెచ్‌డి ప్రవేశాలు కల్పించడానికి అనుమతించామన్నారు. ఈ సమావేశంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, టిటిడి బోర్డు సభ్యులు రాములు, మల్లేశ్వరి, వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామింగ్ అధికారి రాజగోపాల్, డిఇఒ భాస్కర్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి ,డిపిపి కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జగన్‌పై దాడి నా సొంత ఆలోచనే: నిందితుడు శ్రీనివాసరావు

## కోడికత్తి కేసులో సంచలన విషయాలు వెల్లడించిన ఎన్ఐఎ, జరిగిన దానికి సిఎం జగన్, నా తల్లిదండ్రులకు క్షమాపణ చెబుతున్నా



సీఎం జగన్‌పై విశాఖలో దాడిచేసిన నిందితుడు శ్రీను, పక్కన దాడి ఘటనలో గాయపడిన సీఎం జగన్(ఫైల్)

**విజయవాడ,ఏప్రిల్14, ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ విపక్షనేతగా ఉన్న సందర్భంలో ఆయ నపై కోడికత్తితో హత్యాయత్నం కేసులో సంచలన విషయాలు ఎన్ఐఏ వెల్లడించింది. ఈ కేసులో తప్పుగా ఆలోచించి, జగన్‌పై కోడికత్తితో దాడి చేసానని, ఇందుకు ఆయనకు, తన తల్లి దండ్రులకు క్షమాపణ చేబుతున్నానని నిందితుడు జనిపల్లి శ్రీనివాసరావు ఇచ్చిన వాంగ్మూలాన్ని ఎన్ఐఏ కోర్టుకు దాఖలు చేసిన కౌంటర్ ఫైల్‌కు జతపర్చింది. జగన్‌పై కోడికత్తితో హత్యాయత్నం కేసులో కుట్ర కోణం లేదని నిన్నవిచారణ సంస్థ ఎన్ఐఏ స్పష్టం చేసింది. ఈ కేసులో కుట్రను వెలికి తీసేలా దర్యాప్తు చేయాలంటూ ముఖ్య మంత్రి జగన్ విజయవాడ ఎన్ఐఏ కోర్టులో పిటిషన్లు దాఖలు చేసారు. వీటిపై ఎన్ఐఏ కౌంటర్ వేస్తూ సీఎం జగన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కోర్టును కోరింది. విచారణ సమయంలో నిందితుడు శ్రీని వాసరావు చెప్పిన వివరాలను కూడా కోర్టుకు అందజేసింది. విచారణలో శ్రీనివాసరావు జగన్ అంటే తనకు చాలా ఇష్టమని స్పష్టం చేసాడు. జగన్ అధికారంలోకి రావాలని కోరుకున్నానన్నాడు. మీడియా ద్వారా జగన్‌కు సానుభూతి వచ్చేందుకే కోడికత్తితో దాడి చేసానని పేర్కొన్నాడు. జగన్‌ను పొడిచిన కోడికత్తిని రెండు సార్లు స్టెరిలైజ్ చేసానని తెలిపాడు. ఎయిర్‌పోర్టులో జగన్‌కు టీ ఇచ్చేం దుకు వెళ్ళానన్నాడు. మీరు 160 సీట్లుతో గెలుస్తారని ఆయనకు చెప్పానన్నాడు. దానికి ఆయన చిరునవ్వు నవ్వారన్నారు. జగన్‌ను పొడిచిన వెంటనే వైకాంగ్రెస్‌పార్టీ వాళ్ళు నన్ను బాగా కొట్టారన్నారు. పోలీసులు వారి బారి నుంచి నన్నుకాపాడి ఒక గదిలో బంధించారన్నాడు. ఆ తరువాత నన్ను పోలీసులు స్టేషన్‌కు తీసుకుని వెళ్ళారన్నాడు. విచారణ సందర్భంలో ఏపీ పోలీసులు నన్ను బాగా కొట్టారన్నాడు. నా సొంత ఆలోచన మేరకే జగన్‌పై దాడి చేసానని తాను తెలిపినట్లు నిందితుడు శ్రీనివాసరావు తన వాంగ్మూలంలో పేర్కొన్నాడు, ఒక పార్టీకి అనుకూలరీతిలోను, వ్యతిరేక రీతిలో చెప్పాలని పోలీసులు నాపై ఒత్తిడి తీసుకురాలేదన్నాడు. అందు వలనే జడ్జి వద్ద పోలీసులపై తాను ఒక్క ఆరోపణ కుడా చేయలేదని స్పష్టం చేసాడు, జగన్ అధికారంలోకి వస్తే ప్రజలు సమస్యలు తీరుతాయని భావించినట్లు తెలిపాడు, జగన్‌కు, నా తల్లిదండ్రులకు క్షమాణలు చెపుతున్నాడన్నాడు. ఇదే అంశంపై జైలులో ఉండగా 24 పుస్తకం రాసానన్నారు. అయితే పోలీసులు పుస్తకాన్ని జైలుల్లోనే లాగేసుకున్నారన్నాడు. శ్రీనివాసరావు వాంగ్మూలాన్ని రాత పూర్వకంగాను, రికార్డు చేసిన ఆధారాన్ని ఎన్ఐఏ కోర్టుకు అప్పగించింది.

# అంతరిక్ష కేంద్రంలో అంబేద్కర్‌కి నివాళి

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక బ్రహ్మప్రకాష్ హాలులో జరిగిన కార్యక్రమంలో పలువురు షార్ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జాతికి చేసిన సేవలను కొనియాడారు. అధికారికంగా శ్రీహరికోటలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఎఎంసి మెంబర్లు, అసోసియేట్ డైరెక్టర్ ఆర్.వెంకట్రామన్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు ఆర్.సెంథిల్ కుమార్, జి.రమేష్‌బాబు, సయ్యద్ హమీద్, ఎస్.ముత్తుచెలియన్, ఎస్. సునీల్, సిజిఎం ఎస్.శంకరన్, హెడ్ పిజిఎ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. షార్‌లోనిపలుచోట్ల అంబేద్కర్‌జయంతిని ఘనంగా నిర్వహించారు. పలువురు ఉద్యోగసంఘాల నాయకులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న గోపీకృష్ణ

# ఊరి బాగుకోసమే సచివాలయ వ్యవస్థ

## సంక్షేమంలో తండ్రిని మించిన తనయుడు జగన్

### రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ

### పల్లెగండ్రేడు సచివాలయ భవనం ప్రారంభం

**విజయనగరం (గుర్ల), ఏప్రిల్14 ప్రభాతవార్త :** ఊరి బాగు కోసం, ప్రజలందరికీ మేలు చేయడం కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహనరెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సంక్షేమంలో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి తండ్రిని మించిన తనయుడని కొనియాడారు. గుర్ల మండలం పల్లె గండ్రేడు గ్రామం వద్ద సుమారు రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి బొత్స మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో ప్రజలకు సేవలు అందించేందుకు ఒకరో ఇద్దరో ప్రభుత్వ సిబ్బంది ఉండేవారని, కాని ఇప్పుడు సచివాలయ వ్యవస్థ ద్వారా అత్యున్నత విద్యార్హతలతో కూడిన పదిమంది సచివాలయ కార్యదర్శులు అందుబాటులోకి వచ్చారన్నారు. అభివృద్ధి, ఆరోగ్యం, సంక్షేమాన్ని ప్రజలకు అందించడం, ప్రభుత్వ సేవలను ప్రజలముంగిటకే చేర్చడం వీరి విధులని పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని అమలు చేయడం, సంక్షేమ కార్యక్రమాల ద్వారా, ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి కొత్త చరిత్ర సృష్టించారని, ఆయన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని మించిన తనయుడని అనిపించుకున్నారని పేర్కొన్నారు. తండ్రి కంటే కొడుకు పాలన ప్రజలకు రెట్టింపు ధైర్యాన్ని ఇచ్చిందని కొనియాడారు. అవినీతి, లంచగొండితనం లేని ఆదర్శ పాలనను అందిస్తూ, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తున్నారన్నారు. పేదల ఆకలితో రాజకీయాలు చేయబోమని, అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా పథకాలను అందిస్తున్నామన్నారు. గ్రామంలో సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తామని, రాజులపేట వరకు రోడ్డు, ఎస్సి కాలనీలో సిసి రోడ్లను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. ఒక్క పల్లె గండ్రేడు గ్రామంలోనే గత నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సుమారు రూ.8.5 కోట్లను అందజేశామని చెప్పారు. గ్రామానికి సాగునీరు అందించామని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. గతానికీ, ఇప్పటి ప్రభుత్వానికి తేడా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహనరెడ్డి రాష్ట్రానికి ఆశాదీపమని, ఆయనకు ప్రజలంతా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతోందన్నారు.



శుక్రవారం గండ్రేడు గ్రామం వద్ద సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ తదితరులు

అర్హులందరికీ పథకాలు అందిస్తున్నా మని చెప్పారు. చేయూత, ఆశరా, అమ్మఒడి, విద్యాకా నుక, విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలను వివరించారు. విజయనగరంలో ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మిస్తున్నారని, దీనివల్ల ఆధునిక వైద్య సేవలు జిల్లాలోనే అందుబాటులోకి వస్తాయని చెప్పారు. త్వరలో భోగాపురం విమానాశ్రయానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. ఒకవైపు సంక్షేమంతోపాటు, మరోవైపు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. గ్రామంలో నాలుగు విద్యుత్ స్థంభాలు, త్రాగు నీటి బోరు నిర్మాణానికి ఎంపీ నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి శీర అప్పలనాయుడు, ఎంపిపి పొట్నూరు ప్రమీల, జెడ్పి సిఇఒ ఎం. అశోక్‌కుమార్, డిఎల్‌డిఒ లక్ష్మణరావు, ఆర్‌డిఒ ఎం.వి. సూర్యకళ, కె.వి.సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే ఆలోచన లేదు

## మాజీ మంత్రి డి.ఎల్. రవీంద్రారెడ్డి



**ఖాజీపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బల హీన వర్గా ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అం బేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఖా జీపేట మండల కేంద్రమైన స్థానిక అంబేద్కర సర్కిల్ నందుగల అంబేద్కర్ విగ్రహా నికి డి.ఎల్.రవీంద్రారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం ఆయన తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారత రాజ్యాంగం నడవలే దని భారతి రాజ్యాంగం నడుస్తున్నదని గతంలో ప్రశాంత్ కిషోర్ సలహాతో కోడి కత్తి కేసు, వివేకానందరెడ్డి మర్డర్ కేసులతో ప్రజల్లో సానుభూమి సంపాదించుకొని జగన్ ముఖ్యమంత్రి పదవి పొందారని ఇప్పుడు మరలా ప్రశాంత్ కిషోర్ సలహా మేరకు వై.ఎస్. కుటుంబంలోని తన తల్లిని చెల్లిలని కూడా అధికారం కోసం చంపడానికి వెనుకాడడని డి.ఎల్ అన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నకు సమా ధానంగా మైదుకూరులో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసే ఆలోచన లేదన్నారు. తెలుగుదేశం కాని ఇటు జనసేనగాని గెలిచే వారికే టికెట్లు ఇవ్వాలని డి.ఎల్. అన్నారు. కార్యక్రమంలో డిటి మురళీ మోహన్ రెడ్డి, న్యాయవాది పి.వి.నారా యణ రెడ్డి, డి.ఎల్.అనుచరులు పాల్గొన్నారు.

15-4Pg4 :Layout 1 4/15/23 12:29 AM Page 1



వార్త


ప్రతీకార చర్యతో ప్రజ్వరిల్లే వారి గాయాలు ఎప్పుడూ మండుతూనే ఉంటాయి.

-ఫ్రాన్సిస్ బేకన్

# విద్యార్థుల జీవితాలతో వ్యాపారాలొద్దు!

గంటె బరువైతే వంట బాగావస్తుందా? మోత బరువుతప్ప. అందరికి నాణ్యమైన విద్యాబోధన సౌకర్యం కల్పించేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాదికోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. వివిధ పథకాల పేరుతో దేశవ్యాప్తంగా లక్షలాది కోట్లు గుమ్మరించారు. కానీ ప్రకటనలు ఇచ్చే విషయంలో పథకాలు ప్రవేశపెట్టే దాంట్లో ఉన్న ఉత్సాహం ఆచరణలో కన్పించడంలేదు. ప్రధానంగా మితిమీరిన నిర్లక్ష్యం, అంతకుమించిన అవినీతి వల్లనే ఆశించిన ఫలితాలు రావడం లేదు. అసలు విద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందిన తర్వాత పరిస్థితి మరింతగా దిగజారిపోయింది. దీనికితోడు ఇతర రంగాల్లాగానే కొందరు రాజకీయ నాయకులు ఈ విద్యావ్యాపారంలో ప్రవేశించడంతో పరిస్థితి అదుపుతప్పింది. తెలుగు రాష్ట్రాల్లోనేకాదు దేశవ్యాప్తంగా పరిస్థితి ఇలాగానే ఉంది. ఎంతో మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతటి మానసిక ఒత్తిడికి గురవుతున్నారో వర్ణించలేం. ముఖ్యంగా ఇంటర్మీడియేట్ కోర్సు ఎంతో కీలకమైంది. ఉన్నత విద్యకు పునాది వంటిది. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలుపడే కీలక దశ అదే. అందుకే ఆ స్థాయిలో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువు చెప్పించేందుకు తలతాకట్టు పెట్టి లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా ఇళ్లుఒళ్లు పట్టించుకోకుండా తపస్సు మాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడి చదువుతున్నారు. శక్తికి మించిన శ్రమ చేస్తున్నారు. ఈచదువుల కోసమే ఆరోగ్యాన్ని కూడా పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరో ఉన్నారు. ఈ పోటీలో కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా, ఇంటర్ విద్య బోధనను పరీక్షల నిర్వహణను పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారుల నిర్వాకంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రభుత్వరంగంలో నడుస్తున్న జూనియర్ కళాశాలల్లో విద్యాప్రమాణాలు రోజురోజుకు పడిపోతున్నాయి. ప్రభుత్వరంగంలో ప్రమాణాలు ఏస్థాయిలో పడిపోతున్నాయో అంతకురెట్టింపు స్థాయిలో ప్రైవేట్ రంగం నాణ్యత పెంచినట్లు రకరకాల విన్యాసాలతో నమ్మించి, కోట్లాది రూపాయలు సొమ్ముచేసుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో వేలాది అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్న కాలేజీలు మరికొన్ని ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో ఏర్పడిన అవినాభావ సంబంధమో మరే కారణమోకానీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కళాశాలలను ఒక వ్యూహం ప్రకారం దెబ్బతీస్తున్నారనే భావన కలిగేలా పరిస్థితి దర్శనమిస్తున్నది. పాలకుల చేతకానితనాన్ని చాటుతూ ఇంటర్మీడియేట్ స్థాయిలోనే విద్యావ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్ధిలుతున్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిశీలించినా దాదాపు ఇరవైవేల కోట్లకుపైగా చేరుకున్నట్లు అంచనా. ఈనాడు అన్ని వ్యాపారాల్లో కల్లా విద్యావ్యాపారం అనూహ్యమైన లాభాలు తెచ్చిపెడుతున్నది. కొన్ని కార్పొరేట్ యాజమాన్యాలు అయితే ప్రభుత్వాన్ని శాసించే స్థాయికి ఎదిగిపోయాయి. ప్రభుత్వ ఆదేశాలు తమని ఏమీచేయలేవనే ధీమా కొందరు ప్రైవేట్ యాజమాన్యాలకు పెరిగిపోయింది. నిర్దిష్టమైన ఫీజులు వసూలు చేయాలనే ప్రభుత్వ ఉత్తర్వులను అధికశాతం యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. కళాశాలల్లో ఉండాల్సిన క్రీడామైదానాలు, సైన్సు ల్యాబ్‌లు, లైబ్రరీలు మరుగుదొడ్లు,సరిపడ వెలుతురు, గాలివుండేలా నిబంధనలను రూపొందించి, వీటిని పాటించేవారికే అనుతులు ఇవ్వాలని చట్టం స్పష్టంగా చెబుతున్నా పట్టించుకోవడం లేదు. ఆటస్థలాలు సంగతి దేవుడెరుగు. కాలుమోపడానికి ఖాళీస్థలం కూడా లేని కళాశాలలు ఎన్నోఉన్నాయి. అసలు అనుమతిలేకుండా నడుస్తున్న కాలేజీలు కూడా ఉన్నాయంటే అధికారయంత్రాంగం ఏమేరకు సమర్థవంతంగా పర్యవేక్షణ చేస్తున్నదో అర్థమవుతున్నది. చివరి నిమిషంలో ఆ విద్యార్థులను మరో గుర్తింపు కలిగిన కాలేజీ పేరుపై పరీక్షలు రాసేందుకు అనుమతిస్తున్నారు. వీటిని నిరోధించడానికి నెలనెలా వేలాది రూపాయలు ప్రజాధనాన్ని జీతభత్యాల రూపేణ తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఎందుకు చేతులుకట్టుకొని కూర్చుంటున్నారో అర్థం కాకపోవడానికి అదేమి బ్రహ్మరహస్యంకాదు. ఇక పరీక్షల నిర్వహణలో లోపాల గూర్చి ఎంత తక్కువగా చర్చించితే అంత మంచిదేమో. ఎంసెట్ పరీక్షాపత్రాలు ఇన్నేళ్లుగా ఒక్కసారి కూడా తప్పులు లేకుండా ఇవ్వలేకపోయారంటే అర్థం చేసుకోవచ్చు. చాలావిషయాలు బయటకు పొక్కనివ్వడం లేదు. ఒకవేళ తెలుసుకున్నా ఆధారాలు దొరకకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తమ చేతికి మట్టి అంటకుండా పక్కమనిషికి కూడా అనుమానం రాకుండా రహస్యంగా పనిచేసి పెట్టడంలో కొందరు అధికారులు ఆరితేరిపోయారు. కాలేజీలను విద్యార్థులతోసహా అమ్మకాలకు పెడుతున్నారంటే పరిస్థితి ఏస్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. చదివే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. అందరూ ఇలా చేస్తున్నారని చెప్పడం లేదు. వారిలో కూడా కొందరు ఇప్పటికీ విద్యాబోధనే పరమావధిగా భావించేవారు ఉన్నారు. ఇలాంటి వారు తగ్గిపోతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చే వారిని విమర్శించేకంటే నెలనెలా వేలాది రూపాయలు ప్రజాసొమ్మును జీతాల రూపేణ తీసుకుంటున్న అధికారగణాన్ని తప్పుపట్టాలి.

ఒర నుంచి తీసిన కత్తివంటి శత్రువు కంటే, మంచిగా ఉంటూ హానిచేసే బంధువు ప్రమాదకారి.



తిరుక్కురళ్

ప్రార్థన ఏమాత్రం వ్యర్థం కాదు. కాని అది ఎప్పుడెలాంటి ఫలితాన్నిస్తుందో మనకు అర్థంకాదు.



గాంధీజీ

## ప్రజావాక్కు

### చలువ పందిర్లు ఏర్పాటు చేయాలి

తెలంగాణలో ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగు వరకు వేడి తీవ్రత ఎక్కువగా ఉంటోంది.రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, హైదరాబాద్ మహానగరంలో చాలా చోట్ల బస్టాండ్‌ల వద్ద నిలువ నీడలేక ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చంటిపిల్లల తల్లులు, వృద్ధులు ఆర్టీసీ బస్సుల కోసం ఎదురుచూసే సమయాల్లో ఇదికన్పిస్తుంది. జిహెచ్‌ఎంసిలో గతంలో ఉన్న బస్లాండ్లను తొలగించారు. వాటి స్థానంలో కొత్తవి నిర్మించలేదు. వేసవి తీవ్రత నుంచి ప్రజలకు ఉపశమనంకలిగేలా చలువపందిర్లు ఏర్పాటుచేయాలి. అదేవిధంగా చలివేంద్రాలుఅందుబాటులో ఉండేలా ఆర్టీసీచర్యలు చేపట్టాలి. తద్వారా జనం, ప్రయాణికులకు వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించవచ్చు. చలివేంద్రాలతో దాహార్తి తీర్చవచ్చు. ప్రయాణికుల సంక్షేమానికి ఆర్టీసీ ఇలా చేస్తే బాగుంటుంది.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### అసత్య ప్రచారం అనర్థదాయకం!

ముఖ్యమంత్రి ఇటీవల కాలంలో తనకు ఇల్లు, వాకిలి లేదని, ఆస్తిపాస్తులు లేవని, మీడియా సంస్థలు కూడా లేవని అధికార వేదికలపై నుంచి ప్రకటనలు చేస్తున్నారు. అయితే ఈ రోజు దినపత్రికల్లో ఆయన దేశంలోనే అత్యంత ధనిక సిఎం అని ఎన్నికలసంఘంవారి వద్దనుంచి సేకరించిన వివరాలు ప్రచురించాయి.ముఖ్యమంత్రిస్థాయిలోఉన్నవారు ఇలా నిస్సిగ్గుగా ప్రజలకు అబద్ధాలుచెప్పడం ప్రజలను నమ్మించవచ్చునన్న ధీమాగా భావించాలి. ఇప్పుడు వాస్తవాలు తెలిసాయి. కనుక ప్రజలు నిజాయితీ లేని వారికి తగు సమయంలో గుణపాఠం చెప్పాలి.

-జి.భారతీదేవి, ఏలూరు జిల్లా

### ప్రమాదంలో ప్రజాస్వామ్యం

ప్రతిపక్ష పార్టీఎన్నికల్లో గెలుపొందితే ఓర్వలేరు. మంచి పేరుతెచ్చుకుంటూ రాజకీయంగా ఎదుగుతున్నవారిపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతారు. వారిని నానా రకాలుగా వేధించి అరెస్టు చేయిస్తారు. తమ నేతను చిన్నమాట అన్నాఇలానే చేస్తారు. ఆయనపై వ్యతిరేక వార్తలను ప్రసారం చేసే ఛానల్స్‌ని వార్తా సంస్థలని మూయించేస్తారు. ఇలాచేయడం సమంజసమేనా?ప్రజాస్వామ్యవాదులు ఇలా చేస్తారా?రాజకీయాలలో విమర్శలు, ప్రతివిమర్శలు, గెలుపోటములు, సహజమని బిజెపి పాలకులకు తెలియదా? ఎమర్జెన్సీ అమలు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసారని విరుచుకుపడే నేటి నాయకులు ఇప్పుడు చేస్తున్నదేమిటి?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### డిప్యూటీ ముఖ్యమంత్రా లేక డిప్యూటీ మంత్రా?

కళత్తూరు నారాయణస్వామి మన రాష్ట్రానికి ఒకడిప్యూటీ (ఉప) ముఖ్యమంత్రి.సామాజిక న్యాయంలో భాగంగాదళిత సామాజిక వర్గానికి చెందిన వారికి ఆ పదవి దక్కింది. అయితే గత ఎన్నికల సందర్భంలో ఓట్ల కోసం ఒక గ్రామానికి రోడ్డు వేయిస్తానని వాగ్దానం చేశారు.నాలుగు సంవత్సరాలు గడిచినారోడ్డు వేయించలేకపోయారు. మరల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆ గ్రామానికి వెళ్లగా, గ్రామస్తులు రోడ్డు గురించి మొరపెట్టుకుంటే ముఖ్యమంత్రి, అదే జిల్లాకు చెందిన మరో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లినా రోడ్డు వేయించలేకపోయానని నీళ్లు నమిలారు! ఈ పరిణామాలను విశ్లేషిస్తే పెత్తందార్లు ఎవరు? సామాజిక న్యాయం అర్థం ఏమిటి? వాగ్దానం అమలు కాకపోయినా ఆ గ్రామంలో ఇళ్లకు స్టిక్కర్లు వేస్తారా? ఇది ప్రజారంజక పాలనా లేక పెత్తందార్ల రాజ్యమా?

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా?

ప్రజాస్వామ్యంలో నూటికి నూరు ఎవరికీ రావు అని ప్రభుత్వ సలహాదారు సజ్జలగారు సెలవిచ్చారు. ముఖ్యమంత్రి గారు మాత్రం 175కు175 అసెంబ్లీ స్థానాలు గెలుస్తాం అని ప్రభుత్వ వేదికలమీదనుంచే సవాల్ విసురుతున్నారు. ముఖ్యమంత్రిగారి మాటలు విశ్వాసంలోకి తీసుకున్నా, వాస్తవ పరిస్థితులను పరిశీలించినామనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా అన్న సందేహం కలుగుతుంది. సలహాదారులు పాలకులకు సమస్యలు సృష్టించకూడదు. సజ్జలగారు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే ముఖ్యమంత్రి గారు మరింత ధైర్యంగా ముందుకు పోగలరు.

-జి.రామకృష్ణా, ఏలూరు, ఏలూరు జిల్లా

### ప్రపంచ శాంతి కావాలి

ఇటీవల కాలంలో ప్రపంచంలో అగ్రరాజ్యాలు కాకుండా చిన్నదేశాలుకూడా అణ్వాయుధాలు తయారు చేస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరకొరియా, పాకిస్థాన్ లాంటి దేశాల దగ్గర అణ్వాయుధాలు ఉన్నాయి. ఇందువలన ప్రపంచానికి పెను ప్రమాదం ఏర్పడుతుంది. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ మంచివ్యక్తికాదు.ఎప్పుడుఅమెరికాతో కయ్యానికిసై అంటాడు.పాకిస్థాన్ తీవ్రవాదదేశం. అణ్వాయుధాలు తీవ్రవాదుల చేతులో పడితే పెనుప్రమాదం. ముఖ్యంగా భారత్‌కు పెను ముప్పు.రష్యా,ఉక్రెయిన్‌పై యుద్ధం ఇంకా కొనసాగిస్తుంది. ఈ విషయాలు గమనిస్తే ప్రపంచ శాంతికి విఘాతం కలిగే అవకాశంఉంది.కావున అగ్రరాజ్యాలు సహనం పాటించాలి. ప్రపంచశాంతి విషయంలో భారత్ చొరవ చూపాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు,సూర్యాపేటజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# క్రమశిక్షణారాహిత్యమే కాంగ్రెస్‌కు శాపం!

**దశాబ్దాలపాటు జెండామోస్తున్న కార్యకర్తలు తీవ్ర నిరాశానిస్పృహాలకు లోనవుతున్నారు. ఎంతకాలం ఈ కంచిగరుడ సేవ అనేభావంతో పక్కపార్టీలవైపు చూస్తున్నారు. ఇతరపార్టీల్లో ఈ జాడ్యం ఉన్నా ఈ స్థాయిలో లేదు. ఇంతకాలం కాంగ్రెస్‌ను అట్టిపెట్టుకున్న వర్గాలు క్రమేపీ దూరమైపోతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానవర్గం ఆలోచించాలి.పనిచేసే కార్యకర్తలకు,ప్రజాభిమానం ఉన్నవారికి కీలకబాధ్యతలు అప్పగించాలి. ప్రజాదరణ, ప్రజావిశ్వాసం అనేవి చాలాసున్నితమైనవి. కానీ అదే సమయంలో అవి చాలా చెంచలమైనవికూడా.ఒకసారి విశ్వాసం,నమ్మకం సన్నగిల్లితే గట్టెక్కించడం ఎవరితరంకాదు.**

దామెర్ల సాయిబాబ

కష్టకాలంలో కలిసి ఉండడం, కలిసి ఉంచడం అందరివల్ల అయ్యేపనికాదు. చెరువులోకి నీరు చేరినప్పుడు కప్పలు చేరుకుంటున్నట్లే అధికారం కలిగిన నాడు వందిమాగధులు చకచక చేరు కుంటారు. నీరుపోగానే కప్పలు ఎలా వెళ్లిపోతాయో వీరు కూడా అలానే అదృశ్యం కావడం సహజం. అలాగే అధికారం పరిస్థితి అందుకు భిన్నంగా ఉండదు. ఒకసారి అధికారహోదాను అనుభ వించి ఆ తర్వాత పదవి లేకుండా సాధారణ వ్యక్తులుగా జీవనం సాగించడం అందరు అంత సులభంగా జీర్ణించుకోలేరు. అందుకే 'అధికారమంతమందు చూడవలె ఆ అయ్యా సౌభాగ్యముల్...' అన్నారు పెద్దలు.రాజకీయాల్లో పదవులు లేనివారి పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో, వారు అంతకుముందు పదవుల్లో ఉన్నప్పుడు ఎలా ఒకవెలుగు వెలిగారో బేరీజు వేసుకుంటే ఆశ్చర్యం కలగకతప్పదు. అధికారం లేనప్పుడు అందరిని ఐక్యంగా గీటుదాటకుండా ఉంచడమనేది ఎంతో కష్టతరమైన పని. అందులోనూ పార్టీ రాజకీయ పరిస్థితి ఆశాజనకంగా లేనప్పుడు కనుచూపు మేరలో మెరుగుపడే అవకాశాలు కన్పించనప్పుడు కప్పదాట్లు ఆపడం సామాన్య విషయం కాదు. సిద్ధాంతాలు, క్రమశిక్షణ, నైతిక విలువలు, జవాబుదారీతనం మృగ్యమైపోతున్న ఈ దుర దృష్టకర రోజుల్లో పార్టీలోని సభ్యులను, శ్రేణులను కట్టడి చేయ దం సాధ్యమయ్యే పనికాదని చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నదేమో ననిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో గత ఎన్నికల్లో అవమానకర ఘోరపరాజయం తర్వాత కూడా ఇప్పటికీ ఆ పార్టీ పరిస్థితి ఏమాత్రం మెరుగు పడలేదని చెప్పొచ్చు. కొమ్ములు తిరిగిన నాయకులమని చెప్పుకునే పెద్దలను ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు మూలన కూర్చోబెట్టారు. ఈ పార్టీలో ఉంటే భవిష్యత్ లేదని అధికశాతం నేతలు ఇతర పార్టీల్లోకి వెళ్లిపోయారు. అయితే తెలంగాణలో పరిస్థితి వేరు. గత ఎన్నికల్లో వ్యూహాత్మకమైన పొరపాట్లు, తప్పులతో పరా జయంపాలైన తర్వాత కూడా పార్టీ నేతల్లో కనువిప్పుకలగక పోవడం దురదృష్టకరం. వాస్తవంగా ఓటమి అనేది భవిష్యత్‌లో సాధించే విజయానికి నిచ్చెనలాగా ఉపయోగపడాలి. చేసిన పొరపాట్లను, తప్పు ఒప్పులను సమీ క్షించుకొని, ఆత్మపరిశీలన చేసుకొని సరిదిద్దుకొని ముందుకు అడుగువేస్తే ఆ ఓటమి మళ్లీ ఎదిగేందుకు మెట్టులాగా ఉపయోగ పడుతుంది. కానీ కాంగ్రెస్ పార్టీలో ఆ పరిస్థితి కన్పించడం లేదు. అయితే ఒకమాట నిజం కావొచ్చు. కాలం ఎవరికీ ఒకేవిధంగా ఉండదు. కాలం కలిసివచ్చినప్పుడు పరిస్థితులు వాటంతటవే ఎంత అనుకూలంగా తోసుకు వస్తాయో కలిసిరానప్పుడు ఒక్కొక్కటి వికటిస్తుంటాయి. కలిసి వచ్చినప్పుడు అంతా తమగొప్ప అన్నట్లుగా ఆనందోత్సవాలతో విర్రవీగడం, కలిసిరాన ప్పుడు పరనిందలతో నిర్వేదంతో మునిగితేలడం మానవ నైజం. ఈ జయాపజయాలకు మూల కారణం మానవ ప్రయత్నం అనేది కాదనలేని వాస్తవం. కాలం కలిసిరానప్పుడు అన్ని తప్పటడుగులే పడతాయని వేదాం తుల వాదన. ఏదిఏమైనా కలిసివచ్చినకాలంలో అవకాశాలు ఉపయోగించుకొని గర్వంతో విర్రవీగకుండా మంచి కార్యక్రమాలతో ప్రజలకు, పార్టీకి సేవలు అందించిన నేతలకు చిరకాలం ప్రజల హృదయాల్లో చోటు దక్కుతుంది. అదే అధికార గర్వంతో కన్నుమిన్ను కానక ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా వ్యవహరించి ప్రజల సొమ్మును ఇష్టానుసారంగా భోంచేసి లక్ష్మీపుత్రులైతే అప్పటికప్పుడు తాత్కాలికంగా సంతృప్తి చెందినా ఆతర్వాత వాటి పరిణామాలు, ప్రభావాలు ఆ నేతలు, పార్టీలపైన, పడకతప్పదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అలాంటి పరిస్థితి ఎదుర్కొంటున్నదేమోననిపిస్తున్నది. పరాజయా లకు గల కారణాలు, కారకులను లోతుగా అధ్యయనం చేసి ఆత్మ పరిశీలన చేసుకొని ఓటమికి జరిగిన పొరపాట్లను సరిదిద్దుకొని భవిష్యత్‌లో విజయానికి ఒక మెట్టుగా ఉపయోగించుకోవాల్సిన పెద్దలు ఆ వైపు అడుగులు వేయడం లేదు. సమీక్షలు, సమావేశాలకు కొరత లేదు. అయితే క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులను తెలుసుకోవడంలో హస్తినపెద్దలు విఫలమవుతున్నారేమోన నిపిస్తున్నది. ముఠాలు, గ్రూపులు,అంతర్గత విభేదాలు, ఒకటేమిటి ఎన్ని అవలక్షణాలు ఉండాలో అన్నీ పార్టీని కోలుకోలేకుండా చేస్తున్నాయి. క్రమశిక్షణారాహిత్యమే కాంగ్రెస్‌కు శాపంగా పరిణమిస్తున్నది. గత ఎన్నికల్లో కూడా ఈ అంతర్గత కుమ్ములాటల ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ ఎన్నో స్థానాల్లో ఓటమి పాలైంది. ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో విఫలమయ్యారు. ఇలాంటి ఎన్నో వ్యూహాత్మకమైన పొరపాట్లు జరిగాయి. ప్రతిచిన్న విషయానికి ఢిల్లీ ప్రదక్షిణలు తప్పలేదు. ఎంతటి తీవ్ర విషయాన్ని అయినా ఎన్ని రోజులైనా నాంచ్చి ఎదురుచూసి, ఎదురుచూసి కళ్లుకాయలు కాచేలా చేయడంలో కాంగ్రెస్ అధిష్టానవర్గం పెద్దలకు మించినవారు లేరని చెప్పొచ్చు. కాలమే కొన్ని సమస్యలకు పరిష్కారం ఇస్తుందన్న మాట వాస్తవమే కావొచ్చు. తొందరపాటు పనికిరాదనేది నిజమే కావొచ్చు. కానీ ఆలస్యంతో అమృతంకూడా విషమవుతుందనే సూక్తిని కాంగ్రెస్ పెద్దలు విస్మరిస్తున్నారేమో. గతంలో ఎన్నో అనుభవాలు చవిచూసిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఈ జాడ్యాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. హైకమాండ్ నిర్ణయాన్ని బాహాటంగా వ్యతిరేకించే సాహస చేయలేకపోయినా పక్కచూపులు చూడడమేకాదు ప్రత్యర్థి పార్టీలతో లోపాయికారీగా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నవారు కూడా లేకపోలేరు. ఇక తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మంచివక్త. వ్యూహాత్మకంగా వ్యవహరించగలుగుతున్నారు. తన ఉపన్యాసాలతో ముఖ్యంగా యువతను ఆకర్షించగలుగుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే టక్కుటమార గజకర్ణ, గోకర్ణ విద్యల్లో ఆరితేరినవారు. అయితే పార్టీలోని అన్నివర్గాలను, ముఠాలను సమైక్యంగా ముందుకు నడిపించలేకపోతున్నారు. తాను నడవడం కాదు పార్టీని ముందుకు నడపాలనే విషయాన్ని అంతగా పట్టించుకున్నట్లు కన్పించడం లేదు. దీనికితోడు రాష్ట్ర పరిస్థితి పట్ల అవగాహనలేని వారు పార్టీ భవిష్యత్ గురించి పట్టించుకోని కొందరు నాయకులు హస్తిన చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అధిష్టానపెద్దల చెవుల్లో ఇల్లు కట్టుకొని లేనిపోని మాటలు చెప్తుండడం, ఇందుకు ఆ పెద్దలు కూడా సహకరిస్తుండడంతో పార్టీకి ఈ పరిస్థితి దాపురిస్తుందనేది కాంగ్రెస్ వాదుల ఆవేదన. దీనికితోడు పురుషుల్లో పుణ్యపురుషులువేరయా అన్నట్లు నాయకులు అనేక రకాలు బయలుదేరారు. మేధాసంపత్తితో తమ ప్రజ్ఞాపాటవాలతో నాయకులయ్యేవారు కొందరు అయితే, కుల,ధన బలంతో నాయకత్వం సంపాదించుకునేవారు మరికొందరు. ఈ తరగతులు కాగా గత ఒకటి, రెండు దశాబ్దాలుగా కొత్తరకం బయలుదేరింది. ప్రజల ముక్కుముఖం తెలియని వారు వెలుగులోకి రావడమేకాదు అత్యంత ప్రచారం పొందుతున్నారు. నాయకులుగా చెలామణి అవుతున్నారు. అందుకు వారిని తప్పుపట్టి ప్రయోజనం లేదు. వారి గత చరిత్ర ఏమిటో, వారి స్థాయి ఏమిటో, వారిపట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయం ఏమిటో తెలియకుండా, తెలుసుకునే ప్రయత్నం చేయకుండా ఏదో పార్టీ పదవి కట్టబెట్టి పంపే అధిష్టానం అనాలోచిత చర్యను తప్పుపట్టాలి. కాంగ్రెస్ పార్టీపట్ల విశ్వాసం, విధేయత, చిత్తశుద్ధి ఉన్న కార్యకర్తలు తగ్గిపోతున్నారు. క్రమశిక్షణ అనేది మరిచిపోయి ఎంతోకాలమైంది. కష్టం కలిగినప్పుడు వెళ్లవచ్చు. ఇష్టం ఉన్నప్పుడు రావొచ్చు అన్నట్లు తయారైంది. పార్టీని మార్చడం చొక్కాలు మార్చేంతగా సులభతరమైంది. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్‌పై గెలిచిన డజను మంది పార్టీ మార్చేశారు. ఇలాంటి మూకుమ్మడి కప్పదాట్లు ప్రజల్లో కూడా పార్టీపట్ల విశ్వాసం తగ్గిపోతున్నది. కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించినా, వారు పార్టీ మారిపోతారు కనుక మనమే ప్రత్యర్థి పార్టీకే ఓట్లు వేస్తే సరిపోతుందనే నమ్మకం ప్రజల్లో రానురాను పెరుగుతున్నది. ఇక యువతకు, మహిళలకు ప్రాధాన్యత ఇస్తామంటే తమ కుటుంబ సభ్యులను తీసుకొచ్చి ముందుపెడుతున్నారు. దీంతో దశాబ్దాలపాటు జెండామోస్తున్న కార్యకర్తలు తీవ్ర నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. ఎంతకాలం ఈ కంచిగరుడ సేవ అనే భావంతో పక్కపార్టీల వైపు చూస్తున్నారు. ఇతర పార్టీల్లో ఈ జాడ్యం ఉన్నా ఈ స్థాయిలో లేదు. ఇంతకాలం కాంగ్రెస్‌ను అట్టిపెట్టుకున్న వర్గాలు క్రమేపీ దూరమైపోతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానవర్గం ఆలోచించాలి. పనిచేసే కార్యకర్తలకు, ప్రజాభిమానం ఉన్నవారికి కీలక బాధ్యతలు అప్పగించాలి. ప్రజాదరణ, ప్రజావిశ్వాసం అనేవి చాలా సున్నితమైనవి. కానీ అదే సమయంలో అవి చాలా చెంచలమైనవికూడా. ఒకసారి విశ్వాసం, నమ్మకం సన్నగిల్లితే గట్టెక్కించడం ఎవరితరం కాదు. ●

## ఒక్క మాట

# ఉక్కు సంకల్పంలో 'యూటర్న్' వెనుక!

వరిగొండ కాశీ విశ్వేశ్వరరావు

ఎత్తుగడ ఎవరిదైనా విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ అంశంపై కేంద్రం వెనుకడుగు వేసినట్లే కనపడుతోంది. ప్రత్యేకించి ఎవరూ ఏ ప్రయత్నమూ చేయకుండానే కేంద్రం వెనుకడుగు వేసిందా? లేక తెరవెనుక నేతల మధ్య ఏదైనా ఒప్పందాల మధ్య ఈ నిర్ణయం జరిగిందా అన్న విషయం మరికొన్ని రోజులు గడిస్తేనే కానీ తెలియదు. ఒకపక్క తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ఉక్కు కర్మాగారాన్ని వేలం బిడ్‌లో పాల్గొని తెలంగాణ ప్రభుత్వమే తీసుకుంటుందని సవాల్ విసిరారు. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నోరు విప్పింది లేదు. ఇటీవల కాలంలో జగన్ ప్రధాని మోడీతో చాలాసార్లు ఆఘమేఘాల మీద రాజధానికి వెళ్లి కలిసివచ్చారు. ఈ నేపథ్యంలో వారి మధ్య సయోధ్య గురించి ఎన్నో కథనాలు వెలువడ్డాయి. బిజెపి, వైఎస్సార్సీపీ రాజకీయంగా కలిసిపోయినట్లేనని, అందుకు ప్రతిగా కర్ణాటక ఎన్నికలలో కొన్ని నియోజకవర్గాల గెలుపు బాధ్యత, ఖర్చు జగన్ మోయనున్నారని ఆ కథనాల సారాంశం. ఈ ఒప్పందంలో భాగంగానే విశాఖ ఉక్కు విషయంలో జగంది పై చేయి అయిందా, లేక కెసిఆర్ ప్రతిపాదన తర్వాత కేంద్రం తోక ముడిచిందా అన్న విషయం తెలియాల్సి ఉంది. ప్రస్తుతానికైతే కేంద్రమంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే వెల్లడించిన సమాచారం మేరకు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై ముందుకు వెళ్లడంలేదన్న విషయం అవగతమవుతుంది. బిడ్ వేస్తామని తెలంగాణ సిఎం కెసిఆర్ ప్రకటించడం, ఆ వెంటనే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సందర్శనకు సింగరేణి ప్రతినిధుల బృందం వెళ్లడం ఆఘమేఘాల మీద జరిగిపోయింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే ఉద్దేశ్యంతోఉన్నట్లు కేంద్రం



ఏనాడో ప్రకటించింది. దానిపై రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలు ఏవీ చేపట్టలేదు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగ సంఘాలు మాత్రం ఆందోళనా కార్యక్రమాలు చేపట్టారు. అయినప్పటికీ కేంద్రం తన వైఖరిని మార్చుకునేందుకు ససేమిరా అంది. ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాన్ని ఒప్పించలేమని రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. ఇంత జరుగుతున్నా, ప్రజలోంచి ఆందోళన వచ్చినప్పటికీ రాష్ట్రప్రభుత్వ అధికారులు కానీ,పెద్దలు కానీ కేంద్రప్రభుత్వ నిర్ణయంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. కేంద్రప్రభుత్వ పెద్దలకు ఆగ్రహం తెప్పించకూడదనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కిక్కురుమనకుండా ఊరుకుందని ప్రజలు నిర్ణయించుకున్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఇటీవల విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం మూలధన సేకరణకోసం కేంద్రం బిడ్‌లను ఆహ్వానించింది.కేవలం అదానీకి సకల సౌకర్యాలతో విశాఖఉక్కు ఫ్యాక్టరీని కట్టబెట్టాలని ఉద్దేశంతో ప్రధాని మోడీ ఉన్నారని ఆరోపిస్తూ కెసిఆర్ విశాఖ ఉక్కును తామే దక్కించుకుంటామని ప్రకటించారు. ఇటీవలే కెసిఆర్ తన పార్టీని భారత దేశానికి చెందిన పార్టీగా మార్చి తెరాస అన్నపేరును భారాసగా అన్నీ రాష్ట్రాలకు పార్టీని వ్యాపింపచేసే పనిలోపడ్డారు. ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో కెసిఆర్ ప్రకటనకు కంగుతిన్నందునే కేంద్రం మాట మార్చిందని ఈ యూటర్న్ చెబుతోంది. అయితే కేంద్రంనిర్ణయం వెనుక ఎవరు ఉన్నారు? కేంద్ర యూటర్న్ నిర్ణయం ఎవరి ప్రతిభాపాటవాలు ఖాతాలో వేసుకుంటారో నాలుగు రోజులు ఆగితే కానీ తెలియదు.ఇప్పటికైతే కథ సుఖాంతమే కానీ ఎన్నికలయ్యాక మరి ఎన్ని యూటర్న్‌లు ఉంటాయన్నదీ ఎవరూ చెప్పలేం. ప్రస్తుతానికైతే కెసిఆర్ రంగంలోకి దిగబట్టే ఎట్టకేలకు కేంద్రం దిగివచ్చిందన్న భావన ఆంధ్రా ప్రజల్లో నాటుకుంది. ●

(రచయిత: అనుభవ పాత్రికేయులు)

# ధరల భారాన్ని తగ్గించలేరా?

మోటె చిరంజీవి

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా అన్ని రకాల ధరలు పెరిగిపోతున్నాయి. ఎండలు పెరిగినట్టే ధరలు కూడా పెరిగిపోతుండడంతో సామాన్యుల బాధలు చెప్పలేని పరిస్థితి. సంపాదన అంతంత మాత్రమే ఉండడం ధరలు పెరిగిపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అనే చందంగా ఉంది. మధ్యతరగతి బతుకుల జీవితాలు. రెక్కలు ముక్కలు చేసుకొని కుటుంబానికి మూడు పూటలా భోజనం పెట్టే పరిస్థితులు కనిపించడం లేదు. ఇప్పుడు మళ్లీ కరోనా కేసులు బయటపడుతున్నాయి. కేసులు బాగా పెరిగితే మళ్లీ లాక్‌డౌన్ తప్పదు.దేశంలో ధరల మోత మోగుతుంది. పాల నుంచి వంట గ్యాస్ వరకు, పన్నుల నుంచి వైద్య ఖర్చుల వరకు అన్ని ఖర్చులు భారీగా పెరిగిపోవడంతో సామాన్య,మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పెరిగిన ఖర్చులకు అనుకూలంగా ఆదాయాలు లేకపోవడంతో నెలనెల భారం పెరుగుతూనే ఉంది. కడుపునిండా తినడానికి కూడా భయపడే రోజులు తెచ్చింది కేంద్ర ప్రభుత్వం. వంటింటి సరుకుల ధరలు భగ్గుమనిపించేలా చేసింది. గతంలో నెలవారి సరుకులు ఒకసారి తెచ్చుకుంటే ఇప్పుడు వారినికోసారి తెచ్చుకోవడమే అతి కష్టంగా ఉంది. జేబులో వెయ్యి రూపాయలు తీసుకొని వెళ్తే అరకొర సరుకులే వస్తున్నాయి. ఖర్చు లెక్కకు మించి అవుతుంది. చుట్టాలు వచ్చిన టీ ఇవ్వలేని దుస్థితి దాపురించింది. పెరిగిన ఖర్చులకు అనుకూలంగా ఆదాయాలు లేకపోవడంతో నెలనెల భారం పెరుగుతుంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతోపాటు ఇంటిఅద్దెలు, విద్యుత్ ఛార్జీలు, సొంతిల్లు కలిగిన వారికి ఆస్తి పన్నులు, విద్యవైద్యంలో పెరిగిన ఖర్చులు, కూరగాయలు, పాలు ఇతర నిత్యావసర ధరలతో అన్ని తరగతుల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.కుటుంబ పోషణ కోసమే ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కూరగాయధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఐదుగురు కుటుంబ సభ్యులు ఉన్న ఇంటికి రోజుకు కేవలం కూరగాయలకే వందకుపైగా ఖర్చు అవుతుంది. వీటితో పాటు వంటనూనె లీటరుకు రూ.170 నుంచి రూ.190కి పెరిగింది. మేలురకం బియ్యం కిలో 50నుంచి 60వరకు పెరిగింది. ఇవి ఇలావుంటే కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు ధరలు పెరిగాయి. కీలకమైన వంట గ్యాస్ ధరను భరించలేనంతగా మోడీ ప్రభుత్వం పెంచుకుంటూపోతుంది. ప్రస్తుతం ఒక గ్యాస్ రిఫిల్ సిలిండర్ ధర రూ.1,152 ఉంది. డెలివరీ ఖర్చు కలుపుకుంటే రూ.1200వరకు తీసుకుంటున్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు కూడా రోజురోజుకు పెరుగుతూ జనానికి భారంగా మారుతున్నాయి. ఎన్నికలు ఉన్న సమయంలోనే పెట్రోల్,




డీజిల్‌ధరలు కేంద్రం కొంత తగ్గించి ఎన్నికలు అయిపోగానే ఆయా రాష్ట్రాల్లో దానికి రెట్టింపుగా పెంచుతూ ఉంది. దవాఖానాలోని మందులు కొనాలంటే కూడా ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. షుగర్ బిపిలకు సంబంధించిన మందుల ధరలు ఇటీవల కాలంలో రెట్టింపు అయ్యాయి. యాంటీబయాటిక్స్ మందుల ధరలు కూడా పెరుగుతూ ఉన్నాయి. ఇక విద్యుత్ ఛార్జీలు ఎడాపెడా పెంచుతూ,కస్టమర్, ఫిక్స్డ్, ఓవర్‌లోడ్, ట్రూ ఆప్ ఛార్జీల పేరుతో రెండు నెలలకొకసారి ఏదో ఒక రూపంలో భారీగా వసూలు చేస్తున్నారు.దీంతో ప్రైవేట్ రంగంలో పనిచేసే ఉద్యోగులే కాకుండా ప్రభుత్వంలో పనిచేసే చిరుద్యోగుల జీవన ప్రమాణాలు కూడా ఇటీవల కాలంలో దారుణంగా తయారై కుటుంబ పోషణ కోసం అప్పులు చేయాల్సినటువంటి పరిస్థితి ఏర్పడడంతో అప్పులు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. గత తొమ్మిదేళ్ల పాలనలో 60 శాతం నుంచి 75శాతం వరకు నిత్యావసర ధరలు పెరిగాయి.ఇంటి ఖర్చులు డబుల్ అయ్యాయి. పేద, మధ్యతరగతి మీదనే ఎక్కువ పడుతుంది. ఫలితంగా సగటు పౌరుడు రోజురోజుకు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నాడని కేంద్ర వాణిజ్య ,వ్యవహారాల శాఖ, కేంద్ర ఆర్థికశాఖ, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ, తదితర శాఖలు వెల్లడిస్తున్న గణాంకాలే తెలుపుతున్నాయి. దేశ జనాభాలో మధ్యతరగతి జనాభా 29శాతం, జాతీయ ఆదాయంలో వారిది 79 శాతం వాటా, దేశీయ వస్తు ఉత్పత్తుల వినియోగదారుల్లో 70 శాతం వారే ఉన్నారు. అంటే దేశ ప్రగతిలో వారి పాత్ర ఎంత కీలకమో అర్థం చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల ఫలితంగా ఇప్పుడు దేశంలోని మధ్యతరగతి కొనుగోలు శక్తి నానాటికీ దిగజారిపోతుంది. నలుగురి కుటుంబ సభ్యుల సగటు ఖర్చు ఈ తొమ్మిదేళ్లలో రెండింతలు అయింది. నిత్యవసర సరుకులు రవాణా ఖర్చులు, విద్య, వైద్యం అద్దె ఇలా అన్నీ కూడా విపరీతంగా పెరిగిపోయాయి. సంవత్సరంలో ధరలను రెండు నుండి మూడుసార్లు పెంచుతూ వస్తుంది. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్ కంపెనీలు ఇప్పటికే ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలను మూడు నుంచి ఐదు శాతం పెంచాయి. అసలే వేసవికాలం. వేసవికాలంలో ఎండలు ఎలా మండుతాయో ఫ్రిడ్జ్ వాషింగ్ మిషన్, ఎయిర్ కండిషన్ ధరలు కూడా అలాగే పెరుగుతున్నాయి. వీటి ధర ఇంతకు ముందు ధర కంటే పదిశాతం పెరగవచ్చని తెలుస్తుంది. ద్రవ్యోల్బణ ప్రభావం కూడా ఆటోరంగంపై కనిపిస్తుంది. ఆటో కంపెనీలు పలుమార్లు వాహనాల ధరలను పెంచాయి. చిన్నారుల పోషణకు అందించే ఉత్పత్తి ధరులు కూడా పెరిగిపోయాయి. గత రెండు ఏళ్లలో రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీ రేటు పెంచడంతో రుణగ్రహీతలపై ఈఎంఐ భారం పెరిగింది. ఇలా అన్ని వర్గాల వారు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగస్తులు, కూలి చేసుకొని బతికే కార్మిక కర్షక వర్గాల ధరల పెరుగుదలతో బతుకుబరువై, భారమైపోతుందని చెప్తున్నారు. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం 15 ఏప్రిల్ 2023




గాజువాక రాజీవ్‌నగర్‌లో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగన్ అని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి దామా సుబ్బారావు పాల్గొన్నారు. (విశాఖపట్నం-ప్రభాతవార్త)

### పేదలందరికి ఇళ్లు పథకానికి
## జగన్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత



**విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

పేదలందరికి ఇల్లు పథకానికి సిఎం జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్రప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాజ్యసభ సభ్యుడు వైఎస్ఆర్ సిపి జాతీయ కార్యదర్శి విజయ సాయిరెడ్డి అన్నారు. వైఎస్ఆర్ జగనన్న కాలనీల్లో పేద ప్రజల ఇళ్ళకోసం 30.25లక్షల మందికి 71,81149 ఎకరాల్లో ఇళ్ళ స్థలాల పంపిణి కోసం రూ.56,102.91 కోట్లు వ్యయం చేసిందన్నారు. కాలనీల్లో మౌళిక సదుపాయాల కల్పనకోసం రూ.36.026 కోట్లవ్యయం చేయగా, లబ్దిదారులకు ప్రభుత్వం వాటి కింద చెల్లింపులు, ఇతరరాయితీలకోసం రూ. 13,758 కోట్లు ఖర్చుచేసినట్టు చెప్పారు మిగతా7లో

# అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శనీయం

### ఆయన బాటలో అందరూ నడవాలి - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు





13లో

## సామాన్య భక్తులకు పెద్ద పీట - ఇఓ త్రినాధ్‌రావు



**సింహాచలం-ప్రభాతవార్త**

శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి చందనోత్సవం దర్శన భాగ్యాన్ని సామాన్య ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు ఈవో వేంద్ర .త్రినాద్‌రావు అన్నారు. శుక్రవారం సింహచలం దేవస్థానం కార్యాలయంలో ట్రస్‌బోర్డు సభ్యులు, విశాఖ జిల్లాలో వివిధ శాఖాధిపతులతో సమావేశం నిర్వహించారు. 23న జరగబోయే చందనోత్సవం నిర్వహణపై పలు సూచనలు చేశారు. పోలీసు, రెవెన్యూ మెడికల్ అండ్ హెల్త్ జి.వి.ఎం.సి ,ఆర్.టి.సి ఇలా అన్ని శాఖల వారు పలు సూచనలు చేశారు. ఈసారి చందనోత్సవంకి లక్షకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి అవసరమైన మంచినీరు, చలువ పందిళ్లు, మజ్జిగ, చిన్నపిల్లలకు పాలు వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు దేవస్థానం ట్రస్ట్‌బోర్డు అధికారులు తెలిపారు. ఇక స్వామి వారి ప్రసాదానికి సంబంధించి లక్షకు పైగా లడ్డూలు సిద్ధం చేయ్యడం జరుగుతందన్నారు. అదేవిధంగా సింహగిరి పైన కిందన కూడా భక్తులు అవసరం దృష్ట్యా 6కు పైగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. ఇక వైహికల్ పార్కింగ్‌కు సంబందించి పాత గోశాల దగ్గర, ఇటు అడవివరం దగ్గర ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులంతా వినియోగించుకోవాని కోరారు. ఆరోజు జరిగే దర్శనం కోసం ఉచిత దర్శనంతో పాటు రూ.300, విఐపి రూ. 1000 ప్రోటోకాల్ వి.ఐ.పి మిగతా7లో



## కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా దామా సుమంత్‌చౌదరి

**విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

రాష్ట్ర కమ్మకార్పొరేషన్ డైరెక్టర్‌గా దామా సుబ్బారావు తనయుడు దామా సుమంత్‌చౌదరిని నియమిస్తూ రాష్ట్ర సెంట్రల్ కార్యాలయం నుంచి గురువారం ఉత్తర్వులు వెలువవడిన సందర్భంగా 86వ వార్డు వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు మెడికల్ బాబు, జెసిఎస్ మండల కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు మాటూరి శ్రీనివాసరావు, చేగొండి శ్రీనివాసరావు, శ్రీనివాస్ పట్నాయక్ చిట్టిదేవుడు, యోహాన్ పరదేశి, బాలకృష్ణ సాయి, పట్నాల రాజు కొండలరావు రమేష్, మోహాన్, కాసిం తదితరులు పాల్గొన్నారు.



## డా. బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన జిల్లా వైసీపీ నాయకులు





**విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ఆదేశాల మేరకు విశాఖ జిల్లా యస్సె సెల్ అధ్యక్షుడు బోని శివరామకృష్ణ నిర్వహణలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ సామాజిక ఆర్థిక రాజకీయ సంస్కృర్తగా రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ప్రజల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన అంబేద్కర్ సేవలను కొనియాడారు. ముఖ్య అతిధిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ అణగారిన బహుజన వెనుకబడిన వర్గాల హక్కుల కోసం సమన్వాయయం జరిగేలా వారి ప్రాధమిక హక్కులకు బంగం వాటిల్లకుండా ఉండేందుకు సర్వత్తాక సార్వభౌమాధికారిన్ని దక్కించుకునేందుకు వీలుగా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. ఆయన సేవలు మరువలేనివని తెలిపారు. అంబేద్కర్ ఆశయసాధన కొరకు యస్‌సి యస్‌టి, బిసి మైనారిటీ మహిళలకు అధిక ప్రాదాన్యత ఇస్తూ దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పందుల రవీంద్ర బాబు, వరుదు కళా ్యణీ, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లాపరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర జి సి సి చైర్మన్ శోభాస్వాతీ రాణి, వివిధ కార్పొరేషన్ చైర మ్నల్లు జాన్‌వెస్లీ కోలా గురువులు పిల్లా సుజాత, పిల్లి సుజాత, నియోజకవర్గం పరిశీలకులు ఎస్ ఏ రహ్మాన్, సూరా ్యనారాయణరాజు, రాష్ట్ర కమిషన్ సభ్యులు పక్కి దివాకర్, బి కాంతరావు, జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మను్ల పళ్ళ చిన్నతల్లి కెవి బాబా, అల్ఫా కృష్ణ, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ, పార్టీ ముఖ్యనాయకులురవి, అల్లంపల్లి రాజాబాబు, చొక్కాకుల వెంకటరావు, సునీల్, తుళ్ళి చంద్రశేఖర్, మారుతి ప్రసాద్, జిల్లా అనుబంధ అధ్యక్షులు మాన్యాల శ్రీనివాస్, అప్పన్న, బొండా ఉమామహేశ్వరరావు, ఈశ్వర్‌రావు నమ్మి లక్షన్, కార్పొరేషన్, అనురాద, ధనలత, రోజారాణి, గాయిత్రి, చొక్కర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న దామా సుబ్బారావు

**విశాఖపట్నం, ఏప్రిల్ 14,ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు సందర్భంగా గాజువాక నియోజకవర్గం 86వ వార్డు కూర్మన్నపాలెంలో ఫేజ్ 7, ఫకీర్ తకియా ఎస్‌సి కాలనీ అంబేద ్కర్ కాలనీలో రాష్ట్ర అదనపు కార్యదర్శి దామా సుబ్బారావు దువ్వడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొని డా.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం దామ సుబ్బారావు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగణ్యుడు మహోన్నతుడు డా.బిఆర్ అంబేద్కర్ బహుముక ప్రజ్ఞాశాలి నా ్యయ సామాజిక రాజకీయ ఆర్థిక ఆధ్యాతి ్మక తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి. ఈకార్యక్రమంలో 86వ వార్డు మెడికల్ బాబు, వాడపల్లి రామచంద్రరాజు సచివాలయ కన్వీనర్లు చేగొండి శ్రీనివాసరావు, యోహాన్, శ్రీనివాస్ పట్నాయక్, పెంటయ్య, బాలకృష్ణ, సత్యనారాయణ, వరలక్ష్మి, రాజు, నాగమణి, నరే ంద్ర నిర్మల కాసిం నజీరుద్దీన్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## చైన్ స్నాచింగ్స్ నేరస్తుడు అరెస్ట్

**- కంచరపాలెం, గాజువాక పీఎస్‌ల పరిధిలో నేరాలు - నడిచి వెళ్తున్న మహిళల్నే టార్గెట్ చేసిన వైనం - 116.2 గ్రాముల బంగారు నగలు, స్కూటీ స్వాధీనం**

**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)**

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్, కంచర పాలెం పీఎస్ పరిధిలో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడిన నేరస్తుడిని ఎట్టకేలకు విశాఖ నేర విభాగ పోలీసులు అరెస్ట్ చేశారు. దీనికి సం బందించిన వివరాలను శుక్రవారం పోలీస్ సమా వేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో క్రైమ్స్ డిసిపీ నాగన్న తెలియజేశారు. గత ఏడాది అక్టోబర్ 5వ తేదీ మిగతా7లో



## బాబా సాహెబ్... సమానత్వానికి ప్రతీక

**- విశాఖ శాంతి భద్రతల డీసీపీ 2 ఆనందరెడ్డి**



**(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)**

దేశాన్ని లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రంగా మార్చేందుకు డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని విశాఖ నగర శాంతి భద్రత డీసీపీ -2 కె. ఆనందరెడ్డి కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకుని మిగతా7లో

## బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి స్ఫూర్తిదాయకం

**- అంబేద్కర్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్ళాలి: విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ**

**(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)**



బాబా సాహెబ్ అంబేద్కర్ సమసమాజ నిర్మాణం కోసం చేసిన కృషి స్ఫూర్తిదాయకమని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సియం త్రివిక్రమ వర్మ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, స్వర్గీయ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ నగరంలోని పోలీసు కమిషనరేట్‌లో అంబేద్కర్ చిత్రపటానికి, అలాగే దాబాగార్డెన్స్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమల వేసి ఘన నివాళులరి ్పంచారు. ఈ సందర్భంగా సీపీ త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజకీయ వేత్త అంబేద్కర్ భారతదేశాన్ని లౌకిక గణతంత్ర ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్దేందుకు అనుసరించిన మిగతా7లో

## స్టీల్‌ప్లాంట్ ఉద్యమంపై ఉక్కు సహాయ మంత్రిని నిలదీయలేని నాయకులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 14,ప్రభాతవార్త**

ఉమ్మడి ఆంధ్ర ప్రజలు ముఖ్యంగా ఉత్తరాంధ్రప్రజలను విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయడాన్ని దిగమింగుకోలేకుండా ఉన్నారు. 32 మంది బలిదానాలతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయడమన్న విషయాన్ని తెలుగు ప్రజలుకలలో కూడా ఊహించలేక పోతున్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ అంటే ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఒక బలమైన సెంటిమెంటు అయితే కార్మిక సంఘాలు మాత్రం ఇనా ్నళ్ళ పోరాటంలో ప్రజల్ని ఎప్పుడూ భాగస్వామ్యం చేయలేకపోయాయి. కార్మిక సంఘాలు మాత్రం ఇన్నాళ్ళ పోరాటంలో ప్రజలను ఎప్పుడూ భాగస్వామ్యం చేయలేకపోయాయి. స్టీల్‌ప్లాంట్ కోసం భూములు ఇచ్చి తినడానికి తిండి కూడా లేకుండా జీవనం గడుపుతున్న నిర్వాసితులను కూడా కార్మిక సంఘాలు లెక్కల్లో తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయడంలో ఉక్కు కార్మిక సంఘాలు ఎప్పటికప్పుడు విఫలమవుతూనే ఉన్నాయి. కేంద్ర ఉక్కుశాఖ సహాయమంత్రి ఫగ్గన్‌సింగ్ విశాఖ వచ్చిన సందర్భంగా కార్మిక సంఘాలు తమ పాత్రను పోషించలేకపోయాయి. ఈ అవకాశాన్ని కార్మిక సంఘాల నాయకులు అందిపుచ్చుకోలేక ప్రజల ముందు చులకన అయ్యాయి. విశాఖ వచ్చిన ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్‌సింగ్‌ను నిలదీసి నిలబెట్టాల్సి న కార్మిక సంఘ నాయకులు స్టార్ హోటల్లో మంత్రి ఫగ్గన్‌సింగ్ ఎదుట ఆయన ముందు చేతులు కట్టుకుని నిలబడడం సిగ్గుచేటని ప్రజలు విమర్శిస్తున్నారు. నాయకులు కార్మికులకోసం, భూములు కోల్పోయిన వారికోసం పనిచేయడం లేదన్న విషయం సుస్పష్టమౌతుందని విమర్శలు వస్తున్నాయి. కేవలం పది నుంచి పాతిక మందో స్టీల్‌ప్లాంట్ పైలాన్‌వద్ద టెంట్‌లో కూర్చొని వందన రోజురెడు వందల రోజు అంటూ బోర్డులు పెట్టుకుంటు కాలక్షేవం చేస్తున్నారు తప్పా, ఉద్యమంపై కార్యాచరణ లేదన్న విమర్శలు గట్టిగానే వినిపిస్తున్నాయి. విశాఖ ఉక్కు ఉద్యమంలో పాల్గొనడానికి సిద్దంగా ఉన్న ప్రజా సంఘాల నాయకులు నాలుగైదు సార్లు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరపరాదని సిఎంజగన్‌ను కోరినట్టు అమరనాథ్ చెబుతున్నారు. జగన్ ఢిల్లీ పర్యటనకు వచ్చినప్పుడు కూడా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ గురించి ఇటీవల ప్రస్తావించిన దాఖలాలు లేవు, ఈవిధంగా అవాస్తవాలను చెప్పి అమర్‌నాధ్ ప్రజల ముందు ఇప్పటికే బలహీనమైపోయారు. నిజంగా మిగతా 7లో



## విశాఖ స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్‌భట్‌తో ఎంపీ జీవీఎల్ విస్తృత భేటీ

**- స్టీల్‌ప్లాంట్ సామర్థ్యం పెంచేందుకు లాభాల్లోకి తెచ్చేందుకు**

**-ఉద్యోగుల సమస్యల పరిష్కారం పైన ఇరువురి చర్చ**

**విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

గత సంవత్సర కాలంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎదుర్కొంటున్న వర్కింగ్ క్యాపిటల్ ముడిసరుకు మొదలగు విషయాపై ఉద్యోగులకు సంబంధించిన అనేక విషయాలపై పార్లమెంటులో ప్రశ్నించడం మాట్లాడటమే కాక ఈ అంశాలపై అనేక మార్లు కేంద్ర ఉక్కుశాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియాతో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జ్యోషితో అనేకమంది సంబంధిత కేంద్ర ఉన్నతాధికారులతో తరచూ సంప్రదిస్తూ స్టీల్ ప్లాంట్ సమస్యల పరిష్కారాన్ని సఫలీకృతం చేసేందుకు జీవీఎస్ చేస్తున్న అనేక ప్రయత్నాల నేపధ్యంలో విశాఖ స్టీల్‌ప్లాంట్ సిఎండితో జీవీఎల్ మరోమారు గంటకు పైగా సమావేశం అవడం జరిగింది. ఈ సమావేశంలో రినైల్ ప్రస్తుత పనితీరుని సమీక్షిస్తూ రానున్న నెలల్లో స్టీల్ ప్లాంట్ ఉత్పత్తిని పెంచడతో పాటు లాభాల్లోకి తెచ్చే విధంగా చేయవల్సి న అన్ని ప్రయత్నాల గురించి విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా స్టీల్ ప్లాంట్ సీఎండి అతుల్ భట్ కొత్తగా ముడి సరుకు వర్కింగ్ క్యాపిటల్‌కోసం చేస్తున్న ప్రయత్నాలు ఈఓఐతో సహా మంచి ఫలితాలకు గానూ జీవీఎల్ కి



ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో మూడు పర్యాయాలు స్టీల్ ప్లాంట్‌లోని అన్నీ ఉద్యోగ సంఘాలతో సమావేశాలు నిర్వహించిన జీవీఎల్ వారి ఉద్యోగ భద్రతకు మరియు ప్లాంట్ అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు



పెందుర్తి, ప్రభాతవార్త

కుల, మత, రహిత సమానత్వం కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పోరాటం చేశారని పెందుర్తి నియోజకవర్గ ఎం.ఎల్.సి అదిప్‌రాజ్ అన్నారు. అనంతరం లక్ష్మిపురం వద్ద పెందుర్తి శాసనసభ్యులు బి.ఆర్.అంబేద్కర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా 98 వార్డులో విజినగిరిపాలెం 132 జయంతి పురస్కరించుకొని శుక్రవారం అంబేద్కర్ కార్పొరేటర్ పి.వి.నరసింహం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. 98వ వార్డు కార్పొరేటర్ పి.వినరసింహం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కులానికో, మతానికో, ఒక వర్గానికో చెందిన నాయకుడు కాదని భావితరాల భారత్ భవిష్యత్ దశ దిశ నిర్ధేశనకు రాజ్యాంగం రచించిన అందించిన మేధావి కనుక అయిన అందరి నాయకులు అని అన్నాడు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పంచదర్లా శ్రీనివాసు, సిరిపురపు సురేష్, రౌతు రాంబాబు, గుసిడి అవినాష్, జి.వెంకటరమణ, లండ రాంబాబు తదితరలు పాల్గొన్నారు.


## తొలి విడత చందనం అరగదీత చందన చెక్కలు సిద్ధం



సింహాచలం ప్రభాతవార్త

దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి చందనోత్సవం (అప్పన్న నిజరూప దర్శనం) ఈనెల 23న అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. ప్రతిఏటా వైశాఖ శుద్ధ తదియనాడు సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ ఉత్సవాన్ని ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ వర్గాలు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఏడాది పొడవునా సుగంధభరిత చందనంతో కొలువుండే స్వామి ఒక్క వైశాఖ శుద్ధ తదియ నాడు మాత్రమే భక్తులకు తన నిజరూప దర్శనంగావిస్తారు. దీనినే భక్తులంతా చందనయాత్ర చందనోత్సవం గా పిలవడం జరుగుతుంది. ఆలయ ఇవో వి.త్రినాథ్‌రావు ఆధ్వర్యంలో భక్తులకు సకాల సదుపాయలు కల్పించే దిశగా ముందుకు సాగుతున్నారు. మరోవైపు ఈనెల 16న తొలి విడత చందనం అరగదీత కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి ఆలయ అర్చక పరివారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుంది. చందనత్సోవం రోజు నిజరూప దర్శనం అనంతరం తొలి విడతగా స్వామికి మూడు మణుగులు చందనాన్ని సమర్పించానున్నారు. ఆ తరువాత వచ్చే వైశాఖ జ్యేష్ఠ, ఆశాడ పౌర్ణమిలో మూడేసి మణుగులు చొప్పున ఏడాదిలో మొత్తం 12 మణుగులు (500 కేజీలు) చందనం సమర్పించడం పురూరవ చక్రవర్తి కాలం నుంచి సంప్రదాయబద్ధంగా వస్తుంది. ఈ ఏడాది చందనోత్సవానికి విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన సూచనలు చేసింది.

## పంచాయితీలకు నిధులు ఇచ్చి సర్పంచ్‌లను గౌరవించాలి



మాకవరపాలెం ఏప్రిల్ 14 ప్రభాతవార్త

పంచాయితీల నిధులు దారి మళ్లించి పారిశుధ్యం పనులు చైతం చేయలేని స్థితికి సర్పంచ్‌లు వచ్చేలా చేసిన ప్రభుత్వ వైఖరిలో మార్పురాలని సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రాము నాయుడు తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. ఈమేరకు శుక్రవారం మండల కేంద్రం మాకవరపాలెం రెవెన్యూ కార్యాలయం ఎదురుగా ఉన అంబేద్కర్ విగ్రహం వద్ద నిరాహార దీక్ష చేశారు. బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మండల టిడిపి అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు అల్లూనాయుడు సర్పంచ్‌ల తరఫున పూలమాలలు వేసి ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి మనసు మారి పంచాయితీల అభివృద్ధికి నిధులు విడుదలచేసి సర్పంచ్‌ల గౌరవం కాపాడాలని అంబేద్కర్‌కు విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. పంచాయితీ నిధులు దారి మళ్లించడంతో కనీసం ఉన్న నిధులు ఖర్చు చేయకుండా సీలింగ్ చేయడం అన్యాయమన్నారు. రాజ్యాంగస్ఫూర్తి దా; అంబేద్కర్ రచించిన రాజ్యాంగం బదులు రాష్ట్రంలో రాజారెడ్డి పాలన సాగుతుందన్నారు. కార్యక్రమంలో మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి కిరీషా సర్పంచ్‌లు ఎస్.సత్యవతి రుత్తల నందకిషోర్‌పాత్రో టిడిపి నాయకులు శీరంరెడ్డి రమణ రుత్తల జోగిపాత్రుడు సర్ల సత్యనారాయణ మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలంరాము అల్లంపల్లి వెంకటరమణ (సీనియర్‌మేనేజర్, స్టేట్‌బ్యాంక్) రుత్తల నానాజీ కోసూరు శ్రీను దుబాసి వెంకటగిరి దుంగల రమణ పలువురు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భారతావని ఉన్నంత వరకూ చిరస్మరణీయులు



మాకవరపాలెం ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత స్ఫూర్తిప్రదాత సువిశాల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారతజాతి ఉన్నంతవరకూ మరువలేని మహోన్నతమైన వ్యక్తి అని స్థానిక ఎస్సై పి.రామకృష్ణారావు కొనియాడారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని జి.నగరంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. జి.నగరం అంబేద్కర్ యువసేన గ్రామస్తులు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఎస్సై అంబేద్కర్ జీవిత చరిత్ర గుర్తు భారత వనికి ఆయన చేసిన సేవలు ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుందరరావు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలు అందించి అట్టడుగు వర్గాల వారి ఆశాజ్యోతిలో వారి హృదయాల్లో చిరస్మరణీయుడుగా నిలిచారన్నారు. కార్యక్రమంలో నేషనల్ డాకీయర్ ఉద్యోగ యూనియన్ నాయకులు కోటి రాంబాబు భూపతి అంబేద్కర్ జన్మదినం సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళి అర్పించారు. కార్యక్రమంలో వైఎస్ విజయకుమార్ మూర్తి దేముడు సి.హెచ్.అప్పారావు అధిక సంఖ్యలో యువత యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమసమాజస్థాపనే లక్ష్యంగా.. అంబేద్కర్ జీవితం త్యాగం

### మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కొయ్యూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

సమసమాజస్థాపనే లక్ష్యంగా డా.బిఆర్ అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగంచేసారంటూ పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గిరిజన సంఘాలు, గిరిజనోద్యోగుల సంఘనేతలు సీదిరిసన్యాసిరావు, నర్సిపాపారావు, ఎస్.సూరిబాబు, దుమంతిసత్యనారాయణ, నర్సిక్రిష్ణ, సత్యారావు, చంద్రకృష్ణ తదితరులు,



అలాగే వైసిపినేతలు ఎంపిపి బడుగురమేష్, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, వైస్ఎంపిపి అంబటి నూకాలమ్మ, బల్లాప్రసాద్, వేర్వేరుగా జయంతిని నిర్వహించారు. అంబేద్కర్‌విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కేకుకట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. మండలంలోని పలుగ్రామ సచివాలయాలల్లోనూ అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభలు నిర్వహించి అంబేద్కర్ జీవితంగూర్చి స్మరించుకున్నారు. వనసలపాడులో గ్రామపెద్దలు దువ్వరిజోగారావు,లోతాపద్మశ్రీనివాస్, సుర్లభూమయ్య ఆధ్వర్యంలోనూ, రావణాపల్లిలో చింతపల్లి ఎంఎస్టెస్ జైతారాజులమ్మ నేతృత్వంలో ఎంఎస్టెస్‌డైరెక్టర్ అచ్యుత్, పంచాయితీకార్యదర్శి రమని, వార్డుసభ్యులు ఆధ్వర్యంలోనూ, అలాగే పెదమాకవరం గ్రామసచివాలయంలో నడింపాలెం సర్పంచ్ వెంకటలక్ష్మి, మాకవరం సర్పంచ్, వార్డుమెంబరు బాబ్జీ, సెక్రటరీ జగదీష్, ఫైదిరాజు ఆధ్వర్యంలోనూ అంబేద్కర్ జయంతి వేడుకలు వేర్వేరుగా నిర్వహించారు.

## శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ 11వ వార్షికోత్సవ మహోత్సవం



నక్కపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం న్యాయంపూడి గ్రామంలో శ్రీశ్రీశ్రీఅభయాంజనేయ11వ వార్షికోత్సవమహోత్సవం పురస్కరించుకుని ఏకాహం భజనలు భక్తబృందాలు కోలాహలం వంటి కార్యక్రమాలు ఆలయకమిటీ నిర్వహించారు. 15వ తేదీన వార్షికోత్సవం సందర్భంగా ఉదయంనుండి ఆలయమునందు స్వామివారిపూజ, అభిషేకం, అర్చన సామూహికపూజలు హోమం పూర్ణాహుతి అనంతరం భక్తులకు స్వామివారి దర్శనభాగ్యం కలిగించి మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు యావన్మంది శ్రీశ్రీశ్రీ అభయాంజనేయస్వామివారిని దర్శించి ఆయన కృపకు పాత్రులు కావల్సిందిగా కోరారు.

## సమస్త విజ్ఞాన ప్రపూర్ణుడు డా.బిఆర్ అంబేద్కర్



విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

సమస్త సమగ్ర విజ్ఞాన పరిపూర్ణుడిగా భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ నిలుస్తారని ఏయూ విద్యార్థులు ప్రతిధ్వనించారు. అంబేద్కర్ జయంతిని పురష్కరించుకొని ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రతిధ్వనించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఇంటర్ డిస్కొనరీ థాట్స్ అండ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పానల్ డిస్కషన్‌లో ఏయూ కు చెందిన ఫార్మసీ, ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ న్యాయ ఆర్ట్స్ కళాశాలకు చెందిన 25మంది విద్యార్థులు పాల్గొన్నారు. అంబేద్కర్ తన జీవితకాలంలో ఈ రంగాలకు చేసిన విశేష కృషిని విద్యార్థులు వేదికపై అవిష్కరించారు. న్యాయ కళాశాల విద్యార్థిని డి హర్షిత మాట్లాడుతూ వర్ణ వ్యవస్థ నిరూ మ్మలన లక్ష్యంగా అంబేద్కర్ పనిచేసశారని చెప్పారు. కంప్యూటర్ సైన్స్ విభాగ విద్యార్థిని శ్రేయ మాట్లాడుతూ నేడు భారతదేశంలో అందుబాటులోకి వచ్చిన డిజిటల్ ఇండియా అంబేద్కర్ ఆశయాన్ని సాకారం చేస్తోందని చెప్పారు. సమాన అవకాశాలు డిజిటల్ ఇండియాతో చేరువవుతున్నాయని అన్నారు. సైన్స్ కళాశాల విద్యార్థిని రేష్మ మాట్లాడుతూ దేశంలో ప్రఖ్యాత శాస్త్ర పరిశోధన కేంద్రాలను నెలకొల్పడంలో అంబేద్కర్ కృషిని వివరించారు. జర్నలిజం విభాగ విద్యార్థిని జి కళ్యాణి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి సామాజిక మార్పుకు ప్రసార మాధ్యమాలు ఉపయుక్తంగా నిలవాలని అంబేద్కర్ ఆశించారని అంబేద్కర్ స్వయంగా పలు పత్రికలను నిర్వహించిన సందర్భాన్ని తెలియజేశారు. ఫార్మసీ విద్యార్థి చిదానంద మాట్లాడుతూ వైద్యం అందరికీ హక్కుగా ఉండాలని అంబేద్కర్ ఆశించిన విషయం గుర్తు చేశారు నా యవిద్యార్థిని యమునశ్రీ మాట్లాడుతూ మహిళా హక్కుల ప్రధాతగా అంబేద్కర్ చెప్పవచ్చని వారిసామార్థ్యలను గుర్తించి అవకాశాలను కల్పించాలని అంబేద్కర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్ హైకోర్టు న్యాయవాది జయప్రకాష్‌బాబు ఏయూ సైన్స్ కళాశాల పూర్వప్రిన్సిపాల్ ఆచార్య జి జ్ఞానమణి అంబేద్కర్ చైర్ ప్రొ.ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్‌లు సర్టిఫికేట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రర్ వి కృష్ణమోహన్ మాట్లాడుతూ విభిన్న శాస్త్రాలపై ఆపార అనుభవం కలిగిన మేధో శక్తిగా భారతరత్న బిఆర్ అంబేద్కర్ నిలుస్తారని అన్నారు. ఆచార్య కె జ్ఞానమని మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు తత్వాన్ని ప్రచారంలోకి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది జయప్రకాష్‌బాబు మాట్లాడుతూ గౌరవ ప్రధానమైన జీవనాన్ని దేశ ృజలందరికీ అందించాలని అంబేద్కర్ కోరుకునే వారిని పారు అసమానతల నిర్యూలన సమాన వేతనాల సాధన సమాన హక్కులు సమానత్వం కోసం అంబేద్కర్ కృషి చేశారని వివరించారు. ఆత్మగౌరవం మానవ హక్కులతో సాగించడాన్ని కోరుకునే వారిని గుర్తు చేశారు. అంబేద్కర్ చైర్ ఉద్దేశాలు భవిష్యత్తు కార్యాచరణను ఆచార్య జేమ్స్ స్టీఫెన్ వివరించారు.

## నేషనల్ స్కిల్ ఎక్స్ పో వేసవి వస్త్రాల సందడి



విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

ఈ వేసవిలో సేద తీర్చే అనేక రకాల కాటన్ వస్త్రాలు వివాహాది శుభకార్యాలకు అవసరమైన పట్టు వస్త్రాలు మీ కుటుంబం అంతటికి కాలసిన మీరు తయారు చేసుకున్న జాబితాలోని అన్ని వస్త్రాలు ఒకేచోట అందించాలనే లక్ష్యంతో శుక్రవారం స్థానిక హోటల్ నందు ఈ నేషనల్ ఎక్స పో 13 నుంచి 17 ఏప్రిల్ వరకు 5రోజుల పాటు ప్రదర్శన అమ్మకాలు నిర్వహిస్తున్నారు. నాణ్యమైన చీరలు, సూట్లు ఇతర దుస్తులు, ప్రదర్శనలో కలవు, ఇందులో 80మందికి పైగా మాస్టర్ వీవర్ల, డిజైనర్లు తమ వస్త్రాలను ప్రదర్శిస్తున్నారు. నేషనల్ స్కిల్ ఎక్స్‌పో నందు పేరొందిన గొప్ప చరిత్ర కలిగిన పటాన్ నుంచి తెచ్చిన ఆకర్షణీయమైన పటోలా చీరలు, వ్యూహాత్మకంగా రూపొందిన విభిన్న రంగులలో లభిస్తుందన్నాయన్నారు. విశాఖ వాసులు ఈ అవకాశం వినియోగించుకోవలసినదిగా తమకు నచ్చిన వస్త్రాలు కొనుగోలు చేసుకోవలిసినదిగా నిర్వాహకులు కోరుచున్నారు. ప్రవేశం ఉచితం అన్ని రకాల కార్డులు చెల్లింపులు స్వీకరిస్తారు. ప్రదర్శన ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఉంటుందని తెలిపారు.

## శామ్‌సంగ్ బిగ్ డేటా సర్టిఫికేట్లు పొందిన ఆల్-గర్ల్స్ బ్యాచ్

### 153 మంది విద్యార్థునులకు ఏఐ డేటా కోర్సుల సర్టిఫికేట్ల ప్రదానం




విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

శామ్‌సంగ్ ఇండియా ఫ్లాగ్‌షిప్ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నంలోని శామ్‌సంగ్ ఇన్నోవేషన్‌క్యాంపస్‌లో తన మొదటి ఆల్ గర్ల్స్ బ్యాచ్ 153మంది విద్యార్దినులకు ఏఐ మరియు బిగ్ డేటా కోర్సులను ముగించింది. భారతదేశానికి బలమైన భాగస్వామిగా ఉండేందుకు కలిసి పని చేసేందుకుతన నిబద్ధతను పునరుద్ఘాటించింది. ప్రభుత్వంతో కలిసి యువత పవరింగ్ డిజిటల్ ఇండియా మొత్తం 153 మంది విద్యార్థినుల బ్యాచ్‌లో 75 మంది ఏఐలో 78 మంది బిగ్ డేటాలో శిక్షణ పొందగా, అనంతరం వారిని సత్కరించారు. ఏఐ కోర్సును ఎంచుకున్న వారు 270 గంటల థియారీ శిక్షణ 80 గంటల ప్రాజెక్ట్ వర్క్‌ను పూర్తి చేయవలసి ఉంటుంది. కోడింగ్ ప్రోగ్రామింగ్ కోర్సును ఎంచుకునే పార్టిసిపెంట్లు 80 గంటల శిక్షణ అనంతరం హ్యాకథ్యాన్‌లో భాగంగా అవుతారు.

## దళితులకు ఒక గుర్తింపు, సమానత్వాన్ని ప్రసాదించిన గొప్ప వ్యక్తి డా.అంబేద్కర్



జగదాంబ, ఏప్రిల్ 14,ప్రభాతవార్త

భారతరాజ్యాంగ నిర్మాత, సామాజిక ఉద్యమ నిర్మాత భారత రత్న డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా 55వ వార్డ టిడిపి కార్యాలయంవద్ద టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి డా. ఈతలపాక సుజాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గంట్యాడ వీరుబాబు, ఈ.ఈశ్వరరావు,జె.ప్రకాష్,ఎం.సతీష్, ఎం.లపతి, వి.అప్పలనర్సమ్మ, డి.వర, వి.మేరి,ఎం.ఈశ్వరమ్మ, సిహెచ్‌వీరమ్మ తదితరులు పాల్గొని జోహారులర్పించారు. ఈ సందర్భ:గా ఈతలపాక సుజాత మాట్లాడుతూ అంటరాని కులంలో పుట్టిన అంబేద్కర్ తనస్వయంకృషితో ప్రపంచ మేధావిగా మారారని కొనియాడారు. దళితులకు సమాజంలో ఒక గుర్తింపు, సమానత్వాన్ని ప్రసాదించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఆయన ఆశయ సాధనకుప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు.

## హమ్మయ్య.. ఎట్టకేలకు గింజర్తి వంతెన పనులు ప్రారంభం



కొయ్యూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

ఎన్నోఏళ్లుగా, ఎన్నాళ్లుగా పెండింగ్‌లోఉన్న మండలంలోని చింతలపూడి-గింజర్తి గ్రామాలమద్య వంతెన నిర్మాణంపనులు ఎట్టకేలకు శుక్రవారం ప్రారంభమయ్యాయి. చింతలపూడి సర్పంచ్ సెగ్గెరమాదేవి, ఎంపిటిసి సభ్యురాలు పొడుగురత్నం, మాజీసర్పంచ్ మేడాకృష్ణ, వైసిపినేతలు దూపంశ్రీను, ఉల్లిసూరిబాబు, దేశినమహేష్ తదితరుల సమక్షంలో పనులను ప్రారంభించారు. ఇక్కడ ఉన్న కల్వర్టు పూర్తిగా శిధిలమవడంతో వాహనాలరాకపోకలకు పూర్తిగా అంతరాయం ఏర్పడి సుమారు 30 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడిన విషయం విధితమే. ఈ ఇక్కడ వంతెన నిర్మాణానికి ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదంటూ ఈ గ్రామాలప్రజలు విమర్శలు గుప్పించిన సంధర్భాలు కూడా ఉన్నాయి. మొత్తంమీద ఎన్నో రోజుల తరువాత వంతెన నిర్మాణపనులు ప్రారంభమవడంతో అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆధ్యాతికత, సేవాభావం పెంపొందించడమే లక్ష్యంగా..

### రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ



కొయ్యూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

ఆథ్యాత్మి కతను, సేవాభావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా తునికి చెందిన రెడ్డిసంక్షేమసంఘం ఆధ్వర్యంలో శర్మమాస్టారు, బృందం సభ్యులు బాలారం నానాజీ, దొంకాడ నానాజీ సహకారంతో శుక్రవారం మండలంలోని మర్రివాడలో గ్రామస్థులకు దుస్తులు, మర్రివాడ, దొడ్డవరం, బొంతువలస పాఠశాలల విద్యార్థులకు క్రీడాసామాగ్రిని పంపిణీచేశారు. మర్రివాడలో ఈ దుస్తులు, క్రీడా సామాగ్రి పంపిణీ సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మర్రివాడ గ్రామానికి చెందిన విశ్వహిందూపరిషత్ జిల్లాసహాయ కార్యదర్శి సడ్డా వెంకటేశ్వర్లు, గ్రామపెద్దలు పొత్తూరు తాతారావు, కంకిపాటి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నక్కపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

ఎస్‌రాయవరం మండలం గుడివాడ గ్రామంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ ఉత్తరాంధ్రా కిషాన్ మోర్చా జోనల్ ఇంచార్జి పాకలపాటి రవిరాజు, నియోజకవర్గ కన్వీనర్ ధూళి నూకరాజు వీరు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ఆదర్శాలు భావితరాలకు మార్గదర్శకంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీనాయకులు, కార్యకర్తలు గ్రామానికి చెందిన దళితులు పాల్గొన్నారు.

## చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



నక్కపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయంలో శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ వేషదారిణలో చిన్నారులు అందరినీ అలరించారు. గ్రంథాలయాధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయుడు ఎన్‌విఎస్ ఆచార్యులు అంబేద్కర్ సేవలను విద్యార్థులకు వివరించారు. న్యాయవాదిగా, రాజకీయ నేతగా సామాజిక సంస్కర్తగా భారతదేశ ప్రజలకు పరిచయం అక్కరలేని గొప్పవ్యక్తిగా ఆయన పేరుపొందారని ఆచార్యులు అన్నారు. కులమత రహిత ఆధునిక సమాజస్థాపన కోసం ఆయన తన జీవితాన్నే అంకితంచేసిన మహనీయుడుగా చెప్పారు. అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తిదాయకంగా తెలిపారు. విద్యార్దులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్‌సతీష్, చిరంజీవి, వాలంటీర్ ఎంవరలక్ష్మి, సిబ్బంది విరమణమ్మ, గ్రంధాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అప్పలరాజు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పిఎల్‌పురం ఎస్సీకాలనీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం పిఎల్‌పురం గ్రామం ఎస్సీకాలనీలో అంబేద్కర్ యువజనసేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలో అంబేద్కర్ జయంతోత్సవాలను పురస్కరించుకుని పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆహ్వానితులు సుప్రీంకోర్టున్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ అంబేద్కర్ సభాప్రాంగణం వద్ద ఉన్న విగ్రహానికి పాలాభిషేకం చేశారు. చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన చేసి వందన సమర్పణ గావించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది కృష్ణస్వరూప్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్‌గా చెప్పారు. భ్రష్టుపట్టిన సమాజాన్ని అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంతో మానవ జీవనమనుగడ అద్భుతంగా ఉండేవిధంగా తీర్చిదిద్దిన మహానుభావుడు అంబేద్కర్‌గా తెలిపారు. ఈ కార్యక్రమంలో బడుగు సత్యనారాయణ, ఎందుర్గారావు, సింహాచలం, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో 27వేల ఎకరాల భూములలో సరిహద్దుల సర్వే

### రెండు గ్రామాల్లో తొలిదశలో జగనన్న భూరక్ష స్టోన్ ప్లాంటేషన్

### తహశీల్దార్ జయప్రకాష్



పాయకరావుపేట, ఏప్రిల్, 14 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలంలో గుంటపల్లి, కేశవరం ఈ రెండు గామాలలో జగనన్న భూరక్ష స్టోన్‌ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టినట్టు తహశీల్ధార్ జయప్రకాష్ తెలియజేశారు. శుక్రవారం మండలంలో గుంటపల్లి గ్రామంలో స్టోన్‌ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా సరిహద్దుల్లో రాళ్ళు ఏర్పాటుచేసే కార్యక్రమం నిబంధనల ప్రకారం చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్ధార్ జయప్రకాష్ మాట్లాడుతూ మండలంలో 27వేల ఎకరాలకు సర్వే నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగా మొదటిదశలో కేశవరం 330, గుంటపల్లి 330 ఈ రెండు గ్రామాలకు స్టోన్సు వచ్చాయని ఈ ప్రక్రియలో భాగంగా వాటిని సరిహద్దుల్లో ఏర్పాటుచేసే కార్యక్రమం చేపట్టడం ప్రస్తుతం జరుగుతుందని మరుసటి రోజునాటికి చేపట్టిన పనులు పూర్తయిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలోరెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుంటపల్లి దళితవాడల్లో రెండు గ్లాసుల పద్ధతిని రూపుమాపిన గెడ్డం బుజ్జి

### దళితులతో సహపంక్తి భోజనాల్లో పాల్గొన్న వైనం

### ఎస్సీ యువజన సంఘం అధ్యక్షులు పల్లి దుర్గారావు



పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

గుంటపల్లిగ్రామం దళితవాడల్లో జిసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గెడ్డంబుజ్జి అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని ఎస్సీయువజన సంఘం అధ్యక్షులు మాజీఎంపీటీసి పల్లిదుర్గారావు అన్నారు. అంబేద్కర్ 132వ జయంతి వేడుకల్లో భాగంగా గుంటపల్లిగ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా తరలివచ్చి అంబేద్కర్ విగ్రహానికి గెడ్డంబుజ్జి తొలుత పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి రెండు చేతులు జోడించి వందన సమర్పణ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీఎంపీటీసి పల్లెదుర్గారావు దళితవాడలకు గెడ్డం బుజ్జి చేసిన సేవలు వివరించారు. గతంలో రెండు గ్లాసులు పద్ధతి ఇక్కడ ఉండేదన్నారు. గెడ్డం బుజ్జి ఈ తరహా విధానానికి స్వస్థిపలికి అంతా సమానమేనని చాటిచెప్పడం జరిగిందన్నారు. ఇక్కడ దళితవాడలో అంబేద్కర్ విగ్రహం, అలాగే కమ్యూనిటీహాలు స్టేజి ఇవన్నీ గెడ్డం బుజ్జి తోడ్పాటుతో సమకూర్చినవేనని చెప్పారు. ప్రతి కార్యక్రమానికి పిలిచిన వెంటనే వచ్చి దళితులతో కలిసి సహపంక్తి భోజనాల్లో పాల్గొంటూ దళితులలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్న గెడ్డం బుజ్జి సహృదయం మాటలతో వర్ణింపశక్యం కాదన్నారు. ఈ సందర్భంగా గెడ్డం బుజ్జి మాట్లాడుతూ అంబేద్కర్ స్టేజీ చుట్టూ ప్రహరీగోడకు అవసరమయ్యే కల్వర్టులకు నిధులు ఎంపీటీసిగ్రాంట్ నుంచి కోరతామన్నారు. అవసరమైతే పంచాయితీ నిధులు నుంచి ఈ పనులు పూర్తయ్యేవిధంగా కృషి చేస్తామన్నారు. అంబేద్కర్ ఒకవ్యక్తి కాదని సామూహికశక్తిగా చెప్పారు. ఈరోజు భారతదేశం స్వేచ్ఛా స్వాతంత్రాలతో నిండిఉన్నదంటే అదంతా అంబేద్కర్ చలువవల్లేనని తెలిపారు. దళితవాడలు అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలన్నారు. దళితులు విద్యావంతులుగా ఎదగాలన్నారు. అంబేద్కర్ ఆశయసాధనలో ప్రతిఒక్కరూ నడవాలన్నారు. కార్యక్రమంలో గెడ్డంకన్నబాబు, ఎంఈవో గాంధీ, ఎస్సీ యువజన సంఘం క్యాషియర్ గంటేటి లాజర్, సెక్రటరీ యాదగిరి పాండురంగ, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మేకాప్రకాష్, సెక్రటరీ సోమల అర్జున్, క్యాషియర్ కువ్వల రత్నకిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ



పాయకరావుపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అంబేద్కర్ 132వ జయంతి సంధర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో స్థానిక చిత్రమందిర్ సెంటర్ వద్ద పులిహోర మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను దళితనాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళితనాయకులు గారా ప్రసాద్, బీజేపీ నాయకులు తోట నగేష్, వైసిపి నాయకులు గూటూరు శ్రీను, దగ్గుపల్లి సాయిబాబా, దళితనాయకులు రాయిరమేష్, పెదపాటి మేఘరంజన్, నెలపర్తిఅర్జున్, తుమ్మలపల్లి లక్ష్మణరావు, సలికేగోవిందరావు, తుమ్మలపల్లి కుమార్, తుమ్మలపల్లి రామారావు, సలికేఅచ్చిరాజు, తుమ్మలపల్లి సతీష్, సూరా సుబ్రహ్మణ్యం, కశింకోటసత్తిబాబు, గుల్లా నాగరాజు, జొన్నకూటి సూరిబాబు, చిరుకూరిపేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డిపోలో విజిలెన్స్ తనిఖీలు

ఆరిలోవ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

జీవీయంసీ 9వ వార్డు ఆరిలోవ, సంజయ్‌గాంధీకాలనీలో డిపో నంబర్ -220లో శుక్రవారం విజిలెన్స్ అధికారులు తనిఖీ నిర్వహించారు. పేదప్రజలకు చేరవల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టించేందుకు ప్రయత్నంలో భాగంగా ఉండాల్సిన నిల్వ కంటే అధికంగా నిల్వలు ఉన్నట్లు పిర్యాధి రావడంతో గురువారం అర్ధరాత్రి నుండి డిపోలో విజిలెన్స్ ఆదికారులు సోదాలు చేశారు. ఈ - పోస్‌కు సంబంధించిన సర్వర్ ఓపెన్ అవ్వకపోవడంతో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టలేదని ఇన్స్‌స్పెక్టర్ లక్ష్మోజీ తెలిపారు.

# అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలి

## జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి



అనకాపల్లి, ఏప్రిల్ 14,ప్రభాతవార్త

అంబేడ్కర్ మనకు ఇచ్చిన రాజ్యాంగం స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేయాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ గురించి చెప్పాలంటే ఒకరోజు కూడా చాలదని ఆయన ఆశయాలు ఆదర్శాలు మన జీవన శైలిలో పాటించాలన్నారు. మనగ్రామీణ జిల్లా రాష్ట్రం దేశం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రజల దృష్టికి వచ్చిన ఏ సమస్యనైనా జిల్లాయంత్రాంగానికి తెలియచేస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. భారతదేశం ఉన్నంతకాలం అంబేడ్కర్ పేరు చిరస్థాయిగా ఉంటుందన్నారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ అణగారిన వర్గాల తలరాతలు మార్చే సమసమాజ స్థాపన విధాత అని కొనియాడారు. అంబేడ్కర్ ఆశయాల సాధన ధ్యేయంగా సిఎం జగన్మోహనరెడ్డి పనిచేస్తున్నారన్నారు. విద్యార్థులంతా ప్రకృతి, సంస్కృతిని అర్థం చేసుకుని మీ భవిష్యత్‌ని అంబేడ్కర్ లా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి.సత్యవతి మాట్లాడుతూ భారతరత్న అంబేడ్కర్ దేశం గర్వించదగ్గ స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. భగవద్గీత లాంటి రాజ్యాంగాన్ని అందించారని, అనేక ఇబ్బందులను ఎదుర్కొని కులవివక్షలు, చాందస వాదాలు, దురాధారాలతొట పోరాడి ప్రపంచ మేధావి అయ్యారన్నారు. ఎంపి సత్యవతి జిల్లా కలెక్టర్‌కు రాజ్యాంగ పుస్తకం అందజేశారు. జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి జన్మదినం సందర్భంగా ఆయన సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనచేసి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహన్నవి, జిల్లారెవెన్యూ అధికారి పి.వెంకటరమణ వైస్ జెడ్‌సిపి బి వరాహ సత్యవతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి టి.అజయ్‌బాబు, బిసి సంక్షేమ శాఖ, డిడికె.రాజేశ్వరి, ఎంపిపి గొర్లెసూరిబాబు, డివివి సభ్యులు అప్పారావు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.


# మక్కామసీద్‌లో డాక్టర్ జహీర్ అహ్మద్ ఇఫ్తార్ విందు



జగదాంబ, ఏప్రిల్ 14,ప్రభాతవార్త

డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటుచేసారు. రంజాన్ 30 రోజులు సూర్యోదయం నుంచి, సూర్యాస్తమయం వరకు కనీసం మంచినీళ్ళు కూడా తాగకుండా ప్రపంచంలో ముస్లింలంతా ఉపవాసాలు చేస్తారు. ఆ సమయంలో పవిత్రంగా ప్రార్థనలు చేస్తారు. దానిలో భాగంగా రంజాన్ మాసంలో 20వ రోజున రాత్రంతా కూడా ముస్లింలు మసీదులో ప్రార్థనలు చేస్తూ, దేవుడి ప్రార్థనలో గడుపుతారు. ఆ సందర్భంగా ఎవరైతే ఉపవాసం చేస్తారో ఆ సాయంత్రం ఉపవాసం ఉపసంహారించుకునే సమయం ఇఫ్తార్ అంటారు. ఈ రోజు 20వ రోజు సందర్భంగా సుమారు 1000 మందికి ఇఫ్తార్ విందును డాక్టర్ జహీర్ అహ్మద్ జగదాంబ జంక్షన్లోగల మక్కా మసీదులో ఇఫ్తార్‌విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ చైర్మన్ మక్సూద్ అహ్మద్,డాక్టర్ ముస్తాక్ అహ్మద్, రిజ్వాన, డాక్టర్ జహీర్ అహ్మద్, తాజ్, ఎఫ్‌ఆర్ ఖాన్, మున్నీర్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద సంస్థలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



జగదాంబ, ఏప్రిల్ 14,ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వివేకా నంద సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్ వైఎస్సార్ సిపి నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ, మాజీ ఎసిపి రంగరాజు, వారికుమారులు చైతన్య, రౌండ్ టేబుల్ చైర్మన్ మకు స్దఅహ్మద్ పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన అంబేద్కర్ ఆయన చనిపోయిన తర్వాత మన ప్రభుత్వం భారతరత్న అవార్డును ప్రకటించిందన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు స్నాక్స్‌ను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

## దువ్వాడ శాంతి భద్రతల సిఐ బి.శ్రీనివాసరావు



అగనంపూడి, ఏప్రిల్ 14,ప్రభాతవార్త

అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని దువ్వాడ పోలీస్‌స్టేషన్ శాంతి భద్రతల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొండయ్య వలస జిల్లాపరిషత్ హైస్కూల్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ముఖ్యఅతిధి బి.శ్రీనివాసరావు అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి ఘననివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచదేశాల్లో మన దేశంయొక్క అన్ని వర్గాలకు మేలు జరిగే విధంగా ప్రజాస్వామ్య హక్కులను రూపకల్పన చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్.అంబేడ ్కర్ అని అన్నారు. అమలుచేయడంలో ప్రభుత్వాలు తాత్సారం చేస్తున్నాయని కొండయ్యవలస అంబేడ ్కర్ యువసేన నాయకులు మువ్వలరవి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిల్లా కొండలరావు బలిరెడ్డి శ్రీను పట్టారామ అప్పారావు బులిరెడ్డి అప్పారావు, విందుల వరహాలు విందుల మోహన్రావు, పిల్లా సురేష్ పెదిరెడ్ల హరీష్ పుచ్చరమేష్ కుండల అప్పలరాజు పట్నాల అప్పలరాజు పుచ్చ మణిబాబు పుచ్చ శివపుచ్చ సన్యాసిరావు, వెంకరగుణశ్రీను,వంకర అయ్యప్ప వెంకటరమేష్, మువ్వల స్వామీజీ, వంకర నరసింహారావు, గ్రామ పెద్దలు యూత్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి




అనకాపల్లి, ఏప్రిల్ 14,ప్రభాతవార్త

బాబాసాహెబ్ అంబేద్కర్‌ని స్ఫూర్తిగా తీసుకుని పోలీసులు రాజ్యాంగ పరిధిలో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నైతిక విలువలు పాటిస్తూ, పోలీస్ శాఖకు పేరు తెచ్చేలా కృషిచేయాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ, అదనపు ఎస్పీలు టి.విజయబాస్కర్, పి.సత్యనారాయణరావు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ దేశానికి నిర్దేశించిన సేవలు ద్వారా ప్రతిఒక్కరు స్ఫూర్తి పొందాలన్నారు. పేద, బడుగు వర్గాల శ్రేయస్సు కోసం, తద్వారా దేశ అభ్యుదయం కోసం జీవితాన్ని అంకితం చేసిన అంబేద్కర్‌ని భావితరాలకు తెలిసేలా స్మరించుకోవాలన్నారు.

# 14-17 ఏప్రిల్ 2023 వరకు బ్లాక్ బస్టర్ వేల్యూడేస్ ప్రకటన

విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

స్మార్ట్ ఫోన్స్ గృహపకరణాలు ఫ్యాషన్ సౌందర్య అవసరాలు కిరాణా సరుకులు టీవీలు నిత్యావసరాలు ఇంకా ఎన్నో వాటి నుంచి సురక్షింతమైన చెల్లింపులు సులభంగా వాపసు చేయడం వంటి సదుపాయాలతో గొప్ప ధరలకు కస్టమర్స్ షాపింగ్‌కు ఆనందించవచ్చు. ఎస్‌బీ ఐ క్రెడిట్ కార్డ్ ఈఎంఐ లావాదేవీలతో కస్టమర్స్ 10 శాతం తక్షణ బ్యాంక్ డిస్కౌంట్ పొందవచ్చు. బ్లాక్ బస్టర్ వేల్యూ డేస్ సమయంలో షాపింగ్ చేసిన కస్టమర్ల వి-గార్డ్ బోట్, శామ్‌సంగ్ వన్ లైజాల్ ఉపకరణాలు జవేరి పెరల్స్ ఇంకా ఎన్నో శ్రేణులలో బ్రాండ్స్ నుంచి గొప్ప ఆఫర్స్‌తో మరింత ఆదా చేయడానికి ఎదురూచుడవచ్చు అదనంగా ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్స్ క్రెడిట్ ఈఎంఐతో అదనంగా 10శాతం తక్షణ డిస్కౌంట్ ను కూడా ఆనందించవచ్చు విక్రేతలు నుంచి ఆఫర్స్ డీల్స్‌తో బ్లాక్ బస్టర వేల్యూ డేస్ సమయంలో అమోజాన్.ఇన్ నుంచి కస్టమర్స్ ఆనందించవచ్చు.

# పేదలందరికి ఇళ్ల పథకానికి జగన్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

5వ పేజీ తరువాయి

**టిడ్కో పథకం ద్వారా లబ్దిదారులకు రూ.21 వేల కోట్ల లబ్ది**

జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం టిడ్కో హౌసింగ్ పథకం ద్వారా లబ్దిదారులకు రూ.21000 కోట్ల లబ్ది చేకూరుస్తుందని చెప్పారు.న గత ప్రభుత్వంలో 300 టిడ్కో ఇళ్ళ లబ్దిదారులు రూ.2.85 లక్షల బ్యాంకు లోన్ చెల్లించాల్సి ఉండేదన్నారు. వడ్డీతో కలిపి ఒక్కో లబ్దిదారుడు రూ.7.20 లక్షల మేర చెల్లించాల్సి వచ్చేదని, అది ఇప్పుడుపూర్తిగా ఉచితమని చెప్పారు. ఇళ్ళ పథకానికి జగన్‌ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ఇదే నిదర్శనమని చెప్పారు.

**అంబేడ్కర్ ఆశయాల సాధనకు జగన్ ప్రభుత్వం కట్టుబడిఉంది.**

బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలనుస్మరించుకుంటు ఆయన సేవలను విజయసాయిరెడ్డి కొనియాడారు. అంబేడ్కర్ ఆశయాల సాధనకు ఈ భ్రుత్వం కట్టుబడి ఉందన్నారు. విజయవాడలో 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రభుత్వం నిర్మిస్తోందని చెప్పారు.

**చరిత్ర సృష్టించిన భారత ఇంజనీర్లు:**

భారతదేశంలో మొదటిసారిగా నీటి అడుగున రైలును టిడిపి కొత్తచరిత్ర సృష్టించిన కోల్‌కతా మెట్రో ఇంజనీర్లు కార్మికులకు విజయసాయిరెడ్డి అభినందనలు తెలిపారు. కోల్‌కతా, హౌరాల మధ్య హుబ్లీనది కింద నిర్మించిన సొరంగంలో వేయబడినమెట్రో రైలు మార్గం చక్కటి ఇంజనీరింగ్‌కు ఉదాహరణ అన్నారు.

# చైన్ స్నాచింగ్స్ నేరస్తుడు అరెస్ట్

5వ పేజీ తరువాయి

దసరా పండుగ రోజు సాయంత్రం 7 గంటల సమయంలో తెలగపూడి పద్మావతి (51), మురళీనగర్ రామాలయం నుంచి తన ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా ఆ సమయంలో గుర్తు తెలియని దుండగుడు స్కూటీపై వచ్చి ఆమె మెడలో ఉన్న 4 తులాల బంగారం నల్లపూసల దండ తెంపుకుని పరారయ్యాడు. దీంతో బాధితురాలు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. అలాగే ఈ ఏడాది మార్చి 21వ తేదీ ఉగాది పండుగ ముందు రోజు పొన్నాడ అమ్మాజీ (45) ఆమె మహిళ బార్మ క్యాంప్ నూకాలమ్మ తల్లి గుడి నుంచి మురళీనగర్‌లోని తన ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా, పట్టాభిరెడ్డి తోట ప్రాంతంలో ఓ దుండగుడు స్కూటీ పై వచ్చి, ఆమె మెడలో ఉన్న 6 తులాలు బంగారం పుస్తులతాడు నల్లపూసల దండ తెంపుకుని పరాయ్యాడు. ఈమేరకు బాధితురాలు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. కంచరపాలెం పీఎస్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్స్‌ను చేదించడానికి క్రైమ్స్ డీసీపీ నాగన్న, క్రైమ్స్ ఏడిసిపి గంగాధరం, సీసీఎస్ ఎడిసిపి స్రావంకుమార్, క్రైమ్స్ ఏసిపి వెంకటరావు లావాదేవీల మేరకు వెస్ట్ క్రైమ్స్ సి.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్ ఏర్పాటు రంగంలోని దిగింది. సమగ్ర విచారణ అనంతరం చైన్ స్నాచి ంగ్స్ చేసిన నేరస్తుడు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలానికి చెందిన దుక్కా జయరాంగా గుర్తించారు ఈమేరకు నేరస్తుడుని కైలాసపురం ప్రాంతంలో అరెస్టు చేశారు. ముద్దాయి కంచరపాలెం పరిధిలోని రెండు స్నాచింగ్స్, గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక స్నాచింగ్స్‌తో పాటుగా మోటార్ సైకిల్ దొంగిలించినట్టు దర్యాప్తులో ఒప్పుకున్నాడు. అతని నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకొన్నారు. చాకచక్యంగా నేరస్తుడిని అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనపర్చిన వెస్ట్ క్రైమ్ సబ్ డివిజన్ సిఐ కె.దుర్గాప్రసాదరావుతో పాటుగా అతని బృందం ఎస్సైలు ఎన్,సునీల్. ఎస్ నరసింగరాజు, ఎండి సల్మాన్ బేగ్, సిబ్బంది పి.గణేశ్, జివివి కిశోర్, ఎన్ఎస్‌బి నవీన్ కుమార్, వై.శివకుమార్ పి.పైడిరాజు వై.శివ, ఎస్.రవిబాబులను డిసిపి అభినందించారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి స్ఫూర్తిదాయకం

5వ పేజీ తరువాయి

కార్యాచరణ మహోన్నతమైనదన్నారు. అంబేద్కర్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్ళాలన్నారు. దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శమన్నారు. పేద, సామాన్యుల ప్రయోజాలను దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీతో పాటుగా డిసిపి (క్రైమ్స్) జి.నాగన్న, స్పెషల్ బ్రాంచ్ ఏడీసీపీ జి.గంగాధర్, ఏడీసీపీ (అడ్మిన్) ఎం.ఆర్.కె.రాజు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు మినిస్టీరియల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బాబా సాహెబ్... సమానత్వానికి ప్రతీక

5వ పేజీ తరువాయి

గాజువాక పోలీస్ స్టేషన్‌లో ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేసిన మహోన్నత వ్యక్తిగా అభివర్ణించారు. బాబాసాహెభ్ అంబేద్కర్ జీవితం ప్రజలకు స్ఫూరిదాయకంగా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ ఏసిపి త్రినాధ్, గాజువాక సిఐతో పాటుగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్ ఉద్యమంపై ఉక్కు సహాయ మంత్రిని నిలదీయలేని నాయకులు

5వ పేజీ తరువాయి

ఇటువంటి సీరియస్‌ప్రయత్నమే చేసి ఉంటే విశాఖ ఉక్కును ప్రేవేటీకరణ చేయడం లేదన్న ప్రకటననుకేంద్రం చేత రాష్ట్రప్రభుత్వం ఇప్పటికీ ఎందుకు ఇప్పించలేకపోయిందో; మంత్రి అమర్‌నాథ్ ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంది కాని విశాఖ ఉక్కు సహాయమంత్రి ఫగ్గన్‌సింగ్ విశాఖ వచ్చిన సందర్భంగా కూడా పరిశ్రమల మంత్రి హోదాల్లో ఉన్న అమర్‌నాథ్ కనీసం కలవలేదంటే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ సమస్య విషయం పరిష్కారమయ్యే పరిస్థితి లేదన్న విషయం సుస్పష్టమౌతుంది. ఉక్కుసహాయ మంత్రి ఫగ్గన్ సింగ్‌ను నిలదీయలేకపోవడం విచారకరం.

# సామాన్య భక్తులకు పెద్దపీట-ఇఓ త్రినాధ్‌రావు

5వ పేజీ తరువాయి

రూ.1500 పెడుతున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుంగా పోలీసులు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇక భక్తులు సౌకర్యార్థం స్వచ్ఛంధ సంస్థలు సహకారాలు తీసుకుంటున్నట్టు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సుజాత ధర్మకర్తల మండలి సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులు ఏసిబి లాండ్ ఆర్డర్ ఏ. నరసింహమూర్తి ట్రాఫిక్ ఏసిపి భీమారావు జివిఎంసి వేపగుంట కమిషనర్ మల్లునాయుడు ఏపి ఈపిడిసిఎల్ డిఈ రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ నుంచి బెనారస్‌కు వేసవి ప్రత్యేక రైలు

జ్ఞానాపురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

విశాఖ నుంచి బెనారస్‌కు (విఎస్‌కెపి -బిఎస్‌బిఎస్) వారాంతపు వేసవి స్పెషల్ రైలును (08588) రైల్వేశాఖ నడుపనున్నట్టు వాల్తేరు డిఆర్‌ఎం సత్‌పతి తెలిపారు. ఈనెల 19వ తేదీ నుంచి ఈ ఎక్స్‌ప్రెస్ రైలును నడుపనున్నట్టు ఆయన తెలిపారు. బెనారస్ నుంచి విశాఖపట్నంకు (08587) ఈనెల 20వ తేదీ నుంచి మే నెల 18వ తేదీ వరకు ఈ రైలు నడుపనున్నట్టు ఆయన తెలిపారు. ఈ రైలు విశాఖలో బయలదేరి సిహాచలం, కొత్తవలస, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయఘడ, సింగపూర్ రోడ్, మునిగుడ, కేసింగ్, టిట్లాఘర్, బాలంఘిరి, బర్గారోడ్, సంబల్‌పూర్, జార్సుగుడ, రూర్‌కెలా, హటియా, రాంచి, బార్‌కంకా, లెతర్, దల్‌తోంగంజ్, గార్‌వార్ రోడ్ జంక్షన్, ధరిఆన్‌సన్, సాస్‌రాం, బాబువా రోడ్, పిటి దీన్ దయాల్ ఉపాద్యాయ, న్యూ వెస్ట్ కేబిన్, వారణాసి, బనారస్ వరకు ఈ రైలు నడుపనున్నట్టు ఆయన తెలిపారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ రైలు విశాఖలో మధ్యాహ్నం 12.30 గంటలకు బయలుదేరి మరునాడు సాయంత్రం 4.30 గంటలకు బెనారస్ చేరుతుందన్నారు. తిరుగు ప్రయాణంలో ఈ రైలు బెనారస్‌లో రాత్రి 6 గంటలకు బయలుదేరి మరునాటి రాత్రి 8.30 గంటలకు విశాఖ చేరుతుందన్నారు. ఈ రైలు రెండో తరగతికి చెందిన ఏసి కోచ్1, మూడో శ్రేణి ఏసిలు -3, స్లీపర్ క్లాస్-12, జనరల్ కోచ్‌లు రెండు ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

# ఐడిఎస్‌ఎం-2023ను ప్రారంభించిన డిఆర్‌ఎం సత్‌పతి

## తొలిరోజు క్రికెట్, ఫుట్‌బాల్ పోటీలు

జ్ఞానాపురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

వాల్తేరు డివిజన్‌లో నిర్వహించనున్న డిపార్టమెంటల్ స్పోర్ట్ మేళా (ఐడిఎస్‌ఎం-23)ను శుక్రవారం రైల్వే డిఆర్‌ఎం అనూప్ సత్‌పతి రంగ రంగ వైభవంగా ప్రారంభించారు. రైల్వే క్రికెట్ స్టేడియంలో జరిగిన మేళా 2023 ప్రారంభోత్సవ కార్యక్రమంలో సత్‌పతి మాట్లాడుతూ రైల్వే 13 విభాగాల నుంచి క్రీడాకారులు ఈ మేళాలో పాల్గొంటున్నట్టు తెలిపారు. ఈ సంధర్భంగా ఒలింపిక్ పరిమాణంలో ఉన్న టార్చ్‌ను డిఆర్‌ఎం వెలిగించి క్రీడలను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో సత్‌పతి సతీమణి పారిజాత సత్‌పతి కూడా పాల్గొని క్రీడాకారులకు ఉత్తేజపరిచారు. రైల్వే ఏటా ఈ క్రీడలను నిర్వహించి ఉద్యోగుల్లో క్రీడాస్ఫూర్తిని నింపుతుందన్నారు. ఉద్యోగంతో పాటు క్రీడలు కూడా ఆరోగ్యానికి ఎంతగానో ఉపరిస్తాయన్నారు. భారత్ రైల్వేలో కొన్ని డివిజన్‌లు మాత్రమే ఈ తరహా క్రీడలను ప్రోత్సహిస్తున్నట్టు ఆయన తెలిపారు. విశాఖ డివిజన్‌లో క్రీడలు నిర్వహించడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. క్రీడల తొలి పోటీల్లో మెకానికల్, సిగ్నల్ అండ్ టెలికం విభాగాల మధ్య నిర్వహించగా మెకానికల్ విభాగం 40 రన్స్‌తేడాతో విజయం సాదించింది. అలాగే ఫుట్‌బాల్ మ్యాచ్ ఎలక్రికల్ (టిడిఆర్), ఎలక్రికల్(ఆపరేషన్) మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిఆర్‌ఎం (ఇన్‌ఫ్రా) సుదీర్ కుమార్, ఎడిఆర్‌ఎం (ఆపరేషన్స్) మనోజ్ కుమార్, సీనియర్ డివిజనల్ సేఫ్టీ అదికారి పవన్ భట్టి తదితరులు పాల్గొన్నారు.

# నవ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి

భీమునిపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై శంఖారావం పూరించిన సిపిఐ సిపిఎం ఒకటవ వార్డులో వామపక్షాలు పాదయాత్ర భారతరత్న నవ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిట్టువలస నుండి తగరపువలస అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ అంబేద్కర్కి సిపిఐ నాయకులు బాబురావు సిపిఎం నాయకులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి ఐద్వా నాయకురాలు కే నాగరాణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రైవేటీకరణ విధానాలను ఆపాలని ప్రజలపై ధరల పెంచే విధానాల ఆపాలని విభజన హామీలు అమలు చేయాలని ప్రత్యేక హోదా ఇవ్వాలని రైతు సమస్యలు పరిష్కరించాలని సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో సమర శంఖారావం పూరించడం జరిగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి మెయిన్ రోడ్డు మీదుగా రాములమ్మ థియేటర్ బంగ్లామెట్ట వెలసిన పేట చిట్టివలస హై స్కూల్ మీదుగా అలంక వారి వీధి పిట్ట వర గుట్ట వాణి స్కూల్ వేలంపేట చిట్టివలస కొత్తపేట సంతపేట మీదుగా పాదయాత్ర సాగింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కరపత్ర పంపిణీ చేయడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దివాలా కోరు విధానాలు ప్రచారం జరిగింది ప్రైవేటీకరణ ఆపాలని ప్రజా సంక్షేమ రంగమైన ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని విశాఖ ఉక్కుకు సొంత గనులు ఇవ్వాలని తక్షణం రా మెటీరియల్ స్టీల్ ప్లాంట్‌కు అందించాలని పూర్తిస్థాయిలో స్టీల్ ప్లాంట్ సామర్థ్యం ఉత్పత్తి చేయాలని కోరారు పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ఉప్పు పప్పు బియ్యం నూనె తదితర నిత్యావ సరుకుల ధరలు తగ్గించాలని లేదంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గద్దె దిగాలి నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నుండి రవా నర్సింగరావు, కర్రీ రాము, కే. నాగరాణి, నీలాది రాము,పల్ల పెంటారావు, జోగు వెంకట్రావు, రీసు నర్సింగరావు, సిపిఐ నుండి కానూరు రాంబాబు, నువ్వ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి

భీమునిపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాతీయ సేవా పథకం, ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ మంజుల మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాలమేడలు రంగుల గోడలు కాదు, పౌరుని నైతిక అభివృద్ధియే నిజమైన దేశాభివృద్ధి అన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహోన్నతమైన భావజాలం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని విద్యార్థులు ఆ మార్గాన్ని అనుసరించాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సిహెచ్ జ్యోతి, డాక్టర్ ఎస్ అప్పలనాయుడు, శ్రీను, అధ్యాపక సిబ్బంది ఆర్ ఉమామహేశ్వరరావు, రాజేశ్వరరావు, అనురమ, శ్రీనివాసరావు, రమణ, ప్రసాద్ డాక్టర్ సహదేవుడు, మాధురి, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి ఫాబ్ ధన సహాయం

భీమునిపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

తగరపువలసకి చెందిన పూతి కావ్య అనే విద్యార్థినికి కళాశాల ఫీజు చెల్లించడానికి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) వారు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. తగరపువలస బాసర జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపిసి చదువుతున్న పూతి కావ్య ఆర్థికంగా ఇబ్బందుల్లో వుందని తెలుసుకున్న ఫాబ్ సభ్యులు ఆమెకు ఆర్థిక సాయం చేశారు. డా.బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ అధ్యక్షుడు కోట మల్లికార్జునరావు చేతుల మీదుగా పదివేల రూపాయలను విద్యార్థినికి అందజేశారు. ముందుగా వాకర్స్ క్లబ్, ఫాబ్ సభ్యులు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫాబ్ ప్రతినిధులు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేయడం ఎంతో ఆనందంగా వుందని, ఫాబ్ సహాయ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలియజేశారు. ఫాబ్ సభ్యులు సూర్య శ్రీనివాస్ ముసునూరి, సన్నీ కాళ్ళ, మారోజు గోపి, పెంటపల్లి దేవానంద్, కందివలస నరేంద్ర కుమార్, మహేష్ అప్పారావులతో పాటు వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# భీమిలి ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న మై హోమ్స్ చైర్మన్

భీమునిపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

భీమిలి ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారిని హైదరాబాద్ మై హోమ్స్ చైర్మన్, టి.వి.9, అధినేత జూపల్లి రామేశ్వరరావు దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి, కె. ఎస్. ఎన్.మూర్తి, ఇతర ట్రస్టీస్ దర్శనం కల్పించారు.ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, మనోజ్ వారికి స్వామివారి ఆశీర్వచనం చేసినారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఆర్. శ్రీనివాస్, ఆలయ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఆనందపురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్.అంబేద్కర్ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని భీమిలి శాసనసభ్యులు శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా వేముల జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాలకు అనేక చట్టాలు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలో ఆయన చేపట్టిన సంస్కరణలే ఇప్పటికి అమలవుతున్నాయని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు అనే ఆయుధాన్ని ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకట్రావు, వైస్ ఎంపీపీలు పాండ్రింకి శ్రీను,బోట్ట ధనలక్ష్మి రామకృష్ణ, ఏఎంసి వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, కాకర వెంకటరమణ, కన్వీనర్ కోరాడ రాంబాబు, ఉప్పాడ సీతారాం, కోరాడ అప్పలస్వామినాయుడు, నాయకులు పాల్గొన్నారు. పెద్దపాలెంలో జరిగిన కార్యక్రమంలో దళిత నాయకుడు ఉప్పాడ అప్పారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిఐ రామచంద్ర రావు మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, గ్రామ సర్పంచ్ బావిశెట్టి భారతమ్మ ప్రభుత్వ న్యాయవాది మరుపిళ్ళ చిన్నయ పాత్రుడు, సచివాలయం కార్యదర్శి శివ ప్రసాద్, ఉత్తరాంధ్ర జోనల్ మీడియా సెల్ ఇన్‌చార్జ్ పి.వి.వి ప్రసాద్ రావు, మండల అధ్యక్షులు మీసాల రామా నాయుడు విద్యావేత్త బావిశెట్టి రాజు, గుండు ఎల్లారావు,మరుపిల్ల శ్రీనువాసరావు, బిఎస్పీ నేత లావేటి జగన్నాథ్ రావు, టిడిపి యువనేత సాయి జ్యానేశ్వర్,పిళ్ళ చిన్నారావు, ఓబీసీ నేత పంపాన శ్రీధర్,మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు ఏలూరి ధర్మవతి,ఎమ్.కృష్ణ, ఎన్.అప్పలరాజు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఆర్.ఎం.పి జోనల్ నాయకుడు జంగం జోషి, జిల్లా కార్యదర్శి కడగళ్ల నారాయణరావు, వైసీపీ నాయకులు కోరాడ ప్రశంనాయుడు, కోరాడ అచ్యుత రాంబాబు, పాస్టర్లు, బొత్స డేవిడ్, శాంతిరాజు, ఆనందరావు, విజ్ఞాన విహార ఉపాధ్యాయులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మనాభంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలో భీమిలి ఎమ్మెల్యే

పద్మనాభం ఏప్రిల్ 14 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా భీమిలి ఎమ్మెల్యే ముత్యం శెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముందుగా నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రపంచంలో ఎంతోమంది నాయకులు హక్కుల కోసం పోరాటాలు చేశారు కానీ హక్కుల సాధనలో విఫలం చెందారు కానీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రం హక్కుల సాధించే వరకు పోరాడి ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపారని అలాంటి మహనీయులు ఒక కులానికి ఒక్క వర్గానికి ఆపాదించడం చాలా హేయమైన ఆలోచన వంటిదని అవమానాలను అసమానతలను చూసి కృంగిపోయే సడలిపోయే నాయకులను ఎంతోమందిని చూసాం గాని విద్యా వికాసం సౌభ్రాతృత్వం చైతన్యము లేని ఆనాటి కాలంలో వాటిని ధైర్యంగా ఎదుర్కొన్ని నిలబడి అనుకున్నవి సాధించిన ఏకైక మహా నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తూచా తప్పకుండా మహిళలకు అన్నింట పెద్ద పీట వేస్తున్నారని నేను గురువుగా భావించే నాయకులలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప నాయకుడని ఆయన జన్మదినం రోజే కాకుండా జీవితాంతము అతని ఆశయాలను స్మరించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. భీమిలి నియోజకవర్గంలో ఎక్కడైనా ఏ గ్రామంలోనైనా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం లేకపోతే నా దృష్టి కి తీసుకు వస్తే వెనువెంటనే ఏర్పాటు చేస్తానని సభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువరకి సన్మానాలు చేయుట జరిగినది ఇందులో భాగంగా భాగం స్వాతి సుధాకర్ను ఘనంగా సన్మానించారు. పద్మనాభ ఎంపీపీ కే రాంబాబు జెడ్పిటిసి ఎస్ గిరిబాబు మండల పార్టీ అధ్యక్షులు కే లక్ష్మణ్ వివిధ గ్రామాల నుండి కుల సంఘ నాయకులు, వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు అన్ని గ్రామాల నుండి వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

చోడవరం ఏప్రిల్ 14, ప్రభాతవార్త

చోడవరంలో ఉన్న వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాకర్ క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వాకర్స్ వి.పైడారావు, భూపతి అప్పారావు, కోడి రామకృష్ణ, ప్రేమ చంద్రశేఖర్, క్లబ్ కార్యదర్శి జాజుల జగ్గారావు లు సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేయగా, క్లబ్ అధ్యక్షుడు రాంబాబు, చివరికి దేవానంద్, మనోహర్, ఎ.బంగారయ్యలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సిద్ధాంతాలు ఆశయాల గురించి పలువురు మాట్లాడారు.

# చీడికాడలో అంబేద్కర్ జయంతి వేడుకలు

మాడుగుల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీడికాడ మండల పార్టీ అధ్యక్షులు పోతల చిన్నం నాయుడు మాజీ జడ్పీటీసీ పోతల రమణమ్మ కార్యదర్శి బొబ్బాది తాతారావు, మాజీ కోణం జలాశయం చైర్మన్ గండి ముసలి నాయుడు, సర్పంచులు గాలి సామలమ్మా, కొల్లి సూరినాయుడు, శ్రీరామ్మూర్తి, వైస్ సర్పంచ్ రొంగళి రామునాయుడు, ఎంపీటీసీలు బీల్లా కోటి,పైలా ముత్యాలు నాయుడు, మాజీ సర్పంచులు కొల్లి పైడాంనాయుడు, మైచర్ల నానాజీ,వేపాడ నాగేశ్వరావు, సూర్య నారాయణ, కండివరం దయాకర్, సింగవరం శివ, తురువోలు సురేష్, నరసింహమూర్తి,తునివలస చిన్నం నాయుడు, వరహాపురం వెంకటరమణ, రాజు,కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి



పీఎం పాలెం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

జోన్-2 కమిషనర్ ఆఫీస్ వద్ద డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్‌కి ఘనంగా పౌర సంక్షేమ అధ్యక్షులు నాగోతి సూర్య ప్రకాష్‌రావు పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. పౌర సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి తాతపూడి ప్రదీప్ కుమార్ పూలమాలవేసి అనంతరం ఆయన ఉద్దేశించి పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘ ప్రధాన కార్య దర్శి తాతపూడి ప్రదీప్ కుమార్ బెల్లపు పాపారావు ఎన్.బాబ్జి, ఎస్.సుందరరావు పోలిశెట్టి నాగేశ్వరరావు ట్రిక్స్ శ్రీనివాస్ ఆశజ్యోతి టి.మోహన్‌రావు డా.రమేష్, వరలక్ష్మి, ఆషా స్వరూపు, డా.బి.ఎన్.రావు, కె.నాగేశ్వరరావు, డి.శ్రీనివాస్, బి.సతీష్, వై.శంకర్‌రావు పాల్గొన్నారు.

## ఏటపాక మండలాన్ని ముంపు జాబితాలో చేర్చాలి : సిపిఐ

### సంఘీభావం తెలిపిన అఖిల పక్ష నాయకులు

ఏటపాక, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



ఏటపాక మండలాన్ని ముంపు జాబితాలో చేర్చాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా సహాయ కార్యదర్శి కందకూరి స్వర్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏటపాక మండలంలో సిపిఐ జన చైతన్య పాద యాత్ర ప్రారంభించారు. ముందుగా సీతాపురంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మరుమూరు గ్రామం నుండి పాదయాత్ర చేపట్టి నందిగామ, గౌరీదేవిపేట గ్రామాల మీదుగా గన్నవరం చేరుకున్నారు. పాదయాత్ర బృందానికి టిడిపి నాయకులు గొల్ల పల్లి అప్పల స్వామి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సిపిఐ పాదయాత్ర చేపట్టిందని, పోలవరం నిర్వాసితులకు అండగా సీపీఐ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎలిసాల నాగరాజు, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వరద బ్రహ్మం, డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, సిపిఐ రైతు సంఘం నాయకులు వల్లభనేని సత్యనారాయణ, బలుసు పాపారావు, ఎంపిటిసి కంటే రాజు, కో-ఆప్షన్ సభ్యులు ఎండి మెహెబూబ్, సర్పంచ్ గద్దం భద్రమ్మ, పూస రాఘవలు, సుబ్బారావు, పద్దం సత్తెమ్మ, పిడియాల రంగమ్మ, పిడియల మోహన్‌రావు, పిడియల శ్రీను, మాజీ ఎంపిటిసి పసుపులేటి ముత్తయ్య, సున్నం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరికీ రాజ్యాంగ ఫలాలు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,ఏప్రిల్14,ప్రభాతవార్త



దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు కుల మతాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు అందాలనే ఆశయంతో రాజ్యాంగ నిర్మాణానికి కృషి చేసిన రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ భారత ప్రజల మనసులలో చిరస్థాయిగా నిలిచారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. అటువంటి మహనీయులు పుట్టిన దేశంలో మనం పుట్టడం మనందరి అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కలక్టరేట్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడు కలు నిర్వహించారు. కలక్టర్, స్థానిక శాసన సభ్యులు, ఎస్పీ, జేసి, డిఆర్ఓ, ఐఎంఎ అధ్యక్షులు తదితరు లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని సంపద, విజ్ఞానం, సామాజిక న్యాయం అందరికీ సమానంగా అందాలన్న అంబేద్కర్ ఆశయ సాధనకు మనందరం కట్టుబడి పని చేయాలని సూచించారు. స్థానిక శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఎస్పీ తుహిన్ సిన్హా, జేసి జే.శివ శ్రీనివాసు, డిఆర్ఓ పి.అంబేద్కర్, ఐఎంఎ అధ్యక్షులు టి.నరసింగరావు, కలక్టరేట్ సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలో....**

పాడేరు ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ తుహిన్ సిన్హా, జేసి జే.శివ శ్రీనివాసు, ప్రజా రవాణా సంస్థ డిపో మేనేజర్ ఆర్.ఎస్.నాయుడు, ఆర్‌టిసి అధికారులు, సిబ్బంది డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**ఎస్పీ కార్యాలయంలో....**

జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ తుహిన్ సిన్హా, జేసి జే.శివ శ్రీనివాసు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

**అంబేద్కర్ కూడలిలో.....**

అంబేద్కర్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ తుహిన్ సిన్హా, జేసి శివశ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఈనెల 28 నుండి పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

### పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని, పాడేరు జిల్లా ఆసుపత్రి ఇన్‌చార్జి కె.కృష్ణారావుకి, కాంట్రాక్టర్ టి.వెంకటేశ్వర్లు కాంట్రాక్టర్ నారాయణకి సమ్మె నోటీస్

పాడేరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతంలో పాడేరు జిల్లా ఆసుపత్రి, అరకువేలి, చింతపల్లి, ముంచంగిపుట్టు, ప్రైమరీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ఏరియా ఆసుపత్రిలో శానిటేషన్ (పారిశుధ్య), సెక్యూరిటీ కార్మికులకు కనీస వేతనాలు రూ.16వేలు ఇవ్వవలసి ఉన్నప్పటికీ, కార్మికుల జీతాల నుండి, ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్), ఈఎస్ఐ కోత విధించి మిగిలిన జీతం ఇవ్వవలసి ఉండగా సదరు కాంట్రాక్టర్ కేవలం శానిటేషన్ కార్మికులకు రూ.9వేల నుండి 10700 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. సెక్యూరిటీ కార్మికులకు 8366 మాత్రమే చెల్లిస్తుందని చింతపల్లి, ముంచంగి పుట్టు కార్మికులకు కేవలం రూ.9వేలు మాత్రమే ఇస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన జీతం ప్రకారం పీఎఫ్ ఈఎస్ఐ జమ ఫోన్ ప్రతీ కార్మికునకు కనీస వేతనం రూ.13,900 జీతం రావలసి ఉంది. కానీ కాంట్రాక్టర్ తక్కువ వేతనం ఇస్తున్నారని దీనిపై తగు చర్యలు తీసుకోవాల్సినగా కోరడం జరిగిందన్నారు. పాత కాంట్రాక్ట్ పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా జమ చేయలేదు. దీనివలన కార్మికులు నష్టపోతున్నారు. రావలసిన పిఎఫ్ డబ్బులు ఇప్పించవలసినదిగా కోరుతూ, కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ కార్మికులకు కొత్త పిఎఫ్ నెంబర్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే ఈ నెల 28వ తారీకు నుండి పనులు(సమ్మె) నిలుపుదల చేస్తామని అన్నారు. పారిశుధ్య కార్మికులు సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు సమ్మె చేయాలని నిర్ణయించి నోటీసులు అందజేసినట్లు సిఐటియూ పేర్కొన్నారు. పారిశుధ్య కార్మిక యూనియన్ కార్యదర్శి ఆర్.ముత్యాలమ్మ, గాటి, పుణ్యవతి, కొండమ్మ, నాగమణి, సింహాచలం,లక్ష్మణ్, శ్రీధర్ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు

### భారత దేశానికి అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి డా.బి.ఆర్ అంబేద్కర్ : పీఓ అభిషేక్

పాడేరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో డా.బి. ఆర్. అంబేద్కర్ సమావేశ మందిరంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలోను నవ భారత నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి ఇన్‌చార్జ్ సబ్ కలెక్టర్, ఐటిడిఏ, పి.ఓ, వి.అభిషేక్ పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత దేశానికి అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. ఐటిడిఏ పిఓగా నా మొట్ట మొదటి కార్యక్రమం డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతో ప్రారంభమయ్యిందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకరరావు, ఎం.వేంకటేశ్వర రావు, పరిపాలనాధికారి హేమలత, పి.హెచ్, ఓ.అశోక్, ఐటిటిఏ డిఎస్ఓ ఎల్.అప్పారావు, ఐటిడిఏ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### పాడేరు శ్రీ మోదకొండమ్మ

## అమ్మవారిని దర్శించుకున్న సిఈఓ మల్లికార్జునరావు

పాడేరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి సిఈఓ, ఎలక్షన్ కమిషనర్ మల్లికార్జునరావు కుటుంబ సభ్యులతో శుక్రవారం ఆలయానికి వచ్చారు. వీరికి ఆలయ కమిటీ తరుపున ప్రత్యేక దర్శనంతో పాటు ఆయన పేరిట ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయకమిటీ సభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.

## జనసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

నర్సీపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నం అబీద్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సూర్య చంద్ర మాట్లాడుతూ రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు ఎనలేని కృషి చేశారన్నారు. మాకవరపాలెం మండలం నాయకులు నమ్మి రమణ రాజు, కర్రి సంతోష్, నర్సీపట్నం ప్రోగ్రామ్ కమిటీ నెంబరు పెన్నుబోతు నాగు, గూడుపు తాతబాబు, వాసం వెంకటేష్, కొత్తకోట రామశేఖర్, నాతవరం మండలం అధ్యక్షులు బైన మురళీ, జనసైనికులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

### బీజేపీ ఎస్సి ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ



పాడేరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త

భారత రాజ్యాంగా నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు పాడేరు అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జి కురుస రాజారావు, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణరావు, ఎస్సి మోర్చా జోనల్ ఇన్‌చార్జి పెనుమాక రవికుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య, బీజేపీ మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర, ఉపాధ్యక్షులు డూరు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పీఓ, ఎస్పీలను కలిసిన మానవ హక్కుల నేరనిరోధిక సంఘం ప్రతినిధుల బృందం

పాడేరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త



నూతనంగా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వి.అభిషేక్, అల్లూరి జిల్లా ఎస్పీగా భాధ్యతలు చేపట్టిన తుహిన్ సిన్హాలను వేర్వేరుగా మర్యాద పూర్వకంగా మానవ హక్కుల నేరనిరోధిక సంఘం ఏజెన్సీ రాష్ట్ర అ్యక్షురాలు కె.కృష్ణకుమారి అధ్వర్యంలో ఎఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు పి.ధర్మా, ఉపాధ్యక్షులు కే.నాగేశ్వరరావు, కె.రాజేష్, పి.సింహాచలం తదితరులు కలిసి పూలబోకేలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మీ అధ్వర్యంలో గిరిజనాభివృద్ధి మరింత అభివృద్ధి జరగాలని కృష్ణకుమారి పేర్కొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త



అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం అగ్నిమాపక దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాలను స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగాకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్లను అధిగమించాలని ఇళ్ళల్లో లూజు వైరింగ్, అతుకుల వైరింగ్ లేకుండా చూడాలని, బయట వైర్లు కిందికి వేలాడకుండా చూడాలని, ఎటువంటి చిన్న మరమ్మత్తులైనా వెంటనే చేపట్టాలని, పొగ తాగే వారు ఎక్కడ పడితే అక్కడ కాలిన అగ్గిపుల్లలు, సిగరెట్ ముక్కలు వేయరాదని సూచించారు. ముందుగా అగ్ని ప్రమాదంలో అమరులైన అగ్నిమాపక సిబ్బందికి శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేశారు. అనంతరం అగ్ని ప్రమాదాలను నివారించటానికి తీసుకోవలసిన చర్యలపై అగ్నిమాపక శాఖ ముద్రించిన కరపత్రాలు, గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఎస్పీ తుహిన్ సిన్హా, జేసి శివ శ్రీనివాసు, జిల్లా అగ్నిమాపక అధికారి పి.శ్రీనివాస రావు, అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒక్కరోజు నిరసన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

పాడేరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా పాడేరు పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అర్పించారు. వైఎస్సార్ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో బెంతు ఒరియాలను, బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో కలుపుతూ తీర్మానం చేసిన దానికి వ్యతిరేకంగా ఉద్యోగుల గిరిజన సంఘం, గిరిజన జేఏసీ ఒక్కరోజు నిరసన కార్యక్రమానికి పిలుపులో భాగంగా అం బేద్కర్ జంక్షన్ వద్ద ఒక్కరోజు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగపూజ శివకుమార్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు డప్పోడి వెంకట రమణ (బుజ్జి), నియోజకవర్గ ఐటిడిపి ఇన్‌చార్జ్ బుద్ధ జ్యోతి కిరణ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గండేరు పారిజాతం, మండల ఎస్టీ సెల్ కార్యదర్శి కంబిడి శివశంకర్, రాజేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి

హుకుంపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి నిర్ణయాన్ని వెనుకకు తీసుకోకపోతే ఐక్య ఉద్యమం ద్వారా పోరాటాలు ఉధృతం అరుకు నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు బోయ వాల్మీకులను ఎస్టిలో చేర్చే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనుకకు తీసుకోవాలని నిరసన దీక్ష కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసులకు రాజ్యాంగంలో అనేక హక్కులు చట్టాలు ఉన్నప్పటికీ అమలు చేయడంలో నేటి పాలకులు తుంగలో తొక్కుతున్నారన్నారు. అలాగే బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించే వైసిపి ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే వెనుకకు తీసుకోకపోతే ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో ఐక్య ఉద్యమాలు చేపట్టి ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొర్ర తులసిరావు, మండల కార్యదర్శి సిరగం సూర్యకాంతం మాజీ జిసిసి చైర్మన్ శెట్టి లక్ష్మణుడు, సర్పంచులు అచ్చులమ్మ, సత్యనారాయణ సరోజినీ, పాండు రంగ స్వామి, ఎంపీటీసీ కొమ్మరమ మహిళా కార్యదర్శి ఉమా నాయకులు కామేశ్వరరావు పాడి బాలన్న స్వామి లక్ష్మయ్య వార్డు మెంబర్లు వెంకట్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్‌కు ఘన నివాళి

హుకుంపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని గిరిజన సంఘం మండల కార్యదర్శి కాపుల కృష్ణారావు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జేఏసీ నాయకులతో విజ్ఞాన్ యాత్ర నిర్వహించి నాలుగు రోడ్ల ప్రధాని కూడా యువత కేకులు కట్ చేసే అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా గిరిజన జీవనం సంప్రదాయం సాంస్కృతి ఆచార వ్యవహారాలు లేని బీసీలో ఉన్నటువంటి బోయ వాల్మీకులను ఎస్టీల్లో చేర్చడం దారుణమన్నారు కావున నేటి గిరిజన ఎమ్మెల్యేలు గిరిజన సలహా మండలి టిఏసి సమావేశం జరిపి బోయ వాల్మీకులు చేర్చే ప్రక్రియకు తీర్మానం చేసి తమ నిజాయితీని నిరూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సమిట వెంకట పూర్ణిమ, మాజీ జడ్పిటిసి కొర్రకాసులమ్మ, తామర సత్యనారాయణ, చిన్నారావు కోటిబాబు, రాంబాబు, వెంకట్, గండేరిసిన సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగం వల్లే రాష్ట్రంలో క్షేమంగా తిరగగలుగుతున్నాం


### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్

నర్సీపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



అంబేద్కర్ రాజ్యాంగం వల్లే రాష్ట్రంలో క్షేమంగా తిరగగలుగుతున్నామని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ మంత్రి అయ్యన్న నివా సంలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అర్పించారు. విజయ్ మాట్లాడుతూ అమ రావతిలో అంబేద్కర్ భారీ విగ్రహానికి ఏర్పాటుకు సంకల్పిస్తే, దానిని పూర్తి చేయడంలో జగన్ విఫలమ య్యారన్నారు. హైదరాబాద్లో అంబేద్కర్ భారీ విగ్రహం ఏర్పాటు అభినందనీయమన్నారు. తాము అధికా రంలోకి వస్తే నర్సీపట్నంలో అంబేద్కర్ భారీ విగ్రహం ఏర్పాటు చేసి, అక్కడే గ్రంథాలయం ఏర్పాటు చేసి ఆ గ్రంథాలయానికి ప్రముఖ మత్తు వైద్యులు కీ.శే సుధాకర్ పేరు పెడతామన్నారు. ఈ కార్యక్ర మంలో అయ్యన్న సతీమణి పద్మావతి, కౌన్సిలర్లు ధనిమిరెడ్డి మధు, శ్రీకాంత్, రామరాజు, మండల టీడీపీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, నాయకులు రావాడ నాయుడు, లాలం మురళీ పాల్గొన్నారు.

## మద్ది గ్రామ సచివాలయాన్ని సందర్శించిన పద్మనాభం ఎంపీడీవో



పద్మనాభం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం మద్ది గ్రామ పంచాయితీలో ఉన్న సచివాలయాన్ని శుక్రవారం పద్మనాభ ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్ సందర్శించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మద్ది గ్రామ సచివాలయంలో ఎంపీపీ కె.రాంబాబు, సర్పంచ్ సత్యనారాయణ సన్యా సమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభకు స్పెషల్ ఆఫీ సర్‌గా పద్మనాభం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.విజయకుమార్ సందర్శించుట జరిగింది. మొదటిసారి మద్ది గ్రామ సచివాలయానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వచ్చిన సందర్భంగా మండల అధ్యక్షులు కె.రాంబాబు ఎంపీడీవో విజయ్ కుమార్‌కు ఘనంగా సత్కారం చేసి స్వాగతించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి సచివాలయం సిబ్బందితో చర్చించారు. ఆధార్ సెంటర్ గురించి చర్చిస్తున్న సమయంలో పంచాయితీ కార్యదర్శి ఏ.రఘుపతిరావు ఆధార్ సెంటర్‌కి ఇంటర్నెట్ సమస్య ఉందని చెప్పగా తక్షణమే ఎంపీడీవో జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్లో చర్చించి సమస్య పరిష్కారం అయ్యేటట్లు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే



నర్సీపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుర్ల రాజేశ్వరి, నర్సీపట్నం మున్సిపాలిటీ సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని దోచుకుంది అయ్యన్న, చంద్రబాబులే : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



రాష్ట్రాన్ని దోచుకుంది అయ్యన్న, చంద్రబాబులేనని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ విమర్శించారు. గురువారం అమలాపురంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడు చేసిన విమర్శలపై స్పందించారు. అనాడు 2014-2019 వరకు ఈ రాష్ట్రాన్ని దోచుకున్న దోపిడి దొంగలు చంద్ర బాబు, అయ్యన్నపాత్రుడు అన్నారు. మళ్లీ వీరు గ్రామాలకు రావడంతో ప్రజలు ఇదేం కర్మ అని అనుకుంటున్నారన్నారు. టీడీపీ హయాంలో ఇసుక దోపిడి, మరుగుదొడ్లు కూలగొట్టారని, నీరు చెట్టు పథకంలో దోపిడి గురించి చెప్పాలన్నారు. 2014లో 600 హామీలు ఇచ్చి 60 హామీలు కూడా నెరవేర్చలేదన్నారు. కానీ జగన్మోహన్రెడ్డి హయాంలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ఏదో విధంగా తమ ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఏ గ్రామంలో అయితే అయ్యన్నపాత్రుడు సమావేశాలు పెట్టి విమర్శలు చేస్తారో వెంటనే పార్టీ నాయకులు కూడా అదే రీతిలో రెట్టింపు ప్రతివిమర్శలతో తిప్పికొట్టాలన్నారు.

## కూనవరంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

కూనవరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను కూనవరంలో ఘనంగా నిర్వహించారు. టేకుల బోరు గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు, కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కోతుల గుట్ట ఆసుపత్రి వద్ద రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ వివిధ కూడళ్లలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ భారతీయ సమాజంలో గల సామాజిక అసమానతల కోసం నిరంతరం పోరాడిన గొప్ప జాతీయవాది అని అన్నారు. రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్న ప్రతి పౌరుడు అంబేద్కర్‌కు రుణపడి ఉంటారని అన్నారు. వివిధ సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఘనంగా అంబేద్కర్ జన్మదిన వేడుకలు

చింతపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



బాబాసాహెబ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో జడ్పిటిసి పోతురాజు బాలయ్య ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీపీ కోరాబు అనూషదేవితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నేత బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడి సాధించిన మహానుభావుడు బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ జన్మదిన నిర్వహించడం అదృష్టం అన్నారు. మన్య ప్రాంతంలో విద్య, వైద్యం రహదారి రవాణా సౌకర్యాలు కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు తెలిపారు. అదేవిధంగా మారుమూల గిరిజన గ్రామాలకు మౌళిక సదుపాయాలు కల్పనకు వైకాపా ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు తెలిపారు. వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ నాజర్ వల్లి, నగేష్, వైకాపా నాయకులు దాసరి మత్స్య రాజు, పిటిపిఆర్డి కే శ్రీనివాస్, చింతపల్లి-3 సచివాలయం కార్యదర్శి కోరాబు శివకుమార్, వీఆర్వో చల్లంగి విష్ణు, గ్రామ వాలంటీర్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్పి ప్రతాప్ శివకిషోర్

చింతపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



ఏజెన్సీ ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ జాతర ఉత్సవాల ఏర్పాట్లను ఎఎస్పి ప్రతాప్ శివకిషోర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, చుట్టుపక్కల ప్రాంతాలలో కొత్తగా వచ్చిన వ్యక్తులు ఎవరన్నా ఉంటే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు లేకుండా ఈ ఉత్సవాన్ని జరిపించుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులకు ఆయన సూచించారు. సిఐ రమేష్, ఎస్సై అరుణ్ కిరణ్, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## మజ్జిగ వితరణ

చోడవరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ప్రాంగణంలో 8వరోజు మజ్జిగ వితరణ ఆలయ ధర్మకర్త సువ్వాడ వెంకట విజయలక్ష్మి వాసుదేవరావు మనవడు ప్రతీక్ వెంకట సాయి వారి ఆర్థిక ప్రోత్సాహంతో జరిగింది. ఈ కార్యక్రమం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ చేతుల మీద ప్రారంభించి భక్తులు బాటసారులకు మానవసేవయే మాధవ సేవ అను శుభ సంకల్పంతో జరుగుతోందన్నారు. సేవకులు భక్తులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి, నేమాల నరసింగరావు, పడవల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్‌కు నివాళి



చోడవరం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా అనకాపల్లి జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు అధ్యక్షతన ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో నివాళులర్పించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈరోజు నుండి 30వ తారీఖున జరుగు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని భాగంగా చోడవరం నియోజకవర్గ పరిధి అయినా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న కార్పొరేటర్ శక్తులకు తొత్తులాగా వ్యవహరిస్తున్నారన్నారు. జాతీయ పార్టీ ఫిలిప్ మేరకు ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో భాగంగా చోడవరం రెల్లి వీధి, బానే కోనేరు ప్రాంతంలో ఇంటింటి ప్రచారం చేసి రాబోయే ఎలక్షన్లలో బిజెపిని రాష్ట్రంలో వైసిపిని గద్దదించాలని ప్రజలను కోరారు. సిపిఎం మండల కార్యదర్శి సోమిరెడ్డి నాయుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆసియా సాధించాలని కేంద్రంలో బిజెపి ఆర్ఎస్ఎస్ చేస్తున్న వ్యతిరేక విధానాల్ని తిప్పి కొట్టాలని అన్నారు. సిపిఐ మండల కార్యదర్శి నేమాలహరి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ గవర్నమెంట్ ప్రజల్ని మోసం చేస్తూ బడుగు బలహీన వర్గాలు కార్మికులు రోడ్డుపై పడేసే పరిస్థితి వచ్చిందని అన్నారు. మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి గోవాడ కనకమహాలక్ష్మి, ఎండిఎం కార్యదర్శి గూనురు వరలక్ష్మి సోమాధల దేవి ఆబోతు శ్రీనివాసరావు పొట్నూరు మరిడియా నామాల నర్సింగరావు, నాగూర్, నాగేశ్వరరావు, కాంతం దాచేపల్లి గుప్తా, బొబ్బిలి దేవి, శ్రీను వామపక్ష పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


## మద్ది గ్రామంలో ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

పద్మనాభం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం మద్ది గ్రామంలో పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముందుగా ఎంపీపీ కే రాంబాబు ఎస్సీ కాలనీలో ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ రాంబాబు మాట్లాడుతూ జాతి గర్వించదగ్గ వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్ అని ఆ మహనీయుని సేవలను మనం ఎప్పుడూ స్మరించుకోవాలని గ్రామ సెక్రటరీ ఏ.రఘు, సర్పంచ్ బి.సత్యనారాయణ మద్ది గ్రామ ఆరో వార్డు మెంబర్ తాలాడ శ్రీను గ్రామ వాలంటీర్లు స్థానికులు పాల్గొన్నారు.

## ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెంటలో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



పద్మనాభ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పెంట గ్రామపంచాయతీలో డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఎస్సీ కాలనీలో ఏపీ ఎమ్మార్పీఎస్ ఉత్తరాంధ్ర నాయకులు దేవరాపల్లి గణేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగాయి. ఆయన మాట్లా డుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ మహనీయులని ఆయన సేవలను జీవితాంతం స్మరించుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ ఉత్తరాంధ్ర నాయకులు దేవరాపల్లి గణేష్ మాదిగ అన్నారు. ఏపీ ఎమ్మార్పీ ఎస్ నాయకులు కింతాడ దేవుడు మహిళా నాయకురాలు దేవరాపల్లి రమణమ్మ ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# మోసపూరిత సీఎం మాటలు నమ్మవద్దు

## – పోలిటి బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి



**పాచిపెంట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** ప్రజలకు ఎన్నికలకు ముందు మోస పూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తదుపరి రైతులను నిరుద్యోగులకు మోసం చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డి మాటలు నమ్మొద్దని సాలూరు నియోజక వర్గ నియోజకవర్గ వర్గం దేశం పార్టీ ఇన్‌చార్జి, పోలిట్ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి ప్రజలకు హితవు పలికారు. మండలంలో శుక్రవారం మాతుమూరు పంచాయతీలలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మండల దేశం పార్టీ అధ్యక్షుడు ముఖి సూర్య నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి రాష్ట్రం స్థితిగతులు వివరించారు. మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చెందని మళ్ళీ ప్రజలు చంద్రబాబునాయుడుకి ఓటు వేసి సీఎం చేయాలని ఆమె ప్రజలను కోరారు. గ్రామాల్లో ఉన్న , మహిళలు, విద్యార్థులు పాల్గొని వారి సమస్యలను తెలిపారు.ముఖ్యంగా రోడ్లు , ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని చెప్పి ఈ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. కొన్ని ఇళ్ళు మంజూరైన బిల్లులు మంజూరు చేయలేదని తెలిపారు. జగన్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందిని వాపోయారు. ఓటు వేసి అనుభవిస్తున్నాం అని బాధపడుతున్న రైతులు, ప్రజలు పంటకు గిట్టుబాటు ధర రావడం లేదని రైతులు బాధపడుతున్నారని ఆమె అన్నారు. టిడిపి హయంలో రెండుసార్లు డీఎస్సీ నిర్వహించి, 18 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. చంద్రబాబు నాయుడు నిరుద్యోగ యువతకు రూ,2000 నిరుద్యోగ భృతి (ముఖ్యమంత్రి యువ నేస్తం) ఇస్తే జగన్ దానిని రద్దు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్‌లో యువతకు సబ్సిడీ, బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి కల్పిస్తే జగన్ రెడ్డి రద్దుచేసి నిరుద్యోగుల పొట్ట కొట్టారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాంచాలి సర్పంచ్ యుగంధర్ వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు గ్రామస్థాయి నాయకులు హాజరయ్యారు.

# నవజీవన్‌లో అన్నలక్షీతో పేద మహిళలకు ఆసరా



**సాలూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న నవజీవన్ పూర్ చిల్డ్రన్స్ హాస్టల్ ఆర్గనైజర్ సి.హెచ్. చిన్నమ్మలు (శాంతి) ఆధ్వర్యంలో ప్రతినెల రెండో శుక్రవారం పేద మహిళలకు "అన్న లక్ష్మి స్కీం" ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద బడుగు వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున 'అన్నలక్ష్మి స్కీం' ద్వారా మహిళలకు నిత్యవసర సరుకులు అందించడం చాలా ఆనందంగా ఉందని, నవజీవన్ ట్రస్ట్ ఆర్గనైజర్‌ను అభినందించారు. చిన్నమ్మలు మాట్లాడుతూ తిరుపతి నవజీవన్ ట్రస్ట్ ఫౌండర్ కె.శ్రీధర్ ఆచార్య ఆర్థిక సహాయంతో మహిళలకు నిత్యవసర సరుకులు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం సిఐ పేద ఒంటరి మహిళలకు బియ్యం, నూనె వంటి నిత్యవసర సరుకులు అందించారు. ఐఆర్‌డిఎస్ అధ్యక్షురాలు స్వాతిశ్రీ, నవజీవన్ ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

## – నగదు, నిత్యావసర సరుకుల అందించిన పుష్ప శ్రీవాణి

**కురుపాం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** ఇటీవల మృతి చెందిన చిన్నారులు కుటుంబాల సభ్యులకు ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి పరామర్శించారు. శుక్రవారం కురుపాం మండలం నీలకంఠపురం పంచా యతీ పెద్దగుడ గ్రామానికి చెందన ఇద్దరు చిన్నారులు నేల బావిలో పడి మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. శుక్రవారం బాధిత కుటుంబాల సభ్యులను పరామర్శించి, 50 వేలు రూపాయల నగదు, నిత్యావసర సరుకుల కురుపాం ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి అందచేశారు. ఈ కార్యక్రమంలో కురుపాం ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, మాజీ జడ్పిటిసి అంధవరపు కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ అన్నాజీరావు, మాజీ ఎంపీపీ ఇందిర, స్థానిక సర్పంచ్ మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్రావు, ఎఎంసి చైర్మన్ వెంకటరావు, ఎంపిటిసిలు సర్పంచులు పాల్గొన్నారు.

# ధార రాదు... కుండ నిండదు

## – ఇదీ వీరఘట్టంలోని దిగువవీధి పరిస్థితి



**వీరఘట్టం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** అసలే మండు వేసవి. భానుడు భగభగామంటూ ప్రజలను చిర్రెత్తుస్తు న్నాడు. దానికి తోడు గుక్కెడు నీటి కోసం ప్రజల ఆరాటం. ఇదిలా ఉంటే కొళాయి నీరు వస్తుంది. కాని ధార రాదు. కుండ నిండదు. ఇది అనునిత్యం ఎదు ర్కొంటున్న ఎస్‌సి వీధిలోని సిబిఎం చర్చి సమీపంలోని పరిస్థితి. వీరఘట్టం మేజర్ పంచాయతీలోని కుళాయిల ద్వారా ప్రతిరోజు తాగునీటిని అందిస్తున్నారు. వీధుల్లో చాలా చోట్ల కుళాయిలు పాయింట్లను ఏర్పాటు చేశారు. ఇందులో ఒక్కొక్క చోట ఒక్కొక్క లాగ తాగునీరు రావడంతో అనునిత్యం కుళాయిల వద్ద మహిళలు పెద్దఎత్తున కుస్తీలు పడుతూనే ఉన్నారు. ఒక్కొక్క పర్యాయం తగాదాలకు కూడా వెనుకడుగు వేయడం లేదు. కొన్ని చోట్ల అందరికీ అందుబాటులో తాగునీరు పుష్కలంగా అందుతున్నప్పటికీ కొన్ని చోట్ల మాత్రం అరకొరగా రావడంతో గుక్కెడు నీటి కోసం పడిగాపులు కాయాల్సి వస్తుంది.సిబిఎం చర్చి సమీంలోనపి వెనుక వీధిలో ఒకే వీధిలో ఒక్కొక్క పాయింట్‌కు ఒక్కొక్క విధంగా నీరు సరఫరా అవ్వడంతో అక్కడ ఉన్న మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి ధార రావడంతో తాము వెళ్లే పనులకు ఆలస్యం అవుతుందని వారంతా వాపోతున్నారు. ఇదే విషయాన్ని తాము పంచాయతీ ఈఓ దృష్టికి కూడా తీసుకువెళ్లామని వారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పుష్కలంగా కుళాయిల ద్వారా తాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టి తమ దాహార్తిని తీర్చాలని వారంతా ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఘనగా అయ్యప్ప స్వామి పుట్టినరోజు ఉత్సవాలు



**కొత్తవలస, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** మండలంలో మిందివలస గ్రామంలో అయ్యప్పస్వామి పుట్టినరోజు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోళ్ల లలితకుమారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, మిందివలస గ్రామ నాయకులు ఆధ్వర్యంలో హిందూ సాంప్రదాయ ప్రకారంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఏర్పాటు చేసిన అన్న సమారాధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకట రమణ (శీను), కొత్తవలస మండల ప్రధాన కార్యదర్శి కనకాల శివ, రాష్ట్ర అయ్యాక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, టిడిపి విశాఖ పార్లమెంట్ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి విరోతి శివాజీ, కొత్తవలస మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాలం అర్జున్‌రావు, పొట్నూరు వెంకట రత్నాజీ, ఉపేంద్ర, తెలుగుయువత అధ్యక్షుడు కర్రి చంద్రశేఖర్‌రాజు (చిన్న), ఆబోతు అచ్చంనాయుడు, అక్కిరెడ్డి వెంకటరమణ, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర లెప్రసి బృందం



**పాచిపెంట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర లెప్రసీ సర్వేబృందం సందర్శిం చింది. సందర్భంగా వైద్యాధికారి రవి చంద్రతో బృందం డాక్టర్ రామారావు మాట్లాడుతూ లెప్రసీ రోగులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి లేపాక్షి మచ్చలు తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తొమ్మిది సచివాలయాలు పరిధిలో పలువురిని తనిఖీలు నిర్వహించారు. సర్వేలో వైద్యాధికారి రవిచంద్ర డీపీఎంలు సంజీవరెడ్డి రామకృష్ణలు, సిహెచ్‌ఓ శోభారాణి పిహెచ్‌ఎన్ ఆదమ్మ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాం

## – ఎమ్మెల్యే బొత్స అప్పల నరసియ్య



**దత్తిరాజేరు, ఏప్రిల్14 (ప్రభాత వార్త) :** పార్టీలకతీతంగా కులమతాలకు బేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను నేరుగా ఇంటి వద్దకే అందించా మని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్శయ్య అన్నారు శుక్రవారం సాయంత్రం పోరలి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పథకాలను చదివి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరు కావాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్ళి సీఎం చేయాలని కోరారు. నేరుగా ప్రజల యొక్క సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేసే విధంగా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సింహాద్రప్పలనాయుడు, జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ నాయుడు, బిసి సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, పిఎసిఎస్ చైర్మన్.ఎస్. శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ మండల శ్రీనివాసరావు, సర్పంచ్ ధనలక్ష్మి, సర్పంచ్‌లు ఎంపిటిసిలు వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధితుడికి పది వేల రూపాయిల ఆర్థిక సాయం



**నెల్లిమర్ల, ఏప్రిల్ 14 (ప్రభాత వార్త) :** మండలంలోని కొండవెలగాడ గ్రామం లో విద్యుత్ స్థంభం ఎక్కి ప్రమాదవశాత్తు జారి పడి తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలైన వంకర అప్పారావుకు అదే గ్రామా నికి చెందిన జెడ్‌పిటిసి గదల సన్యాసి నాయుడు, ఎపిఎస్ఆర్‌టిసి రీజనల్ చైర్‌పర్సన్ గదల బంగారమ్మ పది వేల రూపాయిల ఆర్థిక సాయం అందించారు. సోమవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో బాధితుడి తల్లికి సన్యాసినాయుడు, బంగారమ్మ తమ చేతుల మీదుగా ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రంపేట మాజీ సర్పంచ్ క్రోతు రమణ, పంచాయతీ కార్యదర్శి యర్ర రమణ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన నూతన టీచర్లు



**సాలూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** 1998 డిఎస్సీ బ్యాచ్ ఉపాధ్యా యులు శుక్రవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర క్యాంప్ కార్యాలయానికి వెళ్లి ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిజేయడం జరిగింది. సాలూరు నియోజకవర్గంలో 75 మంది అభ్యర్థులు ఉపాధ్యాయులుగా కొలువు తీరారు. అందులో భాగంగా టీచర్లు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరకు మర్యాద పూర్వకంగా కలసి దండలు వేసి దుశ్శాలుతో సత్కరించారు. అంతే కాకుండా పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉపాధ్యా యులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని నూతన ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లి రామకృష్ణ ,కోట.రమేష్, ఎన్.రామకృష్ణ తదితరు నూతన టీచర్లు పాల్గొన్నారు.

# జగన్ సర్కార్‌ని ఆశీర్వదించండి

## జడ్పీటీసీ వాకాడ



**గరివిడి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** ప్రజల నమ్మకాన్ని ప్రజల ఆకాక్షం లను నెరవేర్చే జగనన్నను ఆశీర్వదించి, అండగా నిలవాలని గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు ప్రజానీకానికి కోరారు. శుక్రవారం మానమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో భాగంగా గరివిడి పట్టణంలో కొండపాలెం సర్పంచ్ పి.ప్రమీల, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, ఎస్.ఎం.ఎస్ పరిశ్రమ డైరెక్టర్ వాకాడ గోపి, నీలాద్రి సూర్యనారాయణలతో కలిసి జడ్పీటీసీ వాకాడ శ్రీను ఇంటింటికి వెళ్ళి తలుపుతట్టారు. జగన్మోహన్ రెడ్డి అందించే సంక్షేమ ఫలాలు ప్రజలకు వివరించారు. మీ నమ్మకం నువ్వే మా భవిష్యత్ నువ్వే జగనన్న అంటూ నినాదాలు మధ్య జగనన్న స్టిక్కర్‌ని పలు గోడలకు అతికించారు. ప్రజల నుంచి సానుకూల సపందన లభించింది. పి.కుమార్, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్, వలంటీర్లు పాల్గొని ప్రజలకు ప్రభుత్వ పథకాలు వివరించారు.

# దౌర్జన్యం.. దోపిడీ కేసులో ఒకరు అరెస్టు



**విజయనగరం క్రైం ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** విజయనగరం పట్టణంలో రైల్వే స్టేషను సమీపం వద్ద గురువారం గేదెల మన్మధరావు అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తి కొట్టి, అతని వద్ద నుండి రూ.3వేలు నగదు బలవంతంగా తీసుకుని పరార య్యాడు. ఈమేరకు 1వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో కర్నూల్ జిల్లాకు చెందిన కె.విజయకుమార్ అనే వ్యక్తిని శుక్రవారం పి.వి.ఆర్. ఆసుపత్రి సమీపంలో అరెస్టు చేసి, అతని వద్ద నుండి రూ.2,800 నగదు రికవరీ చేసినట్లుగా 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు తెలిపారు.

# రావాడ గాయత్రి శక్తి పీఠంలో గాయత్రీ మహాయజ్ఞం



**జియ్యమ్మవలస, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** మండలం లోగల, రావాడ గాయత్రీ శక్తి పీఠంలో 108 కుండముల గాయత్రీ మహా యజ్ఞం శుక్రవారం నాడు ప్రారంభ మైంది. అఖిల విశ్వ గాయత్రి పరివార్ గాయత్రీ తీర్థ శాంతి కుంజు హరిద్వార్ పరిరక్షణలో డాక్టర్ ప్రణవ్ పాండ్యా జి సైలా బాబా దీదీజి శుభాశీస్సులతో చిన్మయి పాండ్య స్నేహనుబంధంతో మహా యజ్ఞం జరుగుతుందని గాయత్రి పరివార్ తెలిపారు ఈనెల 13వ తేదీన కురుపాం కోట ఆవరణ నుండి రావాడ గ్రామం వరకు 365 కలశములతో కలస శోభాయాత్ర జరిగింది 14వ తేదీన 108 కుండముల గాయత్రీ మహా యజ్ఞం ప్రారంభమైంది 15వ తేదీన 108 కుండముల గాయత్రి మహాయజ్ఞంతోపాటు 24 వేల దీపాలతో దీప యజ్ఞం జరుగుతుంది 16వ తేదీన 108 కుండముల గాయత్రీ మహా యజ్ఞం పూర్ణాహుతి జరుగుతుంది అన్న సమరాధనా జరుగుతుంది నామకరణం అన్నప్రాసన విద్యారంభం గురు దీక్ష తదితర కార్యక్రమాలు జరిపించబడునని గాయత్రి పరివార్ తెలిపారు.

# అవ్వతాతలకు నేత్ర శస్త్ర చికిత్సలు కోసం తరలింపు



**కురుపాం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** రాష్ట్రంలో జరుగుతున్న డాక్టర్ వైఎస్సార్ అవ్వ, తాత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా అవ్వ,తాతలకు నేత్ర చికిత్సల నిమిత్తం తరలించారు. శుక్రవారం కురుపాం నియోజకవర్గ పరిధిలో కురుపాం, గుమ్మలక్ష్మిపురం మండలాల్లో ఉన్న సచివాలయంల పరిధిలో గల గ్రామాల్లో గతంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. డా. వై.ఎస్.అర్ అవ్వ,తాత కంటి వెలుగు వైద్య శిబిరంలో ఇప్పటి వరకు నిర్వహించిన నేత్ర పరీక్షల్లో కేటరాక్ట్(అంతర కుసుమం) టేరిజియం(కొయ్యకండ) ఉన్న వారిని గుర్తించారు. వీరికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరానికి 45 మందిని గురువారం తరలించి శుక్రవారం శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని మన్యం జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైధ్యాధికారి డాక్టర్ నగేష్‌రెడ్డి తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

శనివారం, 15 ఏప్రిల్ 2023

# ఊరి బాగుకోసమే సచివాలయ వ్యవస్థ

## రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ



**గుర్ల, ఏప్రిల్14 (ప్రభాత వార్త) :** ఊరి బాగు కోసం, ప్రజలందరికీ మేలు చేయడం కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహనరెడ్డి సచివా లయ వ్యవస్థను ప్రవేశ పెట్టారని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్య నారాయణ అన్నారు. సంక్షేమంలో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి తండ్రిని మించిన తనయుడని కొనియాడారు. గుర్ల మండలం పల్లె గంద్రేడు గ్రామం వద్ద సుమారు రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి బొత్స మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో ప్రజలకు సేవలు అందించేందుకు ఒకరో ఇద్దరో ప్రభుత్వ సిబ్బంది ఉండేవారని, కాని ఇప్పుడు సచివాలయ వ్యవస్థ ద్వారా అత్యున్నత విద్యార్హతలతో కూడిన పదిమంది సచివాలయ కార్యదర్శులు అందుబాటులోకి వచ్చారన్నారు. అభివృద్ధి, ఆరోగ్యం, సంక్షేమాన్ని ప్రజలకు అందించడం, ప్రభుత్వ సేవలను ప్రజలముంగిటకే చేర్చడం వీరి విధులని పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని అమలు చేయడం, సంక్షేమ కార్యక్రమాల ద్వారా, ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి కొత్త చరిత్ర సృష్టించారని, ఆయన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని మించిన తనయుడని అనిపించుకున్నారని పేర్కొన్నారు. పేదల ఆకలితో రాజకీయాలు చేయబోమని, అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా పథకాలను అందిస్తున్నామన్నారు. గ్రామంలో సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తామని, రాజులపేట వరకు రోడ్డు, ఎస్‌సి కాలనీలో సిసి రోడ్లను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. ఒక్క పల్లె గంద్రేడు గ్రామంలోనే గత నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సుమారు రూ.8.5 కోట్లను అందజేశామని చెప్పారు. గ్రామానికి సాగునీరు అందించామని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. గతానికీ, ఇప్పటి ప్రభుత్వానికి తేడా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహనరెడ్డి రాష్ట్రానికి ఆశాదీపమని, ఆయనకు ప్రజలంతా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతోందన్నారు. అర్హులందరికీ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. చేయూత, ఆశరా, అమ్మఒడి, విద్యాకానుక, విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలను వివరించారు. విజయనగరంలో ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మిస్తున్నారని, దీనివల్ల ఆధునిక వైద్య సేవలు జిల్లాలోనే అందుబాటులోకి వస్తాయని చెప్పారు. త్వరలో భోగాపురం విమానాశ్రయానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. ఒకవైపు సంక్షేమంతోపాటు, మరోవైపు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. గ్రామంలో నాలుగు విద్యుత్ స్థంభాలు, త్రాగునీటి బోరు నిర్మాణానికి ఎంపీ నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి శీర అప్పలనాయుడు, ఎంపిపి పొట్నూరు ప్రమీల, జెడ్‌పి సిఇఓ ఎం.అశోక్‌కుమార్, డిఎల్‌డిఓ లక్ష్మణరావు, ఆర్‌డిఓ ఎం.వి.సూర్యకళ, కె.వి. సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ క్షేత్రంలో ధైర్యలక్ష్మి దేవికి పంచామృత అభిషేకాలు



**విజయనగరం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ధైర్యలక్ష్మిదేవికి పంచామృత అభిషేకాలు,అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు ,చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా ధైర్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మనసున్న మారాజు నాలుగెస్సులరాజు





**విజయనగరం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** మనస్సున్న మారాజు నాలుగెస్సులరాజు అని, సమాజం పట్ల అవగాహన ఉంటే వృత్తికి న్యాయవాదులు పూర్తి న్యాయం చేయగలరని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భార్ కౌన్సిల్ మాజీ వైస్ ఛైర్మన్, ప్రముఖ న్యాయవాది కె.వి.ఎన్ తమ్మన్నశెట్టి అన్నారు. నగరానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది, సాహితీవేత్త, రచయిత ఎస్.ఎస్.ఎస్.ఎస్.వి.ఆర్.ఎం.రాజు (నాలుగెస్సుల రాజు) సన్మాన కార్యక్రమం శుక్రవారం నెల్లిమర్లకు సమీపంలోని దాట్ల ఎస్టేట్‌లో జరిగింది. నాలుగెస్సుల రాజు జూనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమ్మన్నశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి, ప్రవృత్తి మమేకమైతేనే న్యాయవాది తన వృత్తిధర్మాన్ని నిర్వర్తించగలరన్నారు. నాలుగెస్సులరాజు తాను నమ్మిన సిద్ధాంతా నికి కట్టుబడి పనిచేశారన్నారు. సమాజహితవు, కళలపట్ల అభిరుచి ఉండటమే కాకుండా సామాన్య వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. అట్టడుగువర్గాల వారికి గుర్తింపు ఇవ్వడమే సముచిత న్యాయమని నమ్మారన్నారు. తన జూనియర్ న్యాయవాదులే తనకు ఆస్తి అని భావించారన్నారు. సీనియర్ న్యాయవాదికి మంచి జూనియర్ న్యాయవాదిగా, తన జూనియర్ న్యాయవాదులకు ఒక మంచి సీనియర్ న్యాయవాదిగా నాలుగెస్సులరాజు నిలిచారన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది, తిరుమల తిరుపతి దేవస్థాన మాజీ న్యాయ సలహాదారు డాక్టర్ మజ్జి సూరిబాబు మాట్లాడుతూ 43 సంవత్సరాలుగా న్యాయవాది వృత్తిలో కొనసాగుతూ ఇప్పటివరకు 63 మంది జూనియర్ న్యాయవాదులను తీర్చిదిద్దిన ఘనత నాలుగెస్సుల రాజుకు దక్కుతుందన్నారు. నాలుగెస్సులరాజుకు తాను ఏకలవ్య శిష్యుడునని చెప్పుకొచ్చారు. న్యాయవాద వృత్తిలో తన జూనియర్ న్యాయవాదులకు కేసులను స్వతంత్రంగా వాదించగలిగే స్వేచ్ఛను కల్పించిన వ్యక్తి నాలుగెస్సుల రాజు అని, పలు కీలక న్యాయవాద పదవులను ఆయన నిర్వహించారన్నారు. తనకు జరిగిన సన్మానం అనంతరం స్పందించిన నాలుగెస్సులరాజు మాట్లాడుతూ 43 సంవత్సరాలు తన న్యాయవాద జీవితాన్ని నెమరువేసుకున్నారు. వృత్తిలో డబ్బు ఒక భాగమేనని కానీ డబ్బుకోసమే న్యాయవాది వృత్తి కాదని స్పష్టం చేశారు. ప్రతీ జూనియర్ న్యాయవాదిలో ప్రతిభ ఉంటుందని, ఆ ప్రతిభకు అవకాశం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతీ సీనియర్ న్యాయవాదికి ఉంటుందన్నారు. వృత్తిరీత్యా న్యాయవాది అయినా ప్రవృత్తి రీత్యా సాహిత్యం అంటే తనకు ప్రాణమన్నారు. పుస్తకాన్ని బహుమతిగా ఇవ్వడం కన్నా ప్రపంచంలో మరో అత్యుత్తమమైన బహుమతి లేదన్నారు. న్యాయవాద వృత్తి అత్యంత క్లిష్టమైనదని, ఎలాంటి ఆర్థిక భద్రత గాని, భవిష్యత్ భరోసా గాని ఉండదన్నారు. అయినప్పటికీ ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి, వారి హక్కులకు రక్షణ కలిగించే పవిత్రమైన భాద్యత న్యాయవాద వృత్తిలో ఉందన్న విషయాన్ని మరువకూడదన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చొక్కాపు దామోదరరావు, సీనియర్ న్యాయవాదులు ఐ.సురేష్, లంకలపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ న్యాయవాది బెల్లాన రవి, మరో సీనియర్ న్యాయవాది బొడ్డు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ న్యాయవాదులు అందరూ నాలుగెస్సులరాజు దంపతు లకు శాలువకప్పి, పూలమాలలు వేసి ఉచితరీతిన సత్కరించారు.

# వాడవాడలా ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## దేశం గర్వించదగ్గ మేథావి అంబేద్కర్ : నివాళులర్పించిన జెడ్పీ చైర్మన్



**విజయనగరం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**
భారతదేశం గర్వించదగ్గ గొప్ప మేధావి డా.బి.ఆర్. అంబేద్కర్ అని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. స్వాతంత్ర్యానంతరం దేశానికి దిక్సూచిగా నిలిచిన గొప్ప రాజ్యాంగాన్ని అందించిన నవభారత నిర్మాతగా పేర్కొన్నారు. భారతరత్న డా.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా జిల్లాపరిషత్ కార్యాలయంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల వారిని ఇతరులతో సమాన స్థాయికి తీసుకొచ్చేందుకు వారికి ప్రత్యేక హక్కులు కల్పించి వారి అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సిఇఒ అశోక్ కుమార్, మన్మథకుమార్ తదితరులు పాల్గొన్నారు.



### కురుపాంలో టీడీపీ ఆధ్వర్యంలో..

అంబేద్కర్ జయంతి సంద్భంగా కురుపాం నియోజక వర్గ రెండు గ్రూప్‌ల తెలుగుదేశం సభ్యుల ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం వేరువేరుగా కార్యక్ర మాలు నిర్వహించి ఘనంగా నివాళలర్పించారు. భారత దేశ రాజ్యాంగ సృష్టికర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతిని పురష్కరించుకొని కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టిక్కట్ ఆశిస్తున్న ఆశావహులైన పువ్వల లావణ్య ఆధ్వర్యంలో కురుపాం మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో యువనాయకులు చందక రామక్రిష్ణ, మాజీ యమ్.పి.పి రమణమూర్తి, టియన్‌యస్‌యఫ్ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు సువ్వనా గోవిందా నాయుడు,దన్నన మురళీ పాల్గొన్నారు.

### సంతకవిటిలో..



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చదువుల మహారాజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనించాలని ఎంపీడీవో రఘునాథ చారి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక బస్టాండ్ కోడలిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతకవిటి మండలం ఏపీ దళిత మహాసభ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు చదువుల రారాజు రాజ్యాంగ నిర్మాత ఈ దేశానికి దిశ దశ నిర్దేశికుడు అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ జనార్దన్‌రావు, ఏఎస్ఐ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఏపీ దళిత మహాసభ మండలశాఖ నాయకులు జరజాన సింహాచలం సిరిపురపు గురువులు భవిరి శ్రీనివాసరావు జరజాన ప్రసాదరావు పంపల పల లక్ష్మయ్య జరజన నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కొత్తవలసలో ఎమ్మెల్యే కడుబండి ఆధ్వర్యంలో..



మండలంలో దెందేరు గ్రామంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. అయన విగ్రహంను ఆయన జయంతి రోజున ఆవిష్కరించడం చాలా గొప్ప విషయమన్నారు. అయిన కేవలం దళితులకు మాత్రమే కాదు,భారతదేశంలో ఉన్న ప్రజలందరికీ దేవుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, పిఏసియస్ ఛైర్మన్ గొరపల్లి శివ, మండల పార్టీ మహిళ ప్రెసిడెంట్ బొడ్డు చాముండేశ్వరి, బిఐ నాయుడు, సీఐ బాల సూర్యారావు, స్థానిక సర్పంచ్ విరోతీ వెంకటరమణ, ఎంపిటిసి వెలగల రమణ, గనిశెట్టి పాలెం సర్పంచ్ ఈశ్వరరావు, దేందేరు ప్రసాద్,స్థానిక నాయకులు నర్సింగరావు, వైస్ సర్పంచ్ ముసలినాయుడు, గొర్లె శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దారపు చిన్నయ్య, స్థానిక జైభీం యువత, నాయకులు స్థానిక పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### పార్వతీపురం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో..




బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ గొప్ప స్ఫూర్తి ప్రదాత అని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. ఐటిడిఎ గిరిమిత్ర సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో భారతరత్న బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జాయింట్ కలెక్టర్ ఆనంద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించారన్నారు. అంబేద్కర్ ఆశయసాధనకు అంకితభావంతో పనిచేయాలని పేర్కొన్నారు. అంతకముందు జిల్లా ఆసుపత్రి సమీపంలో గల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి శాసనసభ్యులు అలజంగి జోగారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, డెప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డి.వి.రమణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కార్యాలయ సూపరింటెండెంట్, విద్యార్థులు పాల్గొన్నారు.



### రాజాం దళితవాడలో.. :

స్థానిక బొబ్బిలి రోడ్‌లో హరిజన వీధికి అను కున్న అంబేద్కర్ విగ్రహం వద్ద 132వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జైభీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. నవభారత రాజ్యాంగ నిర్మాత అయినటువంటి బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కేవలం దళితులకే కాకుండా అన్ని అన్ని కులాల వారికి రిజర్వేషన్లు కల్పిస్తూ లికిత పూర్వక రాజ్యాంగాన్ని నిర్మాణం చేపట్టారని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో కమిటీ సభ్యులు, గొల్ల రాంబాబు, అంపోలు సూరిబాబు, రాము మాస్టారు, బాబ్జి, శ్రీను, నాగార్జున, శారద కుమార్, యువత తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం యువనేత గొంప కృష్ణ ఆధ్వర్యంలో..

కొత్తవలసలో మూడురోడ్ల జంక్షన్‌లో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంనకు శృంగవరపు కోట నియోజకవర్గం తెలుగుదేశం యువనేత గొంప క్రిష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్,అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. క్రిష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపొం దించి, దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవించేందుకు తగిన మానవ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొరపల్లి రాము, లగుడు రవికుమార్, గొంప వెంకటరావు, రాయివరపు చంద్ర శేఖర్, జుత్తాడ రామసత్య, పెదిరెడ్ల శంకరావు, జక్కన కన్నబాబు, లెంక శ్రీను, ఆడారి మహేష్, కోరుకొండ శ్రీనివాసరావు, గొర్లె నాగరాజు, మాదిబోయిన మంగరాజు, కె.వి.సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

### బొబ్బిలిలో ఎమ్మెల్యే శంబంగి ఆధ్వర్యంలో...



భారత రాజ్యంగనిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పల నాయుడు అంబేద్కర్ విగ్రహానికి మూలమాల వేసి అంజిలి ఘటించారు.అనంతరం అంబేద్కర్ రాజ్యాంగ సృష్టికర్తగా వర్ణించారు.అంబేద్కర్ ఆసయ సాధనతో ముఖ్యమంత్రి పని చేస్తున్నారని అన్నారు. అంబేద్కర్ మన భారత రాజ్యంగ్యాన్ని నిర్మించి పేద బడుగు మలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని కొనియాడారు. ఈకార్యక్రమంలో సావు వెంటమురళీకృష్ణరావు, ఇంటి గోపాలరావు, ఇంటి పార్వతి, జేయేసి కన్వీనర్లు రేజేటి ఈశ్వరరావు, తమ్మిరెడ్డి దామెదారరావు,తదితర నాయకులు పాల్గొన్నారు.

**టీడీపీలో ఆధ్వర్యంలో :**

తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) ఆంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డార్టర్‌బి ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ మన భారత రాజ్యాంగనిర్మాత అన్నారు. ఆయన నిర్మాణంచేసి రాజ్యంగాన్ని మనదేశం ఇప్పటికి ఆచరణ చేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో పాలుపంచుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు గెంబలి శ్రీనివాసరావు,ఎస్సై సదులువాడ సత్యన్నారాయణ, అంబేద్కర్ సాధన పోరాట కమిటీ అద్యక్షుడు సోరుసాంబయ్య, మహిలా మణి పాల్గొన్నారు.

### విజయనగరం తెదేపా కార్యాలయంలో..



అంబేద్కర్ జయంతి వేడుకలను విజయనగరం తెదేపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సమానత్వవే ధ్యేయంగా అంబేద్కర్ చూపిన బాట అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయనగరం నియోజకవర్గ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### దత్తిరాజేరులో ఎంపీటీసీ ఆధ్వర్యంలో..

భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని గుచ్చిమి గ్రామంలో. ఎంపిటిసి సభ్యురాలు కడుబండి సుధారాణి వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ నాయుడు ఆర్థిక సహకారంతో జైభీమ్ యూత్ సంఘానికి అంబేద్కర్ విగ్రహాన్ని వితరణ చేశారు. పెదమానాపురం మరడాంలో ఎంపీపీ సింహాద్రప్పల నాయుడు జడ్పిటిసి రౌతు రాజేశ్వరి అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో చిరస్మరనీయంగా నిలిచిన మహా నాయకుడు ఇతను చేసిన విశేష కృషికి ఇతని పుట్టినరోజును అంబేద్కర్ జయంతిగా జరుపుకుంటున్నారు. వాడవాడలా పుట్టినరోజు వేడుకలను ఒక పండుగలా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, ఎస్సీలు శిరీష రాజేష్, ఏఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు జెసిఎస్ కన్వీనర్ ఫణీంద్ర, సర్పంచ్‌లు కడుబండి సూర్యనారాయణ, గొటివాడ దాసు పోతల రామలక్ష్మి, వైయస్సార్ నాయకులు కొన్న కృష్ణ. శంకరరావు కనిమేరక తిరుపతి. జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి ఆధ్వర్యంలో..



అంబేద్కర్ జయంతి సదర్భంగా కురుపాం ఎమ్మెల్యే, మాజీ ఉముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం తన నివాసంలో నివాళలర్పిస్తూ మాట్లాడారు. దేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగణ్యుడు, మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌అని అన్నారు. భేదభావాలు మరిచేలా మానవత్వం పరిఢవిల్లేలా ఆయన చేసిన కృషి మరువలేమన్నారు. ఆ మహనీయుడి బాటలో నడుస్తూ పేదరిక నిర్మూలనలో, సామాజిక న్యాయ సాధికారతలో చారిత్రక అడుగులు ముందుకేశామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నేతలు పాల్గొన్నారు.

### పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్‌లో..



అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ముగడ జగన్మోహన్ రావు, జిల్లా జనరల్ సెక్రటరీ సింగిరెడ్డి వేణు, వైస్ ప్రెసిడెంట్ గొట్ట శివ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### వీరఘట్టంలో..



దళితులు, గిరిజనులు, బహుజనులు భారతదేశ ప్రజలు మాత్రమే కాకుండా వివక్షను ఎదుర్కొనే ప్రతీ చోటా అంబేద్కర్ ఆశయం సాక్షాత్కరమవుతుందని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. మండలం లోని చలివేంద్రి పంచాయతీ బూరుగ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. దేశ ప్రజల కోసం, భవిష్యత్ తరాల కోసం రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన యోధునిగా అంబేద్కర్ చేసిన కృషి, త్యాగం అజరామరమని కొనియాడారు. అలాగే అంబేద్కర్ జంక్షన్‌లోనూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తలవరంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కంబరవలస గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ వలంటీర్ మత్య పుండరీకం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. బూరుగలో ఎమ్మెల్సీ విక్రాంత్‌తో పాటు ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు, జెడ్పీటిసి జంపు కన్నతల్లి, గోవిందరావు మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.



### గుమ్మలక్ష్మీపురంలో..

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణ లో గల అంబేద్కర్ విగ్రహానికి టిడిపి కురుపాం నియోజకవర్గ ఇంచార్జ్ తోయక జగదీశ్వరి,టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజలకు చేసిన సేవలు మరువలేమని ఆమె కొనియాడారు. మహనీయుడు అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగ హక్కులను ఈ ప్రభుత్వం కాలరాస్తుందని ఆమె ఈ సందర్భంగా ఆరోపించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి పోలూరు శ్రీనివాసరావు కార్యకర్తలు పి రామారావు, కె.నరేష్,వై బుద్దేశ్వర రావు,గుంజన్న, లావరాజు, చిన్న తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

### తెర్లాంలో.. ఆర్డీఓ ఆధ్వర్యంలో..



మండలంలో వాడవాడల అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు. మండల కేంద్రంలో నూతనంగా భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, విగ్రహాన్ని జాతి పిత మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం బొబ్బిలి ఆర్డీవో శేషా శైలజ ముఖ్య అతిధిగా విచ్చేసి వాటిని ప్రారంభించారు. అనంతరం డా" బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఎంపీపీ, ఉమా లక్ష్మి, జెడ్పీటిసి ప్రతినిధి రామారావు ,వైస్ ఎంపీపీ చేపేనా సత్యనారాయణ గ్రామ సర్పంచ్ బి.రూపా, ఆనంద్‌ల చేతులు మీదుగా అంబేద్కర్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులతో కలసి పూల మాలలు వేసి ఘనంగా వాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ..ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని భారత రాజ్యాంగం రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డోలా రాజేశ్వరరావు, మండల అధికారులు, యువత తదితరలు హాజరుయ్యారు. అలాగే మండలంలో పలు గ్రామాల్లో ఆయా సర్పంచ్ లు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



### శృంగవరపుకోట ఆర్టీసీడిపోలో..

ఎస్.కోట మండలం, గ్రామంలోని పి.టి.డి ఎస్సి/ఎస్టీ ఎంప్లాయ్ అసోసియేషన్ ఎస్.కోట డిపో కమిటీ సభ్యులు సంయుక్త ఆధ్వర్యంలో పట్టణ ఆర్టీసీ డిపో నందు ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా శృంగవరపుకోట నియోజకవర్గం ఇంఛార్జ్ కోళ్ల లలితకుమారి హాజరయ్యారు. అనంతరం బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు, తెగలు, ఇతర వెనుకబడిన వర్గాల అభ్యుదయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్విరామంగా కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.టి.డి ఎస్సి/ఎస్టీ ఎంప్లాయ్ అసోసియేషన్ ఎస్.కోట డిపో కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, ఎస్.కోట గ్రామ కమిటీ పార్టీ అధ్యక్షులు కె.మల్లీశ్వరరావు, పార్టీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), వార్డు మెంబర్ సరిపల్లి రామకృష్ణ, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, ఐటీడిపి రాష్ట్ర సెక్రెటరీ చెక్కా కిరణ్ కుమార్, ఐటీడీపీ నియోజకవర్గ సెక్రెటరీ అనకాపల్లి చెల్లయ్య, మాజీ ఎంపీటీసీ బిశెట్టి అరుణ, మాజీ ఎంపీటీసీ గొర్ల కన్నతల్లి, టీడీపీ సీనియర్ నాయకులు మోపాడ చిన్నికృష్ణ, సిండికేట్ సుబ్బారావు, కరివేపాకు రాజు, మణికంఠ, గనివాడ బంగారు నాయుడు, గనివాడ పైడిరాజు, సురేష్, వసంత సత్యారావు, మునగపాక అప్పారావు, సనివాడ కాళీదాస్, మోహన్, ఎస్.టి.ఆర్, బి. సన్యాసిరావు, వీరభద్రరావు తదితరలు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించేఅర్హత వైకాపా నాయకులకు లేదు

### – జనసేన నాయకులు గురాన అయ్యలు





**విజయనగరంటౌన్, ఏప్రిల్14 (ప్రభాత వార్త) :**
ప్రపంచ గొప్ప మేధావులలో ఒకరిగా, ప్రపంచానికే స్ఫూర్తిప్రదాతగా నిలిచిన అంబేద్కర్ భారతీయునిగా జన్మించడం భారతీయులు చేసుకున్న అదృష్టమని జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు పేర్కొన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ కాలనీ, కలెక్టర్ ఆఫీస్ వద్ద వున్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా గురాన అయ్యలు మాట్లాడుతూ అంబేద్కర్‌కు నివాళులు అర్పించే అర్హత వైకాపా ప్రజాప్రతినిధులకు, నాయకులకు లేదన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దళితులపై దాడులు పెరిగాయని, వాటిని అరికట్టడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా దళితవాడలలో మౌలిక వసతులైన త్రాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ద్వారా అభివృద్ధి చేయాల్సి ఉండగా నవరత్నాల పేరుతో ప్రభుత్వం వాడుకోవడం చాలా సిగ్గుచేటన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. దేశంలోని సంపద, విజ్ఞానం, సామాజిక న్యాయం, అందరికీ సమానంగా అందాలని అంబేద్కర్ ప్రవచించిన ఆదేశిక సూత్రాలకు అనుగుణంగానే జనసేన పార్టీ ఆవిర్భవించిందన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు అందాలనే ఆయన ఆశయాలను జనసేన పార్టీ తరుపున ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తపార్టీ నాయకులు ఆదాడ మోహన్ రావు, దంతులూరి రామచంద్ర రాజు, రాజేంద్ర, వంక నరసింగరావు, త్యాడా రామకృష్ణ, ఎంటి రాజేష్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగువర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



**విజయనగరంటౌన్, ఏప్రిల్14 (ప్రభాత వార్త) :**
బడుగువర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోము రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాలాజీ జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నీవాళులు అర్పించారు. ఈ సందర్బంగా సోము రాంబాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాంగం ద్వారా మిగతా అగ్రవర్ణాలతో పాటు సమాన హక్కులు కల్పించి వారి హక్కులు నిలబెట్టుట కోసం, పోరాటం చేసారని కొనియాడారు. మహిళలకు ప్రసూతి సెలవులు పోరాటం, పురుషులతో పాటు స్త్రీలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఆనాడు పోరాటం చేయడమే కాకుండా హిందూకోడ్ బిల్లులు పార్లమెంట్లో ఆమోదించనందుకు నిరసనగా తమ ప్రప్రదమ న్యాయశాఖ పదవికి రాజీనామ చేశారన్నారు. అంబేద్కర్ జీవితం మొత్తం పీడిత వర్గాల కోసమే జీతాన్ని అంకితం చేసిన మహానుబావుడన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ప్రకాశరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు కె.గౌరి, కార్యదర్శి ఆర్.రెడ్డి, జిల్లా కార్యదర్శి ఇన్‌ఛార్జి గోకా పైడిరాజు, విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొప్ప దార్శనికుడు అంబేద్కర్ : బొడ్డుల నర్సింగరావు



**విజయనగరం, ఏప్రిల్14 (ప్రభాత వార్త) :**
భారత రత్న, ప్రపంచ మేధావి డా. బి. ఆర్. అంబేద్కర్ గొప్ప దార్సనికుడు అని, బడుగు బలహీన వర్గాల హక్కుల ప్రధాత అంబేద్కర్ అని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బొడ్డుల నర్సింగరావు కోడియాడారు. శుక్రవారం విజయనగరం మండల పరిధిలోని ద్వారపూడి గ్రామంలో జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ 132 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం రూపంలో అయన వేసిన పటిష్టమైన పునాది దేశాన్ని నిలబెడుతోందాన్నారు. విద్య ద్వారానే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయాన్న విషయాన్ని అంబేద్కర్ చెప్పారాని, అందరికి సమాన హక్కులు కల్పించాలన్న ఆలోచన ఆ రోజుల్లోనే వచ్చిందంటే అయన దార్శనికత అర్థమవుతుందని అన్నారు. తనకున్న మేధో శక్తితో, పరిజ్ఞానంతో దళిత గిరిజన వర్గాల వారిని సమాజంలోని ఇతర వర్గాల వారితో సమాన స్థాయికి తీసుకురావాలని పరితపించి ఎంతగానో కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు అల్తి సూరిబాబు, రామోలు అప్పలనాయుడు, బూడి ప్రవీణ్ కుమార్, అల్తి రవి కుమార్, మూడడ్ల సూరిబాబు, గురాన సూరిబాబు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జామి కృష్ణ, జామి అప్పలరాజు, బంకపల్లి బంగారాజు, జామి తాతబాబు, కోశాధికారి బెల్లాన రవికుమార్ ఉపాధ్యక్షుడు జామి రాజు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయం : ఎమ్మెల్యే అప్పలనరసయ్య



**గజపతినగరం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని స్థానిక శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య అన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్‌ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎంతగానో శ్రమించారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు.

## మహానీయుల ఆదర్శాలను ఆచరించాలి

### – జిల్లా అదనపు న్యాయమూర్తి రాధారత్నం



**విజయనగరం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**
మహానీయులను స్మరించుకోవడంతో పాటు వారి ఆదర్శాలను పాటించినప్పుడే గౌరవం దక్కుతుందని జిల్లా అదనపు న్యాయమూర్తి కె.రాధారత్నం అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా విజయనగరం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాధారత్నం మాట్లాడుతూ స్వాతంత్ర్యం రావడం ఒక ఎత్తయితే, స్వతంత్ర్య భారతదేశానికి ఒక నిర్థిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించడం మరో ఎత్తు అన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ ముఖ్యపాత్ర పోషించామన్నారు. ప్రస్తుతం రాజ్యాంగ విలువలు క్రమేపీ సన్నగిల్లడంపై న్యాయమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్కరూ మహానీయుల ఆశయాలు, ఆదర్శాలను ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. మరో అదనపు న్యాయమూర్తి షేక్ సికిందర్ బాషా మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి అత్యంత శ్రమకోర్చి ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ప్రపంచంలో భారతదేశానికి ఒక ప్రత్యేక గుర్తింపు రావడంలో రాజ్యాంగ స్ఫూర్తి కీలకమైనదన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన న్యాయవాదుల సంఘం అద్యక్షుడు చొక్కాపు దామోదరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం రాజకీయ, సామాజిక, అభ్యుదయ భావాలకు ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జిల జె.శ్రీనివాసరావు, బి.హెచ్.లక్ష్మిలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ మాజీ వైస్ ఛైర్మన్ కె.వి.ఎన్.తమ్మన్నశెట్టి, ప్రభుత్వ న్యాయవాది బెల్లాన రవి, సీనియర్ న్యాయవాదులు బొడ్డు సత్యనారాయణ, కె.ఫల్గుణరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగనాథ్ స్వామి వారిని సందర్శించిన వై.వి.సుబ్బారెడ్డి



విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

విశాఖ, విజయనగరం, అనకాపల్లి జిల్లా వైసీపీ రీజనల్ ఇంచార్జి, టిటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి శుక్రవారం తమిళనాడు రాష్ట్రంలో వేంచేసిన శ్రీరంగంలో గల శ్రీ రంగనాథ్ స్వామి వారి దేవాలయాన్ని కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. అనంతరం ఆయన శ్రీ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.

## మహిళలు, కార్మికుల హక్కుల కొరకు అలుపెరగని పోరాట యోధుడు అంబేద్కర్

### బాబాసాహెబ్ అంబేద్కర్ ఘన నివాళి అర్పించిన నగర మేయర్



విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

న్యాయవాదిగా ఆర్థికవేత్తగా రాజకీయవేత్తగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు అంబేద్కర్ అని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి కొనియాడారు. శుక్రవారం ఆమె డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా డాబాగార్డెన్స్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అండేద్కర్ అని దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనెకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకునేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు అంటరాని కుటుంబంలో పుట్టి మహావ్యక్తులలో మహోన్నతుడుగా ఆయన ఎదగడానికి కారణం విద్య ఒక్కటే కాదని దానికి తోడుగా కార్యసిద్ధి కూడా ఉండాలన్నారు. అంతటి మహానుభావుడు భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి రాజ్యాంగ రూపకల్పనకు విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తిని ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని అవలంబిస్తూ పరిపాలన సాగించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నారని ముఖ్యంగా నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలో ఆయన ముందున్నారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద బడుగు బహీన వర్గాల అభ్యుదయానికి డా.బిఆర్ అంబేద్కర్ కృషి ఎనలేనిది అన్నారు. రాజ్యాంగ నిర్మాతగా స్వాతంత్ర భారత దేశ కార్మిక మంత్రిగా పనిచేశారని కార్మిక చట్టాన్ని వారి హక్కుల కొరకు రాజ్యాంగంలో స్థానం కల్పించారన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో బడుగు బలహీన వర్గాలకి రిజర్వేషన్లు కల్పించి వారు ఉన్నతకి ఎనలేని కృషి చేశారని అటువంటి వ్యక్తిని ఈ పుడమి ఉన్నంతవరకు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, కార్పొరేటర్ బిపిన్ కుమార్‌జైన్, జాయింట్ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ రమణమూర్తి జీవీఎంసీ అదనపు కమిషనర్లు డా.వై శ్రీనివాసరావు, ఎస్ఎస్ వర్మ డా.సన్యాసిరావు, జోనల్ కమిషనర్ శివప్రసాద్, అంబేద్కర్ యువజన సేవా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పైనాపిల్ కాలనీలో అంబేద్కర్ నూతన విగ్రహం ఆవిష్కరణ



ఆరిలోవ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు జెఎన్ఎన్‌యుఆర్ఎం నగర్ పైనాపిల్ కాలనీలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా డీఎస్పీ సిఐడి ఎస్. కాళిదాస్, వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, గురుకుల డిస్టిక్ కో– ఆర్డినేటర్ ఎస్. రూపవతి, రుషికొండ సీఐ చంద్రశేఖర్ హాజరై వాళ్ళ చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ చేశారు. అనంతరం డిఎస్పీ కాళిదాస్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముఖ్యంగా యువత ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ఉన్న శిఖరాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజ్ చేసినటువంటి కంట కనకరాజుకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు



ఆరిలోవ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం పరిధిలోగల ఆరిలోవ, పెదగదిలి, ఇందిరాగాంధీనగర్, తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.


10వ వార్డులో... స్థానిక 10వ వార్డు ఇందిరాగాంధీనగర్‌లో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మిరాజశేఖర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మనమందరం స్వేచ్ఛ, హక్కులతో బ్రతుకుతున్నాం అంటే దానికి కారణం అంబేద్కర్ అని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంను భారతదేశానికి అందించిన మహామనిషన్నారు.



12వ వార్డు పెదగదిలి జంక్షన్‌లో... వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 జయంతిని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా రోహిణి మాట్లాడుతూ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీలకి మాత్రమే సంబంధించిన వ్యక్తి కాదని, అన్ని వర్గాలకు సంక్షేమం కోసం రాజ్యాంగం రాసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బుడుమూరి గోవింద్, తెలుగు కొండమ్మ, ముప్పల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

13వ వార్డులో ... స్థానిక 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవ 40 గజాలు, జెఎన్ఎన్‌యుఆర్ఎం నగర్, శ్రీకృష్ణాపురం గురుకులం పాఠశాల వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. అనంతరం కార్పొరేటర్ సునీత మాట్లాడుతూ అన్నివర్గాల సమనత్వం కోసం రాజ్యాంగం రాసిన గొప్ప వ్యక్తి అని, భారతదేశ ప్రజాసామ్య వ్యవస్థను ఇతర దేశాలు ఆదర్శంగా తీసుకోవడానికి మూలకారణం అంబేద్కర్ అందించిన రాజ్యాంగం కారణమన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



పరవాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

రాజ్యాంగ సృష్టికర్త, బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు, సంబరాలు పరవాడ మండలంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం వాడచీపురుపల్లి ఎస్‌సి కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ స్థానిక మండల నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు, ఎంపిపి వెంకటపద్మలక్ష్మి, జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు తదితరులు పాల్గొన్నారు. ఇక



టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో వాడచీపురుపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు పైల జగన్నాధరావు, మానవరపు అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా, పలువురు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ముత్యాలమ్మపాలెంలో సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు చింతకాయల ముత్యాలు, సోమశేఖర్, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఎన్టీపిసి సింహాద్రిలో ఎస్‌సి ఎస్‌టి యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాల్లో ఎన్టీపిసి అధికారులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.



అధిక ఎండతీవ్రతను తట్టుకోవడానికి సేదతీర్చడానికి పాదచారులకు, రోడ్డు మీద ప్రయాణం చేస్తున్న ప్రజలకు దాహార్తి తీర్చిన శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయం సిబ్బంది మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించారు. (విశాఖపట్నం-ప్రభాతవార్త)

## అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన నగర మేయర్



ఆరిలోవ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

వెనుకబడిన వర్గాల అభ్యుదయానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు మరువలేనివని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. ఈమేరకు శుక్రవారం జీవీఎంసీ డ్రైవర్లు సానిటరీ ఇన్స్పెక్టర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎంఎస్ఎఫ్ -4లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నూతన విగ్రహాన్ని నగర మేయర్ చేతుల మీదుగా ఆవిష్కరించి ఘనంగా నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలు, బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాంగంలో విశిష్ఠ స్థానం పొందుపరిచి వారి అభ్యుదయానికి కృషి చేసిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఏఎంఒహెచ్ కిషోర్, శానిటరీ ఇన్స్పెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు మంగరాజు, బొట్ట అప్పలరాజు, యూనియన్ నాయకులు పడాల రమణ, పల్లా ఆనంద్, బొట్ట ఎర్రజి, పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎనలేని సేవలు చేశారు

### ఏపీ ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి



విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎనలేని సేవలు చేశారని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడులను సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైస్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ అంటరానితనం, కులవివక్షతపై అలుపెరగని పోరాటంచేసి రాజ్యాంగన్ని రాయటం మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. అనంతరం సీఈవో ఎం కె వి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరించి ముందుకు వెళ్లాలని సూచించారు. దీనిలో భాగంగానే అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మిషన్ మేనేజర్స్ కార్యాలయం సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.



## ఈపీడీసీఎల్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు



విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

బాబా సాహెబ్ అంబేద్కర్ 132 జయంతిని పురష్కరించుకొని ఆ మహానీయునికి ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం సంస్థ కార్పొరేట్ కార్యాలయం ఆవరణలో ఉన్న డా.అంబేద్కర్ విగ్రహానికి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె సంతోషరావు, డైరెక్టర్లు బి రమేష్ ప్రసాద్, డి చంద్రం ఎవివి సూర్యప్రతాప్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక భూమిక పోషించిన అంబేద్కర్ అణగారిని వర్గాలకే కాకుండా యావత్ జాతికి ఆదర్శంగా నిలిచిచారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆర్థికవేత్తగా రాజకీయవేత్తగా న్యాయశాస్త్ర కోవిదుడుగా స్వాతంత్ర సమరయోధుడుగా గొప్ప సంఘ సంస్కర్తగా అంబేద్కర్ చేసిన కృషిని సీఎండి కొనియాడారు. ఈకార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు అచ్చి రవికుమార్, వి విజయ లలిత, డి సుమన్‌కళ్యాణి, సి శ్రీనివాసమూర్తి, బి రామచంద్రప్రసాద్, ఎం రామకృష్ణ ఎ వెంకటేశ్వరరావుఎం రవీంద్ర, జనరల్ మేనేజర్లు కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డా.బిఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించిన నగర మేయర్, ఎంపీ ఎంవివి



విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు మరువలేనివని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి కొనియాడారు. శుక్రవారం ఆమె మూడవ జోన్ 9వ వార్డు పరిధిలో పెదజా లారపేట ఆదర్శ గ్రామం నందు వైఎస్సార్సీపీ యువజన నాయకులు, ఆదర్శ గ్రామం అధ్యక్షుడు బంగారి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో డా.బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారయణ ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బడుగు బహీన వర్గాలకు అంబేద్కర్ రాజ్యాంగంలో సుమసిత స్థానం కల్పించి వారి ఉన్నతికి తోడ్పాటు అందించారని కలు వివేక్షణపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని ముఖ్యంగా షెడ్యూల్ తెగల, షెడ్యూల్ కులాలు, వెనకబడిన కులాల వారికి ఆయన రాజ్యాంగం ద్వారా కొన్ని హక్కులు ప్రసాదించి వారి ఉన్నతికి తోడ్పాటు అందించారని కొనియాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంచిపాలన ప్రజలకు అందిస్తున్నారని అన్ని పేద వర్గాలవారికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ వారికి ఆర్థికంగా చేయూతనిస్తూ అనంతరం పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ను స్మరించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ప్రతినిధులు సంఘం చైర్మన్ జార్జ్ బంగారి, మాజీ కార్పొరేటర్ పేర్ల విజయ్‌చందర్, వైఎస్ఆర్సీపీ ఇన్చార్జి సూరాడు దాసు తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతవాకలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం


ఆరిలోవ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డు హనుమంతవాక జంక్షన్‌లో టీడీపీ విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవిలో సుదూర ప్రాంతాలకు వెళ్ళే ప్రజలు, స్థానికంగా సంచరించే బాటసారులకు దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని, సామాజిక సేవలోనే సంతృప్తి లభిస్తుందని గోవింద్ తెలిపారు. అనంతరం

పాదచారులకు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ లీడర్ రెహమాన్, పార్టీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, హనుమాన్ గ్రామ సేవ సంఘం అధ్యక్షులు బాదరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత్ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ ఆశాయాల సాధనే టీడీపీ లక్ష్యం



విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

నవభారతరాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అనకాపల్లి పట్టణంలోని విజయరామరాజుపేట ఏఎంసి కాలనీ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం వద్ద సింగంపల్లి భానుచందర్ ఆధ్వర్యంలో జయంది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిధులుగా మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ రాష్ట్ర బీసీ సాధికార సమితి కన్వీనరు మళ్ళ సురేంద్ర, పాల్గొని భారత రత్న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి జై భీమ్ అని నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా పీలా గోవింద్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ నలుమూల గ్రమాల్లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలు రూపొందించిన శిల్పి ఆరిపాక సంతోష కృష్ణని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు, గణేష్, 83వ వార్డు డివిజన్ ఇంచార్జి బోద్దపు ప్రసాద్ 82వ డివిజన్ ఇంచార్జి పోలారపు త్రినాధ్, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి, జిల్లా టిఎన్‌టియుసి అధ్యక్షులు పిట్ల రాజు, జిల్లా బీసీ అధికారి ప్రతినిధి దాడా జగన్, టిఎన్‌టియుసి నియోజకవర్గం అధ్యక్షులు ఆకుల నానాజీ, సంజన చిన్నబాబు, సమితి రామకృష్ణ బెల్లన శ్రీను, పూడి త్రినాధ్‌రావు తలారి ప్రసాద్, అర్జున్, బొమ్మల దేవి, ఆళ్ల జగతి పిట్ల హారీష్, ముప్పిడి మణికంఠ కర్రీ నాయుడు ప్రదీప్ చెక్క నూకరాజు మిడిపాటి సాయి జగన్ ప్రసాద్ సురేష్, గణేష్, రంజిత్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన నగర మేయర్



విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

దళిత వెనకబడిన వర్గాలకు రిజర్వేషన్ ద్వారా సముచితమైనస్థానం కల్పించిన అంబేద్కర్ చిరస్మరనీయుడని నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి కొనియాడారు. శుక్రవారం ఆమెరెండవ జోన్ 11వ వార్డ పరిధిలో ఆరిలోవ లోని పార్వతీ నగర్ నందు అలాగే 12వ వార్డ పెద్దగదిలి జంక్షన్ వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాజ్యాంగ శిల్పి డా.అంబేద్కర్ బడుగు బలహీనవర్గాలకు ఎనలేని కృషి చేశారని దళితలు రిజర్వేషనుల మార్గం ద్వారా అబివృద్ధి చెందుతారని రాజ్యాంగంలో రిజర్వేషన్ పొందుపరిచారన్నారు. షెడ్యూల్ కలాలు తెగలు ఇతర వెనకబడిన వర్గాల అభ్యుదయానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన నిర్విరామ కృషి ఎనలేనిదని ఒకప్పుడు అస్పృశ్యులు గా పరిగణం పొందిన దళితులు సారిక సాధించడానికి జీవితాంతం కట్టుబడిన నాయకుడు అంబేద్కర్ అని ఆయన బాల్యంలో దారుణమైన కులవివక్షణ ఎదుర్కొన్నారని పాఠశాలలో ఆయనను కూర్చొని ఇచ్చేవారు కాదని, ఈ వ్యవస్థను రూపుమాపడానికి ఆయన ఎన్నో అష్టకష్టాలు పడి న్యాయ వ్యవస్థను రూపుమాపడానికి న్యాయ శాస్త్రాన్ని అభ్యసించారన్నారు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాతకే కాకుండా భారత రాజ్యాంగ నిర్మాతకే కాకుండా భారత ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసే ఎన్నొ సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్‌కమిటీ చైర్మన్ అల్లంపల్లి రాజబాబు నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ కె మోహన్ రావు, వైఎస్ఆర్సిపీ సీనియర్ నాయకుల చొక్కాకుల శేఖర్, అంబేద్కర్ యువజన సేవా సంఘం పెద్దలు నర్సింగ్, స్వరూప్ భుడుమూరి గోవింద్, దువ్వి తాతరావు తదితరులు పాల్గొన్నారు.

## దాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా.అంబేద్కర్ ఘన నివాళులు



విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

డా.బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా దాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఘన నివాళులు అర్పించారు. రేవళ్లపాలెం రోడ్‌లోని అమ్మబడి బాలల సంరక్షణ కేంద్రం నుంచి అమ్మఒడి ఆకర్ బాలబాలికచే జోన్ 2 కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన బుల్లయ్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ దీనబందు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగణ్యుడు మహోన్నతుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. బహుముఖ ప్రజ్ఞాశాలి న్యాయ సామాజిక రాజీకయ ఆర్థిక ఆధ్యాత్మిక తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి దేశ రాజకీయ ప్రజాస్వామ్య సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి అని వాటికి గట్టి పునాదులు వేసి రాజ్యాంగ నిర్మాత బేధభావాలు మరిచేలా మానవత్వం పరిఢవిల్లేలా ఆయన చేసిన కృషి చేయాలని ఆ మహనీయుడి బాటలో నడుస్తూ ఆయన షాస్యనసాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సిహెచ్ విశాలాక్షి ఏపి రాష్ట్ర హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సహాయకార్యదర్శి ఎం శ్రీనివాసు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు

### లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు



విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

అంబేద్కర్ జయంతి సందర్భంగా వేచలపు దొరబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అతను భారత జాతికి చేసిన సేవను కొనియాడారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ ఆయన వ్రాసిన రాజ్యాంగం ద్వారానే శుక్రవారం మనదేశ భవిష్యత్తును నిర్ణయించే గొప్ప అవకాశం అయిన ఓటు హక్కును, తప్పు జరిగితే ప్రశ్నించే హక్కును ఎటువంటి కుల మత బేధాలు లేకుండా జీవించే అవకాశం డా.బి ఆర్ అంబేద్కర్ మనకి కల్పించారని తెలియజేశారు.




అదేవిధంగా ఆయన స్ఫూర్తితో మనం కూడా శ్రమించి మన గ్రామంలో ఎటువంటి అసమానతలు లేకుండా మన గ్రామాన్ని తీర్చిదిద్ది భవిష్యత్తులో ఆదర్శ గ్రామంగా నిలుపుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కార్మికుల పనితీరును పర్యవేక్షించివారికి బిస్కెట్స్ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లంకవానిపాలెం గ్రామ పంచాయితీ కార్యదర్శి భాగ్యశ్రీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లెక్కల దేముడుబాబు వైస్ సర్పంచ్ కొరుపోలు లక్ష్మివార్డు మెంబర్లు కిల్లాడ శ్రీను, కోరుపోలు చిన్నమ్ములు పెనగంటి దేవి, కిల్లాడ దేవి, కిల్లడ దొరబాబు, మాటూరి మలేష్, మాటూరినరేష్, ఎంపిటిసి గోపి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుక

ఆరిలోవ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం ఎల్ఐసీ కూడలి వద్ద భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర నాయకులు గాదె బాలాజీ, పెందుర్తి నాయకులు పుల్లయ్యనాయుడు, బొడ్డేటి వేణు, సుబ్బారావు, కుమార్, శ్రీను జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. వేడుకలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజిలి ఘటించారు.

## భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్‌కు ఘన నివాళి



జగదాంబ, ఏప్రిల్ 14,ప్రభాతవార్త

భారత భాగ్యవిధాత సామాజిక ఉద్యమ నిర్మాత, రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డా.భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ 132వ జయంతి సందర భంగా నగరంలో క్రీస్తు సంఘం వద్ద జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జోహారులర్పించిన విశాఖ జిల్లా దళిత సంఘాల ఐక్యవేదిక కో కన్వీనర్, టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి డా,ఈతలపాక సుజాత అంబేద్కర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు ఈ.ఈశ్వరరావు, అధిక సంఖ్యలో మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి గుండెల్లో బిఆర్ అంబేద్కర్ ఉండాలి : ఎమ్మెల్యే బాబూరావు

### బిఆర్‌కు ఘనంగా నివాళ్లు





నక్కపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

సమాజంలో ప్రతీ ఒక్కరూ ఈనాడు స్వేచ్ఛగా ఉండగలుగుతున్నామన్నా, పలు రంగాల్లో రాణించగలుగు తున్నామన్నా ఆనాడు భారతదేశ మణిరత్నం డా.బి.ఆర్.అంబేద్కర్ చేసిన కృషి, త్యాగం, పట్టుదలేనని, అందుకే రాజ్యాంగ నిర్మాత అయ్యారని అటువంటి మహోన్నతమైన వ్యక్తిని ఈ సమాజంలో ఉన్న అన్ని వర్గాల వారు గుండెల్లో పెట్టుకోవాలని రాష్ట్ర అసెంబ్లీ ఎస్‌సి, ఎస్టీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్. సీనియర్ ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా నక్కపల్లి జాతీయ రహదారి ప్రక్కనే వున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జై భీమ్ సంఘం నక్కపల్లిలో దళిత కాలనీలో కమిటీ ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడుతూ ప్రతీ ఒక్క పేదవాడు బాగా చదువుకోవాలని ఉన్నత స్థానాల్లో ఉండాలనేదే తన కోరికని, ఆ విధంగా రాణించాలన్నారు. నక్కపల్లిలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు 10 లక్షలు మంజూరు చేస్తున్నానని పై స్టేర్ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, ఎంపీటీసీలు గంటా తిరుపతిరావు,సర్పంచ్‌లు కొలుకులూరి సురేష్ వర్మ, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు మాతా గురునాధరావు, ఎంపీటీసీ లొడగల చంద్రరావు, వైకాపా సీనియర్ నాయకులు శీరం నర్సింహమూర్తి, మనబాల తాతారావు, సూరకాసుల గోవిందు, ఎల్లేటి సత్యనారాయణ, పల్లా చిన్నబ్బాయి, మేరుగు కొర్లయ్య, ఎరిపల్లి ముసలయ్య, రాజా రమేష్, దేవవరపు వెంకట సత్తియ్య, వెదుళ్లపాపారావు, మామిడి సత్తిబాబు, ఎరిపల్లి నగేష్, సకురు రమణ, గొర్ల బాబూరావు, ఉపసర్పంచ్ వీసం రాజు (అచ్చిరాజు) ఎండివో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మూర్తి, జిల్లా ఐటి విభాగపు వైకాపా అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు ఉపమాక ఎంపీటీసీ కొల్లాటి బుజ్జి, ఎస్.రాయవరం పార్టీ నాయకులు పోలిశెట్టి పెద్ద ఈశ్వరరావు ఉన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్లు





నక్కపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని నక్కపల్లి, ఎస్.రాయవరం మండలం గుడివాడ ప్రాంతాల్లో బీజేపీ ఆధ్వర్యంలో విగ్రహాలకు పువ్వుల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. బీజేపీ కిసాన్ మోర్చా ఉత్తరాంధ్రా జోనల్ ఇన్‌చార్జి పాకల పాటి రవివర్మ అడ్వకేట్ దూళి నూకరాజు, మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీలు నివాళ్లు అర్పించి ఆయన సేవలను కొనియాడారు.

## వాడవాడల్లో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు









నక్కపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత, డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని రాజకీయాలకు అతీతంగా పలు చోట్ల విగ్రహాలకు, చిత్రపటాలకు పువ్వుల మాలలు వేసి భారతదేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్ అంటూ కొనియాడి నివాళ్లు అర్పించారు. ఉద్దండపురం, దేవవరం, డిఎల్ పురం, గొడిచర్ల, గునుపూడి, సిహెచ్ పురం, నక్కపల్లి, కాగిత, చినదొడ్డిగల్లు, తదితర గ్రామాల్లో పలు కార్యక్రమాలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. లొడగల చంద్రరావు, గిండోల లక్ష్మణరావు, మూర్తిఏసు, గొర్ల రాఘవకుమారి, నర్సింహమూర్తి, దండు బలరాంరాజు, వి.చంటిరాజు, దేవర సత్యనారాయణ, వైయిబోయిన వెంకటరమణ, కర్రి రాజబాబు, అయినంపూడి పేర్రాజు (బాబు), మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, పొడగట్ల వెంకటేశ్వరరావు, సర్పంచ్ అల్లుపార్వతి, రమణ, నిట్ల గోవిందు ప్రసాదుల సత్యనారాయణ, కంచాల అమ్మోరయ్య ఉన్నారు.

## ప్రశాంతంగా గ్రామ సభలు ... పలు తీర్మానాలు





నక్కపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మండలంలోని పలు సచివాలయాల్లో గ్రామ భవిష్యత్తు ప్రణాళికలపై ఆయా సర్పంచ్‌లు అధ్యక్షతన జరిగిన గ్రామ సభలు శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించారు. ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవో ఆర్టీ వెంకటనారాయణల పర్యవేక్షణలో కార్యదర్శులు ముందుగా గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై వివరించగా పలు అభివృద్ధి కార్యక్రమాలపై పలు తీర్మానాలు చేశారు. ఎండివో సీతారామరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సర్పంచ్‌లు నేతల జయరత్న కుమారి, అల్లు పార్వతి, ఏడిద నూకరత్నం, గొర్ల రాఘవకుమారిల ఆధ్వర్యంలో దేవవరం, నక్కపల్లి, గొడిచెర్ల, వేంపాడు, దోసలపాడులతో పాటు 21 పంచాయితల్లో గ్రామ సభలకు ముందు డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యదర్శులు మజ్జి శ్రీను, పివిపి రాజశేఖర్, ఉపసర్పంచ్ వీసం రాజు, అయినంపూడి అప్పలరాజు, చంటిరాజు ఉన్నారు.

## అడ్డురోడ్డులో బిఆర్‌కు ఘననివాళ్లు



నక్కపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు శివారు పెదగుమ్మలూరులో రాజ్యాంగ నిర్మాత, డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పంచాయితీరాజ్ రాష్ట్ర మాజీ ఛాంబర్ అధ్యక్షులు, ఎన్ఆర్‌జిఎస్ విజిలెన్స్ మాజీ సభ్యులు, మాజీ ఎంపీపీ వి.వినోద్‌రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈనాడు ఈ విధంగా ప్రజా ప్రతినిధులుగా రాణించగలగామంటే ఆ మహాత్ములు నిర్మాణమేనని వినోద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొచ్చర్ల నాగరత్నం, విశ్రాంతి ఉపాధ్యాయులు, సింహాచలం, దళిత సంఘాల నాయకులు ఉన్నారు.



మండలంలోని దేవవరం సచివాలయం వద్ద డ్వాక్రా మహిళలు ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి సర్పంచ్ గొర్ల రాఘవకుమారి, గొర్ల నర్సింహమూర్తిల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసిన దృశ్యం (నక్కపల్లి - ప్రభాతవార్త)



డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా పాయకరావుపేటలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో సంతోషంతో డ్యాన్స్ చేసిన పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు పాల్గొన్న దృశ్యం. (ప్రభాతవార్త- నక్కపల్లి)

## ప్రతీ మనిషి స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే డా.బి.ఆర్.అంబేద్కర్ చలవే : అయినంపూడి, కళ్లేపల్లి





నక్కపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

నేటి సమాజంలో స్వేచ్ఛగా ప్రతీ ఒక్కరూ జీవిస్తున్నామంటే రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ చలవేనని డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు (మాజీ) అయినంపూడి మణిరాజు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కళ్లేపల్లి బాబ్జీరాజులు అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలో వేంపాడు సచివాలయం దళిత కాలనీ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అందరివాడు అంబేద్కర్అని కొనియాడారు. ఎంపిటిసి కుంచె మధు, సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, కార్యదర్శి మజ్జి శ్రీను, వైకాపా నాయకులు అయినంపూడి సురేష్ వర్మ, స్కూల్ చైర్మన్ మొల్లి శ్రీను, మాజీ సర్పంచ్ జి.నాగరాజు, కళ్లేపల్లి సత్తిబాబు, టీడీపీ నాయకులు పల్లా రాంబాబు, నాగరాజు, దారబాల అప్పారావు, పేరూరి బాబ్జీ, దళిత సంఘాల నాయకులు ఉన్నారు.

## బిఆర్ అంబేద్కర్ అడుగుజాడలే మనకు పునాదులు : ఎమ్మెల్యే బాబూరావు



నక్కపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ ప్రజలు ఏవిధంగా నడుచుకోవాలో చట్టాలను ఎలా గౌరవించాలో, హక్కులను ఏ విధంగా పొందాలో నేర్పిన మహోన్నత వ్యక్తి అడుగుజాడల్లో నేటి సమాజం ముందుకు పోతే అవే మనకు పునాదులని ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, సీనియర్ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పిలుపునిచ్చారు. నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ అర్పించారు. భారత రాజ్యాంగాన్ని నిర్మాణం చేసిన మహోన్నతుడుని గుండెల్లో గూడుకట్టుకోవాలన్నారు. ఎండివో దెందుకూరి సీతారామరాజు ఇవో ఆర్టీ వెంకటనారాయణ, ఇవో పివిపి రాజశేఖర్‌లు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

## కోటవురట్లలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కోటవురట్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో పలు గ్రామాలలో రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రత్నాలపాలెం గ్రామంలో దళిత నాయకులు, గ్రామనాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాకర కుమార్, కోటేశ్వరరావు, ఎంపిటిసి రాంబాబు పలువురికి వస్త్రాలు పంపిణీ చేశారు. జల్లూరు గ్రామంలో టీడీపీ నాయకులు లాలం కాశీనాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దళిత నాయకులు, గ్రామ నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో సత్కరించారు. కైలాసపట్నం గ్రామంలో సర్పంచ్ పెన్నాడ నూకరత్నం, మండల వైఎస్సార్‌సిపిఎస్‌సి సెల్ అధ్యక్షులు పెన్నాడ అప్పలరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదానం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పెన్నాడ రాంబాబు, జీవ, శివ, అశోక్, ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి : ఎమ్మెల్యే గొల్ల బాబురావు



ఎస్.రాయవరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మండలంలో గల కోరుప్రోలు, గోకులపాడు వొమ్మవరం, తదితర గ్రామాల్లో శుక్రవారం డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబురావు అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా గోకులపాడు ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పించి, ప్రపంచ దేశాలు కూడా గర్వపడేలా రాజ్యాంగం రచించిన మహనీయుడు డా.బి.ఆర్ అంబేద్కర్ అని తరాలు మారినా అంబేద్కర్ రచనలు, రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చేటటువంటి గౌరవమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరావు, నూకి నాయుడు, శ్రీపతి రాజు, కొర్ని రాజారమేష్, మల్లె లోవరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు, అంబేద్కర్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలతో గ్రామాభివృద్ధికి కృషి చేద్దాం



ఎస్ రాయవరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

అంబేద్కర్ ఆశయాలతో గ్రామాభివృద్ధికి కృషి చేద్దామని కొరుప్రోలు ఇన్‌ఛార్జ్ సర్పంచ్ కొరపాటి గోపాలం అన్నారు.శుక్రవారం ఉదయం కొరుప్రోలు సచివాలయంలో అంబేద్కర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ నెల 19, 20 తేదీలలో జరిగే గ్రామదేవత నూకాలమ్మతల్లి గంధమవాస్య ఉత్సవానికి ప్రతి ఇంటికి బంధువులు వస్తారని మంచినీరు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండ చూసుకోవాలని గ్రామసభలో తీర్మానించారు. ప్రధానమంత్రి వాత్సల్య పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పిఏసిఎస్ అధ్యక్షుడు చేకూరి శ్రీరామచంద్రరాజు, ఎంపిటిసి వెంకటలక్ష్మి, మాజీ సర్పంచ్ పుట్టా సుధాకర్, కార్యదర్శి రామలక్ష్మి, ఆయుర్వేద వైద్యురాలు సుజాత గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి



నక్కపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతిని మండలంలో పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాట్నాలపాలెంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగతా శ్రీను ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీను చేతుల మీదుగా రత్నాల పాలెం గ్రామంలో50 మంది మహిళలకు చౌడువాడ గ్రామంలో 50 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు నడింపల్లి నూకరాజు డిహెచ్‌పిఎస్ నాయకులు కాకర కుమార్, కృష్ణ, దేవిడ్ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రామసభలు



నక్కపల్లి,ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మండలంలోని పెద్ద తీనార్ల, దోసలపాడు పంచాయతీల్లో శుక్రవారం ఎండిఓ దెందుకూరు సీతారామరాజు వెంకట్ నారాయణల ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయి. కార్యదర్శులు సత్యనారాయణ, అప్పలరాజులు గ్రామాలకు సంబంధించిన పూర్తి వివరాలను భవిష్యత్తు ప్రణాళికను తెలియజేశారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మైలుపల్లి శ్రీను, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు లతోపాటు పలువురు ఉన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్



యలమంచిలి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా యలమంచిలి పట్టణంలో మెయిన్ రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకల్లో యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మేధావుల్లో మహోన్నతుడు అంబేద్కర్ అని అన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి న్యాయ సామాజిక రాజకీయ ఆర్థిక ఆధ్యాత్మిక తదితర అంశాల్లో అపార జ్ఞానశీలని దేశ రాజకీయ ప్రజాస్వామ్య సాంఘిక వ్యవస్థలకు దిక్సూచియని నాటికి గట్టి పునాదులు వేసి రాజ్యాంగ నిర్మాత వేద భావాలు మరిచేలా మానవత్వం పరరడమిల్లెల ఆయన చేసిన కృషి మరవలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి సిఐ నారాయణరావు, ఎంపీపీ బోధపు గోవిందు మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్తా, యలమంచిలి పట్టణ వైసిపి అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్లు బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షుడు మల్ల కొండబాబు పాల్గొన్నారు.

## వృత్తిని నమ్ముకుంటే సమాజం ముందుకు నడిపిస్తాది

### డాక్టర్ రవికి వేంపాడులో ఘన సత్కారం



నక్కపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

చేసే వృత్తిని నమ్ముకుంటే సమాజం ఎప్పుడు మరిచిపోదని, సేవ చేసిన వ్యక్తిని ముందుకు నడిపిస్తాదని డిసిఎంఎస్ మాజీ ఉపాధ్యక్షులు ఆయనంపూడి మని రాజు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు, సీనియర్ రాజకీయ నాయకులు కల్లేపల్లి బాబ్జి రాజు, గ్రామ పెద్ద నాగుల రాజు, అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు) లు కొనియాడారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తూ, జాతీయ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం ఆ గుర్తింపు మ్యూజిక్ అండ్ యూనివర్సిటీ ఢిల్లీ గుర్తించి మండలంలోని వేంపాడులో ఉన్న గ్రామీణ వైద్యుడు అయినంపూడి రవి రాజును డాక్టర్ ఇచ్చి ఢిల్లీలో సత్కరించడంతో తన సొంత గ్రామమైన వేంపాడులో ఆనందం వ్యక్తం చేసిన విషయం తెలిసినదే. ఈ మేరకు పుట్టిన గ్రామంలో డాక్టర్ ద్వారా దేశ రాజకీయాల్లో గుర్తింపు తెచ్చుకోవడం గ్రామానికి ఎంతో పేరు తెచ్చి పెట్టారని భావించి క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గజమానులతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.రవి పేదలకు వైద్యం అందించడమే కాకుండా స్థానిక ప్రభుత్వాలను భాగస్వాములు చేస్తూ గ్రామీణ స్థాయిలో లక్షలాదిమందికి సేవలు అందించి ఆ సేవలకు తగిన ప్రతిఫలం దక్కిందని వారన్నారు. వేంపాడు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టారని వేంపాడు గ్రామం రవిని మర్చిపోదని అన్నారు. భవిష్యత్తులో అనేక మంది పేదవారికి వైద్య సేవలు అందించి గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. డాక్టర్ రవి మాట్లాడుతూ వేంపాడు గ్రామ ప్రజలు, పెద్దలు, చుట్టుపక్కల ప్రజలందరికీ తనకొచ్చిన డాక్టరేట్ వారి సొంతమని, వారందరూ రుణం తీర్చుకోలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు కే గణపతి కే. బాబు డాక్టర్ కిషోర్ కుమార్ డాక్టర్ తిరుమల రావు తోపాటు క్షత్రియ సేవా సంఘం సభ్యులు, ఆయనంపూడి సురేష్ రాజు, శీను రాజు, రవిరాజు, పేరూరి బాబ్జి రాజు అయినంపూడి రామరాజులతోపాటు గ్రామానికి చెందిన క్షత్రియ యువకులతోపాటు తల్లా ఆదినారాయణలతో పాటు డాక్టర్ రవిని ఘనంగా సత్కరించారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మాధవధార, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి విజయబాబు ఆధ్వర్యంలో భారత్ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వ వార్డులో స్వ.ఆంజనేయులు కుమారుడైన సనపల కీర్తి ఆధ్వర్యంలో గాంధీనగర్ భీమనగర్ అంబేద్కర్ కాలనీ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎస్సీ సెల్ స్టేట్ సెక్రెటరీ జయరాజ్ జిల్లా కార్యదర్శి బొడ్డేపల్లి లలిత బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మూల అప్పారావు, నియోజకవర్గ మహిళా సెక్రెటరీ పేడాడ లలిత మధుసూదన్ రావు పోలమ్మ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్య కళాశాలలో డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మాధవధార, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక వేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త, అంటరానితనం, కుల నిర్మూలనకై పోరాడిన వీరుడు, రాజ్యాంగ శిల్పి డా.భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మీ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నవ సమాజ, సమ సమాజ నిర్మాణానికి సమిష్టిగా కృషి చేయాలని, ఆయన రచించిన పటిష్టమైన రాజ్యాంగం వలననే మన దేశ అభివృద్ధి సాధ్యపడిందని, నిన్న జాతులకు బడుగు బలహీన వర్గాలకు ఆయన ఎనలేని కృషి చేశారని అటువంటి మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకొని స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తదితర సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ ఎన్నో ఇబ్బందులను, వివక్షతను, పేదరికాన్ని ఎదుర్కొంటూనే దేశ విదేశాలలో అత్యున్నత విద్యను అభ్యసించి, డాక్టరేట్ పట్టానందుకొని, భారత రాజ్యాంగాన్ని ప్రగతి పట్టాలెక్కించిన డాక్టర్ భీమ్ రావ్ చిరస్మరణీయుడు, ఆరాధ్యనీయుడు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల సంచాలకులు డా.మజ్జి శశి భూషణ్ రావు ప్రసంగిస్తూ డాక్టర్ భీమ్ రావ్ దీక్షను స్వీకరించి ఆచరించిన ప్రతి విద్యార్థి ఒక ఉత్తమ వ్యక్తిగా మాత్రమే కాక అత్యున్నత శక్తిగా ఎదగగలడని తన ప్రగాఢ విశ్వాసాన్ని ప్రకటిస్తూ సభకు హాజరైన విద్యార్థులకు, సిబ్బందికి తీపి గుర్తుగా మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎంవి సాయి దేవమణి, ఎన్సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్యవేణి, ఎం ఉదయ్ కిరణ్ అధ్యాపకులు ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని డా. భీమ్ రావ్ చిత్రపటాన్ని పూలదండలతో అలంకరించి నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ అందరివాడు : ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు



మాధవధార, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి వాడు అని చెప్పి ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబిసి డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకట రావు అన్నారు. మనం అందరం అంబేద్కర్ జయంతి ఘనంగా జరుపుకుంటున్నామని అంబేద్కర్ ఆశించిన దానికి భారత సమాజం ఇంకా చాలా దూరంలో ఉందని అన్నారు. కుల ఆలోచనలు పెంచే శక్తులతో పాటు వ్యక్తులు పెరుగుతున్నారు. దీనికి విరుగుడు అంబేద్కర్ అక్షరాలలో ఇంకా సజీవంగానే ఉంది. 1956 నుంచి 1980 చివరి వరకు మేధావులు, రాజకీయ నాయకులు ఆయనను పెద్దగా పట్టించుకోలేదు. 1990 సంవత్సరం నుంచి పరిస్థితి మారింది.అప్పటికే ప్రపంచంలో సామ్యవాద సమాజాలు కుప్పకూలడం మొదలయ్యాయి. మండల రిజర్వేషన్ల వివాదాలను నేపథ్యంలో అంబేద్కర్ ఆలోచనలు, ఆచరణ పై మళ్లీ ఆసక్తి కలిగింది. స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ ది ఒక ప్రధాన ప్రవాహం అనుకుంటే దానికి తోడుగాను సమాంతరంగాను అంబేద్కర్ ప్రవాహం కూడా ఒకటి.రిజర్వేషన్లు సృష్టికర్త అంబేద్కర్ అని చాలా మంది అనుకుంటారు. కానీ అది నిజం కాదు.కారణాలు ఏమైనాప్పటికీ బ్రిటిష్ వారు రకరకాలుగా రూపాల్లో వాటిని తెచ్చారు.కానీ రిజర్వేషన్లకు అవసరమైనటువంటి బలమైన సైద్ధాంతిక భూమికను కల్పించడంలో అణగారిని వర్గాలకు మరెన్నో రక్షణలు రాజ్యాంగంలో పొందుపరచడంలో ఆయన పాత్ర విశేషమైనది.సామాజిక సమానత్వం దిశగా సమాజాన్ని నడిపించడంలో ప్రజా స్వామ సంస్థలకు ఎంతో సామర్థ్యం ఉందని అమెరికా తత్వవేత్త జాన్ యూలీ నుంచి తెలుసుకున్నారు. దేశంలో లిబరల్ డెమోక్రసీ బలంగా వెళ్లూరుకొవాలని అంబేద్కర్ కోరుకున్నారు.దానికి అడ్డంగా ఉన్న అన్ని సిద్ధాంతాల పైన విమర్శలు ఎక్కుపెట్టారు. హిందూ మత గ్రంథాలతో పాటు సామాజిక సమానత్వాన్ని బోధించిన బౌద్ధ గ్రంథాలను అంబేద్కర్ అంత లోతుగా అధ్యయనం చేసిన వారు రాజకీయ నేతల్లో లేరని చెప్పవచ్చు. కులమత సాంప్రదాయాలు, ప్రాంతీయతలు మొదలైన సంకుచితులను అతీతంగా వ్యవహరించాలి. నాగరిక విలువలతో ప్రవర్తించాలి.అప్పుడే అంబేద్కర్ జయంతికి సార్ధాకత ఏర్పడుతుందని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ తరఫున అంబేద్కర్ కు ఘనమైన అర్పిస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు తెలిపారు.

## ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి



యలమంచిలి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా యలమం చిలి పట్టణంలో మెయిన్ రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకల్లో పాల్గొన్న యలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రగడ నాగేశ్వరరావు పప్పులచలపతిరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఇప్పటికీ ఆయన రచించిన రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొటారి సాంబశివరావు నానాజీ ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్‌కు పాలాభిషేకం

యలమంచిలి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొత్తపాలెం గ్రామంలో బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, కౌన్సిలర్ రాపేటి సంతోష్, అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి జయంతోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆదారి సత్య రావు, ఆదారి భాస్కరరావు, అంబేద్కర్ సేవా సంఘం నుండి బుకా నర్సింహులు, యామగిరి రాము, సామాజిక సమరసత వేదిక ఉపాధ్యక్షులు యామగిరి సూర్యాబాబు, గుడాల పైడిరాజు కొత్తలంక అప్పారావు గాలి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళి

యలమంచిలి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

యలమంచిలి మండలం పులపర్తి గ్రామంలో ఎస్సీ కాలనీలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఎంపీపీ బోదుపు గోవింద్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోవింద్ మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం సౌభాగతాన్ని బోధించే మతం నాకు ఇష్టం అని ప్రకటించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తది సర్పంచ్ రాజు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘనమైన నివాళి



గొలుగొండ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ పితామహుడు డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఏఎల్ పురంలో సర్పంచ్ లోచల సుజాత, జోగిపేటలో ఎస్ఐ నారాయణరావుతో పాటు గ్రామాల్లో ఉన్న విగ్రహాలకు దళిత నాయకులు సర్పంచులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి రూపశిల్పి, స్వేచ్ఛా స్వతంత్రానికి బాటలు వేసిన మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. గ్రామ సర్పంచ్ అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత మండల అధ్యక్షురాలు గజ్జలపు మణి కుమారి అంబేద్కర్ భారీ విగ్రహానికి గజమాలతో ఆవిష్కరణ చేసి జై భీములు తెలుపుతూ నివాళులర్పించారు. జోగంపేట సర్పంచ్ జబలక్ష్మి, ఎంపిటిసి, అంబేద్కర్ సంఘ పూర్వీకులు లింగి అర్జున్ రావు, రేముల సత్యనారాయణ, బొడ్డు. వెంకట రమణ,గజ్జలపు సత్యనారాయణ, లోచల ధర్వేజ, రేముల నాగేశ్వరరావు అంబేద్కర్ యూత్ సభ్యులందరు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామ సభలు



గొలుగొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలో అన్ని గ్రామ పంచాయితీల్లో చిత్రపటాలు ఏర్పాటుచేసి జయంతి వేడుకలు నిర్వహించారు. 27 గ్రామ పంచాయితీలో ఆయా సర్పంచులు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏర్పాటుచేసిన గ్రామ సభల్లో మాట్లా దుతూ రాజ్యాంగ బద్ధంగా గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అలాగే ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపడుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు అన్నారు. పంచాయితీల్లో ప్రస్తుతం ఉన్న సమస్యలను ఎజెండాగా తీసుకుని తీర్మానాలు చేసినట్లు సర్పంచులు తెలిపారు. నాగపురంలో యలమంచిలి రఘు రామచంద్ర రావు, పాత కృష్ణదేవి పేటలో పందిరి సత్యం నాయుడు, ఏఎల్ పురం లోచల సుజాత, లింగంపేటలో తోకల సంతోష్ కుమార్, గాదంపాలెంలో లగుడు శ్రీనివాసరావు, కొత్త మల్లంపేటలో పోలిరెడ్డి రాజబాబు, గొలుగొండ కసిపిల అప్పారావు, చిన్నయ్యపాలెం సింగంపల్లి రాజేశ్వరి, పప్పుశెట్టిపాలెం మాకిరెడ్డి విజయలక్ష్మితో పాటు, గ్రామాల్లో అంబేద్కర్ జయంతి నిర్వహించి గ్రామ సభలు ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించారు.

# దొంకరాయిలో బి.ఆర్.అంబేద్కర్ జన్మదిన వేడుక



మోతుగూడెం, ఏప్రిల్14, ప్రభాతవార్త

దొంకరాయి గ్రామంలో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకను అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సభ అధ్యక్షులు ఎంపిటిసి కరకా వెంకటరమణ వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా ఏపి జెన్కొ డిఈ ఎం.శ్రీనివాస రావు ఏడిఈ ఆర్డివి ప్రసాద్ ఫారెస్ట్ ఆఫీసర్ సుమంత్ పోలీస్ శాఖ నుండి సుధాకర్ సిఆర్పిఎఫ్-42 బెటాలియన్ శివప్రసాద్ విచ్చేశారు. పలువురు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణంలోను అలాగే దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిలోనూ అంబేద్కర్ పాత్ర అమోఘమైందని, అంటరానితనం కుల వివక్ష నిర్మూలన కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని అన్నారు. అగతాన జోగారావు మద్దెల యాకోబు నీలాపు సత్యనారాయణ దొండపాటి శంకర్ కందూరి నర్సింహమూర్తి వేణుబాబు కోదండ రాంబాబు వర్తకులు విద్యార్థులు ఉపాధ్యాయులు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోతుగూడెం సచివాలయంలో అంబేద్కర్ జయంతి వేడుక



మోతుగూడెం, ఏప్రిల్14, ప్రభాతవార్త

బాబా సాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మోతుగూడెం గ్రామంలోని పంచాయితీ పరిధిలో నిర్వహించారు. సర్పంచ్ ఆకేటి సీత అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించినారు. పంచాయితీ సెక్రెటరీ రవినాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ వేగి నాగేశ్వరావు ఉప సర్పంచ్ మీనా సుజాత వార్డు మెంబర్లు మల్లూరి రమాదేవి కోడ పార్వతి రాంబాబు శ్రీదేవి, పంచాయితీ సిబ్బంది కబ్బరావు మాస్టారు గ్రామస్తులు డా.బి.ఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

# చింతూరు డిగ్రీ కళాశాలలో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుక



మోతుగూడెం/చింతూరు, ఏప్రిల్14, ప్రభాతవార్త

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. రత్నమాణిక్యం కళాశాల సిబ్బంది తొలుత బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బి.ఆర్. అంబేద్కర్ కుల వివక్షతను రూపుమాపడానికి, అందరికి సమాన అవకాశాలు కల్పించడానికి కృషి చేశారని, రాజ్యాంగం ద్వారా అందరికి సమాన హక్కులు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోడికు హటావో... దేశ్‌కు బచావో సిపిఎం, సిపిఐ రణభేరి ర్యాలీ



వి.ఆర్.పురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

భారత దేశ భవిష్యత్తు కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడిని ఆ పదవి నుండి తప్పించి, దేశాన్ని కాపాడాలని కమ్యూనిస్టులు పిలుపు నిచ్చారు. ప్రధాన మంత్రి మోడి విధానాలను వ్యతిరేకిస్తూ, సిపిఎం, సిపిఐ ఉమ్మడి కార్యాచరణ రూపొందించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం సిపిఎం, సిపిఐ నాయకులు ఈ మేరకు మండల కేంద్రం రేఖపల్లిలో ర్యాలీ నిర్వహించారు. మోడికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. రేఖపల్లి ఎస్‌సి కాలని సమీపంలోని భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్లారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, వారు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలువేసి నివాళి అర్పించారు. సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ మాట్లాడారు. సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, ఆ పార్టీ నాయకులు వలా హజ్రత్, కమ్మచిచ్చు సత్తిబాబు (సత్యనారాయణ), సోడి మల్లయ్య, నాళ్ళవరపు ప్రకాష్ రావు, గుండిపుడి లక్ష్మణ్ రావు, పంకు సత్తిబాబు, పొడియం శ్రీరామ మూర్తి, ఆత్మకూరు కొండలరావు, నెర్రిపోయిన రమణ ఈర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# భరత జాతి ఎన్నటికి మరవలేని మహోన్నత వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్



వి.ఆర్.పురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

భరత జాతి ఎన్నటికి మరవలేని ఓ మహోన్నత వ్యక్తి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని జడ్‌పిటిసి వాళ్ళ రంగా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రం రేఖపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి మాట్లాడారు. ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో ముందు చూపుతో, ఎస్‌టి, ఎస్‌సి, ఇతర అణగారిన వర్గాల రక్షణ కోసం రాజ్యాంగంలో చట్టాలు చేశారన్నారు. తహశీల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే, ఎందరో ఎస్‌టి, ఎస్‌సి, వెనకబడిన వర్గాల పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోగల్గుతున్నారన్నారు. ఎఐఎస్‌డిఎస్ సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు దేశ ప్రజలందరు ఋణపడి ఉన్నారన్నారు. మాజీ జడ్‌పిటిసి సభ్యులు ముత్యాల రామారావు, అంబేద్కర్‌పై పాటపాడి ఆలపించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం మండల అధ్యక్షులుగా ఎన్నికైన, మొడెం నరేష్‌ను ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పుర ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



వి.ఆర్.పురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను టిడిపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శి ఆచంట శ్రీనివాస్ రావు, బరకాల సారయ్యలు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలువేసి నివాళి అర్పించారు. జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి, ఎంపిటిసి వాళ్ల వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్‌పిటిసి ముత్యాల రామారావు, టిడిపి సీనియర్ నాయకులు బీరకా సూర్యప్రకాష్ రావు, నర్సా రాజేంద్రప్రసాద్, బొర్రా నరేష్, ముత్యాల చంద్రశేఖర్‌రావు, ముత్యాల రమేష్ పాల్గొన్నారు.

# గాంధీబాబు సేవలు ఎన్నటికీ మరవలేనివి : ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య



వి.ఆర్.పురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

బాలల హక్కుల కమిషన్ మాజీ సభ్యులు, స్థానిక ఎఐఎస్‌డిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ వి. గాంధీబాబు సేవలు ఎన్నటికి మరవలేని, వెలకట్టలేనివని, ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రం రేఖపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని, ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో గంగయ్య గాంధీబాబును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ గాంధీబాబు తమ సంస్థ ద్వారా నిరంతరం ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. గాంధీబాబు సేవలను మరింతగా విస్తరించాలని కోరారు. ఈ సందర్భంగా గాంధీబాబు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత 30 నిరంతరం ప్రజలకు తమవంతుగా సేవలు అందిస్తున్నామన్నారు. అందరి సహకారంతో సేవలను విస్తరిస్తూ వస్తున్నామన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయితీలో స్థానిక సర్పంచ్ సిరగం నరసింహరావు స్థానిక ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున, సచివాలయ కన్వీనర్ కొడ రామారావు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని స్థానిక ఏనుగురాయి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలియజేస్తూ మా నమ్మకం నువ్వే జగన్ గోడపత్రికలు అతికించి వారిచేత 82960 82960 అనే ఫోన్ నెంబర్ పై మిస్సెడ్ కాల్ ఇప్పించారు. స్థానిక ఎంపిటిసి, భర్త బోరిబోరి దామోదరం, జయదేవ్, గృహసారథులు స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి గ్రామ పంచాయితీలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏనుగురాయి గ్రామపంచాయితీలో ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీన వర్గాలకు ఎంతగానో కృషిచేసి హక్కులని భారత రాజ్యాంగంలో పొందుపరిచిన డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ నరసింగరావు, వనబసింగి పంచాయితీ సర్పంచ్ లక్ష్మణ్, సచివాలయం డిడిఓ సింహాచలం, పంచాయితీ సెక్రెటరీ సింహాద్రి, సచివాలయం సిబ్బంది, ఆశ వర్కర్లు, వార్డు మెంబర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్

## ముంచంగిపుట్టులో మండల వైఎస్సార్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు -అంబేద్కర్ జయంతి సభలో అంబేద్కర్ సేవలను కొనియాడిన వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి మల్లికార్జునరావు పలువురు వైసీపీ నేతలు



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

రాజ్యాంగ సృష్టికర్త డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని మండల కేంద్రంలో గల అంబేద్కర్ పార్క్ ఆవరణలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో మండల వైసిపి నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో శుభ్రపరిచి పూల మాలలు వేసి ఘనంగా అర్పించారు. వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి మల్లికార్జున రావు అంబేద్కర్ సేవలను కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన పోరాట ప్రతిమను విద్యార్థులకు వారు వివరించారు. పాంగి మల్లికార్జునరావు మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అంబేద్కర్ ఒక తత్వ శాస్త్రవేత్త ఓ సంఘసంస్కర్త ప్రముఖ ప్రజ్ఞాశాలి అని వారు ఎన్నో అసమానతలను వర్ణకుల వ్యవస్థ నిర్మూలనకు జీవితాంతం పోరాటం చేసిన ఓ మహా మహోన్నత వ్యక్తి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. మండలంలో గల వైసీపీ నేతలు కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు అంబేద్కర్ అభిమానులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయం

## ముంచంగిపుట్టు మండల ఉపాధ్యాయ సంఘాల నేతల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు -అంబేద్కర్ జయంతి సభలో అంబేద్కర్ సేవలను కొనియాడిన ఉపాధ్యాయ సంఘం నేతలు



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

రాజ్యాంగ సృష్టికర్త డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని మండల కేంద్రంలో గల అంబేద్కర్ పార్క్ ఆవరణలో ఉపాధ్యాయ సంఘం నేతల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో శుభ్రపరిచి పూలమాలలు వేసి ఘనంగా అర్పించారు. బాలుర పాఠశాల హెచ్ఎం ఎస్.మాణిక్యాలరావు, ఉపాధ్యాయులు శేఖర్‌లు అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ సంఘాల నేతలు మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని వారు కోరారు. ఉపాధ్యాయ సంఘం నేతలు ఎస్.కృష్ణారావు ఎస్. మాలయ్య డి.బాబురావు ఆర్.పుండరీ బి.దామోదరం ఎం.చిన్నగున్ని పడాలి రాజు పడాల్ వి.బాలరాజు ఉద్యోగులు ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పలు రాజకీయ నేతలు, పాఠశాల విద్యార్థులు అంబేద్కర్ అభిమానులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# దారకొండ ప్రభుత్వాసుపత్రిలో మధుమేహం బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహణ

## మధుమేహం బాధితులకు వ్యాధిపై అవగాహన ఎంతో అవసరం, అప్రమత్తంగా ఉంటూ తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి : వైద్యాధికారి డీకే హిమబిందు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

రక్తపోటు, మధుమేహం రోగులు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.డీకే హిమబిందు తెలిపారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుమ్మిరేవుల హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రం వద్ద ఆరోగ్యమేళ నిర్వహించారు. గ్రామంలో ఉన్న 209 మంది గిరిజనులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ రక్తపోటు (బిపి), మధుమేహం (షుగర్) లక్షణాలపై గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రక్తపోటు, మధుమేహం కలిగిన రోగులు క్రమంగా మందులు వాడుతూ తరచు ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలన్నారు. గ్రామాల్లో జ్వరాలు అతిసార ప్రబలిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స పొందాలన్నారు. గర్భిణులు, బాలింతలు కూడా క్రమంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. శిశువులకు పసరు మందులు, నాటు వైద్యం చేయించరాదని ఆమె తెలిపారు. పీహెచ్ఎన్ రాణి, ఎంపిహెచ్ఈఓ పోతురాజు, ఎంఎల్ హెచ్‌పీలు కుమారి, నాగమణి, ఏఎన్ఎంలు సీత, ఈశ్వరి, హెల్త్ అసిస్టెంట్లు గోవింద్, బాలకృష్ణ పాల్గొన్నారు.

# బీ-ఫారం పట్టాలు కలిగి ఉండి వెబ్ లాండ్‌లో నమోదు కాని రైతులు వివరాలు వీఆర్వోలు సేకరించాలి : తహశీల్దార్




గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలు మేరకు జీకేవీధి మండలంలో ఉన్న అన్ని రెవెన్యూ గ్రామాలలో ప్రభుత్వం మంజూరు చేసిన డీ-పట్టాలు కలిగివుండి వెబ్ లాండ్‌లో నమోదు కాని గిరిజన రైతుల వివరాలు ప్రతి సచివాలయంలో సంబంధిత వీఆర్వోలు గ్రామాల వారీగా సేకరించి ఆ రైతుల వివరాలు వెబ్ లాండ్‌లో నమోదు చేయుటకు సమగ్రమైన సర్వే చేయాలని జికెవీది తాసిల్దార్ రాజకుమార్ తెలిపారు. వెబ్లాన్‌లో నమోదు కాను రైతులు ఉంటే మీ వీఆర్వోలకు వివరాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ భూమిలో సాగులో ఉన్న నిరుపేద గిరిజన రైతులకు డీ-పట్టాలు మంజూరు చేయుటకు సమగ్రమైన సర్వే చేసి పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్ వారికి సమర్పించనున్నామని కావున మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు

## అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన అధికారులు, రాజకీయ నాయకులు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మండలంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జీకేవీధి, దారకొండ, ప్రాంతాలలో జయంతి వేడుకలను పురస్కరించుకొని బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జై భీమ్ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశంలో లౌకికవాదం అనే నినాదంతో రాజ్యాంగాన్ని నిర్మించి బడుగు బలహీన వర్గాల వారికి ఏకత్వంలో భిన్నత్వమనే అనేక అంశాలను రాజ్యాంగంలో రూపొందించి అందరికీ సమాన హక్కులను కల్పించిన ఘనత మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ దేనని పలువురు కొనియాడారు. దేశాన్ని లౌకిక ప్రజాస్వామ్య దేశంగా మార్చడానికి ఆయన ఎంతగానో కృషి చేశారని, భారత రాజ్యాంగంలో నిర్మించిన ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలాగా అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ ఆధ్వర్యంలో బెడ్స్, పరుపులు, నిత్యావసర సరుకులు పంపిణీ

అరకులోయ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



భారత రాజ్యాంగం రూపకర్త డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏస్సి, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని సిరిపురం బ్రాంచ్‌లోని అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ మన్మంత్ పాండే, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ చెట్టి వికాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం ఎంవిపి కాలనీలోని మహిళ ఎస్టీ హాస్టల్‌లో విద్యార్థులకు బెడ్స్, పరుపులు, ఆరాధన అనాథ ఆశ్రమంలో కుటుంబ సభ్యుల హెచ్ఐవి ఎఫెక్ట్‌తో పుట్టిన పిల్లలకు నెల రోజులు సరిపడ్డా నిత్యావసర సరుకులు అందించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా ఆరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవీ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూని యన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శనీయం : బూడి

మాడుగుల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని ఆయన బాటలో అందరూ నడవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం దేవరాపల్లిలోను, ఉపముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలోనూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సామజిక స్వేచ్ఛ కోసం, మహనీయుడు బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో బీసీలకు 56 కార్పొరేషన్లు, బీసీలకు జనగణన తీర్మానం, ఎస్సీలకు 3 కార్పొరేషన్లు, ప్రత్యేక ఎస్సీ కమిషన్ ఎస్టీలకు ఒక కార్పొరేషన్, ఎస్టీ కమిషన్ అడుగు వర్గాల వారికి ఆర్థిక రాజకీయ ప్రయోజనాల కల్పనే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఆయన అన్నారు. తారువలోని డిప్యూటీ సిఎం క్యాంప్ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవరాపల్లి నాలుగు కోడలిలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సర్పంచ్ సబ్బావరపు పెంటమ్మ సహకారంతో స్థానిక పారిశుద్ధ్య కార్మికులకు మంత్రి చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర్, జెడ్పీటీసీ కర్రీ సత్యం, ఎమ్మార్వో స్థానిక ప్రజా ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

# ఎం.కోడూరులో అంబేద్కర్ జయంతి వేడుకలు



మాడుగుల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో అంబేద్కర్ యూత్ శుక్రవారం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లపల్లి సంజీవరావు ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షుడు గొలువిల్లి రాజేష్ మాజీ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు, చింత వెంకట నారాయణమూర్తి అంబేద్కర్ యూత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



మాడుగుల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మాడుగుల మండల కేంద్రంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం మాడుగుల అంబేద్కర్ కాలనీ వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పివిజి కుమార్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ బాల్యంలోనే అడుగు అడుగున బాధలకు, అవమానాలకు గురై బీదరీకాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషితో స్వీయ ప్రతిభతో భారతదేశంలో కేంద్ర మంత్రి పదవిని అలంకరించిన మహోన్నత వ్యక్తి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు పుప్పాల రమేష్, గొల్లవెల్లి శ్రీరామ్ మూర్తి, యూనిట్ ఇన్‌ఛార్జిలు జెల్లీ సూర్య ప్రకాష్ రావు, లెక్కల కాశీబాబు, రంజిత్ వర్మ, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చింతా సాంబమూర్తి, మరువడ ఈశ్వరరావు, వర్మ, ఎక్స్ ఎంపీపీ ఓంద్రు కృష్ణ, ఏవీఎన్ ప్రసాద్, గంగునాయుడు, దాడి రామలక్ష్మణరావు, మండల యువత అధ్యక్షుడు వడ్డీ రాజ్ కుమార్, ఏలూరి రాము, మల్లికార్జునుడు, తుడుము నూకరాజు, ఈశ్వరరావు, అప్పారావు, ముకుందపురం సన్నీ, కొండలరావు, పైడమ్ నాయుడు, పోతురాజు, వరాహమూర్తి, శంకర్రావు, తనకాల శివ, సింగంపల్లి కాసుబాబు, జొన్నపల్లి రమేష్, కొండలరావు, రామ కోటేశ్వరరావు, గండి బాపూజీ, విఏ నాయుడు, జి ఎస్ రావు, పాల కొండలరావు, నాయుడు, అంబేద్కర్ యూత్ పాల్గొన్నారు.

# మాడుగులలో అంబేద్కర్ జయంతి వేడుకలు



మాడుగుల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు మాడుగుల బస్టాండ్ రావణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ దామోదర్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుగా ఎంపీపీ రామధర్మజ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆచరణీయమని ఆయన వేసిన బాట నేడు సంక్షేమ బాట అయిందని కొనియాడారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, సహకార సంఘ అధ్యక్షుడు పి.వెంకట్రావు, ఎంపీటీసీలు పీవి విజయలక్ష్మి కే.మహేశ్వరి, వాటి సభ్యులు ఎస్ సత్తిబాబు ఎస్ జ్యోతి వైసిపి నాయకులు బి.శ్రీనివాసరావు, పి.మురళి, ఎల్.సుందర్ రాజు, వై.హేమంత్, జాంటి కొండలరావు పాల్గొన్నారు.

# అంబేద్కర్ బాటే జగనన్న మాట



చోడవరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

అంబేద్కర్ బాటలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నడుస్తూ వారి మాటలను అనుసరిస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చెప్పారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నియోజకవర్గ పరిధిలో గల రావికమతం మండలం కొత్తకోట గ్రామంలో శుక్రవారం జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత సమాజానికి దార్శనికులు బాబా సాహెబ్. దశాబ్దాలుగా దేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక విధానాల నిర్ణేత అంబేద్కర్ మరణం లేని మహాశక్తి అన్నారు. రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆరాధ్య నేత డా.అంబేద్కర్ అంటూ కొనియాడారు. ఆయన ఆశయాలు అందరికీ ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, బిస్కెట్లు పంపిణీ



అరకులోయ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆ పార్టీ అరకు నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు రత్నరాజు నేతృత్వంలో తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యాం ఆధ్వర్యంలో రోగులకు రొట్టెలు బిస్కెట్లను పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అంతకుముందు అరకులోయలో ఉన్న డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తెలుగు దేశం పార్టీ నాయకులు రత్నరాజు, కిల్లో శ్యాం, సాయిరాం, రమేష్, గుండన్న తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అరకులోయ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ని టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# అరకు సర్కిల్ పరిధిలో సిఐ జిడి బాబు సేవలు అమోఘం



అరకులోయ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త


అరకులోయ సర్కిల్ పరిధిలోని అరకులోయ అనంతగిరి, డుంబ్రిగుడ మండలాల్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జిడి బాబు సేవలు అమోఘమని స్థానిక ప్రజలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కొనియాడారు. గత రెండేళ్లగా అరకులోయ సర్కిల్ పరిధిలో విశేష సేవలు అందించిన సిఐ జిడి బాబు ఇటీవల బదిలీ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సిఐ జిడి బాబుకు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజా సంఘాల నాయకులు ఘన వీడ్కోలు పలికారు. శుక్రవారం పలువురు నాయకులు మాట్లాడుతూ బదిలీ అయిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జిడి బాబు అరకు సర్కిల్ పరిధిలో ప్రజలతో మమేకమై, సేవలు అందివ్వడంతో ఇక్కడి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయా రన్నారు. అల్లూరి జిల్లాకు ఉన్నత స్థాయి అధికారిగా సిఐ జిడి బాబు తిరిగిరావాలని వారు ఆకాంక్షించారు.

# అరకులోయలో వడగళ్లతో కూడిన భారీ వర్షం

అరకులోయ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

అరకులోయ పట్టణంలో శుక్రవారం వడగళ్లతో కూడిన భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ దాటిగా కాసినప్పటికీ, వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటుచేసుకుని ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో వడగళ్ల వాన కురిసింది. సుమారు గంటపాటు కురిసిన వర్షంతో అరకులోయ ఒక్కసారిగా చల్లబడింది. అరకులోయ అందాలను తిలకించడానికి విచ్చేసిన పర్యాటకులు ఇక్కడ కురిసిన వడగళ్ల వానకు ఆనందం వ్యక్తం చేస్తూ మైదాన ప్రాంతంలో ఎండలకు తల్లడిల్లు పోతున్నామని, అరకులో మాత్రం హాయిగా ప్రశాంతంగా గడిపామని పేర్కొన్నారు. కాగా భారీ వడగళ్ల వానతో పంట పలాలు వర్షపు నీటితో నిండి కోగా, నేల బావులు నిండుకున్నాయి.

# సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుక



అరకులోయ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

అరకువేలి మండల కేంద్రంలో శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుక ఘనంగా జరిగింది. సిపిఎం పార్టీ నాయకులు, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని లౌకిక రాజ్యాంగాన్ని, గిరిజన హక్కులు, చట్టాలును కాపాడాలని మతోన్మాదాన్ని వ్యతిరేకించాలన్నారు. కాగా సిపిఎం ఆధ్వర్యంలో జీపు జాత ప్రచారాన్ని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు, సిపిఎం పార్టీ మండల నాయకులు పొద్దు బాలదేవ్, కొర్రా మగ్గన్న, టీ.హరి, కే.సహదేవ్ కె.ప్రసాద్, వివిధ జయ, రేవతి, గున్నమ్మ, భాగ్యవతి, బాలకృష్ణ, జి.బుజ్జిబాబు పాల్గొన్నారు.

## అఖిల్ 'ఏజెంట్'తో మోరియా పరిచయం

యంగ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి క్రేజీ పాన్‌ఇండియా ప్రాజెక్టు 'ఏజెంట్'లో పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాక్షి వైద్య అఖిల్‌కు జోడీగా కన్పించనుంది.. మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి కీలకపాత్రలో నటిస్తున్నారు. తాజాగా శుక్రవారం ఏజెంట్ నుంచి డినో మోరియాను 'ది గాడ్'గా పరిచయం చేశారు. రాజ్, అక్సర్, జూలీ మొదలైన చిత్రాల్లో తన పాత్రలకు పేరుపొందిన బాలీవుడ్ స్టార్ డినో



మోరియా. .చేతిలో మెషీన్ గన్‌తో పోస్టర్‌లో పవర్‌ఫుల్‌గా కన్పిస్తున్నారు.. ఆయన పొడవాటి జుట్టు, నెరిసిన గడ్డం, ముఖం మీద గాయాలు ఈ పాత్రకు మరింత డెడ్లీగా ప్రజెంట్ చేస్తున్నాయి. మొదటి రెండు పాటల్లానే ఇటీవల విడుదలైన మూడో పాట రామాకృష్ణ కూడ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. హిప్, హాప్ ఈచిత్రానికి సంగీతం అందించారు. ఏప్రిల్ 28న తెలుగు,హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

## 'ప్రచండ తరుణం కాఠిన్య కావ్యం'

పురాణాలకు టెక్నాలజీ తోడైతే ఎలా ఉంటుందో తెలియజెప్పటమే మా సినిమా యొక్క ముఖ్యఉద్దేశ్యమని శ్రీ హర్షిత మైవీస్, కళా మూవీ మేకర్స్ నిర్మాతలు పులిచర్ల నాగరాజు, రామచంద్ర కొల్లకుంట నాగరాజు. వీరి నిర్మాణ సారథ్యంలో బాల పొలుబోయిన దర్శకత్వంలో తెరకెక్కబోతున్న చిత్రం ప్రచండ తరుణం కాఠిన్య కావ్యం.. ఈసినిమా పూజా కార్యక్రమాలు శుక్రవారం హైదరాబాద్‌ఫిల్మ్‌నగర్ దైవసన్నిధానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కన్నడ హీరో సిద్ధార్థ్ మహేష్ క్లాప్ ఇచ్చారు. ప్రొడక్షన్ హెడ్ రాజ్యలక్ష్మి కెమెరా స్విచ్చాన్ చేశారు. సీనియర్ రచయిత పరుచూరి గోపాలకృష్ణ యూనిట్‌కు స్క్రిప్టు అందించారు. పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దర్శక, నిర్మాతలు మాట్లాడుతూ,



టీం అంతా కొత్తవాళ్లమని, టాలెంట్‌కు బ్యాగ్రౌండ్ అవసరం లేదని చెప్పేలా మేమంతా కష్టపడుతున్నామని అనారు. కంటెంట్ ఉంటే కచ్చితంగా అందరికీ నచ్చుతుందని మేం నమ్ముతున్నామని అన్నారు. మన పురాణాలు, ఇతిహాసాలను అన్నింటినీ సైన్స్ అండ్ టెక్నాలజీతో బ్యాలెన్స్ చేసి తయారుచేసిన స్క్రిప్టుతో ఓ ఫ్యూజన్ జోనర్‌ను పరిచయం చేయబోతున్నామని తెలిపారు. ఈ సినిమాలో చాలా ప్రత్యేకతలున్నాయని చెప్పారు. ఇండియన్ సినిమాకు ఈ సినిమాతో సరికొత్త స్క్రీన్‌ప్లే విధానాన్ని పరిచయం చేయబోతున్నామని తెలిపారు. తప్పకుండా మా ప్రయత్నం విజయవంతం అవుతుందని భావిస్తున్నామని తెలిపారు. అశోక్‌రాజ్, రితికా రాజ్, శ్రష్టి వర్మ, వినయ్ బిడ్డప్ప, ఉగ్రం మంజు, రవితేజ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

## 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పురంగనూరు-500 143'

యూత్ ఆడియెన్స్ కనెక్ట్ అయ్యే సినిమాలను తెరకెక్కించటానికి ఆసక్తి చూపుతున్నారు నేటితరం దర్శక, నిర్మాతలు. ఈ క్రమంలోనే ఓ యదార్థ సంఘటనను తీసుకుని ఎంతో ఆసక్తికరంగా మలిచారు దర్శకుడు శ్రీనాథ్ పులకురం. దీనికి ప్రభుత్వ జూనియర్ కళాశాల, పుంగనూరు-500 143 అనే టైటిల్‌ను ఖరారు చేశారు.. యువత నచ్చేలా ఆ వాస్తవ కథకు తెరరూపమిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈసినిమా రిలీజ్‌కు సిద్ధమైన క్రమంలో ప్రమోషన్స్‌పై ఫోకస్ పెట్టారు.. ఇంటర్మీడియెట్ టీనేజ్ లవ్‌స్టోరీగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న



ఈ చిత్రంతో ప్రణవ్ సింగంపల్లి, పాజు శ్రీవేణున్, రామన పటాస్, తేజ గౌడ్, బాంబే పద్మ , శ్రీముని చంద్ర, మండపేట మల్లి జాగుల్ ముఖ్యపాత్రల్లో నటించారు. తాజాగా ఒక గ్లింప్స్ వీడియో రిలీజ్ చేయగా, ఆ గ్లింప్స్ సినిమాపై ఒక్కసారిగా బజ్ పెరిగిపోయింది.. తెల్లవారుజాము మంచు పొగలాంటి ప్రేమ అనే వలయంలో చిక్కుకున్న ప్రేమికుల కోసం ఈచిత్రంతో ఆ గ్లింప్స్ ఆకట్టుకునే విధంగా వీడియో సాగుతోంది.. ఇక ఈ మధ్యనే ఈసినిమా ఆడియో హక్కులను టీసిరీస్ తెలుగు సంస్థ దక్కించుకుంది.. బ్లాక్ అండ్ పిక్చర్స్, శ్రీనాథ కథలు సంయుక్తంగా అన్ని హంగులతో ఈసినిమా శ్రీమతి కొవ్వూరి అరుణ సమర్పణలో రాబోతోంది. భువన్‌రెడ్డి కొవ్వూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. కార్తీక్ రోడ్రీగుజ్ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమాతో ప్రేక్షకులకు ఓ కొత్త ఫీల్ దొరుకుతుందని మేకర్స్ తెలిపారు.



న్యూ ఫొటో లుక్: ఐశ్వర్యా మీనన్

## 'మేమ్ ఫేమస్' నుంచి ఫస్ట్ సింగిల్

రైటర్ పద్మభూషణ్ బ్లాక్ బస్టర్ విజయం తర్వాత లహరి ఫిల్మ్స్, ఛాయ్‌బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేస్తున్న మరో ఆసక్తికరమైన చిత్రం మేమ్ ఫేమస్.. సుమంత్ ప్రభాస్ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. అంతేకాదు ఆయన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ హిలేరియస్ మ్యూజికల్ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌ను అనురాగ్‌రెడ్డి శరత్, చంద్రు మనోహరన్ కలిసి నిర్మిస్తున్నారు. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, సార్య, సిరి రాసి ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. కల్యాణ్ ఆయక్ ఈచిత్రానికి 9 పాటలను కంపోజ్ చేశారు. శుక్రవారం ఫస్ట్ సింగిల్ అయ్యయ్యయ్యో పాటను విడుదల చేశారు.



మేమ్ ఫేమస్ విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే సినిమా.. పాటలో కూడ పల్లెటూరి వైబ్ ఉంది.. ప్లజంట్ ఆర్కెస్ట్రేషన్‌తో కంపోజిషన్ పూర్తిగా లోకల్‌గా ఉంది. అకాడమీ విజేత రాహుల్ సిప్లిగంజ్ తన వాయిస్‌తో మరింత ప్రత్యేకతను తీసుకొచ్చారు.. ఈ అందమైన పాటకు కంపోజర్ కళ్యాణ్‌నాయక్, నటి పార్య కలిసి లిరిక్స్ అందించారు. పాట విజువల్‌గా మరింత ఆహ్లాదకరంగా ఉంది.. ఈ పాట హీరోహీరోయిన్ల మధ్య అందమైన కెమిస్ట్రీని ప్రజెంట్ చేసింది.. జూన్ 2న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## పవన్ మూవీలో మాస్ స్టెప్పులు!



కన్నడ అందాల ముద్దుగుమ్మ శ్రీలీల.. ఇపుడు సూపర్ క్రేజ్‌ను సొంతం చేసుకుంది.. ప్రస్తుతం స్టార్ హీరోల సరసన లక్కీచాన్స్‌లు అందుకుంటోంది.. తాజాగా పవర్ స్టార్ పవన్‌కల్యాణ్ చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా చేస్తున్న ఈ భామ మహేష్‌బాబుతో త్రివిక్రమ్ సినిమాలో కూడ నటిస్తోంది. ఇక పవర్‌స్టార్ సినిమా డైరెక్టర్ హరీశ్ శంకర్‌కు ఫ్యాన్స్ శ్రీలీలతో ఒక మాస్ స్టెప్పు పెట్టండంటూ మెసేజ్‌లు చేస్తున్నారు.. పవన్‌తో శ్రీలీల మాస్ స్టెప్పు పెట్టు గురూ..అంటూ కామెంట్లు పెడుతున్నారు దీనికి దర్శకుడు హరీశ్ శంకర్ డబుల్ థమ్స్ అప్ సింబల్ పెట్టారు. సో హరీశ్ శంకర్ మైండ్‌లో కూడ అలాంటి ప్లాన్ ఉందని చెప్పొచ్చు.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈసినిమా రీసెంట్‌గా సెట్స్ మీదకు వెళ్లింది..

## 'కేజీఎఫ్-3'పై మేకర్స్ హింట్





కన్నడ స్టార్ హీరోయి యష్ హీరోగా, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ కేజీఎఫ్2. ఈచిత్రం ఇండియన్ బాక్సాఫీసు వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసింది. భారీ వసూళ్లను రాబట్టి ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది.. ఈచిత్రం రిలీజై ఏడాది పూర్తి అయ్యింది. తాజాగా మేకర్స్ ఈచిత్రానికి సంబంధించిన సీక్వెల్‌పై క్లారిటీ ఇచ్చారు. ఏడాది పూర్తిచేసుకున్న సంధ్బంగా ఒక వీడియోను రిలీజ్ చేశారు. ఇచ్చిన ప్రామిస్‌ను నిలబెట్టుకున్నాడా? అంటూ వీడియో ముగిసింది. అయితే దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.. ఈ కేజీఎఫ్ సిరీస్ చిత్రాలు ప్రశాంత్‌నీల్‌ను స్టార్ డైరెక్టర్‌గా నిలబెట్టాయి.. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా సలార్ చిత్రాన్ని ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్నారు. కేజీఎఫ్2ను హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిచంగా, సంజయ్ దత్, రవీనా టాండన్, శ్రీనిధి శెట్టి కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిచారు.

## సమంతతో కలిసి నటించాలని ఉంది: మృణాల్ ఠాకూర్

'సీతారామం'తో తెలుగు ప్రేక్షకు లను ఫిదా చేసిన బ్యూటీ మృణాల్ ఠాకూర్.. టాలీవుడ్ లోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ భామా మీడియాలో ఎపుడూ యాక్టివ్‌గా ఉంటుంది.. తనకు సమంతతో కలిసి నటించాలని ఉందంటూ తాజాగా ట్విట్టర్‌లో ఆస్క్ సామ్ అనే హ్యాష్‌ట్యాగ్‌లో తన అభిప్రాయాన్ని తెలియజేసింది.. సమంతను ఉద్దేశిస్తూ, శాకుంతలం సినిమాను ఎపుడెప్పుడు చూస్తానా అన్న ఆతృతగా ఉన్నానని, సామ్ .మీరు చాలా మందిని ఇన్‌స్పైర్ చేస్తున్నా రని..మనిద్దరం కలిసి సినిమా ఎపుడు చేద్దాం.. అంటూ పేర్కొంది.. దీనికి



సమంత కూడ వెంటనే రియాక్ట్ కావటం విశేషం.. ఈ ఐడియా నాకు వచ్చింది. అబి, నందనలు చెబుదాం.. మీరూ ఈ ఐడియాని ప్రేమించండ.. అంటూ రిప్లై ఇచ్చింది సమంత.. కాగా మృణాల్ ప్రశ్నకు సమంత సమాధానం చెప్పటం నెటిజన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. ఒక నెటిజన్.. వావ్ మీరిద్దరూ కలిసి నటిస్తే.. అంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడరు. అయితే సమంతకు కూడ మృణాల్‌తో కలిసి నటించటానికి ఇష్టంగా ఉందని, అందుకే ఆమె రియాక్ట్ అయ్యిందని చాలా మంది పేర్కొన్నారు. ఈ బ్యూటిఫుల్ లేడీస్ మధ్య జరిగిన ఈ సంభాషణ ఇపుడు ఇంటర్నెట్‌లో తుఫాన్‌లా మారింది..

## తండ్రీ కొడుకుల అనుబంధాన్ని ఆవిష్కరించే 'విమానం'

జీవితంలో ఏదో సాధించాలని మనకు చెప్పే పాత్రలను వెండితెరపై చూడటానికి ప్రేక్షకులు ఎపుడూ ఇష్టపడుతుంటారు.. అలాంటి పాత్రలతో రూపొందిన చిత్రమే విమానం.. ద్విభాషా చిత్రంగా తెలుగు, తమిళ భాషల్లో ఆడియెనన్స్‌ను అలరించటానికి సిద్ధంగా ఉందీ సినిమా.. వైవిధ్యమైన పరిస్థితులు, వాటికి సరిపోయేటటువంటి సున్నితమైన పాత్రలను ఈచిత్రంలో మనం చూడొచ్చు.. విమానం సినిమాలోవెర్సటైల్ యాక్టర్ సముద్రఖని అంగవైకల్యంతో బాధపడే మధ్య వయస్కుడిగా , భార్య లేకపోయినా పిల్లాడిని జాగ్రత్తగా చూసుకునే వీరయ్య అనే తండ్రి పాత్రలో నటించారు. జీ స్టూడియోస్, కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్, బ్యానర్లపై సినిమా రూపొందనుంది. శివ ప్రసాద్ యానాల దర్శకత్వం వహిస్తున్నారు. విమానం ప్రోమోను మేకర్స్ శుక్రవారం విడుదల చేశారు. ప్రోమోను గమనిస్తే అందులో తండ్రీ కొడుకుల మధ్య అనుబంధం కన్పిస్తోంది.. రాజు అనే అబ్బాయి తన తండ్ర ఇపాత్రలోని సముద్రఖనితో మాట్లాడుతూ, ఓసారైనా తనని



విమానం ఎక్కించమని అడుగుతుంటాడు.. విమానం ఎక్కడటానికి ఎందుకంత ఇష్టం నీకు.. అని అడిగితే పై నుంచి చూస్తే అన్నీ చిన్నగా కన్పిస్తాయని అంటాడు. అయితే బాగా చదువుకుంటే పెద్దయ్యాక నువ్వే విమానం ఎక్కొచ్చని తండ్రి అంటాడు. ఇందులో సున్నితంగా చక్కగా తండ్రీ కొడుకుల మధ్య ఉన్న భావోద్వేగాలను ప్రోమోలో చక్కగా ఎలివేట్ చేశారు. ఈ సందర్భంగా జీ స్టూడియోస్ సౌత్ మూవీస్ హెడ్ అక్షయ్ క్రేజీవాల్ మాట్లాడుతూ, కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్‌తో అసోసియేట్ కావటం చాలా ఆనందంగా ఉందన్నారు మా కాంబోలో మంచి నటీనటులు టెక్నీషియన్లు టీమ్‌గా ఏర్పడి భావోద్వేగాల కలబోతగా బలమైన కథాంశంతో రూపొందిన విమానం ప్రేక్షకులను మెప్పిస్తుందని అన్నారు. సముద్రఖని, మాస్టర్ ధ్రువన్‌తోపాటు ఇందులో మీరాజాస్మిన్, అనసూయ భరద్వాజ్, రాహుల్ రామకృష్ణ, ధన్‌రాజ్ తదితరులు కీలకపాత్రల్లో నటించారు. చరణ్ అర్జున్ సంగీతం అందించారు. ఈచిత్రం జూన్ 9న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## ఆసక్తికరంగా 'కబ్జ 2' స్టార్ట్ !

ఈ ఏడాది కన్నడ సినిమా నుంచి ఎనోన అంచనాలు పెట్టుకుని రిలీజ్‌కు వచ్చిన తాజా చిత్రం కబ్జ.. ఆర్ చంద్రు తెరకెక్కించిన ఈ చిత్రంలో రియల్ స్టార్ ఉపేంద్ర హీరోగా నటించారు. శ్రేయ హీరోయిన్‌గా నటించింది. అలాగే కిచ్చా సుదీప్ కీలకాపత్రలోనటించారు. కాగా ఈసినిమాకు కూడ కేజీఎఫ్ తరహాలోనే సీక్వెల్ ఉంటుందని అపుడు హింట్ ఇచ్చారు. తాజాగా ఈ సినిమా పార్ట్2ను స్టార్ చేస్తున్నట్టుగా కన్నడ సినీ వర్గాలు కన్ఫర్మ్ చేస్తున్నాయి.. ఈచిత్రానికి రవి బస్కర్ సంగీతం అందించారు.



# దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**ఆమదాలవలస, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



ఆమదాలవలస నియోజకవర్గంలో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లే పలు పురాతన దేవస్థానాల పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. గురువారం దేవాదాయశాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. దేవాదాయ శాఖ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, దేవాలయాలు అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో పలు మండలాల్లో ఉండే గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన పలు దేవాలయాలు గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వాటి ప్రశస్తి క్రమంగా తగ్గిందన్నారు. ఈ నేపథ్యంలో పలు దేవాలయాలు పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలిపారు. దేవాదాయ శాఖ నిబంధన మేరకు ఏదైనా గ్రామంలో, పునర్నిర్మాణ అభివృద్ధి చేయ తలిస్తే ప్రతిపాదిత నిధుల్లో 20శాతం మొత్తాన్ని గ్రామస్తులు దేవాదాయశాఖకు డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. తన విన్నపం మేరకు డిపాజిట్ మొత్తాన్ని 10శాతంకు అంగీకరిస్తూ సంబంధిత శాఖ ముఖ్య అధికారులు ఉత్తర్వులు వెలువరించినట్లు స్పీకర్ తెలిపారు. ఆలయాల పునర్నిర్మాణానికి 10శాతం నగదు డిపాజిట్ చేసిన ఆయా గ్రామాల దేవాలయాలకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. పునర్నిర్మాణ పనులు చేపట్టిన పనుల పురోగతిపై సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరయ్యాయన్నారు. ఆమదాలవలస మండలం కొత్తవలసలో గల శ్రీసీతారామ ఆలయానికి 50లక్షలు, కొల్లివలసలో సంగమేశ్వర స్వామి ఆలయానికి 30లక్షలు, బెలమాం గ్రామంలో శివాలయానికి 40లక్షలు, ఆర్‌సిపురంలో గల వల్లభేశ్వరస్వామి ఆలయానికి 40లక్షలు, దివంపేటలో లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి 60లక్షలు, ఆమదాలవలస పట్టణంలో గల సత్యన్నారాయణస్వామి ఆలయానికి రూ.60లక్షలు, తొగరాంలో గల వల్లభనారాయణస్వామి ఆలయానికి 50లక్షలు, కలవరం గ్రామంలో లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి 50లక్షలు, బూర్జ మండలం తమ్మినాయుడుపేట గ్రామంలో విష్ణుమూర్తి ఆలయానికి 40లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. ఆయా దేవాలయాలను పునర్నిర్మాణం చేసి ఒకనాటి వైభవం తీసుకు రావడమే ప్రభుత్వ సంకల్పమని తమ్మినేని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జేసీ, డీసీ సునీత, ఏసీ ప్రసాదరావు, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుడగట్లపాలెం వద్ద హార్బర్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి అప్పలరాజు



**పలాస, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్లపాలెం వద్ద నిర్మాణం కానున్న పోర్టుకు ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్న కారణంగా శుక్రవారం పోర్టు స్థలాన్ని రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇది మన శ్రీకాకుళం జిల్లా మత్స్యకారుల సుదీర్ఘకల అని, గుజరాత్ మరియు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి వేట చేయడం మనం చూస్తున్నామని, ఎచ్చెర్ల, రణస్థలం, భోగాపురం మండలాల నుండి సుమారు 7, 8 వేల మంది వలసలు వెళ్లి వలస జీవులుగానే మరణించడం జరుగుతుందని, ఈ రాష్ట్రంలో సుమారు 980 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్నా సరే ఎక్కడ హార్బర్స్ లేవంటే చాలా ఆశ్చర్యం అనిపిస్తుందని, 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో 65 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత కూడా 1000 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉన్నా కావల్సిన హార్బర్స్ లేవని, వైజాగ్‌లో ఒక హార్బర్, కాకినాడలో ఒక హార్బర్ ఉన్నాయని, ఈ రెండు ఫంక్షనల్ హార్బర్స్ ఉండటం ఒక్కసారి బాధాకరంగా ఉంటుందని మంత్రి డాక్టర్ సీదిరి వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరితో పాటు ఎచ్చెర్ల శాసనసభ్యులు గొర్లె కిరణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్, ఫిషరీస్ జేడీ, మత్స్యకార సంఘం అధ్యక్షులు కోనాడ నర్సింగరావు, రాష్ట్ర ఫైనాన్స్ మహిళా కార్పోరేషన్ చైర్మన్ బల్లాడ జనార్దన్ హేమమాలిని రెడ్డి, ఎచ్చెర్ల మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జరుగుళ్ల శంకరరావు, మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ మూగి శ్రీరాములు, పిఎసిఎస్ చైర్మన్ సనపల నారాయణరావు, రాష్ట్ర బీసీ కార్పోరేషన్ డైరెక్టర్ సత్యన్నారాయణ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బల్లాడ జనార్దన్‌రెడ్డి, రణస్థలం మండలం వైస్ ఎంపీపీ మైలపల్లి కామరాజు, నాయకులు, మురళీధర్ బాబా, బోర సాయిరాంరెడ్డి, బుడగట్లపాలెం పంచాయితీ నాయకులు అంబటి రాంబాబు, మద్ది లక్ష్మణరావు, మత్స్యకార నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు



**టెక్కలి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా తెలుగు బ్రాహ్మణవీధిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, కళింగ కోమటి డైరెక్టర్ పావనిరాణి, గుప్తా, సత్తారు సత్యం తమ్మన్నగారి కిరణ్, రామిరెడ్డి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# కష్టాల కడలిలో గంగపుత్రులు



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

సంద్రమే వారి ఆస్తి, కడలి కెరటాలే వారి నేస్తాలు, గండాలు, సుడిగుండాలలో నిత్యం పయనిస్తూ జీవనోపాధి కోసం వేట సాగిస్తున్న మత్స్యకారులు నేడు కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. జీవనోపాధి కోసం కడలిని నమ్ముకున్న మత్స్యకారులు ఎన్నో కల్లోలాలను ఎదుర్కొంటున్నారు. తుపానులతో సముద్రం అల్లకల్లోలంగా మారినా ఆటుపోట్లను ఎదుర్కొని చేపలవేట కొనసాగించారు. అటువంటి మత్స్యకారులకు ఇప్పుడు సముద్రంలో వేటకు వెళ్లే పరిస్థితి లేదు. సముద్రంలో చేపలవేట సాగించే మత్స్యకారుల తెప్పలన్నీ ఒడ్డుకే పరిమితమయ్యాయి. నేటితో తీరంలో విధించే చేపల వేట నిషేధం అమల్లోకి వచ్చింది. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు అంటే 61 రోజుల పాటు అన్ని బోట్ల వేట పూర్తిగా నిలిపివేయనుంది. సముద్రంలో చేపలవేట కొనసాగించి కుటుంబాలను నడిపించుకు వచ్చే ప్రతి మత్స్యకారులకు ఈ 61 రోజులు ఇంటికే పరిమితం అవుతారు. తంపర, గద్ద, చెరువులు, కెరటాలు, మొగలలో వేట చేసిన ప్రతి మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని, కేవలం మర పడవలు, సంప్రదాయ తెప్పలు మీద వేట చేసిన వారికే ప్రభుత్వం ఆదుకోవాలని చూస్తే మిగతా వారి పరిస్థితి ఎలా అంటూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అలాగే కట్టు పడవలో వేట చేసిన మత్స్యకారులలో ముగ్గురికే భృతి ఇస్తే మిగతా 40 మందికి ఎవరు తిండి పెడతారని ప్రశ్నిస్తున్నారు. మండలంలో భావనపాడు, లింగూడు, మరువాడ, మేఘవరం, లక్కివలస, మలగాం, జగన్నాథపురం, ఉమిలాడ, వడ్డితాండ్ర, కాపుగోదాయవలస పంచాయతీల్లో సుమారుగా 15వేల మంది మత్స్యకారులు ఉపాధి లేక ఇంటికే ఉండాల్సిన పరిస్థితి. మరోపక్క చేపలు గుడ్డు పెట్టి సంతతిని పెంపుకునే సమయం అనువుగా కావడంతో 61 రోజుల పాటు చేపల వేట నిషేధం విధించారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులను ప్రభుత్వం ప్రకటించే సహాయం రేషన్ కార్డు ఉన్న ప్రతీ మత్స్యకారులకు అందజేయాలని జిల్లా మత్స్యకార నాయకులు కోరుతున్నారు. చేపలు పిల్లలు పెట్టే సమయంలో వేట సాగిస్తే మత్స్యసంపద హరించుకుపోతుందన్న ఉద్దేశ్యంలో రెండు నెలల పాటు నిషేధం విధించింది ప్రభుత్వం. సముద్రంలో చేపలవేట నిషేధం అమల్లో ఉన్న కాలంలో ప్రతి మత్స్యకారులకు ఈసారైనా అందే విధంగా చర్యలు చేపట్టాలని మత్స్యకారులు ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నారు.

# సిఎం పర్యటన ప్రాంతాలను పరిశీలించిన దువ్వాడ

**సంతబొమ్మాళి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మండలం మూలపేటలో నిర్మాణం కానున్న పోర్టుకి ఈ నెల 19న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో శుక్రవారం దువ్వాడ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, ఎస్పీ రాధికలతో కలిసి పరిశీలించారు. జిల్లా ప్రజలు కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పోర్టును శంకుస్థాపన కోసం రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ స్వయం పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, ఎస్పీ రాధికలతో కలిసి మూలపేట, లింగుడు, నౌపడ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జరుగుతున్న పనులను సమీక్షించారు. లక్షలాది మంది అభిమానులు ప్రజలు జగన్మోహన్‌రెడ్డి పర్యటనలో పాల్గొనే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అధికారులకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నౌపడాలో పునరావాసానికి కేటాయించిన స్థలంలోనే బహిరంగ సభ నిర్వహించడానికి అధికారులు నిర్ణయించినందున బహిరంగ సభ ప్రాంతాన్ని దువ్వాడ పరిశీలించారు. ఏదేమైనా సిఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి, అధికారులు, మూలపేట పంచాయతీ సర్పంచ్ జీరు బాబూరావు, నౌపడ సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# జీడీఎస్‌లకు ఉద్యోగ భద్రతే లక్ష్యం

**వీరఘట్టం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న జీడీఎస్‌లకు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ అన్నారు. భారతీయ తపాలా ఉద్యోగుల సంఘం బీఎంఎస్‌లో కలిసిన తర్వాత తొలిసారిగా పార్వతీపురం డివిజన్ మొదటి మహాసభను పాలకొండలోని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాధవ్ మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద సంఘమైన బీఎంఎస్ ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. పోస్టల్ ఉద్యోగులు ఎప్పుడూ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్నా వారికి సరైన భద్రత లేదన్నారు. ఇదే విషయాన్ని గతంలో శాసనమండలిలో కూడా ప్రస్తావించానని తెలిపారు. బీపీఈఎ డివిజన్ నాయకుడు రణస్థలం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘ నాయకులు వి.హనుమంతరావు, శ్రీకర్‌బాబు, చంద్రశేఖర్, సిహెచ్ వెంక్య, మహేష్‌సింగ్, జయశంకర్, ఎ.రవిబాబు, ఎం.రామారావు, టి.రామారావు, జీవీరమణ, పిఆర్‌బి రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పదవీ విరమణ చేసిన జీడీఎస్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా పార్వతీపురం డివిజన్ బీపీఈఎ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

# లిమ్మేశ్వరి అమ్మవారి సేవలో ఎమ్మెల్యే సతీమణి

**కంచిలి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



కంచిలి మండలం కుమ్మరినౌగాం పంచాయతీ లక్ష్మీపురం కొండలో వెలసియున్న లిమ్మేశ్వరి అమ్మవారితో పాటు ఆంజనేయస్వామి సేవలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ సతీమణి తిలోత్తమతో పాటుకంచిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. తిలోత్తమకు ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో బుడ్డెపు కామేష్‌రెడ్డి, మర్రిపాటి పూర్ణ, వాసాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంతబొమ్మాళిలో ఘనంగా అంబద్కేర్ జయంతి

**సంతబొమ్మాళి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు సంతబొమ్మాళి మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్ర సంతబొమ్మాళిలో సచివాలయం ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం నాయకులు జీరు భీమారావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. అలాగే సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి ఆధ్వర్యంలో పంచాయతీ పెద్దలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. బోరుభద్ర బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి టెక్కలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ చింతాడ దిలీప్ ఆధ్వర్యంలో సర్పంచ్ లక్ష్మికాంతం, ఎంపీటీసీ సభ్యులు చింతాడ చిన్నారావు, దళిత నాయకులు అంబద్కేర్ విగ్రహానికి పూలమాలలు వేసి పెద్దఎత్తున నినాదాలు చేశారు. దండుగోపాలపురంలో అంబేద్కర్ ఆశయసాధన సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సమితి అధ్యక్షులు సామ దామోదర్, కుప్పిలి కామేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇటీవల స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సీనియర్ విభాగంలో పి.భాగ్యశ్రీ, ఆర్.దింపుల్‌కు జూనియర్ విభాగంలో లహరి, శ్రీరామ్‌లకు జ్ఞాపికతో పాటు బహుమతులు అందజేశారు. అలాగే సీతానగరం, బోరుభద్ర పాఠశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు దేశంపార్టీ నాయకులు, వైసీపీ నాయకులు, దళిత నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**హిరమండలం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని హిరమండలం పిఎసిఎస్ అధ్యక్షులు అందవరపు వెంకట సురేష్ అన్నారు. శుక్రవారం హిరమండలం మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులతో కలిసి సురేష్ పూలమాల వేశారు. రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ అని స్థానిక సర్పంచ్ ఎందవ ప్రసాద్ అన్నారు. అంబద్కేర్ అడుగు జాడల్లో అందరూ పయనించాలని దళిత సంఘాల నాయకులు కోరారు.

# అంబేద్కర్ వేషధారణలో గగన్‌వర్మ

**మందస, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

మండలంలో బేతాళపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, తరతరాలకు స్ఫూర్తిప్రధాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని ఆమహానీయుని వేషధారణలో వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ బత్తినిలక్ష్మణ్ కుమారుడు గగన్‌వర్మ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జీవించాలని నినాదం చేస్తూ ప్రజలకు ఆకర్షితుడైనాడు. ఆ తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లక్ష్మణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. లక్ష్మణ్ మాట్లాడుతూ యువత అంబేద్కర్ ఆశయాలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతాళపురం పంచాయతీ సర్పంచ్ సింహాద్రి మరియు ఎంపీటీసీ వాసు వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరికీ స్ఫూర్తి ప్రధాత అంబేద్కర్

**జలుమూరు/నరసన్నపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



నరసన్నపేట మండలం ఉర్లాంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ డిప్యూటీ సిఎం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆధునిక భారతదేశానికి మార్గదర్శిగా నిలిచిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందరికీ స్ఫూర్తి పధాత అని కొనియాడారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా జిల్లావైఎస్సార్‌సీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు జిల్లాలో పలుచోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసంముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అలుపెరగని కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంను మాజీ ఎంపీటీసీ సతివాడ రామినాయుడు అధ్యక్షతన ప్రధాన అధ్యక్షులుగా ఉర్లాం సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటిసి సిహెచ్.అన్నపూర్ణ రామారావు, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు పాగోటిప్రభాకరరావు, ఎంపీటిసి నడిమింటి లక్ష్మికాంతారావు, మాజీ పిఎసిఎస్‌అధ్యక్షులు సురంగి నర్సింగరావు (మండల సచివాలయ కన్వీనర్) సచివాలయకన్వీనర్ పోలాకి రమణయ్య, హస్తకళ డైరెక్టర్ బి.ఈశ్వరరావు, సురవరం పాపినాయుడు, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి బార్ల వేణుగోపాలరావు, రిటైర్డ్ హెచ్‌ఎం తాడేల కృష్ణారావు, పండి కృష్ణారావు, జలుమూరు ఎఎంసిచైర్మన్ పి.తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి

**మెళియాపుట్టి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

మెళియాపుట్టిమండల కేంద్రంలో ఘనంగా జనసేన నాయకులు దుక్క బాలరాజుఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న అప్పటి సెంట్రల్ ప్రావినెంట్స్‌లో సైనికస్థావరమైన మౌ అనే ఊరిలో (ఇప్పటి మధ్యప్రదేశ్) జన్మించారు. బాల్యంలోచదువుకున్నప్పుడు పాఠశాల మరియు కళాశాలలో ఎన్నో అవమానాలుఎదుర్కోవల్సి వచ్చింది. అయినా ఆయన పట్టు విడవకుండా శాస్త్రంలోను,సామాజిక, ఆర్థిక శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు. భారత రాజ్యాంగ నిర్మాతగాతన పేరును స్వర్ణ అక్షరాలతో లిఖించబడింది. ఈ కార్యక్రమంలో చింతల ప్రశాంత్, ఆసరి మోహనరావు, సవర సురేష్‌కుమార్, పెద్దింటి వెంకటరావుతదితరులు పాల్గొన్నారు.

# చేసిన అభివృద్ధి టీడీపీ నాయకులకు కనిపించదా?


**కోటబొమ్మాళి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



40 ఏళ్లుగా కోటబొమ్మాళి మండలానికి కింజరాపు కుటుంబీకులు చేసిన దానికంటే వైసీపీ పాలన నాలుగు సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి చేసి చూపించామనీటీడీపీ నాయకులకు అభివృద్ధి కనిపించదా అని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్‌ఎడాడ తిలక్ తీవ్రస్థాయిలో మండిఏడ్డారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్‌సమావేశ మందిరంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులుదుబ్బ వెంకటరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావువామసుందరరాజుల ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పేరాడ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాతఒక్క రోడ్డుకూడా వేయలేదని అబద్దాలు చెబుతున్న అచ్చెన్నాయుడు మండలంలో20 కోట్ల రూపాయల వ్యయంతో జర్జంగి, నీలంపేట, సరియాబొడ్డపాడు,చలమయ్యపేట, గంగరాం, వింజాంపాడు, దంత, తిలారు, చౌదరికొత్తూరు,నిమ్మాడ, సుబ్బారావుపేట, తాటిపత్తి, బోరుమద్ది పాలెం, తులసీపేట,యలమంచిలి, శ్రీజగన్నాథపురం, కొత్తపల్లి గ్రామాలకు ఇప్పటికే రహదారుల వేశామన్నారు. రామయ్యపేట, చుట్టుగుండాం గ్రామాలకు త్వరలో రోడ్లు వేయబోతున్నామని, ఇవి మీ టీడీపీ నాయకులకు కనిపించదా అని ఆయనవిమర్శించారు. 27 సచివాలయ భవనాలు నాడు నేడు ద్వారా పాఠశాలలు, అంగన్వాడీ భవనాలు, ఇలా ఎన్నో అభివృద్ధి పనులతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై టీడీపీ నాయకులు విమర్శలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. అర్హత కలిగిన వారు సంక్షేమ పథకాల కోసం మండల కేంద్రంలో అధికారులచుట్టు తిరగకుండా సచివాలయాల్లో ధరఖాస్తు చేసుకుంటే నేరుగా ఇంటికే సంక్షేమం అందుతుందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ వైసీపీ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, నేతింటి సింహాచలం, ఎంపీటీసీ హనుమంతు గోవిందరావు, కొత్తపల్లి ఎంపీటీసీ ప్రతినిధి పంకు రాము, రామేశ్వరం సర్పంచ్‌మహేష్, మెండ తాతయ్య, కొత్తపల్లి సర్పంచ్ ప్రతినిధి రాము తదితరులు పాల్గొన్నారు.

# లబ్బ గిరిజన గ్రామంలో విస్తృతంగా 'మానమ్మకం నువ్వే జగనన్న'

**కొత్తూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



కొత్తూరు మండలంలోని మారుమూల గిరిజన గ్రామం లబ్బలో పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ ఆధ్వర్యంలో విస్తృతంగా మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చింతాడ సూర్యనారాయణ గిరిజనప్రజలతో మమేకమై వైకాపా ప్రభుత్వ హయాంలో జగన్మోహన్‌రెడ్డి పాలనలోబడుగు, బలహీనవర్గాలకు అందుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించిగిరిజన తండాల్లో విస్తృత ప్రచారం చేస్తూ ముందుకు సాగడం విశేషం.పధానంగా ముఖ్యమంత్రి జగనన్న పాలనలో స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతిఆధ్వర్యంలో ప్రజలకు అందుతున్న పథకాలపై ప్రజల స్పందన అభిప్రాయాలనుతెలుసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నపాలన పట్ల ప్రజలు నీరాజనాలు పలుకుతున్నట్లు ఆయన స్థానిక విలేకర్లకుతెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వచ్చేది వైకాపా ప్రభుత్వమేనని ప్రజలస్పందనతో తేటతెల్లమైపోయిందని ఆయన ధీమాను వ్యక్తం చేశారుకార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ వెంట లబ్బ సర్పంచ్ టి.తులసి,కారిగూడ ఉపసర్పంచ్ వైకాపా నేతలు పార్టీ అభిమానులు, గ్రామపెద్దలు, కన్వీనర్లు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా అభయాంజనేయస్వామి వార్షికోత్సవం

**బూర్జ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

మండలంలోని కెకె.రాజపురం గ్రామంలో అభయాంజనేస్వామి, నీలమ్మ తల్లి 8వ వార్షికోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా ఈది సూర్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహాయ సహకారాలతో స్థానికులు నిర్వహించారు. వేద పండితులు అంపోలు కేశవశర్మ మరికొంత మంది పురోహితులచే సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.దీంతో కెకె రాజపురం గ్రామంలో ఆధ్యాత్మికత సంతరించుకుంది.గ్రామస్తులందరూ ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు. స్వామివారికిక్షీరాభిషేకం, హోమాలు చేశారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల భక్తులకు అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమానికి అనేకమంది భక్తులు హాజరయ్యారు. రాత్రి వేళ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# దేశం గర్వించదగ్గ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

**కొత్తూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



దేశం గర్వించదగ్గ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొత్తూరుమండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు అన్నారు. ఏప్రిల్ 14అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని బలద గ్రామంలో జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశంలోని బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను కొనియాడారు. దేశ ప్రజల కోసం హక్కుల కోసం ఆహర్నిశలు కష్టించి అందరికీ సమాజంలో సమానంగా బతికే ఓటు హక్కును కల్పించి అంతాసమానమనే భావనను కల్పించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని సారిపల్లి ఆయనను కీర్తించారు. ప్రధానంగా నేట యువత రాజకీయ నేతలుఅంబేద్కర్ ఆశయాల కనుగుణంగా నడుచుకోవాలని గుర్తు చేశారు. అంబేద్కర్ఆలోచనలే ఈ దేశానికి శరణ్యమని పేర్కొన్నారు. అంతకంటే ముందు డాక్టర్‌బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన ఘన నివాళులుఅర్పించారు. కార్యక్రమంలో సారిపల్లి వెంట పలువురు వైకాపా నేతలు,కార్యకర్తలు, దళిత యువత మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కొత్తూరు అగ్నిమాపక వారోత్సవాల్లో పాల్గొన్న వైస్ ఎంపీపీ లోతుగెడ్డ



**కొత్తూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

కొత్తూరు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా కొత్తూరు అగ్నిమాపక కార్యాలయం నందు అగ్నిమాపక అధికారి జి.రమణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన వారోత్సవాల్లోశుక్రవారం కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావుముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖలకంటే బాధ్యత గల శాఖ అగ్నిమాపకశాఖ అని ఆయన సిబ్బంది సేవలనుకొనియాడారు. ప్రజల ధన ప్రాణ, ఆస్తి నష్టాన్ని కాపాడవల్సిన బాధ్యత గల ఉద్యోగం ఒక్క అగ్నిమాపక కేంద్రం సిబ్బందికి మాత్రమే ఉందన్నారు.అగ్నిమాపక శాఖలో పని చేసిన ఉద్యోగి కొన్ని సందర్భాల్లో ప్రాణాన్ని కూడా లెక్కచేయకుండా పని చేయాల్సి వస్తుందన్న సంగతిని ఆయన గుర్తు చేశారు. అలాగేఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా ప్రభుత్వ, ఉన్నతపాఠశాల కొత్తూరులో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ వడమ శ్రీనివాసరావుఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో లోతుగెడ్డ పాల్గొని అంబేద్కర్ గొప్పతనాన్నికొనియాడారు. అంత కంటేముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆయన వెంట కొత్తూరు ఎంపీపీప్రతినిధి సవర రమేష్ మండల ప్రత్యేక ఆహ్వానితులు అంబలి ప్రశాంత్‌కుమార్ కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, దళిత నాయకులు, విద్యాకమిటీ చైర్మన్ వడమ శ్రీనివాసరావు, మాజీ ఎఎంసి డైరెక్టర్ టి.గోపాలం తదితరులుపాల్గొన్నారు.

# అనితర సాధ్యమైన శాఖ అగ్నిమాపక శాఖ

**పాలకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



అన్ని శాఖల్లోని అనితర సాధ్యమైన, ప్రాణాలతో చెలగాటమాడే శాఖ అగ్నిమాపక శాఖ అని పాలకొండ సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ వక్కాణించారు. గురువారం పాలకొండలో అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభోత్స వంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని కరపత్రాలు, బ్యానర్లను ఆవిష్కరించారు. గత ఏడాది 37 అగ్నిప్రమాదా పిలుపులు రాగా వీటిలో 4 రిస్క్యూ సమాచారాలు అందగా 5గురి వ్యక్తుల ప్రాణాలతో పాటు పశువులను కాపాడామని, సుమారు లక్షా 20 వేల రూపాయల ఆస్తిని కాపాడినట్టు ఈ సందర్భంగా పాలకొండ అగ్నిమాపకశాఖ అధికారి జామి సర్వేశ్వరరావు తెలిపారు. వివిధ ప్రాంతాల్లో అగ్నిమాపక శాఖలో పనిచేసి విధి నిర్వహణలో అశువులు బాసిన ఎస్‌హెచ్ ప్రవీణ్‌కుమార్( ఫైర్ ఆపరేటర్, ఢిల్లీ ఫైర్‌సర్వీసెస్) ఎస్‌హెచ్ వాసుదేవ్(గోవా ఫైర్ సర్వీసెస్) ఎస్‌హెచ్ నితిన్ సింగ్ రాణా(ఉత్తరాకాండ్ ఫైర్ సర్వీసెస్) నివాళ్లర్పించారు. వారం రోజుల పాటు ప్రజల్లో అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.




# వెల్లువిరిసిన అద్యాత్మిక చింతన

**కవిటి,ఏప్రెల్14ప్రభాతవార్త:**

మండలంలో అద్యాత్మిక చింతన వెల్లువిరిసింది.మేషసంక్రమణ పర్వదినం సందర్భముగా కవిటి శ్రీచింతామణి దేవస్థానంలో స్థానిక ఉషోదయయువజనసంఘం,గ్రామస్థుల సహకారంతో మేషసంక్రమణ కుంకుమ పూజలు అలానే కవిటి అగ్నికులక్షత్రియ యూత్ అద్వర్యంలో శ్రీకాళీమాత దేవాలయంలోను అలానే కవిటి అగ్నికులక్షత్రియ కళ్యాణమండపంలో శ్రీఅయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు అంగరంగ వైభోగంగా భక్తిశ్రద్ధలతో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా వేలామందికి అన్నసంతర్పణ కార్యక్రమములు అలానే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు తిలకించి పరవసించి పోయారు.శ్రీచింతామణి దేవస్థానంలో జరుగుతున్న వేలాదిమంది మహిళల కుంకుమ పూజల్లో జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు,ఎమ్మెల్యే బెందాళం ఆశోక్,ఎంఎల్‌సి నర్తు రామారావు,స్థానిక ఎంపిపి కడియాల పద్మప్రకాష్,సర్పంచ్ పూడి లక్ష్మణరావు,ఉషోదయ అధ్యక్ష కార్యదర్శులు పాండవ చంద్రశేఖర్,పులకల వెంకటరావు,ఉపాధ్యక్షులు బెందాళం హరి,సహకార్యదర్శి తెప్పల మోహనరావు,అగ్నికులక్షత్రియ కులనాయుడు పొల్లాయి లక్ష్మణమూర్తి,మాజీ సర్పంచ్ ఆరంగి మధు,బెందాళం వెంకటేశ్వరరావు,సీనియర్ సభ్యులు బెందాళం రంగారావు,ఆరంగి క్రిష్ణారావు,రామశెట్టి వెంకటరావు,తమరాల జైరామ్‌లతోపాటు పలువురు పెద్దలు శ్రీచింతామణిఅమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భముగా వేలామంది భక్తులతోపాటు ఉషోదయ యువజనసంఘం,అగ్నికులక్షత్రియ యూత్ సభ్యులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**కవిటి,ఏప్రెల్14ప్రభాతవార్త:**



బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టరు బిఆర్ అంబేద్కర్ అంటూ జెడ్‌ఫి చైర్మన్ విజయసాయిరాజుతో ఎంఎల్‌సి నర్తు రామారావులు అన్నారు. ఈమేరకు శుక్రవారంనాడు అంబేద్కర్ జయంతి సందర్భముగా కవిటిలోను అలానే బొరివంకలోను పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.అలానే బెజ్జిపుట్టుగలో మాజీ జెడ్‌పిటిసి పొందల క్రిష్ణారావు,సర్పంచ్ ఎస్‌ఫి నారాయణస్వామిలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.ఈ సందర్భముగా జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజుతోపాటు ఎంఎల్‌సి నర్తు రామారావు,ఎంపిపి కడియాల పద్మప్రకాష్‌లు మాట్లాడుతూ జాతి గర్వించదగ్గ డాక్టరు బిఆర్ అంబేద్కర్ అంటూ కినియాడారు.ఆయన నేడు మనదేశాన్ని ముందుకు నడిపిస్తున్న ఘనత ఆయనకే దక్కిందని అన్నారు.ఈ కార్యక్రమములో సర్పంచ్‌లు పూడి లక్ష్మణరావు,బెందాళం శ్రీరాంప్రసాద్,పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజుసాహు,మాజీ పిఎసిఎస్ అద్యక్షులు పులకల శ్రీరాములు,స్థానిక నేతలు పిన్నింటి జైరామ్,బర్ల నాగభూషణం,దువ్వ క్రిష్ణారెడ్డి

# అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. ఎస్‌పేట అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. పేరెడ్ నిర్వహించి కవాతు చేసి అగ్నిమాపక అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, కోఆప్షన్ సభ్యులు సాలిన ఢిల్లీ, ఫైర్‌ఆఫీసర్ ప్రశాంత్‌కుమార్, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ సూర్యారావు, నీలాచలం, కామరాజు, కాశీనాధ్, ప్రసాద్, భీమారావు, రాంబాబు, రామకృష్ణ, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


# నియోజకవర్గంలో డయాలసిస్ కేంద్రాలు మెరుగుపర్చండి



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో కవిటి మరియు సోంపేట డయాలసిస్ కేంద్రాలు అదనపు డయాలసిస్ బెడ్‌లు మరియు వసతులు మెరుగుపర్చాలని వైద్యఆరోగ్యశాఖ కమిషనర్ జె.నివాస్‌కు రాష్ట్ర సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. డయాలసిస్ కేంద్రాల్లో కిడ్నీ రోగులు వెయిటింగ్‌లో ఉండడం వలన ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అలాగే ఇచ్ఛాపురం, కంచిలి, బారువల్లో డయాలసిస్ సేవలు త్వరలో ప్రారంభిస్తారని తెలిపారు.

# కెకెఆర్‌పై చెలరేగి దుమ్మురేపిన ఆరెంజ్ ఆర్మీ



## నైట్‌రైడర్స్‌పై 23 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ గెలుపు

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జూలు విదిల్చింది. 19వ మ్యాచ్‌గా ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌ను సొంతగడ్డపైనే చిత్తుచేసింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన ఆరెంజ్ ఆర్మీ హ్యారీబ్రూక్ 55 బొంతుల్లో 100 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 12 ఫోర్లు, మూడు సిక్స్‌లతో అజేయ సెంచరీ బాదడంతో నాలుగు వికెట్ల నష్టానికి ఆరెంజ్ ఆర్మీ 228పరుగులుచేసింది. అనంతరం లక్ష్యఛేదనలో కోల్‌కత్తా టీమ్ చివరికి ఏడు వికెట్ల నష్టానికి 205 పరుగులకే పరిమితం అయింది. 23 పరుగుల తేడాతో మార్‌క్రమ్‌జట్టు గెలిచింది. సీజన్‌లో నాలుగోమ్యాచ్ ఆడిన హైదరాబాద్‌కు రెండో విజయం కాగా కోల్‌కత్తాకు ఇది రెండో ఓటమి. మ్యాచ్‌లో హ్యారీబ్రూక్ సెంచరీ బాదడంతో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన సన్‌రైజర్స్ టీమ్ నాలుగు వికెట్లనష్టానికి 228 పరుగులుచేసింది. హ్యారీబ్రూక్‌కు తోడుగా కెప్టెన్ ఆడెన్ మార్‌క్రమ్ 50 పరుగులుచేసాడు. 26 బంతుల్లో రెండు ఫోర్లు, ఐదు సిక్స్‌లుతో రాణించాడు. అభిషేక్‌శర్మ 17 బంతుల్లో మూడు ఫోర్లతో రెండుసిక్స్‌లు బాది 32 పరుగులుచేసాడు. హెన్రిచ్ క్లాసెన్ 16 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ బౌలర్లలో రస్సెల్‌మూడు వికెట్లు తీస్తే వరుణ్‌చక్రవర్తి ఒక వికెట్‌తీసాడు. అంతకు ముందుమ్యాచ్‌లో చివరి ఓవర్‌లో ఐదుసిక్స్‌లు బాది కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు విజయం తెచ్చిన రింకూసింగ్ ఆట సరిపోలేదు. కెప్టెన్ నితీష్‌రాణా 41 బంతుల్లో 75 పరుగులుచేసి ఐదుఫోర్లు, ఆరు సిక్సర్లు బాది టాప్‌స్కోరరుగా నిలిచాడు. చివరిలో విజయం కోసం రింకూసింగ్ 31 బంతుల్లో 58 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు నాలుగు సిక్సరలతో చివరివరకూ పోరాడినా ఫలితం దక్కలేదు. సన్‌రైజర్స్ బౌలర్లలో మయాంక్ మార్కండే మార్కో జాన్సెన్‌లు చెరో రెండు వికెట్లుసాధించారు.



## ఐపిఎల్ తరహాలో సౌది
# భారీ క్రికెట్ లీగ్‌కు కసరత్తు
## బిసిసిఐ సహకారం కోసం సంప్రదింపులు

**దుబాయి:** ప్రపంచంలోనే అతిపెద్దక్రికెట్ లీగ్ అనగానే ఐపిఎల్ అని చెపుతారు. ఇపుడు అంతకుమించిన ప్రతిష్టాత్మకంగా సౌదీ అరేబియా లీగ్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం ఐపిఎల్ ఫ్రాంచైజీలతో పాటు బిసిసిఐ సాయంకూడా తీసుకుంటున్నది. ఇప్పటికే ఫార్ములా వన్, సౌదీ అరేబియన్ గ్రాండ్‌ప్రిక్స్, లివగోల్ఫ్ తదితర క్రీడా ఈవెంట్లు నిర్వహిస్తున్న సౌదీ ఇపుడు క్రికెట్‌మీద దృష్టిసారిస్తోంది. ఇప్పటికే నూతన క్రికెట్‌లీగ్ గురించి ప్రణాళికలు ఐపిఎల్ యజమానులకు సౌదీ వివరించింది. అమలులో ఉన్న బిసిసిఐ నిబంధనలప్రకారం క్రికెటర్లు ఎవరూ ఇతర దేశాలు నిర్వహించే టి20 లీగ్‌ల్లో ఆడటానికి వీలులేదు. కానీ తమ లీగ్‌లో భారతక్రికెటర్లు ఆడేందుకువీలుగా నింధనలు సడలించాలని బిసిసిఐని సౌదీ కోరుతోంది. ఒకవేళ సౌదీ అబ్యర్థనకు బిసిసిఐ స్పందిస్తే ఈలీగ్‌లో భారత క్రికెటర్లకు బంపర్ ఆఫర్లు లభిస్తాయి. సౌదీ భారత్‌ల మధ్య ఇప్పటికే మంచి సంబంధాలున్నాయి. క్రికెట్ ద్వారా మనదేశంతో సంబంధాలను మరింత బలోపేతచేసుకోవాలని సౌదీ భావిస్తోంది. ప్రపంచంలోకెల్లా అత్యధిక జనాభా ఉన్న భారత్‌నుంచి పెద్దమొత్తంలో పర్యాటకులను ఆకర్షించాలనేదికూడ సౌదీ వ్యూహంగా ఉంది. 2030 నాటికి ప్రనపంచంలోనే నంబర్‌వన్ టూరిస్టు డెస్టినేషన్‌గా సౌదీ మారాలన్న లక్ష్యంతో కృషిచేస్తోంది. దిఏజ్‌పత్రిక కథనంలో సౌదీ ఏడాదిగా క్రికెట్ లీగ్‌కోసం చర్చలుజరుపుతున్నట్లు వెల్లడించింది. ఫుట్‌బాల్, ఎఫ్‌వన్‌లలో భారీగా నిధులు వెచ్చించిన సౌదీ క్రికెట్‌లోనూ పెద్దమొత్తంలోపెట్టుబడి పెట్టాలని చూస్తోందని ఐసిసి ఛైర్మన్ గ్రెగ్ బార్క్లే వెల్లడించారు. సౌదీ లక్ష్యం నెరవేరితే ఆదేశానికి భారీ నిధులు రావడంతోపాటు భారత్‌తో సంబంధాలు బలపడతాయి. పర్యాటకులకుసైతం ఆకర్షణీయంగా మారుతుంది. ప్రస్తుతం గల్ఫ్‌లో మ్యాచ్‌ల నిర్వహణకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోనే నిర్వహిస్తున్నారు. గ్లోబల్‌క్రికెటింగ్ డెస్టినేషన్‌గా తాము రూపొందాలని ఇపుడు సౌదీ భావిస్తోంది. ఆదేశంలో క్రికెటర్లు తక్కువ ఉండటంతో ఎక్కువమంది విదేశీ ఆటగాళ్లతో లీగ్‌ను మొదలుపెడుతోంది.

# రికీపాంటింగ్‌తో జూనియర్‌పాంటింగ్ హల్‌చల్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో రికీపాంటింగ్ ఢిల్లీకేపిటల్స్ హెడ్‌కోచ్‌గా పనిచేస్తుపన్నాడు. ఈ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోను ఓటమి పాలయి పాయింట్లపట్టికలో చివరి స్థానంలోఉంది. డేవిడ్ వార్నర్, అక్షర్‌పటేల్ మినహా ఇతరులు రాణించకపోవడంతో ఢిల్లీవరుస ఓటములు చవిచూస్తోంది. దీనికితోడు రిషబ్‌పంత్ కూడా ప్రమాదం కారణంగా దూరం కావడంతో ఆతడు లేని లోటు తెలుస్తోంది. ఢిల్లీకేపిటల్స్ హెడ్‌కోచ్ పాంటింగ్ ఆర్సీబీ స్టార్ విరాట్‌కోహ్లీ ఒక ప్రమోషన్ కార్యక్రమం సందర్భంగా ఎదురుపడ్డారు. చాలారోజుల తర్వాత ఇద్దరు కలవడంతో పిచ్చాపాటి మాట్లాడుకున్నారు. వీరి మీటింగ్‌లో ఒక కుర్రాడు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడు. పాంటింగ్ వెనకాల నిలుచుని అదేపనిగా కోహ్లీని చూస్తున్నాడు. కాసేపటి తర్వాత కోహ్లీకి ఆకకుర్రాడిని పరిచయం చేసాడు. అచ్చం నీలాగే ఉన్నాడు. కొత్తవాళ్లతో మాట్లాడా లంటే బెరుకు అనుకుంటా అని కోహ్లీనవ్వుతూ అన్నాడు. పాంటింగ్‌అదేమీ కాదు ఒకసారి నువ్వు నచ్చావనుకో ఇక జన్మలో నిన్ను వదలడు అని అన్నాడు. తర్వాత ఇద్దరూ అక్కడినుంచి వెళ్లిపోయారు. రికీపాంటింగ్‌కుమారుడు జూనియర్ పాంటింగ్ అలియాస్ ఫ్లెచర్ విలియమ్ పాంటింగ్.ఐపిఎల్‌చూసేందుకు తండ్రితోపాటు వచ్చిన ఫ్లెచర్‌మ్యాచ్‌లను ఎంజాయ్‌చేస్తున్నాడు. పాంటింగ్‌లాగే ఫ్లెచర్‌కు కూడా క్రికెట్ అంటేపిచ్చి. ఢిల్లీకేపిటల్స్ షేర్‌చేసిన ఈ విడియో ఇపుడు నెట్‌లో వైరల్ అవుతోంది.



# 23న ఆర్సీబీ గోగ్రీన్ మ్యాచ్

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆర్సీబీ బెంగళూరుజట్టు కొత్త ప్రయోగంచేస్తోంది. ఆర్సీబీ శనివారం మధ్యాహ్నం ఢిల్లీకేపిటల్స్‌తో ఆడుతోంది. ఈమ్యాచ్ రెండుజట్లకు ఎంతో కీలకం. తన పరాజయాల పరంపరకు అడ్డుకట్టవేయడానికి ఆర్సీబీ ఈమ్యాచ్‌లోనైనా గెలిచి ఈసీజన్‌లో బోణీ కొట్టాలని ఢిల్లీకేపిటల్స్ పట్టుదలతో ఉంది. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఫ్రాంఛైజీ తన జెర్సీని మార్చివేస్తోంది. లేత ఆకుపచ్చ రంగుతోకూడిన జెర్సీని ధరించబోతోంది. ఈ కొత్త జెర్సీతో ఈనెల 23వ తేదీ మ్యాచ్ ఆడనున్నట్లు ఫ్రాంఛైజీ ప్రకటించింది. బెంగళూరు హోం పిచ్‌పై రాజస్థాన్ రాయల్స్‌ను ఢీకొట్టనున్నది. గోగ్రీన్ జెర్సీగా ప్రకటించింది రాయల్‌ఛాలెంజర్స్. పచ్చదనం పరిరక్షించాలన్న సందేశం ఇవ్వడానికి జెర్సీని లేత ఆకుపచ్చరంగులోకి మార్చుకుంది. ప్రతి ఏటా కూడా ఆర్సీబీ జట్టు ఒక మ్యాచ్‌ను ఇలా గ్రీన్ జెర్సీతో ఆడటం ఆనవాయితీగా వస్తోంది. గత సీజన్‌లో ఇదే జెర్సీతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఎదుర్కొంది. ఆమ్యాచ్‌లో ఆర్సీబీ 67 పరుగుల తేడాతో గెలిచింది. 2011నుంచి గ్రీన్‌జెర్సీని ధరించడం ఆనవాతీగా మార్చుకుంది. పెద్దగా అదృష్టం కలిసి రాలేదు. ఇప్పటివరకూ డజను మ్యాచ్‌ల్లోఆర్సీబీ ప్లేయర్లుగ్రీన్‌జెర్సీతో గ్రౌండ్‌లోకి దిగారు. రెండు మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించారు.

# షమీతో ప్రీతిజింటా నవ్వుల్‌పువ్వుల్!



**మొహాలి:** పంజాబ్‌కింగ్స్ సహయజమాని ప్రీతి జింటా తమకు గతంలో తమ జట్టులో ప్రాతినిధ్యం వహించిన మహ్మద్‌షమీతో క్రికెట్ మైదానంలోనే ముచ్చట్లు పెట్టడం వైరల్ అయింది. గుజరాత్ టైటాన్స్‌తో పోటీపడి చివరి బంతికి ఓటమి పాలయిన పంజాబ్‌కింగ్స్ ఈసారి కూడా విజేత కాలేదు. మ్యాచ్ ముగిసిన తర్వాత గుజరాత్ టైటాన్స్ బౌలర్ మహ్మద్ షమీతో ముచ్చటించడం ఆసక్తిగా మారింది. ఇద్దరూ చాలాసేపు మాట్లాడుకుంటూ పిచ్చాపాటి కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకున్నారు వీరిద్దరు నవ్వుతున్న ఫోటోలను కెమెరామెన్ క్లిక్‌మనిపించాడు. గుజరాత్ టైటాన్స్ ఈఫోటోను షేర్‌చేస్తూ పాత స్నేహితుడిని కలిసిన ఆనందం అనుకుంటా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇక షమీ పరంగాచూస్తే 2019 నుంచి 2021వరకూ పంజాబ్‌కింగ్స్‌లో ఉన్నాడు. తర్వాత పంజాబ్‌కింగ్స్‌కు కీలక బౌలర్‌గా వ్యవహరించాడు. గత సీజన్‌నుంచి కొత్తజట్టుగా వచ్చిన గుజరాత్ టైటాన్స్‌కు ఎంపికయి ఐపిఎల్ ఈసీజన్‌లో జిటి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

# ఐటి రంగ లాభాలకు టిసిఎస్, ఇన్ఫోసిస్ కీలకం

**ముంబై, ఏప్రిల్ 14:** టిసిఎస్, ఇన్ఫోసిస్ రెండూ ఐటి మార్కెట్లో దిగ్గజాలే. అయితే ప్రస్తుతం అంతర్జాతీయంగా ఈ రంగంలో పరిణామాలు రోజు రోజుకూ దిగజారుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితులు ఇందుకు కారణాలుగా ఉన్నాయి. తాజాగా ఈ రెండు కంపెనీలు తమ నాలుగవ త్రైమాసిక ఫలితాలను మార్కెట్లోకి విడుదల చేశాయి. భారత ఐటి సేవల రంగం విలువ 245 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో ప్రత్యర్థులైన టిసిఎస్, ఇన్ఫోసిస్ భారీ వ్యాపారాన్ని కలిగి ఉన్నాయి. ఈ వారం రెండు కంపెనీలు తమ నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేశాయి. ఈ రెండు కంపెనీలు మార్కెట్ల అంచనాలను అందుకోలేక పోయాయి. ఈ క్రమంలో టిసిఎస్ రూ.11,530 కోట్ల లాభాల అంచనాలకుగాను రూ.11,392 కోట్లను ఆర్జించింది. ఇన్ఫోసిస్ రూ.6,613 కోట్లను ఆర్జిస్తుందని అంచనా వేయగా చివరికి రూ.6,128 కోట్ల లాభాన్ని ప్రకటించింది. ఆదాయ ఆర్జన విషయానికి వస్తే టిసిఎస్ 16.9 శాతం వృద్ధితో రూ.59,160కోట్లను నమోదుచేసింది.



ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ రెవెన్యూ 16శాతం పెరిగి రూ.37,441 కోట్లను ఆర్జించింది. టిసిఎస్ టాప్‌లైన్, బాటమ్‌లో రెండంకెల వృద్ధిని నమోదు చేయగలిగింది. ఈ క్రమంలో ఇన్ఫోసిస్ జనవరి నుంచి మార్చి మధ్య కాలంలో 10 బిలియన్ డాలర్లతో బలమైన ఆర్డర్ బుక్ కలిగి ఉండగా, ఇన్ఫోసిస్ 2.1 బిలియన్ డాలర్ల ఆర్డర్ బుక్ కలిగి ఉంది. ఇక డివిడెండ్ విషయానికి వస్తే టిసిఎస్ ఒక్కో షేరుకు రూ.24 చెల్లిస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఇన్ఫోసిస్ ఒక్కో షేరుకు రూ.17.50 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఐటి మేజర్ టిసిఎస్ 6.15 లక్షల మంది ఉద్యోగులను కలిగి ఉండగా, ఈ క్రమంలో 40వేల మంది ఫ్రెషర్లను నియమించుకున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో ఇన్ఫోసిస్ 3.43 లక్షల మందిని కలిగి ఉంది. ప్రస్తుతం మార్కెట్లో టిసిఎస్ షేర్లు రూ.3,192 వద్ద ఉండగా, ఇన్ఫోసిస్ షేర్లు రూ.1,383.40 వద్ద ఉన్నాయి.

## ఆఫీస్ స్పేస్‌లో ఇండియన్ కంపెనీలు ముందంజ

**ముంబై, ఏప్రిల్ 14:** కార్యాలయాల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న కంపెనీల్లో భారతీయ సంస్థలే ముందంజ ఉన్నాయని సిబిఆర్ఇ ఇండియా నివేదిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా తొమ్మిది ప్రధాన నగరాల్లో 2023 భారతీయ సంస్థల వాటా ఏకంగా 50 శాతం ఉంది. 2022లో తొలిసారిగా అమెరికన్ కంపెనీలను మించి భారతీయ సంస్థలు ఎక్కువ స్థలాన్ని లీజుకు తీసుకున్నాయి. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 2023 మార్చి త్రైమాసికంలో స్థల ఆఫీస్ స్పేస్ లీజింగ్ 9శాతం పెరిగి 1.26 కోట్ల చదరపు అడుగులుగా నమోదైంది. స్థల ఆఫీస్ స్థల లీజింగ్‌లో బెంగళూరు, ఢిల్లీ ఎన్‌సిఆర్, చెన్నైల వాటా 62శాతం ఉంది. హైదరాబాద్ స్థిరంగా 14 లక్షల చదరపు అడుగుల డిమాండ్‌ను చూసింది. ఢిల్లీ ఎన్‌సిఆర్ స్వల్పంగా పెరిగి 24 లక్షలు, ముంబై రెండింతలై 16 లక్షలు, చెన్నై స్వల్పంగా అధికమై 20 లక్షలు, పుణె కొద్దిగా పెరిగి 12 లక్షల చదరపు అడుగులు నమోదైంది. బెంగళూరు స్వల్పంగా తగ్గి 35 లక్షల చదరపు అడుగులుగా ఉంది. 2022లో స్థల ఆఫీస్ లీజింగ్ 40శాతం అధికమై 5.66కోట్ల చదరపు అడుగులుగా ఉంది. ఇందులో దేశీయ కంపెనీల వాటా 2.77 కోట్ల చదరపు అడుగులు కాగా, అమెరికా కంపెనీలు 2 కోట్ల చదరపు అడుగుల స్థలాన్ని తీసుకున్నాయి. అంతకు ముందు త్రైమాసికాల్లో సాంకేతిక రంగ కంపెనీలే ముందు వరుసలో ఉండేవి. అందుకు భిన్నంగా జనవరి-మార్చి బిఎఫ్‌ఎస్ఐ, ఫ్లెక్సిబుల్ స్పేస్ కంపెనీలు చెరి 22 శాతం వాటాతో తొలిస్థానాన్ని సొంతం చేసుకున్నాయి. టెక్నాలజీ కంపెనీలు 20శాతం, ఇంజినీరింగ్, తయారీ 11, పరిశోధన, కన్సల్టింగ్, అనలిటిక్స్ కంపెనీలు 10శాతం వాటాకు పరిమితమయ్యాయి. మధ్య, భారీ స్థాయి డీల్స్‌లో బిఎఫ్‌ఎస్ఐ కంపెనీల గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్, భారతీయబ్యాంకులు, ఫ్లెక్స్ కంపెనీలు ముందంజలో ఉన్నాయి. బిఎఫ్‌ఎస్ఐ కంపెనీల వాటా డిసెంబర్ త్రైమాసికంలో 20శాతం ఉంటే, మార్చిలో ఇది 44 శాతానికి పెరిగింది. జనవరి- మార్చిలో స్థల లీజింగ్‌లో అమెరికా కంపెనీలను ఇక్కడి సంస్థలు వెనక్కి నెట్టాయని తెలిపింది. దాదాపు డిసెంబర్ త్రైమాసికం మాదిరిగానే జనవరి- మార్చిలో మొత్తం డిమాండ్‌లో



## టాటా కార్ల ధరలు పెంపు

**ముంబై, ఏప్రిల్ 14:** అంతర్జాతీయంగా ద్రవ్యోల్బణం కారణంగా ముడి సరుకుల రేట్లు భారీగా పెరిగాయి. ప్రస్తుతం ఈ ప్రభావం వాహన తయారీ రంగాన్ని కూడా తాకింది. దీంతో దేశీయ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. టాటా మోటార్స్ మే 1, 2023 నుంచి తమ ప్యాసింజర్ వాహనాల ధరలను పెంచుతున్నట్లు వెల్లడించింది. నియంత్రణ మార్పులు, పెరిగిన ఖర్చులను దీనికి కారణంగా కంపెనీ చెబుతోంది. వాటిలో కొంత భాగాన్ని వినియోగదారులకు బదలీ చేసేందుకు రేట్ల పెంపును ఆశ్రయించింది.



దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం కార్లు కొనాలనుకునే వారికి కొత్త షాక్ తప్పదని చెప్పుకోవాలి. వేరియంట్, మోడల్ ఆధారంగా టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహనాల ధరల్లో సగటు పెరుగుదల 0.6శాతంగా ఉంటుందని తెలిపింది. ఈ స్వల్ప పెరుగుదల తయారీలో పెరుగుతున్న ఖర్చులు, దాని వినియోగదారులకు అధిక నాణ్యత గత వాహనాలను అందించడానికి టాటాల నిబద్ధత మధ్య సమతుల్యతను కొనసాగించే ప్రయత్నమని కంపెనీ వెల్లడించింది. ప్రస్తుత తరుణంలో వాహనాల ధరలను పెంచాలని నిర్ణయించిన కార్ల తయారీ సంస్థ కేవలం టాటా మోటార్స్ ఒక్కటి మాత్రమే కాదు, ఇతర పోటీ దారులపైన మారుతీ సుజుకీ, హ్యుండాయ్, హోండా వంటి ఇతర ప్రధాన కార్ల తయారీదారులు కూడా దేశంలో తమ కార్ల ధరలను పెంచాలని నిర్ణయించాయి. కారు మోడల్‌ను బట్టి 2వేల రూపాయల నుంచి 15వేల రూపాయల వరకు ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి.

# పెరిగిన దేశ వాణిజ్య లోటు..

## వాణిజ్యం

**ముంబై, ఏప్రిల్ 14:** గత మూడు నెలలతో పోలిస్తే, మార్చిలో వాణిజ్య లోటు విపరీతంగా పెరిగినట్లు గణాంకాలు వెలువడ్డాయి. దిగుమతుల కంటే పెద్ద మొత్తంలో ఎగుమతులు పడిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు పరిశ్రమల శాఖ వెల్లడించింది. ఫిబ్రవరిలో 17.43 బిలియన్లుగా ఉన్న లోటు మార్చినాటికి 19.73 బిలియన్లకు పెరిగినట్లు తెలిపింది. యేడాది ప్రాతిపదికన మార్చిలో ఎగుమతులు 13.9 శాతం తగ్గి 38.38 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అయితే ఇప్పటికీ ఎగుమతులు 9నెలల గరిష్టస్థాయికి పెరగడం విశేషం. ఇక దిగుమతుల విషయానికి వస్తే, సంవత్సరానికి 7.9శాతం క్షీణించి 58.11 బిలియన్‌లకు చేరుకున్నాయి. ఇవి కూడా 3 నెలల గరిష్టానికి పెరగడం విశేషం. ఒక్కమాటలో చెప్పాలంటే, మార్చిలో ఎగుమతులు 13.3 శాతం పెరగ్గా అంతేస్థాయిలో దిగుమతుల్లోనూ వృద్ధి కనిపించింది. 2023 పూర్తి ఆర్థిక సంవత్సరానికిగాను సరుకుల ఎగుమతులు 6.03 శాతం పెరిగి 447.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. కాగా ఇదే అత్యధిక రికార్డు. దిగుమతుల విషయానికి వస్తే, 16.5 శాతం పెరిగి 714.24 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందాయి. సేవా రంగంలో రికార్డు స్థాయిలో 26.79 శాతం పెరుగుదల నమోదైంది. మొత్తం వాణిజ్య



లోటును గమనిస్తే, అంతకుముందు యేడాదిలో కనిపించిన 83.5 బిలియన్ డాలర్ల నుంచి 2023లో 122 బిలియన్లకు చేరింది. దేశీయ సరుకుల ఎగుమతులు 2023లో 6శాతం పెరిగినా, రెండో అర్ధ సంవత్సరంలో మాత్రం అంతర్జాతీయ మందగమనం, వస్తువులధరల్లో బాహ్య డిమాండ్ తగ్గడం, చమురేతర ఎగుమతులు 0.5శాతం స్వల్పక్షీణత ఏర్పడినట్లు ఇక్రాకు చెందిన ప్రధాన ఆర్థికవేత్త అదితి నాయర్ వెల్లడించారు. 2024లో ఈ ఆందోళనలు తీవ్రతరం కానున్నట్లు అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో ఎగుమతులు తీవ్ర ఒత్తిడికిలోను కావచ్చని చెప్పారు. ఫలితంగా తయారీ రంగం పనితీరుపై ఈ ప్రభావం పడి జిడిపి వృద్ధిని కిందకు లాగుతుందన్నారు. ఇండియా విదేశాలపై అధికంగా ఆధారపడుతున్న పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 5.4 బిలియన్ డాలర్లకు చేరాయి. గతేడాదితో పోలిస్తే 44.6శాతం ఈ విభాగంలో వృద్ధి నమోదైంది.

# అమెజాన్‌లో 27వేల మందికి ఉద్వాసన


**ముంబై, ఏప్రిల్ 14:** ఉద్యోగుల తొలగింపుపై ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సిఇఒ ఆండీ జాస్సీ కీలక వ్యాఖ్యలు చేశారు. సంస్థలో 27వేల మందిని తొలగించడం అనేది చాలా కఠినమైన నిర్ణయం, కానీ తప్పలేదని తెలిపారు. ఖర్చులను నియంత్రించుకునే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఈ మేరకు సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో ఒక లేఖను పోస్ట్ చేశారు. కంపెనీ ఎదుర్కొన్న సవాళ్లను వివరిస్తూ వాటాదారులకు సిఇఒ వార్షిక లేఖ రాశారు. ఖర్చు తగ్గించే ప్రయత్నాలు కంపెనీ వృద్ధికి సహాయపడతాయనే విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. ఉద్యోగులను తొలగించే నిర్ణయం కష్టమైనదే కానీ దీర్ఘకాలంలోకంపెనీకి ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు. కంపెనీ సంక్షేమంపై లోతుగా సమీక్షిస్తూ, ఒక్కో బిజినెస్‌ను స్టడీ చేసిన అనంతరం తీసుకున్న నిర్ణయం రానున్న రోజుల్లో కంపెనీకి మంచి జరుగుతుందని నమ్ముతున్నామని పేర్కొన్నారు.



అలాగే ఖర్చులను తగ్గించేందుకు అమెజాన్ కంపెనీకి చెందిన ఫిజికల్ స్టోర్స్‌ను మూసివేశామన్నారు. అమెజాన్ ఫ్యాబ్రిక్, అమెజాన్ కేర్ ఎఫర్ట్స్‌ను కూడా మూసివేస్తున్నట్లు చెప్పారు. తొలగించిన ఉద్యోగులకు తెగతెంపుల చెల్లింపు, తాత్కాలిక ఆరోగ్య బీమా ప్రయోజనాలతోపాటు బయట ఉపాధిని కనుగొనడంలో సహాయం అందిస్తుంది. మే నెల నుంచి సిబ్బంది వారానికి కనీసం మూడు రోజులు ఆఫీసు నుంచి పని చేస్తారని కూడా ఆండీ జాస్సీ పేర్కొన్నారు.

## బ్రిటన్ ప్రధాని భార్యకు ఇన్ఫోసిస్ నుంచి రాబడులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** దేశీయ ఐటి దిగ్గజ కంపెనీల్లో ఒకటిగా ఉన్న ఇన్ఫోసిస్ తన నాలుగో త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన విషయం విదితమే. ఈ క్రమంలో కంపెనీ తన ఆదాయాల గురించిన రిపోర్టును ప్రకటించింది. త్రైమాసికంలో రూ.6,134 కోట్ల బలమైన లాభాలను నమోదు చేసింది. అయినప్పటికీ కంపెనీ మార్కెట్ అంచనాలను అందుకోవడంలో విఫలమైంది. ఈ క్రమంలో కంపెనీ షేర్‌హోల్డర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఒక్కో షేరుపై రూ.17.50 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. అయితే కంపెనీ తీసుకున్న నిర్ణయం బ్రిటన్ ప్రధాని రిషి సునక్ భార్య అక్షత మూర్తికి భారీగా ఆదాయాన్ని తెచ్చిపెట్టనుంది. కంపెనీ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుమార్తె అక్షత ఇన్ఫోసిస్ సంస్థలో 3.89 కోట్ల షేర్లను కలిగి ఉన్నారు. కంపెనీ డివిడెండ్ చెల్లింపుకు జూన్ 2, 2023ను రికార్డు తేదీగా నిర్ణయించింది. దీంతో కంపెనీ నుంచి అక్షత రూ.68.17 కోట్లను ఆదాయంగా పొందనున్నారు.



గతేడాది అక్టోబర్‌లో ప్రకటించిన ఒక్కో షేరుపై రూ.16.50 మధ్యంతర డివిడెండ్‌తో కలిపి మొత్తం రూ.132.4 కోట్లను ఆమె డివిడెండ్ ఆదాయంగా పొందనున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఇన్ఫోసిస్ మొత్తంగా ఒక్కో షేరుకు 31 రూపాయలని డివిడెండ్ల రూపంలో చెల్లించింది. ఇది అక్షతకు భారీ ఆదాయన్ని తెచ్చిపెట్టింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.